UNIVERSAL LIBRARY
OU_204490
UNIVERSAL LIBRARY

తులసీమాహాత్మ్యము

నరసింహాచార్యకవి ప్రణీతము

తులసీమాహాత్మ్యము

ఇది

పూర్వశాఖీయుఁడు గౌశ్యపసగోత్రజుఁడు

నగు

నరసింహాచార్యతిపివరుతిషే

రచియింపఁబడినది.

మొదటికూర్పు

రాజమహేంద్రవరము.

శ్రీవిద్యానిలయముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

1920

వెల 0—6—0.

ఉపోద్ఘాతము.

ఈతులసీమాహాత్మ్యమును రచియించినకవి! వైష్ణవుఁడు. పేరు నరసింహాచార్యులు; తండ్రిపేరు లక్ష్మణాచార్యులు; తల్లిసీతమాంబ; వేంకటాచార్యులును కృష్ణమాచార్యులును సోదరులు. కవి కాశ్యపసగోత్రజుఁడు. తన తండ్రి సాంస్కృతాంధ్రకవిత్వవిచక్షణుఁడనియు, సర్వశాస్త్రార్థవేదియనియుఁ దనయగ్రజుఁడు వేంకటాచార్యులు సమస్తశాస్త్రమర్మార్థసమర్థతాచణుఁడనియుఁ జెప్పికొనియుండుటచేఁ గవి పండితకుటుంబములోనివాఁడని తెలియవచ్చుచున్నది. ఈగ్రంథమున "ఘనకార్యము" అనుచోట "లావుకార్యము" అని ప్రయోగింపఁబడుటచేతను, నాకీగ్రంథము కళింకోటయందు లభియించుటచేతను గవి విశాఖపట్టణమండలవాస్తవ్యుఁడైయుండునని తోఁచుచున్నది. కవిత్వమునుబట్టిచూడఁగా నీకవివరేణ్యుఁడు నూఱుసంవత్సరములకు లోపలివాఁడని బోధయగుచున్నది. గ్రంథమునుబట్టి కవిచరిత్ర మింతకంటె నెక్కుడుగఁ దెలియవచ్చుటలేదు.

ఈతనికవిత్వమునం దందందుఁ బూర్వకవివిరుద్ధములగుప్రయోగములు గానవచ్చుచున్నవి. అయినను శైలి ధారాళమై ద్రాక్షాపాకవిలసితమై యొప్పారుచున్నది.

సముచితవర్ణనములతో నీచిన్నికథ యేకాశ్వాసముగ రచియింపఁబడినది. కథ సుప్రసిద్ధమయి సర్వజనవిదితమయి యున్నది. ఇందుఁ గవి తులసీమాహాత్మ్యమును బ్రధానముగఁ జేసికొని రుక్మిణీసత్యభామల స్వభావవిభేదములను శ్రీకృష్ణునిమహాత్త్వమును జక్కఁగఁ బ్రదర్శించియున్నాఁడు. నీతిదాయకంబును భక్తిప్రతిపాదకంబును నగునీయుత్తమగ్రంథ మాబాలవృద్ధపఠనార్హం బైనదగుటచే నాంధ్రభాషాపతి కిదియు నొకనూతనాలంకారము కాఁగలదనునుద్దేశముతో దీనిం బ్రకటించితిని.

ప్రకాశకుఁడు.

శ్రీరామచంద్ర.

తులసీమాహాత్మ్యము

శ్రీరామాయనమోనమస్త్రిజగ ♦ చ్ఛ్రేయఃప్రదాత్రేస్ఫుర
న్నీరేజాయతలోచనాయ ప్రభు ♦ జ్జైత్రౌఘవిధ్వంసినే
కారుణ్యాంబుధయేక్షపాదవనితా ♦ కష్టాపహోదక్రియా
పారీణాయ నమస్సదా యనుచు లో ♦ భావించి సేవించెదన్.

చ. జనకుని యిల్లుసొచ్చి మను ♦ జత్వముచే విలువిల్లువిఱిచిం
దనర వరుండుగాఁ గని ము ♦ దంబునఁ దత్పతిఁ బొందఁ గాంతిం
జని బహుదైత్యసంఘములఁ ♦ జంపుచు లంకఁ జొచ్చి యుద్ధశా
నను బరిమార్చి లోకభయ ♦ నాశముచేసి సీతఁగొల్చెదన్.

సీ. ఏగుణాబ్ధిచిత్త ♦ మెవ్వేళ శ్రీరామ
పదపద్మసంభక్తిఁ ♦ బరగుచుండు
ఏకళానిధికీర్తి ♦ యెల్లదిక్కులయందు
విశ్రమించి జగంబు ♦ వెల్లఁజేసె
ఏదయాపరశాంతి ♦ యెన్నంగసహజశ
త్రుద్వంద్వములనెల్లఁ ♦ దాఁకకూర్చు
ఏశిష్టదర్శనం ♦ బెల్లజంతువులకుఁ
బాపసంహారంబుఁ ♦ బాఱఁద్రోలు

సగుణుఁ డాతఁడు సర్వశా ♦ స్త్రార్థవేది,
సంస్కృతాంధ్రకవిత్వవి ♦ చక్షణుండు
కాశ్యపాన్వయవార్ధిరా ♦ కామృగాంకుఁ
డనఁగ లక్ష్మణగురువర్యుఁ ♦ డలరుచుండు. 3

చ. అకరుణాంబురాశికిఁ బ్రి ♦ యుం బొనఁగూర్చుచునుండుఁ బత్నియై
లోకము మెచ్చఁగా నళిక ♦ లోచను బార్వతి ధాత వాణియున్
నాకపతిం బులోమజయు ♦ నాగశయానుని నబ్ధిజాతయున్
జేకొనురీతి నజ్జగతి ♦ సీతయె సీతయె సీతమాంబనాన్. 4

గీ. అమ్మహాత్ములకాత్మజు ♦ లగుచు వేంక
టార్యుఁడనఁగను నారసిం ♦ హార్యుఁడనఁగఁ
గృష్ణమాచార్యుఁ డనఁగను ♦ గీర్తిమూర్తు
లనఁగ వెలయుదు రార్యసే ♦ వార్హు లగుచు. 5

ఉ. వారల కగ్రజుండు నిజ ♦ వంశమహాకలశాబ్ధిచంద్రుఁడౌ
నారమహాత్ముఁడీతఁ డని ♦ సూర్యులు మెచ్చసమస్తశాస్త్రదు
ర్వారసమర్థతాచణుఁడు ♦ రామకథామృతతత్పరుండు నీ
ధారుణి వేంకటార్యుఁ డొక ♦ దైవముగాక నరుండె చూడఁగన్ 6

వ. అప్పుణ్యమూర్తి కనుజుండనై నరసింహాభిధుండ నగు నేను నారాయణ సంకల్పానుగుణప్రకాశితంబులై స్థావరజంగమాత్మకంబులైన జగంబులం దొక్కింత ప్రఖ్యాతంబైన భూలోకంబున జననాదివాహేష్టానుభవప్రసాదారోహణాలంకారధారణాదిసుఖంబులను మరణరణజ్వరాదిరోగ

దారిద్ర్యాదిదుఃఖంబుల ననుభవించువారిం జూచి యై శ్వర్యచిత్తుండనై యన్నదధిక్షీరఘృతాద్యనుభవంబున సుస్నానగంధాదులచే నజ్వలితంబై, సుఖంబులఁ గోరుచు దుఃఖంబుల నిరసించుచు శీఘ్రతరకరచరణాద్యవయవంబై చరియించుచున్న దేహంబు ప్రాణవియోగానంతరంబున దహనపాత్రం బగుటం జూచి తదాత్మవియోగం బెట్టిది యో, తదీయాత్మ యెట్టిఫలంబనుభవించునో యెఱుంగమి భయాక్రాంతచిత్తుండనై గురూపదేశంబునను భాగవతాది పురాణకథాశ్రవణంబునను దెలియు నని గురుల నాశ్రి యించుచుఁ దత్పురాణంబుల వినుచు వానివలన నారాయణ కథాశ్రవణంబును దన్నామస్మరణంబును దదాపాదకగ్రం థపఠనంబును దత్కథాపాదకగ్రంథకరణంబును భవభీతి హరణంబు లని తెలిసి తత్ప్రేమంబున శ్రీరామచంద్రపా దారవిందపూజాతత్పరుండనై భగవత్కథాప్రతిపాదకంబు గాఁ దులసీమాహాత్మ్యం బను గ్రంథంబు రచియింపం బూ నితి; తత్కథాక్రమం బెట్టిదనిన; పార్వతి తన పతివలన హ రిచరితంబులు వినుచు నమ్మహాత్మున కిట్లనియె. 7

ఉ. నాథ! భవత్ప్రసాదమున ♦ నాగశయానుని సచ్చరిత్రముల్
మాధవునామమంత్రమహి♦మం బఖిలంబును వింటిఁ దత్సమా
రాధనకుం బ్రధాన మను ♦ రంగతులసీదళ మంటివి; తత్ప్రభా
వాధికతత్త్వసంగమును ♦ మయ్యెడు నాకు నెఱుంగఁ జెప్పవే. 8

చ. అనవారుఁ డిట్లు పల్కె వన ♦ జానన తత్తులసీమహాత్మ్యమే
ఘనునకుఁ జెప్పఁగా నలవి ♦ గాదయినన్వినుఁ నాదునేర్పుటిం
పుననొక పూర్వవృత్తమతి ♦ పుణ్యతమంబుముదావహంబునై
తనరెడుదానిఁ జెప్పెదము ♦ దంబునఁ దేటపడంగ నంతయున్ 9

వ. తద్వృత్తాంతంబున నీవడిగిన యర్థం బంతయుఁ దేటపడుం
గావున విను మని యిట్లనియె. 10

సీ. పారిసాద వ్రజక ♦ వాట రత్నద్వార
భాసురద్వారకా ♦ పట్టణమున
నాదినారాయణుం ♦ డఖిలలోకేశ్వరుం
డపరిమేయుఁడనంతుఁ ♦ డైన కృష్ణుఁ
డఖిలవిశ్వముఁ దన ♦ యాజ్ఞచే నడపుచుఁ
బదియాఱువేలగో ♦ పవనితలకు
భర్తయై యెనమండ్రు ♦ భవ్యకాంతామణుల్
పట్టపుదేవులై ♦ పరగుచుండఁ
గనకకుండలమాలికాయు ♦ కంకణాది
భూషితుం డగు బుధజనుల్ ♦ పొగడుచుండ
సారసాక్షులు లీలవిం ♦ జామరములు
వీవ మణిసుందరంబున ♦ వెలయుచుండ. 11

ఉ. ఏమియ వారోవిచిత్రమిది ♦ యెన్నఁడుఁ గానము పద్మబాంధవుం
డేమిటికో మహీస్థలికి ♦ సిద్ధసమృద్ధికరప్రకాశుఁడై
ధీమణివర్యులారచను ♦ దెంచెడుఁ జూచితిరే యటంచు వా
రామని చెంది చూడఁ జతు ♦ రాననపుత్రుఁడువచ్చె భామినీ 12

సీ. తనమేనికాంతులు ♦ తనయశఃప్రభలతోఁ
కలసి నల్దిక్కులఁ ♦ గప్పుచుండఁ
దనజటాతతిరుచుల్ ♦ దనవీణహేమగం
దీప్తిచ్ఛాయలనుగూడి ♦ తేజరిల్లఁగ
దన బాహుదండముల్ ♦ దనవీణదండంబు
పగిది దీర్ఘంబులై ♦ పరగుచుండఁ
దనకంఠరవ మధురనా ♦ దంబును దనవీణ
నాదంబు నేకమై ♦ మోదమెసఁగ
దేహమున నూర్ధ్వపుండ్రముల్ ♦ తేజరిల్లఁగ
దులసిసరులును గొప్పలా ♦ నలినబీజ
మాలికలు దాల్చి హరిభక్తి ♦ మగ్నుఁడగుచు
నలినలోచనుకడ నిల్చె ♦ నారదుండు. 13

చ. అచ్చెరుపాటుఁ జెంది వన ♦ జాక్షుఁడు దిగ్గున లేచి వానికిం
జెచ్చెర వందనం బొనరఁ ♦ జేసి మహోన్నతపీఠ మిచ్చి మీ
వచ్చుటచేఁ గృతార్థత య ♦ వశ్యముగ గల్గెను మాకు భద్రమే
యచ్చపుఁబ్రీతిఁ దెల్పుఁడ ♦ యంచని వేఁడ మునీంద్రుఁ డిట్లనున్.

గీ. అంతయును నీదుకుక్షి నే ♦ యమరియుండు
నీవ యంతట నుందువు ♦ నిక్కముగను
నీవెఱుంగవె సర్వంబు ♦ నీరజాక్ష
తఱచి యడుగుట మాపయి ♦ దయనుగాదె. 15

చ. అనిసురహాని పట్టఁగ జ ♦ నార్దనుఁ డోమునినాథ నీమద
ర్శనముత్రికాలమంగళక ♦ రంబును బాపహరంబు మాపయిన్

తులసీ మాహాత్మ్యము

దనరుభవత్కృపారసము ♦ నన్ దయచేసితి రయ్య మీకు వం
దన మొనరింతునంచు వసు ♦ ధాస్థలిఁ జాగిలి మ్రొక్కి లేచినన్

వ. అమ్మునివరుండు దనకటాక్షవీక్షణంబులఁ బుఁరుక్త నుప్రభుం డైనహరిం గనకాసనంబునఁ గూర్చుండ నియమించి నం గూర్చుండె నయ్యిరువురన్యోన్యసల్లాపంబుల సంతుష్టాంతరంగులై యుండ నారదుండును నిజవల్లకీనినాదంబును దన కంఠనాదంబును నేకీభవించి మించ హరిస్వాంతంబున కనంతామోదంబుగాఁ జేయఁ బాడి యచ్యుతుని నమందానందకందళితచిత్తుం జేసి తదనుజ్ఞాతుండై చనునెడ.

ఉ. ఆమునినొక్కచోఁ గలిగి ♦ యచ్యుతనామము భక్తి మీఱఁగాఁ
బాడుచుఁ దత్ప్రభావమును ♦ భావమునం దలపోసి మెచ్చుచున్
వేడుకవీణ మీటుచును ♦ వింతఁగఁ జూచుచు మోము ద్రిప్పుచున్
జేడియ లేగి చెప్పఁగని ♦ చెచ్చెర భామగృహంబు కేఁగఁగన్

ఉ. ఆమునివర్యుఁ గాంచి వి ♦ నయంబున సాత్యభా
మామణి యర్ఘ్యపాద్యవిధి ♦ మానితరీతిఁ బూజచేసి స
ద్ధేమమహోన్నతాసనము ♦ తివ్వనిచ్చి వినమ్రగాత్రియై
నేమముతోడ మ్రొక్కుచును ♦ నేతయుదీవనలిచ్చియిట్లనన్

ఉ. భామరో యేమినువ్రతం ♦ బులు చేసితో యేమినోములన్
నీమముతోడఁ జేసితివో ♦ నీసిరి సంపద యెట్టిదానికిన్
నేమఱిఁ జూడలే దెచట ♦ నిక్కము నేఁ జొరరాని లోకముల్
సామజయాన లేకునికి ♦ సర్వము నారసి యెంచి చూచితిన్.

చ. అభినవరూపయౌవనము ♦ లాగనకుం గలవే? జాల దు
ర్లభములు రత్నహేమమణి ♦ రాజితభూషణముల్ లభించినన్
విభుఁడు మనోజ్ఞరూపగుణ ♦ విత్తకళాప్రవీణుఁడు దుర్లభం
బిభవరరూపయుక్తులును ♦ నేమివిధేయుఁడుగాక యున్నెడన్

గీ. ఇన్నియును నీకుఁ గల్గె నీ ♦ వింతదాన
వనుచుఁ బొగడంగవశమె? ♦ యంబుజాక్షి
రుక్మిణికిఁ గల్గెనేని న ♦ రుంము నీకు
చాయ నెనఁబాయ కుందువి ♦ ధేయుఁ డగును. 22

సీ. భాసురమణిరత్న ♦ బద్ధసౌధంబులు,
మణిహేమచిత్రిత ♦ మంటపములు
పద్మరాగచ్ఛాయఁ ♦ బరగువేదికలును,
వజ్రికవాటముల్ ♦ వసుగృహములు
పవడంపుగడపలు ♦ బహుభూషణంబులు,
రత్నాసనంబులు ♦ రాజ్యములును
బట్టుపుట్టంబులు ♦ బంధుజనంబులు,
దాసీజనంబులు ♦ ధాన్యములును
గనకవసనము లాదిగాఁ ♦ గలసమస్త
వస్తుజాలంబులును గల్గి ♦ వశ్యుఁడైన
భర్తయును గల్గె నీతోడఁ ♦ బడఁతులందు
సాటి యెవ్వరు గలరమ్మ ♦ సారసాక్షి. 23

వ. అనుచు నమ్ముని బహూకరింప సంతుష్టాంతరంగిణి యై
సత్యభామ యిట్లనియె. 24

చ. అనఘ భవత్కటాక్షమున ♦ నన్నియుఁ గల్గెను నాకు సత్ప్రపో
ధనుఁడవు సర్వశాస్త్రపర ♦ తత్త్వవిదుండవు గాన నీవెఱుం
గనివియు లేవు సవ్రతము ♦ గారవమొప్పఁగఁ జేయుబుద్ధినా
మానమునఁ బుట్టెఁ జెల్వమున ♦ మానముగానొనరింతు వేడ్కతోన్

ఆ. వె. అనిన మౌని పల్కె ♦ నమ్మానవతితోడ
వ్రతములుండ దొడ్డ ♦ వ్రతము గలదు
దాని నీవు సేయఁ ♦ దగుదువు సేయుమీ
యదియె సిరుల కెల్ల ♦ నాకరంబు. 26

వ. అది యెట్లంటేని. 27

సీ. తనపతి ♦ నతిభక్తిఁ ♦ దలయంటి నుదుటను
దిలకంబు దిద్ది మౌ ♦ క్తికకిరీట
ముఖబహుభూషణ ♦ భూషితుఁగాఁ జేసి
పొంబట్టుపుట్టముల్ ♦ పొసఁగఁ గట్టి
తాను స్నానము చేసి ♦ తగినభూషణములు
ధరియించి పతికి వం ♦ దనము చేసి
దోసిలి నిండఁగాఁ ♦ బోసి రత్నంబులు
మూఁడుప్రదక్షిణ ♦ ములను జేసి
పూజ్యుఁడైనట్టి యొకపుణ్య ♦ భూసురునకు
దక్షిణ యొసంగి భర్తను ♦ దానమిచ్చి
మరలి పతియెత్తుధన మిచ్చి ♦ మగని గొనిన
నపని నిది యిష్టపతిసిద్ధి ♦ యనువ్రతంబు. 28

వ. అనిన సద్దేవమునికి సత్యభామ యిట్లనియె. 29

క. శ్రోత్రియుఁడవు పరిజితష
ట్ఖ్యాతివవైభవుఁడ వమల ♦ చారిత్రుఁడ వి
ద్ధాత్రిని నీదానమునకుఁ
బాత్రులు నీకన్నఁ గలరె ♦ భవ్యచరిత్రా. 30

గీ. కాన మీరు మమ్ముఁ ♦ గరుణించి యిద్దాన
మును ననుగ్రహించి ♦ కొనఁగవలయు
ననుచుఁ దరుణి వేఁడ ♦ నౌఁ గాక తెమ్మని
మునివరుండు పలుక ♦ మోదమునను. 31

సీ. అందెలు పాదంబు ♦ లందు మ్రోయఁగ హేమ
కాంచీమణులకాంతి ♦ కటిని మెఱయఁ
గమనీయరత్నకం ♦ కణములు మ్రోయుంగఁ
దడఁబడి జడయొద్ద ♦ ముడి వడంగఁ
దనుమధ్య మొక్కింక ♦ తఱి బెణుకుచు నుండఁ
జక్కనిహారముల్ ♦ చిక్కువడఁగఁ
దనమృదుపదములు ♦ తడఁబడు చుండంగఁ
బయ్యెద జార సం ♦ భ్రమముతోడ
ముఖమున నను స్వేదబిందువుల్ ♦ ముత్తియముల
పగిదిఁ దళుకొత్తఁ గన్నుల ♦ నగవు దోఁప
వనజనాభునికడ కేగి ♦ వారిజాక్షి
వినయమున మ్రొక్కి నిలుచున్న ♦ విభుఁడు చూచి. 32

గీ. ఇందువదనరో మేనెల్లఁ ♦ గందుచుండ
నిచటి కేతెంచుటకుఁ గత ♦ మేమి లాపు
కార్య మొక్కటి తలఁచిన ♦ కతనఁ దోఁచు
చున్న యది తెల్పు మన భామ ♦ యనుచు వచించె. 33

గీ. నాథ! మీచెట్టఁ బట్టిన ♦ నాఁటనుండి
కోరికలు నాకు సమకూరెఁ ♦ గోరినట్లు
మనవి యొక్కటి కలదయ్య ♦ మాన్యచరిత
చిత్తమున నుంచి యది విన్న ♦ సింపవలయు. 34

చ. సురమునివర్య ప్రేమనొక ♦ సుప్రతిమానతియిచ్చె నాకు భా
సురముగ నావ్రతంబు గను ♦ సూదన సత్ప్రతిబుద్ధిగల్గె నా
దరమున నావ్రతంబు సుప ♦ థంబుగ సాంగముగాఁగఁ జేయవే
తరుణి తలంపుఁదీర్పఁగ వి♦ధాయకమౌఁగద భర్త కెన్నిటన్ 35

వ. అనిన సత్యభామపలుకులకుఁ గృష్ణుం డిట్లనియె నార
దుండు సర్వశాస్త్రతత్త్వజ్ఞుండును త్రికాలవేదియుం గావున
నమ్మహాత్ముం డానతియిచ్చినవ్రతంబు నీకవశ్యకర్తవ్యంబు
దానికి లోపం బెద్దియేని గల్గినం దెల్పు మది సమకూర్చెద
ననిన సత్యభామ యిట్లనియె. 36

క. చతురాననాంగసంభవుఁ
డతిమానముతోడఁ జెప్పె ♦ నాత్తశరణ్యా
పతిదానం బిమ్మని స
మ్మతిపడి దానికిని మీరు ♦ మన్నింపవలెన్. 37

సీ. అన విని హరి పల్కె ♦ నమ్మానవతితోడ
దానము నన్నియఁ ♦ దలఁచినావె
చారువిలాసినీ ♦ సరససల్లాపసం
సక్తచిత్తుండను ♦ సకియ నేను
స్నానసంధ్యాద్యను ♦ ష్ఠానోపవాసంబు
లను జితేంద్రియుఁడైన ♦ ఘనుఁడతండు
పెద్దనామంబులఁ ♦ బెట్టించునో లేక
మెడనిండఁ బూసలఁ ♦ దొడుగు నేమొ
స్నానములు మాటిమాటికిఁ ♦ జేయుమనునొ
ముక్కు బిగఁబట్టి ప్రాణాయామ ♦ సుశిక్షమండ
జపములను బెక్కువిధముల ♦ జరుపుమనునొ
దివ్యదేశంబులం జెల్లఁ ♦ దిరుగు మనునొ. 38

వ. అయినను నీ తలంచిన కార్యంబు బలినాగ్యంబు గావున నియ్యకొంటి నీ తలంపుఁ దీర్చెదమ్మని హరి సన్నద్ధుండైన సత్యభామ యిట్లనియె. 39

చ. అనఘచరిత్ర మీకరుణ ♦ నంతయు లేనిధనంబు గల్గె నా
ఘనునకు దానమిచ్చితిఁ ♦ గనమి యుదక్షిణ మేను గొందునా
తనకిఁ భవత్సమానముగ ♦ ద్రవ్యమొసంగి కృపాలలామనీ
మనమున నున్నపంది యము ♦ మాను నమ్ముమురమ్మనె
[మ్మిత్తోన. 40

ఆ. వె. అనుచు సత్యభామ ♦ హరితోడఁ దెల్పి య
ట్యంజనం బొనర్చి ♦ భాసురముగఁ

గనకభూషణాది ♦ కలితఁ జేసి
యున్నతాసనమున ♦ నుండఁజేసి. 41

క. తానును శుచియై మణిమయ
నానాభరణములఁ దాల్చి ♦ నవ్వుచు మదిలో
దానంబిచ్చెద రమ్మని
మానికి రత్నాసనంబు ♦ మగువ యొసంగెన్. 42

వ. అయ్యవసరంబున నయ్యిరువురు నన్యోన్యాభిముఖంబుగఁ గూర్చుండి హిమవదింద్రనీలభూధరంబుల కరణిం బ్రకాశించిరి. సత్యభామయుఁ దనవిభుని దోసిట రత్నంబులు వోసి ప్రదక్షిణత్రయం బాచరించి పుత్తడిపళ్లెరంబునఁ గనకకలశోదకంబుల నారదుపాదంబులఁ గడిగి బహుకనకరత్నమాణిక్యంబులు దక్షిణలొసంగి విభునిహస్తంబు నారదునిహస్తంబునం దునిచి జలంబులు విడిచినం బరిగ్రహించి నారదుండు సంతుష్టుండై నవ్వుచు నిట్లనియె. 43

ఆ. వె. నవతులిందు లేరు ♦ నన్యకేదక్షిణ
భాగ్యరాశియైన ♦ పరమపురుషు
వేదవిదులకైన ♦ విజ్ఞానులకునైన
నందరాని వేల్పు ♦ నందఁగంటి. 44

క. పతిదానం బిచ్చుట నీ
పతులితసత్కీర్తిఁ బడయు ♦ మతివరో యిఁక నా

కలికాలం బాయును నా
మతి వచ్చినపగిది బోదు ♦ మాధవుతోడన్. 45

చ. అనిమునిపల్కు యేమిదను ♦ జాంగకపోదము లెమ్మటన్న న
న్వనరుహలోచనుండు ముని ♦ వర్యునితోడ జనుదేర నత్తపో
ధనుడునునై జపీణ నగ ♦ ధాత్రిభుజంబువనుంచి యొక్కవీ
ధినిజమదెం చెమాధవును ♦ ధీమణిన మ్మొదవం ముబల్లుచున్ 46

సీ. భామామనోజ్ఞమూ ♦ డామణి గొనరమ్మ
రత్నభూషలొసంగి ♦ రమణులార
అనురూపరూపనా ♦ యకమణి గొనరమ్మ
కనకరాసు లొసంగి ♦ కాంతలార
దానసంతాన సిం ♦ తామణి గొనరమ్మ
విలువసొమ్ము లొసంగి ♦ వెలదులార
వరగోపగోపికా ♦ వ్రజమణి గొనరమ్మ
విలువెత్తుధన మిచ్చి ♦ నెలతలార
సుందరుడు శుభసంపన్న ♦ మందిరుండు
దుర్లభుం డయ్యు సులభుడై ♦ తోచినాడు
శ్రీనివాసు నాత్మీయుగా ♦ జేసికొనగ
ధనము గలవారు రారమ్మ ♦ తరుణులార. 47

క. ధీరుని గమనీయశుభా
కారుని లోకైకసౌఖ్య ♦ కారుని జగధా

ధారుని దరుణీజనశ్రేం
గారుని నరిధనము లిచ్చు ♦ కామిని కిత్తున్. 48

శా. కృష్ణుండీతఁడు వీనిఁ గొన్నసతి స ♦ త్కీర్తింగనున్ లోకవ
రిష్ణుం డీతఁడు వీనిఁ గొన్నసతి సు ♦ శ్రేయస్స్థితిం జెందు భ్రా
జిష్ణుం డీతఁడు వీనిఁ గొన్నసతి భా ♦ సిల్లుం గళాధామయై
విష్ణుం జిష్ణుని గృష్ణునిత్తు నరిగా ♦ వి త్తంబు నాకిచ్చినన్. 49

క. హరిగలచోటున విడువక
సిరి యుండు నటంచు బుధులు ♦ చెప్పఁగ వినరే
హరిమధ్యలార మీరీ
హరియెత్తు ధనం ♦బొసంగి ♦ హరినిం గొనరే. 50

గీ. అనుచు నింటింటఁ దిరుగంగ ♦ హరియుఁ దాను
దిరుగు ముని వెంట భక్తివి ♦ ధేయుఁ డగుట
దానమిచ్చిన నమ్మునఁ ♦ దగుకునంచు
బద్ధుఁడయ్యెను గృష్ణుండు ♦ పద్మనయన. 51

ఉ. అప్పురిఁ గాంతలెల్లరుమ ♦ హాయతసౌధములెక్కి నారదుం
డెప్పుడు వచ్చె నీవ్రతము ♦ నేటికిఁ జెప్పెను సత్యభామయే
చొప్పున నిచ్చె మానిసఁధు ♦ సూదనునమ్మెదనంచుఁ ద్రిప్పగా
జొప్పడనేలకృష్ణుఁడిది ♦ చోద్యమటంచునఁ జూచిరయ్యెడన్ 52

వ. అయ్యవసరంబున సత్యభామ నిజసఖీజనంబులవలన నార
దునిం బిలిపించి యిట్లనియె. 53

ఉ. చాలుయతీంద్రమాశిభుని ♦ సాటిలతాంగలునవ్వుచుండనీ
లీలను వీథివీథులఁ జ ♦ రింపుచు నమ్మెద నంచుఁద్రిప్పగా
మేలె ధనంబునాకడను ♦ మిక్కిలిమూల్గుటమీఁ రెఱుంగ రే
తాలిమిమాలివమ్మిటులఁ ♦ తండటఁబెట్టుటమీ కున్యాయ మే 54

కం. వ్రత మనుచుఁ దలిపి నను స
మ్మతిపడఁగాఁ జేసి కపట ♦ మార్గమునను నా
పతిదానముఁ గొని తుదకీ
గతి నన్నవమానపఱుపఁ ♦ దగునె మునీంద్రా! 55

ఆ. వె. తపసివయ్యు నాత ♦ తాయివై యవరోధ
జనము రచ్చఁ బెట్టఁ ♦ జనునఁటయ్య
వేడుకకును బిల్చి ♦ వెక్కిరించుట నీకుఁ
దగునఁటయ్య పెద్ద ♦ తనమటయ్య. 56

చం. వరసతి నైన నాకు సరి ♦ వారలలోఁ దలవంపు లయ్యె నీ
చరితమెఱింగి నీపలుకు ♦ సత్యమటంచు నమ్మి చాలఁ దాం
దరపడి ప్రాణనాథుఁ డటు ♦ తెప్పఁ దలంపక ధారవోసితిన్
హరిహరి! మేఁకవన్నె పులి ♦ వైతివిదేమిటికయ్య నారదా 57

ఆ. వె. అనిన మాసి వల్కు ♦ నలుక నీకేటికి
విభుఁడు వలసెనేని ♦ వీఁ డొత్తు
ధన మొసంగి నాథుఁ ♦ దరుణిరో కొనుమమ్మ
నీకె యిచ్చువాఁడ ♦ నిక్కముగను. 58

క. అని యిట్లు మానిని పల్కఁగ
ఘనసత్వుం డెప్పించి యొక్క ♦ కడఁ దా విభునిం
గనకమ్ములు మణులు రత్నము
లును మును నొకదెసను బోసి ♦ లోపంబైనన్. 59

క. తన మందిరమునఁ దన రే
ఖన ముల్లను దెచ్చి వైన ♦ దానికి సరిగాఁ
దన విభుఁడు తూఁగకున్నను
విను మానమున సత్యభామ ♦ విస్మయపడియెన్. 60

శా. సత్రాజిత్తనయం తకాక్ష్య మనశిప్రా ♦ జాంబూనదస్వర్ణముల్
గాత్రిస్త్రీ ప్రేమ పొసంగె జాంబూనదమున్ ♦ భోజాక్షి తెప్పించి మా
మిత్రార్థంబును వైచె వైచినను దా ♦ పెచ్చైనను దుండదనీ
చిత్రాంగోమను సత్యభామ మది తోఁ ♦ జింతించి శీఘ్రంబుగన్. 61

మ. పతితో నిందిరపురంబు మాడఁజరినం ♦ బాగారిసద్భక్తిం దం
పతులం బూజసేయు నిచ్చినదన్న మునిశ్రేష్ఠ ♦ మనస్తోమమున్ ప్రించి వా
సతికిన్ ప్రీతి పొసంగె యున్నహారిత ♦ స్సర్వంబుఁ దెప్పించి మా
పతి వైచెన్ సరి తూఁగకుండెను గళా ♦ సంపూర్ణచంద్రాననా

మత్తకోకిల.

ధర్మసూనుఁడు రాజసూయము ♦ దారబుద్ధిని జల్పు మర్త్య
ధర్మమూర్తికిఁ గృష్ణమూర్తికి ♦ దల్చి యిచ్చె ననంతమౌ
ధర్మరాశిని గృష్ణుఁ డంతయు ♦ భామకిచ్చెను బ్రేమ నా
భర్మ మంతయు వైచినం బతి ♦ భారమైకనుపట్టినన్. 63

క. నరకాసురుని జయించిన
తఱిఁ దెచ్చిన ధనము లెల్లఁ ♦ దఱికిచ్చెను సా
దరమునను వా[illegible] వైచిన
సరిగాఁ దూఁగక యొకింత ♦ స్వల్పంబైనన్. 64

సీ. మఱియు నందుల గొందుల ♦ నరసి యరసి
సర్వమును దెచ్చివైచెని ♦ స్సంశయముగ
దానికిని దూఁగకున్న న ♦ త్తరుణి తనదు
దేహమున నున్న నగలెల్లఁ ♦ దీసి వైచె. 65

చ. అవియును జాలకున్నఁ దన ♦ యాప్తజనంబు ధనంబు నాప్తులున్
నవినయమొప్పఁ దెచ్చిరది ♦ చందము గాన నాత్మఁ దలంచి వైవదా
నవిభుఁడు తూఁగఁ డయ్యె నఖి ♦ లాంబుజనాభుఁ డహో కుక్షి నుండమూ
నవులకుఁ దూఁగ నశక్యమగు ♦ న విననాడక మేలుఁ గల్గునే. 66

ఉ. ఎంతధనంబు వైచినను ♦ పెంపు గనింతో సరిగాక యుండె నే
తంతువు మూఁడి నాఁ డవత ♦ దెల్పెనో యిట్లనుట్లు దానికే
పాతిపము దీరఁబోలుఁ బగ ♦ వారును దైవము నేమ యయ్యనా
కాంతుపి గోలు పోతినని ♦ కంమ హనుండము నింద్రుఁడిట్లనెన్.

మత్తకోకిల.

భామ పట్టపుదేవి రుక్మిణి ♦ పత్నులందుఁ బెద్దయుం
బ్రేమతోఁ దనభర్త కెప్పుడుఁ ♦ బ్రీతి సేయుచు నుండునా
కామినీమణి దర్శనం బొనరింపుమిఁక ♦ కల్గె నేని సమంబుగా
నీమనోహరుతోడఁ దూఁగును ♦ సత్కృపం బటు సేయవే.

చ. అట విని సత్యభామ తన ♦ యౌవనమించుక వంచి నేమహో
ఘనతరభోగభాగ్యములు ♦ గల్గియు నంబుజగన్నుఁడోఁచినన్
వినయముతో విభుండనను ♦ వేఁడుచునుండఁగ సాటివారికిం
జెుగ ఘనత్వమెత్తి నొక్కరు ♦ నీమణి వేఁడఁగ నెట్లుపోయెదన్

ఉ. ఐనను గోద ముంచు విన ♦ యంబునఁబోయి నేని నాసరో
జానన కేను మొక్కవలె ♦ నంగద మొక్కనింతిచాలన
నాత్రముఁ జేసిపిత్రి నను ♦ మన్ననసేయునో లేక యిట్లు నే
నీంత నేగి నాననుచుఁ ♦ దేలికఁ సేయునో యుంచుఁ బల్కఁగన్.

మ. వినుమీరుక్మిణి శాంతమూర్తి యుగ్రపా♦ విస్తారవారాశిపా
వనచారిత్రియు దీనరక్షణకళా ♦ పారీణ నీవేగి మొ
క్కిన దోసంబిసుమంత లేదుజనులె♦ గ్గింపంగ నేలమ్రొక్కమి
వినమే కార్యముగల్గుచోట నెటుగ♦ ర్వింపంగనన్ పల్కలన్

సీ. అని దేవముని పల్క ♦ నంగీకరించి యని సత్య
భామ కాంతలు పార్శ్వ ♦ భాగములను
జనుదేర రుక్మిణి ♦ సతిగేహమున కేగి
మణిహేమచిత్రి ♦ మంటపమున
రత్నాసనంబుల ♦ రమణులనేకులు
సర్వోపచారముల్ ♦ సల్పుచుండఁ
దగినభూషణములు ♦ ధరియించి తనమనో
హరురాకఁ గోరి యు ♦ త్తెనువుమాచు
చున్నరుక్మిణికడ కేగి ♦ యువతులెల్లఁ
జూచుచుండంగ షడ్ధరి ♦ సుదతిపగిది

గంధసూత్రైకశేషమై ♦ కరము లెత్తి
మ్రొక్కి రుక్మిణి దీవించి ♦ ముదితతోడ. 72

శా. ఏరా నిన్నడఁబాసి కృష్ణుఁ డెటకే ♦ నేతెంచెనో నీపయిం
బ్రేమం జూపక యుండెనో నిజమనో ♦ భీష్మంబులం దీర్పఁడో
భామా భూషణరిక్తవేషవసనం ♦ భ్రాంతిం బ్రచింతింపఁగా
నేమో చెప్పుమఁటన్న నిట్లనియెఁ ♦ య్యశ్రుక్లిన్నదీనాస్యయై.

ఉ. అక్కరొ వచ్చి చెప్పెఁ జతు ♦ రాననపుత్త్రుఁడు నేను వేఁడఁగా
నొక్కమహావ్రతం బిది మ ♦ హోన్నతభూషకరంబటంచు నే
మక్కువ నావ్రతంబు సుర ♦ మౌనికితంబుఁ జేయుచుండఁగా
నొక్కొకొ యంత పుట్టెఁ గరు ♦ ణోదధి నీవది తీర్పఁగావలెన్

వ. అది యెట్లన్నఁ దనవిభుని సర్వభూషణభూషితుం
జేసి భూసురునకు దాన మిచ్చి మగుడ నవ్విభు నెత్తుధనం
బొసంగి తనవిభునిం గొనవలయు నీవ్రతంబు సేసినసతి సక
లసామ్రాజ్యలక్ష్మీవివిధవైశ్వర్యంబులు గలిగి రూపయౌ
వనసంపత్కళాపూర్ణయై విధేయుం డగుభర్తతో సుఖం
బుండు నని యానతిచ్చిన నట్ల సేయుదు నని మనకంద
ఱకు నాఫలంబు సిద్ధింపఁ గోరి నారదునకు మనవిభుని దాన
మిడి వానిమెత్తుధనం బిచ్చుటకు నాభవనంబున నున్న
ధనంబంతయు వైచి చాలకున్న నాయాభరణంబులు వైచి
నం జాలకపోయె. ఎల్లవారిధనంబులు దెప్పించి వైచినం
జాలవయ్యెం గావున నీవు పట్టంపుదేవివియు నగ్రమహిషి
వియు మాకందఱకుఁ బూజ్యవుం గావున నీధనంబు తృణం

మైన నందుఁ గలసినఁ దూఁగి మనవిభుండు మాకు సిద్ధిం
చు నని సత్యభామ చెప్పిన రుక్మిణి యిట్లనియె.

ఉ. వింటిరె కాంత లెల్లరిది ♦ వింతగ నున్నది సత్యభామ కే
గంటికిఁ గానరాను సరె ♦ కాంచెనె యాతని తల్లిదండ్రులన్
గంటికి రెప్పమూడ్కి బలె ♦ కౌతుక మొప్పఁగఁ బెంచు
(వారి; మా
వంటి చెలుల్ మనోహరుఁడు ♦ వశ్యుఁడటంచును దానమిచ్చినన్
మింటనుమంట మేలనుచు ♦ మెత్తురె దీనివచించి చెప్పరే. 76

చ. తగుదురు దానమీయఁదలి ♦ దండ్రులుఁ, బట్టపుదేవియైనఁ దాఁ
దగుదునటంచు భామ సరి ♦ దానము నంగెను, దేవమౌని యే
పగిదిని బట్టె శాస్త్రములు ♦ పారఁగఁ జూచినవాఁడనంచు నీ
జగములనెల్లఁ జెప్పఁదన ♦ శాస్త్రము లేమిని నేమితప్పినన్. 77

ఆ. వె. తనకు భామపైని ♦ దరిని మోహంబు
గలిగెనేని దనకుఁ ♦ గలధనంబు
లీయరాదొ దాన ♦ మిచ్చినదాఁకిఁ
దగుదు ననఁగ హరికిఁ ♦ దగునె చెప్పుఁడు! 78

క. సురముని వ్రతములు సెప్పినఁ
దురతుఁడు దానమీయ ♦ దొరికె నటంచున్
త్వర ముని దానము పట్టుట
హరి తగుదు ననుటయు విసన ♦ నార్యులు నగరే. 79

క. అనురాగంబున వలచిన
వనితలు తన్నొకరికీయ ♦ వల్లె యనరే

కనికరమునఁ జెప్పరుగా
కనుదినమొక యూరఁ గట్టె ♦ లమ్ముత్రురారే. 80

చ. విభుఁడెటనేని నున్నఁ బది ♦ వేఁదిమాకును, నేఁటిదాఁక భా
మభవనవాసుఁడయ్యెఁ గక ♦ మానిమరంబునునుండుగాక యీ
రభసము లేల మాకు ధన ♦ రాసులు లేవనితా నెఱుంగు మే
లుభళి మనోహరున్ మునివ ♦ రున్ గొనిపొమ్మనుఁ డిచ్చ
(నంనుకొన 81

ఆ. వె. పెండ్లినాఁడు మేనఁ ♦ బెట్టినసొమ్ములు
కంటె నొక్కపిన్న ♦ కాసుగాని
యెవరిసొమ్ము లేమి ♦ యెఱుఁగను నారదుం
డెఱుఁగఁ జేమి భామ ♦ యెఱుఁగకున్న. 82

ఆ. వె. ఐన నాకుఁ గలుగు ♦ నంత దెచ్చెద నీవు
చనుము వెనుక నను చుఁ ♦ జనవు మీఱఁ
బలుక భామ మాఱు ♦ పలుకక చనుదెంచె
జవము మీఱ నాత్మ ♦ భవనమునకు. 83

ఉ. అంతట నప్పుదర్భవసు ♦ ధాధిపనందన స్నాన మాడి య
త్యంతమనోజ్ఞభూషణము ♦ లందముగా ధరియించి మోమునన్
వింతఁగ బొట్టుదిద్దియొక ♦ వింతదుకూలముఁ గట్టి మందిరా
భ్యంతరవాటికన్ దులసి ♦ వజ్జకునేగి నమగ్రభక్తితోన్. 84

ఆ. వె. తరువులెల్ల వెంటఁ ♦ దగిలి తిరుగఁగఁ బ్రి
దక్షిణత్రయంబుఁ ♦ దనరఁజేసి

పరిణతిఁ జేసి చాలఁ ♦ బ్రార్థించి విభునకుఁ
దగునటంచు నొక్క ♦ దళముఁ గోసె. 85

క. ఆదళము పళ్లెరంబున
సాదరమున నునిచికొని పి ♦ శాలాక్షులతో
వేదండయాన చనియె ర
మాదేవి యనఁగ భామ ♦ మందిరమునకున్. 86

క. ఆమందిరమున నొక్కెడ
సోమోపలరచితచిత్ర ♦ శోభిత మగున
ద్దేవమహామణిమంటప
సీమకు నతిభక్తితోడఁ ♦ జేరఁగ నరిగెన్. 87

చ. చనియుటఁ గాంచియారమణి ♦ సారసలోచన శత్రుమోచనుం
ఘనుఁ డగు నారదుం గలహ ♦ కర్మవిశారదు భక్తితోడ వం
దన మొనరించినం గడుము ♦ దంబున దీవనలిచ్చి దేవతా
మునివరుఁ డిట్లు పల్కెఁ దన ♦ మోమున హాసము దోఁచు
(చుండఁగన్ 88

సీ. వినవమ్మ రుక్మిణి ♦ విభుని దానమొసంగె
సాహసంబున నాకు ♦ సత్యభామ
తిరుగ నాతనితోడ ♦ సరిధనం బిచ్చిత
ద్విభుఁ గొన నాత్మమం ♦ దిరమునఁ గల
ధనమెల్లఁ జాలక ♦ తనబంధుమిత్రాది
ధనము లెల్లను వైచి ♦ తగకయున్నఁ

దనయింట నెప్పుడుఁ ♦ దనరుభూషణములు
వైచి వించుక ♦ వాసితగ్గఁ
గాన నీధన మించుక ♦ కలిసెనేని
వనజలోచనుతోఁ సరి ♦ వచ్చు ననుచుఁ
దలఁచియున్నది కృష్ణుండు ♦ వలసెనేని
తరుణి కొనవమ్మ భామ మా ♦ దంబు నొంద. 89

చ. అననిటువల్కి రుక్మిణి మ ♦ హాత్మ్యక మా కుధనంబులెట్లు గ
ల్గెను వంశజాతుఁడెప్పుడును ♦ కించుక భామకుఁ దక్కునన్యభా
మినికి నొసంగెనే ధనస ♦ మృద్ధులు గల్గినవారు దీర్ఘనో
పాసనిదీర్ఘమానసుల ♦ భంబగుటెట్లును నీంద్ర తెల్పవే. 90

ఆ. వె. విభుఁడు విడువరాని ♦ విత్తంబు దలపోయ
విభుఁడు నవతు లేసి ♦ విలువనొప్పు
భక్తి గాక ప్రాణ ♦ భర్తను గొనుపాటి
వస్తువేది కలదు ♦ వనజలఘునా. 91

ఆ. వె. విభుని వేఁడునోము ♦ విభవవిస్తారంబు
మగనితోడినోము ♦ మంగళంబు
భర్త నెనసి యుంట ♦ భామకు భాగ్యంబు
హృదయనాథు నిచ్చు ♦ టేటివ్రతము? 92

ఆ. వె. అన దివ్యమౌని ♦ యమ్మానవతిఁ జూచి
భామ నాకొసంగెఁ ♦ బరమపురుషు
బల్మి గొనఁగ లేము ♦ పలుకులఁ బనిలేదు
విభుఁడు వలసెనేని ♦ విత్తమిమ్ము. 93

వ. అనుటయు సురమునిం జూచి రుక్మిణీదేవి యిట్లనియె. 94

చ. మునివర యేమి నేరరతి ♦ ముగ్ధలటం దనుమాయ చేసి మున్
వినవిచిత్రంబుఁ దెల్పినప్పని ♦ నీపతిఁ దోడ్కొని పోదునంచు నీ
మనమున నెంచితే మొయిఁక ♦ మాయె మొనట్టఁగోనసాగదయ్య
[యిం
వనజదళాక్షుతోఁ దులకు ♦ వచ్చెడు వస్తువుఁ దెచ్చితి జుమీ. 95

వ. అని కృష్ణమూర్తికిఁ బ్రదక్షిణత్రయం బాచరించి ప్రణామిల్లి సాంజలియై దేవా పురాణపురుషోత్తమా, వేదాంతవేద్యా, దీనజనావనచణా, అఖిలజగదాధారా, అఖిలాండకోటిబ్రహ్మాండనాయకా నీప్రభావం బేరికిం దెలియ శక్యంబు నీవు జగత్కారణుండవు చరాచరజంగమాత్మకంబులైన లోకంబులు సత్వరజస్తమోరూపుండవైన నీవలనం బుట్టి పెంపుమిగిలి విలయంబునొందు. భవదీయమాయాతిరోహితులైన చేతనులు నిన్నుం గానలేక యహంమమతాభిమానంబులకు లోనై యుండుదురు. నీవు నిర్వికారుండవు నిర్గుణుండవు నిష్కళంకుండవు నిస్సంగుండవు నిరంజనుండవు. భవదీయపాదారవిందాసక్తభక్తిం జెలిసమహాత్ములు యుష్మదనుగ్రహసంపాదిత జ్ఞానచంద్రికానిరస్తసమస్తభవాంధతమస్కులగుచు నిన్నుం గాంతురు. బ్రహ్మాదిచరాచరసాగరగిరినదీవనయుక్తసమస్తలోకంబులుం గుక్షినిక్షిప్తంబులై యున్ననీకు నశ్వరస్వరూపంబు

త్రైనకాంచనమణిరత్నాదిహేయపదార్థంబులు సమానంబు లగునే. నీకటాక్షంబు గలిగెనేని ద్రవ్యంబైన మహామేరువున కగ్గలంబగుం గావున మమ్ముం గృపసేయు మని ప్రార్థించి యత్తులాగతం బైనద్రవ్యం బంతయుం దీసివైచి పతిం దలంచుచుం బుత్తడిపళ్లెరంబుతోడ నవ్యతులసీదళంబును దులయం దుంచిన దానితో నయ్యనంతుండు సమంబుగాఁ దూఁగినం జూచి యానందించి నారదుండు మహాప్రసాదం బని యత్తులసీదళంబుం బరిగ్రహించి నేత్రంబుల కద్దుకొని శిరంబున ధరించుకొని భక్తిపారవశ్యంబునఁ దన్మహిమంబులం బాడుచు నటనంబులు సలుపుచు ధన్యుండ నైతి నని యుల్లసిల్లె. 96

చ. ధనమతి విస్తరంబుగ ము ♦ దంబున భామయొసంగ గౌరవం
బునఁ గనుపట్టె; రుక్మిణివి ♦ భుఁ డుక్కృపన్ మముఁ జూడి గౌరవిం
చిన నిదె చాలునంచుఁ దుల ♦ సీదళ మొక్కటివైవ లాఘవం
బునఁ గనుపట్టె శౌరి; ధన ♦ మూలము లాగురుతా లఘుత్వముల్

ఉ. మెట్టులరీతి ద్రవ్యమున ♦ మిక్కిలి భామ యొసంగె దానికిన్
గట్టిగ వ్రీలఁగల్గినయ ♦ గిందము నిన్ దులసీదళంబుతో
మట్టముగాఁగఁ జేసితివి ♦ మానిని శౌరిమనంబు నీవయిం
బట్టెనుగాని యన్యలకుఁ ♦ బట్టెనె యంతటిభాగ్య మిందిరా.

వ. అని మఱియు సత్యభామం గనుంగొని నాయనుమతి మహావ్రతంబు సలిపితివి. నీపుణ్యవశంబున నది సాంగం బయ్యెఁ

గావున నీవును, రుక్మిణియు సకలసౌభాగ్యసమృద్ధిం గాంతురుగాక యని యాశీర్వదించిన సత్యభామ యవనతవదనయై ప్రాణేశ్వరునకు నమస్కరించి రుక్మిణిం గౌఁగిలించుకొని యిట్లనియె. 99

క. పరమేశ్వరుండు పతిగాఁ
బరమేశ్వరి సవతియైన ♦ భాగ్యముఁ గనియుం
గరువంబుఁ జెంద యీగతి
పరిహాసంబులకుఁ బాలు ♦ పడితిని దుదకున్. 100

ఉ. అక్కరొ నేను నాసవతు ♦ లందఱలోనఁ బ్రధాననంచుఁ బెం
పెక్కినదాననంచు భ్రమి ♦ నుంటిఁ గన్నులఁ గానైతి నీ
చక్కనిశీలమున్ సుగుణ ♦ సంపదయున్; నను నాదరించి నా
తక్కినచేఁతలన్ హృదిఁ ♦ దప్పు క్షమింపఁగదమ్మ మ్రొక్కెదన్

సీ. ఎవఁడు సర్వప్రదాతయా ♦ యీశ్వరుఁడో
తలఁప కాదివ్యమూర్తినే ♦ ధ్యానవిడిచి
యభిమతార్థంబులను జెంద ♦ నాసపడితి
నిట్టు లగునంచు నిందాఁక ♦ నెఱుఁగనైతి. 102

గీ. అనిన రుక్మిణి యాభామ ♦ ననునయించి
పతి లభించెను సువ్రత ♦ ఫలము దక్క
దివ్యమౌనీంద్రు నాఁటిఁ ♦ దీర్చుటయ్యెఁ
జెల్లెలా యింక నీవు చిం ♦ తిల్లనేల? 103

గీ. సాధురక్షణదీక్షాస♦నాథునికిఁ
దరుణి నానాథుఁ డనుకొంట♦దప్పుగాదు
సర్వసముఁడైనయీయదు♦చంద్రమూర్తి
నాకనంగ నేమిటికి జగ♦న్నాథుఁడమ్మ. 104

వ. అని సత్యం దేర్చి తోడ్కొనిపోయి భగవానుం డగువిభు
నకుఁ బ్రదక్షిణనమస్కారంబులం గావించి నిలుచుటయు
నారదుం డానందపులకాంకితవిగ్రహుండై రుక్మిణీసత్యల
స్వభావపరిశీలనముం గావించుటకై శ్రీకృష్ణుం డొనరించిన
యుపాయంబునకు మెచ్చుకొనుచు నాదేవదేవుని పరమా
ద్భుతదివ్యలీలల మనంబున భావించుచు భక్తిపారవశ్యం
బున నిట్లని స్తుతియింపం దొడంగె. 105

దండకము—శ్రీమన్మహేంద్రాదిబృందారకానందసంధాయకా
శత్రుదైత్యార్తిసంధాయకా భక్తరక్షానుసంధాయకా
మౌనిరాణ్మానసాంభోజవాసా యహో శ్రీనివాసా లసత్పీత
వాసా త్రిలోకీవికాసా కృతస్వాశ్రితాపన్నిరాసా జగ
ద్వాస పద్మామనోల్లాసకృద్దివ్యవేషా సదాసత్యభాషా
యహో లోకరక్షామనీషా సువేషా విదోషా సదాతోష
లక్ష్మీముఖాంభోజలోలా సమద్భక్తపాలాపరిక్లిన్నభూతాను
కంపావిశాలా నమల్లోకపాలా శరచ్చంద్రఫాలా సురా
రాతికాలా యహో నందగోపాలబాలా రమామానసాం
భోజభృంగా గరుత్మత్తురంగా హృతారాతిజీవా యహో
కృష్ణదేవా కృపం జూడు మున్ బ్రహ్మదేవుండు మీయాజ్ఞ

వేదంబులంబట్టియన్నింటిఁ బుట్టించుచో సోమకాఖ్యాసురుం
డుగ్రతన్ వేదముల్ దెచ్చి వే నీటిలో మాటుగా నుండఁ
గా మత్స్యరూపంబునన్ వాని గీలించి వేదంబులన్ వేధ
కర్పించి మోదంబు నొందించి తీవేగదా సుందరాకార
బృందారకుల్ మందులై మందరాగంబుచే నంబుధిన్ దరి
చ్చుచోఁ దన్నగేంద్రంబు నంభోధిలో మున్గఁగాఁ గూర్మ
రూపంబునన్ మూపునం దాల్చి పైఁ దేల్చి వారిం గృపం
జూచి రక్షించి తీవేగదా ముగ్ధహిరణ్యాక్షుఁ డీభూమినిం
జట్టగాఁజుట్టి కొంపోవ నాజెట్టిపై బిట్టుగోపంబునం బోత్రివై
ముట్టితోఁ గొట్టి లోకంబులం బ్రోచి తీవేగదా సామి
యుష్మత్పదాంభోజచింతాపరుం డైనప్రహ్లాదునిం దండ్రి
నిందించి నీవిష్ణునిం జూపు మంచుగ్రుడ్డై స్తంభముం
గాలితోఁ దన్నఁగా నారసింహస్వరూపంబునన్ వానికుక్షిన్
నఖాగ్రంబులం జీరి రక్తంబు పైఁజల్లుచుం బ్రేవులం గ్రో
వుగా వైచి ప్రహ్లాదునాహ్లాదునిం జేసి తీవేగదా స్వర్గలో
కాధిపత్యాప్తికై యజ్ఞముల్ ప్రాజ్ఞతం జేయుచోఁ జిత్రి
మా ఛత్రముం దాల్చి తీరైనఖర్వాకృతిం బొల్పఁగాఁ బట్టి
ముజ్ఞానదం బైన యజ్ఞోపవీతంబునుం దాల్చి మున్వామనా
కారివై శిక్ష కర్హుండు గాఁడంచు భిక్షుండవై యాబలిం
బట్టి శిక్షించి దేవేంద్రు రక్షించి తీవేగదా కార్తవీర్యార్జునుం
నార్జవం బేమియున్ లేక ధర్మంబు వర్జించి పాపంబు లా

ర్జించుచున్ దుర్జయుండై సురానీకముం బట్టి తర్జించుచున్
బాహుసాహసప్రసంరంభణోజ్జృంభమాణప్రతాపంబునన్
సాధులన్ బాధ నొందింపఁగా వజ్రధారాకఠోరోగ్రదివ్య
త్వత్కుఠారంబునన్ వానిబాహాసహస్రంబు ఖండించి నిర్జీ
వునిం జేసి పల్మాఱు నక్షత్రమానట్లుగా నిక్షితిం జేసి తీవే
గదా పంక్తికంఠుండు దుస్స్వాంతుఁడై తాఁపసోన్నిష్ఠుచే నా
సురజ్యేష్ఠు మెప్పించి భద్రాకరంబౌ వరానీక మార్జించి
ధర్మంబు వర్జించి పాపం బుపార్జించుచున్ దేవతాకాంతలం
బట్టి బంధించుచున్ మానులం దిట్టుచున్ సిద్ధులన్ బద్ధులన్
జేయుచున్ యక్షులం గొట్టి శిక్షించుచున్ సాధులం బట్టి
బాధించుచున్ యజ్ఞముల్ భగ్నముల్ సేయుచున్ హో
మకుండంబులన్ జెఱచుచున్ దుర్జయుండై చరింపంగ ము
ల్లోకముల్ చాలఁ గల్లోలతం దల్లడిల్లంగ నల్లోకరక్షార్థమై
నాఁడయోధ్యాపురిం బ్రీతిఁ గౌసల్యకుం బుత్రరత్నంబవై
కౌశికుం జేరి నీపాదసంస్పర్శచే ఱాతిని నాతిగాఁ జేసి
యాతాటకం గీటణంగించి మోదంబునన్ భర్గచాపంబు
భగ్నంబు గావించి భూపుత్రిఁ జేపట్టి పిత్రాజ్ఞచే లక్ష్మణా
స్వామి వెన్వెంటరా సీతతో దండకారణ్యసంవాసివై యం
దు వర్తించుచున్ దుష్టదైత్యులం జంపి మాయావియై
పంక్తికంఠుండు సీతామహాదేవిఁ లంకకుం జేర్పఁగాఁ
బుత్రమిత్రాదివర్గంబుతో వాని నిర్జించి వైదేహిం దెచ్చి

పట్టాభిషిక్తుండ వైనట్టి శ్రీరామచంద్రుండ వీవే గదా యిష్వా
కుశంసనుష్ప్రక్రియాకీర్ణమై పూర్ణఖేదంబుతో బ్రహ్మవజ్ర్యాది
దేవాళితో నీమహీదేవి యాక్షీరవారాశినిం జేరి ప్రార్థిం
పఁగా ముష్టురం గొట్టి సద్ధర్మసంస్థాపనార్థంబుగా రోహిణే
యుండునా రోహిణీపుత్రరత్నంబవై కృష్ణదేవుండునా దే
వకీపుత్రరత్నంబవై కంసహంసాదిదుర్మార్గులం జంపి యీ
రీతిగా నస్మదాదిప్రపంచంబు రక్షించుచున్నట్టి యాశ్రీని
వాసుండ వీవే గదా నీప్రభావంబు వర్ణింప నేనెంత యల్ప
జ్ఞుఁడన్ దేవదేవా నమో రుక్మిణీప్రాణనాథా నమస్తే
నమస్తే నమస్తే నమః 106

వ. అని యిట్లు కృష్ణునిం బ్రశంసించి నారదుండు వియన్మార్గం
బునం జనియె నిట్లనంతంబులైన మణికాంచనాదిపదార్థం
బులకుం దూఁగక సకలబ్రహ్మాండంబులు రక్షింగలకృష్ణు
నితో సమానంబుగాఁ దూఁగుటం జేసి యీతులసీమాహా
త్మ్యంబు నీమనంబున నెఱుంగుమని చెప్పి శివుండు పార్వ
తికి మఱియు నిట్లనియె. 107

క. తులసీకానన మెచ్చట
విలసితమై యుండునచట ♦ విలసన్ముఖుఁడై
జలధిరమాసహచరుఁడై
విలసిల్లుచునుండు శౌరి ♦ వేల్పులు గొల్వన్. 108

క. విను మెవనిమందిరాంగణ
మునఁ దులసీకాననంబు ♦ పూజితమగు నా

ఘనునిలయంబున నెప్పుడు
వనజాక్షుఁడు లక్ష్మితోడ ♦ వసియించుఁజుమీ 109

మ. తులసీకానన మంబుపూరముగఁ జా♦తుర్యంబుచే దోహదం
బుల భాసిల్లఁగఁజేసి యాదళములం♦బూజించునారాయణాం
ఘ్రుల నెవ్వండతఁడ్ వచింపఁగను నా♦కుం జెల్లదప్పాఖ్యనిం
దలఁపం జూడ ముదంబు నొందిఘనుల్ ♦ తథ్యంబుగా
(ముక్తులే. 110

క. హరివాసరమునఁ దులసికి
నరయుఁగ నొకకలశజలము ♦ లర్పించిన యా
నరునకుఁ బరమపదం బనఁ
గరగత మగునట్టిమ్మ ♦ కాయమె కాదే. 111

క. అనుదినము నెవరు తులసీ
వనము నిరీక్షింతు రట్టి ♦ వారల నెపుడున్
గన నాశ్రియింప నఘములు
వినుముజ్జ్వలదగ్నిమశక ♦ వితతులభంగిన్. 112

క. తులసీకానన మేసతి
విలసితముగఁ జేసి దినము ♦ విశ్వాసమునన్
జల మొక్కకలశ మిడినను
దులదూఁగుచు నుండు నంత ♦ తుల విభవములన్. 113

సీ. లలన! కార్తికపుశు ♦ క్లద్వాదశిని రాత్రి
సాయాహ్నకృత్యము లెల్లఁ ♦ జలిపి తులసి

బృందముచుట్టు నం ♦ ప్రీతితో నలికి స
ద్రంగవల్లులచే న ♦ లంకరించి
దీపావళులు చుట్టుఁ ♦ దేజరిల్లఁగఁ జేసి
లక్ష్మీజనార్దను ♦ లను సమాగ్రి
భక్తిఁ బూజ లొనర్చి ♦ బ్రాహ్మణోత్తములను
భోజనంబులను దృ ♦ ప్తులుగఁ జేసి
తనదుశక్తికొలఁది ♦ దక్షిణతాంబూల
ములనొసఁగినట్టి ♦ ధన్యమూర్తి
సకలవిభవములను ♦ సంతుష్టుఁడై తుది
ముక్తుఁడగును దివిజ ♦ మానులు పొగడ. 114

వ. ఇట్లు శివుండు సెప్పినతులసీమాహాత్మ్యంబు విన్న
యపడి యావ్రతవిధంబు లెల్లవేళలఁ దలఁపోయుచు గౌరి
కైలాసంబున సుఖంబుండె నాఱియును. 115

సీ. శ్రీకరంబుగఁ దుల ♦ సీదళమాహాత్మ్య
మతిభక్తి వినఁగ వ్రా ♦ యఁగఁ బఠింప
ధనధాన్యవిభవసం ♦ తతులు సంధిల్లును
బాపసంఘము లెల్ల ♦ భస్మమగును
రోగార్తులైన ని ♦ రోగతఁ గాంతురు
పుత్రులఁ గాంతు ర ♦ పుత్రులైన
దూరబంధునకు బా ♦ ధు సమాగమం బబ్బు
నాపద లేవియు ♦ నంటకుండు

భయము లేశంబైన నచ్యుతు ♦ భక్తి కలుగు
శుభములను గాంచి దుష్క్రియా ♦ శూన్యుఁడగును
మోక్షమును గాంచుఁ దుదిని ము ♦ ముక్షు వగుచుఁ
గమలలోచనుసంపూర్ణ ♦ కరుణచేత. 116

క. తులసీదళమాహాత్మ్యం
బలఘుమతిం బఠనసేయు ♦ నప్పాఖ్యానకున్
దొలఁగు విపత్తతి తనకుదిఁ
గలకోరుకు లొదవు శౌరి ♦ కారుణ్యమునన్. 118

మాలిని. రఘుకులమణిదీపా ♦ రమ్యదివ్యస్వరూపా
పరిహృతసురతాపా ♦ పాపరక్షఃప్రకోపా
సకలభువనవాసా ♦ స్వాశ్రితాఘన్నిరాసా
సరసగుణవిశాలా ♦ జానకీప్రాణలోలా. 118

§ గద్యము §

ఇది శ్రీమత్సకలకళాపరిపూర్ణ కౌశికపవంశకలశవారాశి
సుధాకర లక్ష్మణాచార్యతనయ నరసింహాచార్య
ప్రణీతంబైన తులసీమాహాత్మ్యం బను
గ్రంథంబు సర్వంబు నేకాశ్వాసము;

సంపూర్ణము.

మురళి.

సీ. ఏవ్వాని కీర్తి "నహీప్రతి" యనుకీర్తిఁ
గ్రాలు దిక్సతుల ముక్తాలతలయి
ఎవ్వాని సద్గుణబృందమాకాశవీ
ధీతారకంబుల ధిక్కరించు
ఎవ్వాని ప్రబలదాతృత్వసంపత్తికిఁ
గల్పంబు శీర్షభాగంబువంచు
ఎవ్వాని సలలితహృదయప్రదేశంబు
కరుణాస్రవంతికిఁ గన్నతావు
గీ. ఎవఁడు కవితారసగ్రాహి యెవ్వఁడతుల
బుధసమారాధనాయత్తబుద్ధి యతఁడు
తూతికమహాన్వయపయోధిజాతచంద్రుఁ
డైనయట్టి మా రామానుజయ్య యొకఁడె.

ఇందలి యితివృత్త మాంగ్లభాషనుండి గ్రహింపఁబడినది. ఇందచ్చటచ్చట గ్రామ్యప్రయోగములు ప్రయోగింపఁబడినవి. అవి బుద్ధిపూర్వకముగాఁ బ్రయోగింపఁబడినవే.

మురళి.

గీ. పర మనోజ్ఞమహాశ్రమమయి భవ్యప్రశాంతి
మందిరమయి యత్యంత నిర్మానుషమయి
ఝిల్లీకారావకలితమై చిత్రపుష్ప
వాటికావృతమయి యొకవనముఁ బొలుచు.

సీ. జలజలస్వనముతో శాంతినిబోధించు
సవరనిసెలయేఱ్ఱ జలముఁ గ్రోలి
ప్రకృతివిలాససంపదఁ జూఱకొను పుష్ప
వృక్షాళిచాయల విశ్రమించి
మెలిగొన్న లవలీలతల చెలువుందనం
బులుగల పూపొదల్ నెలవుసేసి
నునుబచ్చియలుమేసి తనునాకవచ్చిన
లేటిపిల్లలతోఁ జెలిమినొనర్చి

గీ. యాకలములు మెసవుచు నిరస్తసర్వ
సంగుడై లూనబహుదురాశాలతాల
వాలుడై నిర్మలానందడోలనందు
నొకతపస్విని యుయ్యాల లూఁగుచుండె.

గీ. ఆపెకఱువదియేండ్లు దాదాపునిండె
నొడలు ముడతలుపడి కడువడలినట్టి
మావిపండువడువునఁ గ్రాగమయియుండె
మొగము బ్రహ్మవర్చసభరంబుగ నెసంగె.

గీ. ఆపెకంటికి దైవమహావిలాస
మొంపుదక్క కన్పడదు మఱొండుజగతిఁ
బాటలంబాడు నాదేవుపైని, మనసు
దగిలి యాటాడఁగా వాని దరికిఁబిలుచు.

కం. ఒకనాటిసాయమున నల
వికర్తనుఁడు గ్రుంకుచుండఁ బిరిగొనఁగాదీ
ప్తికదంబంబు దిశాతతి
శకుంతనాదములు కర్ణసాత్కృతములుగాన్

సీ. జలజలప్రవహించు సెలయేటివళులనఁ
గ్రాలెడు తరఁగలగములవంక
నాకసమును సంద్రమందు లేచినతరం
గలు నాఁగఁదగు మబ్బుగములవంక
నలసందెవెలఁదుక హారములనమింటఁ
బాఱెడుసారస పంక్తివంక
సెలయేటియలనాఁగ తలవెంట్రుకలునాఁగఁ
గొమరారు మృదుశైవలములవంకఁ

గీ. బ్రకృతితరుణీవిలాస విభ్రమసమేత
లాస్యములవంక దీప్తిజాలములవంక
లలితగతిఁ దనచూడ్కులు మలపుకొనుచు
నాకె యొకశిలావేదిపై నధివసించె.

సీ. సాంధ్యరాగద్యుతి చ్ఛటలుపైఁ బర్వ స్వే
దకణముల్ శోణరత్నములనెవయ

నవనవోద్భవయౌవనవిలాసతతి నిజ
సౌందర్యమునకుఁ బోషకముగాఁగ
హృదయంబు ననువున వదనంబు శాంతిస
రోవరస్థితవారిరుహముగాఁగ
పండఁబాఱిననాచు పింఛుఁబోలిన వెంట్రు
కలగము లంటలుగట్టియుండ

గీ. నిసుకలోదిగఁబడు కాళ్ళ నీడ్చికొనుచు
మెల్లమెల్లఁగ నడచుచు మీనమేష
ములను లెక్కించుచున్నట్లు పురుషుఁడొకఁడు
తద్వనమునుండి చనుచుండె దారితప్పి

గీ. ఏఁగుచుండఁగ నాతని యెట్టయెదుటఁ
గంటికగపట్టు గుడిపై నిఁగల మనోజ్ఞ
జీవకళలనుగురిపించు చిత్తరువులు
అతనిఁ జేయూపి పిలిచెనుగతిఁ జెలంగె.

కం. డాసి యతం డాదేవళ
మాసారస్యములుగాంచి యావలి కేఁగన్
రోసి మలపంగదృక్కులు
శాసనమగపట్టె నొకదృషత్స్తంభముపై.

వ. దాన నిట్లుండె.

సీ. ఊఁగఁగారావోయి! యొయ్యనసీలతా
జాలకవ్యాలంబడోలలందు
నాడఁగారావోయి! హాయిగా నీమనో
హరవాలుకాపుళినాళులందు

నీడఁగారావోయి! యీనిర్మలాంభః ప్ర
వాహముల్గల కొండవాఁగులందు
పాడఁగారావోయి! పరభృతావళి మృదు
గానంబుసుతిసేసి కమ్రగీతి

గీ. యలరి యూయూయితావుల నాడికొనుచు
బూలతావులుగల చెట్లపొంతనుండి
మలయమారుతములు దెసలలముకొనఁగ
రహిని వాహ్యాళికింబోవ రాఁగదోయి!

శా. నీతోస్నేహమొనర్చి నీదయిన సాన్నిధ్యంబునంజేరి ని
ర్వాతస్థంబగు దీపికాకళిక నాభాస్వత్స్మరస్ఫుటుఁడనై
ప్రీతిందావక మందహాస రుచిర శ్రీభాస్వరాస్యంబునే
చూతుంగాయని సంతసింతునెపుడాజోకల్ తటస్థించునో!

శా. ఆసూర్యోదయ మొక్కరీతి భవదీయంబౌవిలాసంబె యు
ల్లాసాత్మంబునఁజూచుచుం గుసుమమాలల్ గ్రుచ్చితిన్ నీదు శ్రీ
వాసీమమ్ము నలంకరింపసఖుఁడా! పండ్లన్ మరిందెచ్చితిం
బోసేయంగవకూడి వేగముగ రా బుద్ధిం బ్రసాదింపుమా!

గీ. కంటికగపడినట్లుండి కానరాక
పూలగములందు నవలతా జాలమందు
నమలినాంభః ప్రవాహమధ్యమునయందు
నడఁగి దాఁగుడుమూఁతలు నాడెదేల?

మ. అఖిలంబుంద్యజియించినీకొఱకు సన్న్యాసంబునున్ స్వీకరిం
చి ఖరంబైనతపంబుసేసి నినుదర్శింపంగ నేవచ్చినన్

సఖుఁడా! దాఁగుడుమూఁతలాడెదవు హాస్యంబిప్పుడా! వేగ నీ
ముఖసందర్శనమిచ్చి యొక్కపరి సమ్మోదంబుఁ గల్పింపుమా!

సీ. పసిపట్టి కాండ్రించిప్పైఁ పసు బెబ్బులుల్
విహరించు నలకొండగుహాలయందుఁ
గఱకుబల్ రక్కసకంపలగుంపుచేఁ
బర్యాప్తమైన పర్వతములందుఁ
బగఁబట్టి బుస్సని పడగఁబైకెత్తుచుఁ
గఱచు పాముల పుట్టగములయందు
నొక్కమ్మడిని యెన్నో! మృగాదులమిగ్రంగు
నక్రముల్గల యుదన్వంతమందు

గీ. నింకఁ జెక్కుచోటులఁ జరియించినాఁడఁ
గాళ్లలో శక్తి యుడిగెఁ జీకాకుపుట్టె
నీదుసందర్శనంబు కాలేదు సఖుఁడ!
ఎచటనుంటివో! తెరదాఁటి యివలఁబడుము!

చ. "నడవఁగలేనునీకడకు నాకతిదూరములోననుంటి వి
క్కడకొకసారిరమ్మ"నుచుఁ గమ్మలిఖంపఁగదారి తెల్పి నే
నడుముబిగించికట్టి జవనమ్మునగాలినిఁగూడదాఁటి నీ
యడుగులమ్రోలవ్రాలెదఁబ్రయాసముగాదిదినాకుమిత్రుఁడా!

చ. కడపితిఁగొన్నినాళ్ళు బహుకష్టములంబడి జన్మమెట్టులో
విడిచితిఘోరసంసరణవృత్తి సమస్తమునింకస్వేచ్ఛ న
న్నడిగెడువాఁడులేఁడు సఖుఁడా! నినుఁగూడిసుఖైకమైన యీ
యడవినినాడుకొందు సతమూఁకటికాకలముల్ మొసంగుచున్.

శా. నీవేలోకము,నీవెస్వర్గము,మరిన్ నీవేమహామోక్షమున్
నీవేసర్వమటంచునమ్మి సఖుఁడా! నీకోసమైవిశ్వమున్
భావంబందునరోసివచ్చితిని నీపార్శ్వంబునంజేరి నీ
సావాసంబునుజేయనాశను నిరాశంజేయఁగాఁబోకుమా!

సీ. పరభృతావళిమధుభరితకంఠోద్గత
కోకోస్వనంబుతోఁ గూడియొకట
మందానిలాపూర్ణ మధ్యరంధ్రోద్భవ
గీతంబుతో మేళగించియొకట
గోపబాలాధ్మాత కోమలస్వరవేణు
లలితగానంబుతో మెలపియొకట
బాలడోలాందోళ వేళలఁబాడెడు
లలిజోలపాటతోఁ గలిపియొకట

గీ. కరమునవ్యక్తమధురంబుగానతంబు
పాటఁబాడుచునుందువే? ప్రమదమూర్తి
కలసికూర్చుండి మనకంఠములనుగలిపి
హాయిఁగూర్పఁబాడుదముఁరావోయి! సఖుఁడ!

మ. కనులన్ మూసి జపంబుసేయుతఱిఁ ద్వత్కమ్రస్వరూపంబనా
కనులంగట్టినయట్లుకన్పడి ధృతాకారప్రభాపుంజమో
యనఁగందోయిని విప్పనంతటన నేమైపోదువోకాని కా
ననముల్ చెట్టులుగుట్టలున్ వెదకినంగన్పట్టవేమోగదా!

సీ. ఉత్సాహముయ్యాల లూఁగింపఁబరుగిడి
తొట్రిలంబడులేఁగ దూడతోడఁ

గిలకిలనవ్వుచంగుళలను గుఱుచుచుఁ
దొట్టిలోఁదూఁగాడు పట్టితోడ
జతగూడిగట్లపై సవరననెగురుచుఁ
బెరిమఁజూపెడుమేఁక పిల్లతోడ
లేఁబచ్చియలఁజంచలితనేత్రములతోడఁ
బర్వుహరిణశాబకముతోడ

గీ. ఆటలాడుచునుందువా యాయిచోట్లఁ
జిఱుమొగమ్మున లేనవ్వు చెంగలింప
గలసి మనమిర్వురము వాలుకాపులినము
లందుఁగవఁగూడి యాడరావయ్య! సఖుఁడ!

సీ. కలువ రేఁడా! పూర్ణకళలతో వెలుఁగుచు
హాయిగా వెన్నెలల్లాయుమోయి!
ఆకసంబా! సముద్యద్దివ్యధారలఁ
గుసుమవర్షమ్ములు గురియుమమ్మ!
విహగంబులార! మీమహితకంఠములతో
గూండ్లలోఁగూర్చుండి కూయుఁడయ్య!
సెలయేఱులార! మీలలితాంబువులతోడ
నేసరేఁగుచుఁ బ్రవహింపుఁడమ్మ!

గీ. నాసఖుండిదె వచ్చుచున్నాఁడొకండు
వానినానందపఱపఁగా వలయుసుండు
[illegible]కతోడమీమీశక్తిఁ జూపవలయుఁ
దగినజాగ్రత్తతోనుండఁ దగునుమీరు.

సీ. సెలయేఱులార ! మీసలలితసలిలంబు
భక్తియుక్తంబుగాఁ బాద్యమిండు
లతలార ! మీమృదుళంబు లౌపుష్పమం
జరులనర్ఘ్యంబు లొసంగుఁడమ్మ !
తరులార ! మీదివ్య తరఫలంబులనునో
రెంబుగాఁగను సమర్పింపుఁడయ్య !
పతగంబులార ! మీ స్వాదువాక్కులతోడ
క్షేమవార్తలను బ్రశ్నింపుఁడయ్య !

గీ. అదిగో ! నాసఖుఁ డొక్కరుఁ డతిథియగుచు
వచ్చుచుండెను నేఁడు సుపర్వమయ్యె
నప్రమత్తతనుండుఁ డత్యాదరమున
స్వాగతంబిచ్చుతన్మంగళాగమునకు.

ఉ. సౌహృదవృత్తి నాదయిత జాడఁగనుంగొనవత్తువంచు న
వ్యాహతముత్ప్రియాహములు స్వాంతమహాంబుధినిండ సర్వస
న్నాహముసేసి నీదరిసెనంబు నభీప్సఁగ వేచియుండినన్
స్నేహితుఁడా! యిదింతఁదగునే? యరుదేర వదేమిపాపమో!

సీ. ఒకసారి శాతకంటకవృక్షపరివృత
శైలముపైనెక్కి శాద్వలములు
ఒకతేప నభ్రంలిహోర్వీజశాఖల
యందుఁ గూర్చుండి మహావనములు
ఒకపరి నలవలాహక కదంబకముపై
నరుగుచు సెలయేళ్ళ దరులగములు

ఒకమారు జవయుత వ్యోమవిమానంబు
పై నెక్కి పోవుదుఁ బంటచేలు

గీ. పాఱఁజూచుచునుంటి నేడారసీవు
వత్తువోయంచుఁ, దహతహపడుచునుంటి
నెప్పుడేతెంతువోయంచు, నింతజాప్య
మేలొకో! చేయుచుంటివోయీ! సఖుండ!

శా. కైదండంగొని ముచ్చటించుచు మనంబుం గ్రమప్రకారమ్ముగన్
బూదీమమ్ములఁజూచుచుం బులినభూముల్ జొచ్చుచున్నిర్మల
స్వాదూదమ్ముల కొండవాఁగుల విలాసంబుం బరీక్షించుచుం
బ్రాకుచ్భాశముదంతురాశ్మమురమ్యా! సంచరింపన్ సఖా!

గీ. విమలహిమబిందుతతశాద్వలములయందు
సారశారదశాలికేదారమందు
నవనవావ్యక్తరాగ పల్లవములందు
సమితమృదుశిరీషపుష్పములయందుఁ
జారురంభా మహీరుహస్తంభమందు
లలితమేచకరుచివియత్తలమునందు
ప్రవదమలినప్రశాంత నిర్ఝరమునందు
మంజుమంజరిపుంజ నికుంజమందు
నతిమనోహర మాలతీలతలయందు
బతగకలకలకూజిత ప్రతతియందు
నద్భుతోన్నత ఫణలేలిహానమందు
ధవళకోమల కేతకీ దళమునందు
సాయసూర్యరాగప్రభాజాలమందు

శశధరప్రతిబింబిత జలములందు
నీమహిమ నీవిలాసము నీదుసారు
నీదు నైపుణి నీప్రౌఢి నీప్రశాంతి
నీప్రభావము నీదుపాండిత్యగరిమ
నీవిశాలభావమ్మును నీదుప్రతిభ
నీప్రచారము మఱియు నీనీసమస్త
మద్దమునవలెఁ గన్పట్టునయ్య! సతము.

వ. అనియున్న శాసనమును

క.౦ చదువుం జదువున్ మగుడం
జదివి తదీయాంతరార్థ సారస్యంబుల్
మదిఁగొని యేమహనీయుఁడో
యిదివ్రాయఁగఁబోలుఁగాక యితరులకగునే?

కం. మృదుమధురంబయి నవరస
నదీతరంగనిచయములు నాఁదగుపదసం
పదమై హృదయంగమమై
పొదలాడు నదేకవిత్వముగదా! తలఁపఁగ.

గీ. అనుచు శాసనపద్యదర్శనమువలన
నైన యానందపారవశ్యమున నుండ
నతనినేత్రాంబు జాతద్వయంబునుండి
ప్రకటముక్తాఫలంబుల పంక్తి రాలె.

గీ. అచటనుండి కాలుకదల్చి యాతఁ డవలి
కేఁగి యాశిలావేదిపై నెసక మెసఁగు

మూర్తి యేమూర్తియోయంచుఁ బొంతకుఁజని
కనియె దాన జరత్తపస్విని నొకర్తు.

గీ. కలసి వారిద్దఱంతఁ బ్రగాఢమహిత
పౌర్వికస్నేహ వాక్పరంపరలతోఁ బ
రస్పరానందభావ తరంగవితతి
తోఁ బ్రసంగించుకొనిరి సంతోషమొదవ.

క. ౦ శ్రీశా! సకాలమున నతి
పేశలమై రుచిరమై నవీనదళవిభా
రాశియయి కాకసుమము హ
తాశమయి స్వవృంతమెడయు టందం బగునే?

గీ. అనుతపస్విని పలుకుల కతనిమనసు
వాఁడి ములుకులు గ్రుచ్చినపగిదిఁ గలఁగ
మొగముఁ దిమ్మిమూఁడుచుకొని పొంతఁజేరె
స్పష్టలజ్జాలుపత్రింబు రీతినతఁడు.

గీ. పూచుచుం బూచుచున్నట్టి పూలచెటు
నిట్టనిలువున నెండి మొండియయిపోయెఁ
బట్టపగలింట మిక్కిలి దట్టములయి
కటికచీఁకట్లుగ్రమ్మె నల్గడలయందు.

ఉ. ఆశలు ధూళిధూసరములయ్యె హఠాత్తుగఁ బర్వె నిర్మలా
కాశమునందు మేఘములఖండతరంగతతుల్ ప్రశాంతవా
రాశిని రేఁగె జందురుఁడు రాహుఁగళాంతరసంస్థుఁడయ్యె నా
శ్రీశుని శాంతచిత్తమరరే! యఁగుడెంచె విశీర్ణమయ్యెడన్.

గీ. ఈవిశాలప్రపంచ మందావిలముగు
తనయభాగ్యజీవితగాథ తానవాయి
విప్పిచూపుటకంటెను వేఱుశిక్ష
'నాస్తి' యెట్టిధీరోదాత్తునకునుగూడ.

గీ కొంతసేపటకతఁడాచికొందలమును
మానసము గొంచియమున సమాధానపఱచి
యశ్రుకణములనొత్తి వస్త్రాంచలమున
దడదడలుమాని చెప్పఁగాఁ దొడఁగెనేదొ!

చ. చికిచికిముంగురుల్ నుదుటఁ జిందులుత్రొక్కఁగఁ బిల్లమబ్బులం
దకపికిలాడు చందురువిధమ్ముగ నెమ్మొగమందగింప భా
వుకమయి, లేఁతవెన్నెలలపోఁడిమిఁబోఁ జిఱునవ్వుగ్రాల నా
సకీయనుగాంచు భాగ్యమిఁక జన్మశతంబునకైనఁ గల్గునే!

క. మురళీశ్రీశులువాసుమ
పరిమళములు దీపకాంతియటులంబుగహా
క్యరచననిరర్థకముగవి
పరిణామముబొందెఁగా తపస్విని! జననీ!

గీ. శైశవమునందలిమురళీ శ్రీశులప్రణ
యంబుశాశ్వతముగుగాత మనినొడివి న
రేంద్రుచేఁజేతిలోఁ జేయి నిడఁగఁజేసి
కొనిపలుకలేదె? యతనితో జనని! నీవు.

గీ. దాకపందిళ్ళక్రిందను బోఁకతోఁట
లందులేమావిగున్నలక్రింద మాల

లీలతాకుంజములయందుఁ జాలసేపు
ఆడుకొంటిని మురళిని గూడి నేను.

గీ. ఒక్కకంచమునఁ గుడిచి యొక్కప్రక్కఁ
బండి యొక్కచోనాడుచుఁ బాడుకొనుచు
నిర్వచింపంగరాక నిర్నిద్రమైన
యకలుషానందమున బాల్య మంతరించె.

గీ. నాజనకుఁడు తనదుమరణసమయమున
నాస్తినంత నరేంద్రున కగ్గపఱచు
చు మురళీలతఁ జిగురెత్తుచు నెపుడలము
కొనునొ! శ్రీశమహాపఘ్నమునని పలికె.

కం. ననువంటి యభాగ్యునకును
గునే? కనఁగనట్టి పుణ్యకోటియటంచుం
గనుఁగొలఁకుల బాష్పకణా
లునిండ బిక్కమొగమూని లోలోనేడ్చెన్.

శా. బావా! శోకమునాఁచికొమ్ము! మదినిన్ భావింపఁగాఁ బోకుమా
పూవుం దావి వినాశమించునని, పూవుల్ పూచు కాలంబునన్
దీవల్ ప్రాఁకియుఁ బఘ్నమందు విరులం దీపింపవే? పూచునే
పూవుల్ తీవలకాలమందకట! వాపోవంగనేలా! యిటుల్.

క. అనుమృదువాక్కులనాజన
కుని నూరార్చి యతఁడసులు గోల్పోనంతన్
ననుదిక్కు లేక తన చెం
తను జేరియడుగుకొనెడు నథమునిఁ గఁదలఁచెన్.

గీ. శైశవము మెల్ల మెల్లఁగా జాఱుచుండె
యౌవనదశావికాసోదయంబు కాఁగ
మురళి, కరుణోదయము కాఁగఁ బూర్వదిశను
నెమ్మదిగ జాఱుచుండు చంద్రికలువోలె.

వ. ఆ సమయమున మురళి యప్పుడప్పు డనేను.

చ. సరసులతోడ ముచ్చటలు సల్పుచునుండ విలాసభూషణాం
బరములు దాల్చి యాసపురు నాకవిడంబము చూపఁగోరి యా
తఱితఱి కాదటంచు చెఱిఁగి దాఁచి నెఱుంగనియట్టులచ్చటుం
జరచరవచ్చి కన్నడి వెసంజిఱుసిగ్గువటించి పాఱెనుఁ.

సీ. వదనసౌందర్యసంపదకుఁ గుంతలముల
నలువుందనమ్ము శాణమ్ము గాఁగఁ
జిగురాకుపైఁ గుఱిసిన మంచుసోననా
మోవిపైఁ జిఱునవ్వు మోసులెత్తఁ
జందమామతో నందగించుకళంక
మసఁదిలకంబాస్య మునఁ జెలంగఁ
దళతళద్యుతిబింబితతరంగతతినాఁగఁ
జంచలాపాంగముల్ సంచరింప.

గీ. తేఁతమబ్బులలోఁ దొంగలించు మించు
లనఁగ మృదువసనాలంకృతాంగకములు
చెలఁగ మురళీమనోహరి లలితగతులఁ
బొంచిచూడంగ ముద్దులుమూటగట్టె.

మ. అహాహా! యేమని చెప్పుదుఁ మధురబాల్యామాయికానందధూ
ర్వహమై, వ్రీడపటావగుంఠితమునై బాభాసితంబైన యా

మహీశారత్నము వక్త్రమండలముగమ్యప్రస్ఫుటజ్జా జ్వల
ద్దహనజ్వాలల స్రగ్గిమ్రిగ్గి భసితాత్మంబయ్యె దుర్దర్శమై.

శా. మాబాల్యమ్మనేకగాత్రిలమునై మాజీవితద్వంద్వమున్
మాబాంధవ్యముమానినేశములు ప్రేమంబుల్ సమస్తంబులున్
నేబాసంచనశాశ్వతంబులనుచుం జిత్తంబులోసమ్మితిన్
నీ! బాలేయము బాల్యకోమలముగా నెంచంగలేదమ్మరో!

కం. హృదయము విదళితమయ్యెను
ఛిదురుపలై యనయవములు శిథిలములయ్యెన్
వదలకయసువులువన్నం
గదఁగొలుపుచుఁ గానరాని కాఱియఁబెట్టెన్.

శా. నావృత్తాంతముసర్వమారయఁగ స్వప్నప్రాయమై యక్కటా!
భావాతీతమునై యగమ్యమయి దుష్ప్రాపంబుగానయ్యె! ని
స్నీ! వద్దిగతి యెట్టిశత్రులకుగానీ! యింతకంటెన్ భువిన్
జావే మెన్నివిధాలఁజూచినను శ్రేష్ఠంబంచుఁ జాటించెదన్.

గీ. మండువేసంగికాలము చండవృష్టి
నాతపముగురియుచునుండె నతిపిపాస
గలిగె నెండమావులు నీరుగాఁదలంచి
యాశతోఁబాఱుతెంచి హతాశుఁడైతి.

గీ. ఏమనియనుకొనిన లాభమేమికలదు!
నాదుసర్వస్వమెల్ల వినాశమయ్యె
నాప్రియత్నంబులెల్ల భగ్నంబులయ్యె
బూడిదనుమంచిపన్నీరు పోయనయ్యె.

కం. నాయర్ధాంగముదగ్ధం
బై యర్ధప్లుష్టవృక్షమన నిష్కళమై
హేయంబై భీకరమై
ఛాయారహితంబునై కృశంబయియుండెన్.

కం. అతటంబులైన నాజీ
విత గళితదుఃఖప్రవాహ వితతుల తత్త
ద్గతు లెన్నసి వినిపింతును
వితకు పుట్టంగనీకు విసవిసజననీ!

చ. కలకలలాడు నాముఖవికాసస మాకుటిలాలకంబు లా
సలలితబాల్యయౌవనదశాద్వయమిశ్రిణచేష్టితంబులా
పలుకులయందమా మృదుళభావము లానవమోహనంబులుం
గల మురళీలతాంగి ప్రతిఁగాంచెననంగను దోఁచుఁదప్పగన్

మ. జననీ! జ్ఞానము వచ్చు తొట్టి మురళీచంద్రాస్యసంజూచి సి
గ్గునమోమెత్తక చుట్టుపక్కలనుఁజూడక్కల్ చంచలాకాంతిపం
క్తినిఁ గల్పింపఁగఁ గ్రొళ్ళవాఱెడు కురంగీశాబముంబోలె ది
గ్గనఁ బర్వెత్తును లేఁతనవ్వులధరాగ్రంబందు వాహ్యాళిరాన్

క. అనఁగనఁగానొకరాజని
చినచిన్నకథలనెలమి వచించుచునొక చ
క్కనిచిలుకకూనవోలెను
మనమునునానందవార్ధి మగ్నముఁజేసెన్.

ఆ. వె. మదనశిల్పకుండు హృదయంగమంబుగా
శక్తిధారవోసి జాగరూక

తనురచించినట్టి తప్తకాంచనవిగ్ర
హంబునాఁగమురళి యందగించె.

శా. నేనొక్కొక్కపుడింటలేనియెడ నిర్నిద్రప్రియుంభావుకా
త్మానందంబున సేవసించుగదియం దాయూయిఃభత్యంబులన్
గాసింగాఁదగుపండుటాకులును వక్కల్ సున్నముంబెట్టియా
రా ! నాకోసము దారిఁజూచుచల ద్వారంబందునిల్వంబడున్

క. సౌందర్యలతాచ్ఛదసుమ
బృందమునావస్త్రభూషలింపెసలారం
గందాల్చిపేరఁటానికి
విందులకునుబోవుమురళి వీక్షింపవలెన్.

శా. దీపప్రాంతమునందు రెండవడియాదీపంబునాగేహము
ద్దీపింపంగనుఁగూరుచుండి మృదురీతింబాటలంబాడుచా
యాపాఠాలుపఠించుచుం మిగుల బ్రహ్మానందముంగూర్చుచే
నాపార్శ్వనికిరాఁగసిగ్గుపడి తానంతంతడాఁగంజనున్.

చ. జడముడియూడఁగేశముల జాలము విప్పినబర్హిపింఛపున్
వడుపున,మేరుశృంగపరభాగమునుండి నితంబసీమపైఁ
బడుచునదస్పదంబునకుఁ బాఱెడుకృష్ణజలప్రవాహపున్
వడుపునఁదోఁపనందపడి పట్టఁగరానిమదంబుఁగూర్చెఁగా.

గీ. జీవకళ లుట్టిపడు మంచి చిత్రరూపులు
వ్రాసిగృహాలక్ష్మి తనశరీరమునఁదాల్చు
భూషణంబులునాఁగుడ్యములకువ్రేలఁ
గట్టు ముద్దులుమూటలుగటుచుండ.

సీ. ఫాలవైశ్వానర జ్వాలలఁ గ్రాఁగని
శంకరాలంకృతచంద్రరేఖ
యతిసాంద్రధారాధరాచ్ఛాదితముగాని
శ్రీయుక్తదివ్యశాంపేయవల్లి
దారుణవ్యాధ శస్త్రప్రౌఢిఁ గాంచని
చకితలోచనమృగీశాబకంబు
పరిమత్తరుచిరబంభరచుంబితముగాని
చారుసురభిపారిజాతసుమము
గీ. మరుఁడు మోపెట్టనట్టి యున్మాదశరము
చంద్రసందర్శనముగాని సారసంబు
పంజరంబున దాఁచని బాలశుకము
అహహ! మురళిని మఱువంగ నగునె? నాకు.

గీ. అరఁటిపిల్లలప్రక్కఁ బిల్లరఁటి, పూల
చెట్లకడ నొక్క లేఁబూవుఁజెట్టు లతల
కడ నొకంతకులతయుఁ గానిపించు
మురళియచ్చోట్లఁ జరియించు తఱులయందు.

గీ. ముఖవికాసనముల, నేత్రములవిశాల
తల, మృదుహసితరచన సౌందర్యకళల
సమ్యగవ్యక్తభావ వాగ్జాలములను
ప్రకృతిసుందరినాఁగ మురళి జెలంగు.

క. మాయామర్మములెఱుఁగని
యాయాచిందలనుబడని యాటలు పాటల్

హాయియగువనవిహారము
లాయానందాఖ్యకల్ప మనబాల్యముగా.
గీ. కాలచక్రముతిర్వ్వనఁ గంటికగప
డకతిరుగుచుండె మనమురళికివివాహ
సమయమునుడాసె "శ్రీశ ! నిశ్చయముమురళి
నీదుసొమ్మ"నిపలికిరి నేస్తకాండ్రు.
కం. బావా! బావా! యనిన
న్నేవాడలనున్నఁబిలుచు నీమురళి బళీ!
భావంబందునఁ దనకే
భావంబుదయించెనో? పిలువఁగనటుమానెన్.
కం. ఎగసనఁద్రోయుఁగనేఁ దలఁ
పఁగ మాస్నేహమయదీపవర్తిఁ గటకటా!
దిగసనఁద్రోయఁగ మొదలిడె
ను గమంగను పాపవిధి నులినులిపడఁగన్.
గీ. నాదుమామయగు నరేంద్రనాథుఁడు తన
కూఁతు మురళిని నాకంటె గొప్పయాస్తి
పరున కీఁదలంచి లిఖించెవానితండ్రి
పేర నొక్కజాబని నాకువినఁగవచ్చె.
గీ. గుండెలో నొక్కపెనురాతిబండపడెను
దృష్టిశూన్యమయ్యెను గాయమేపుదగ్గ
జీవకళమోమునందున శిథిలమయ్యె
మూర్ఛలోనుంటి కొంతసేపు స్మృతిఁదప్పి.
వ. కొంతసేపటకు స్మృతిఁదెచ్చికొని

కం. మురళీ మానసవృత్తిని
నెఱుఁగంగాఁగోరి యాపెయేకాంతముగాఁ
జరియించుతఱిని వేచితిఁ
జిరకాలముదాఁకనదియుఁ జేకుఱదయ్యెన్.

సీ. చిన్నారిపొన్నారి చిఱుమోముఁదమ్మిపై
ముసురుతేంట్లనఁగురుల్ మురువుసూపఁ
బద్మరాగంబుపైఁ బటికదాపినభంగి
వాతెఱ లేనవ్వు స్వారిసేయఁ
బూతావికై వచ్చి పొదడాఁగు నల్లత్రాఁ
చనఁ బూలజడ తనవెనుకడాఁగఁ
బువ్వులుపూచిన పొంగులాబి యనంగ
నునుదళ్కునగలతోఁదనువుగ్రాల

గీ. గంధపుష్పాక్షతలుగల కంచుపళ్లె
రంబుకై దోయిఁగ్రాల సారసవిహగము
రక్తతామరసములపై వ్రాలుపగిది
దేవళంబునకొకనాఁడు పోవుచుండె.

గీ. ఆపెనుఁగాంచకుండ నాయాయిగతుల
నాపెవెన్నాడివెన్నాడి యాలయంబు
చేరి యొకమూలడాఁగ నాచెలువపూజ
నంబు సంపూర్తిగాఁగ ధ్యానంబుసేసి.

గీ. ఆమురళి నిజదృక్కటాక్షాళినాఁగ
రమ్యశింపాలతాపంక్తిఁ గ్రాలఁజేసె

మానసశరీరవారిద మధ్యమందు
నుత్తరక్షణమున సాంధ్య ముదయమయ్యె.

గీ. చిఱుత సిగ్గునఁదలవాంచు మురళి మొగము
వంచిపట్టినతమ్మి పూఁబాతిఁజెలఁగఁ
గాని బోటమనవ్రేలితో నేలరాయు
చచటలేయుంచనానందమై చెలంగె.

గీ. నోరువిప్పియు నడుగంగ నోరురాక
యెట్టకేలకు ధైర్యంబయేసరేఁగి
వెన్నునిమురుచుఁ బురిఁగొల్పుచున్నయపుడు
పలుకలేకపలుకలేక పలికితినిటు.

గీ. ఈకుజోడుగఁబెరిఁగి యింతదనుక
నొకటనాడుచుఁ బాడుచు నుద్భవిల్లె
యావనాంకూరములు మేనుఁదీవనీకు
మురళి! రాఁబోవు కాలమెవ్వరిదో? తెలియ

కం. మురళీ! యాన్మాకప్రణ
యరమ్యవల్లి నిక్కెంత నాయత్తమతిం
దిరుగుచు నుండెను మీాతం
డిరి వింటివా? లేదా? నవతటిల్లతికాంగీ!

గీ. మనచిరంతన ప్రణయంబు మఱచిపొమ్మ
మనవనవిహారఖేలలు మఱచిపొమ్మ
మనభవిష్యత్ప్రయత్నముల్ మఱచిపొమ్మ
మురళి! యొకటేమి టన్నింటి మఱచిపొమ్మ

గీ. మురళి ! నీమానసఫలకమున మదీయ
నామధేయాక్షరద్వయి నేమరాక
వ్రాసికొనియప్పుడప్పుడు పాఱఁజూడు
మమలపీయూషయుతకటాక్షములతోడ

గీ. ఒక్కపాత్రునఁగూర్చుండి యోగిరంబుఁ
గుడుచుచుంటిమింతవఱకు నిప్పుడుమరొకని
పాత్రునను నిన్నుఁగుడుపంగబుద్ధినేమి
తలఁచినాఁడోకదా! నీదుతండ్రిమురళి!

వ. అనుమాటలకు మురళి మూకీభావమొందెను.

సీ. ఆకాశమా! నిర్మలాకారమై శాంత
మై నీలకాంతుల నీనుచుండె
చంద్రుఁడా! నిజషోడశకళాళి వెదజల్లి
హాయిగా వెన్నెలఁ గాయుచుండె
మారుతంబా! మందమందంబుగాఁజల్లఁ
గాగంధయుక్తమై కదలఁబర్వె
విహగంబులా! మధువిహితకంఠస్వర
కోటితో గూండ్లలోఁగూయుచుండె

గీ. సకలజనతామనోనికుంజములదూరె
జవ్వజవ్వునానందాభిసారికాళి
కాని దారుణాభీలనిర్ఘాతమొకఁడు
పడె మురళిపయి సప్తమింపంగనెల్ల.

చ. నడవఁగఁగాళ్ళురావు, వదనంబుచెమర్చె, విలోచనద్వయిం-
ముఁడివిడివడ్డముత్తెముల మొత్తమునాఁగను బాష్పబిందువుల్

గడఁగడురాలె, మేనవడఁకన్మొదలయ్యెఁగడింది, గుండెలుఁ
దడదడకొట్టుకొనవిదితస్థితిఁ గొండొకనిల్చెనయ్యెడన్.

శా. ఆపాతాళము వ్రేళ్ళుపాఱిశిఫల త్యంతంబునాటన్భువిన్
వ్యాపింపంగనభోంతరాళముఖలంబాత్మీయశాఖాతతిం
బ్రాపై యుండఁగఁబక్షిసంతతికి నుత్పాటింపఁగాశక్యమే?
యేపాపాత్మునకేద్రుఘాంగునకుఁ గానీ పెన్వటంబజ్జరే!

గీ. గండ్రగొడ్డళ్ళు ముక్కముక్కలయిపోవు
భూరివజ్రాయుధములైన మొక్కవోవు
శల్యశల్యమునాటి యస్వల్పమయిన
ప్రణయవృక్షంబుఛ్ఛేదింపఁ బ్రయతపడిన.

గీ. దీపమొకచోట దీపకాంతినిమరొకటఁ
దావినొకక్రేవ విరజాజిపూవునొకట
బింబమొక్కటఁ దత్ప్రతిబింబమొకట
వేఱునేయంగఁదలఁచెనే? విధికడంక.

వ. అని యీశ్వరివంకఁ దిరిగి.

శా. అమ్మా! మబ్బులుక్రమ్మియాకసము నందత్యంతగాఢాంధకా
రమ్ముల్ నిండిప్రచండవృష్ట్యశను లారంభించిలోకమ్మున
ర్వమ్ముల్ దుష్ప్రళయమ్ములోమునుచు వార్తల్ తోఁచెదుర్
నాదుభా
రమ్మెట్లీవువహించియావలికిఁ జేరంజేసెదో? యీశ్వరీ!.

మ. అనిసాష్టాంగముమ్రొగ్గతిల్లఁబడి యయ్యంభోజపత్రాస్యయం
తనుజేతంగొనిపళ్ళైరంబధర మత్యంతాతపక్లాంతచూ

తనవాంకూరదళంబు కాఁగ ముఖపద్మంబందునఁ మూఁగుతేం
ట్లనునా ముంగురులొత్తగించుకొను చష్డచ్చోటనుండింజనెన్.

ఇది

సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిచే రచింపఁబడిన

మురళియను ప్రబంధంబునఁ

ప్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము.

శా. సంతోషమ్మొకవంక దుఃఖమొకపార్శ్వంబందునన్ నిల్చి నా
స్వాంతాఖ్యంబగుత్రాసుఁబోనకట! యీపత్త్రాలమొక్కంటమో
గ్గంతన్ వేఱొకటంగనంబడుచు నిట్లాశ్చర్యముంజేయు న
త్యంతంబుంగనుపట్టుచుండె ముల్లుమాత్రంబొక్కటంజూపమిన్

గీ. మురళిఁగోనేను దేవళంబునకుఁబోతి
నన్నుసంగతి పొడగట్టి యావరేంద్రుఁ
డకట! మఱునాఁటనన్ను ద్వీపాంతరమున
కంపెఁ బెంపుడుచిల్కనునడవికట్లు.

కం. జననీ! మురళీసంద
ర్శనమునకే నీళ్ళువదలి రాగస్ఫూర్తిన్
అనునిమిషంబాచెలి చిం
తనమే నాజన్మకారణమని తలఁచితిన్.

మ. లతలంజూచితిఁబూవుచెట్లఁగన లీలాకుంజముల్గాంచితిన్
సతతంబామురళీమనోహరతమాసౌందర్యసౌభాగ్య సం
తతికన్పట్టుటయుక్తమప్పగిదినే దైవారనేవ్యక్తి నీ
క్షితివీక్షించిరఁ దత్స్వరూపతనె భాసిల్లెన్ విచిత్రంబుగన్.

శా. నావండాయెఁగఁబోవునత్తఱిఁగటా! నావంకఁదత్తన్వియా
సావాసగవాక్షసీమను దిదృక్షాబుద్ధిమైనిల్చె దుః
ఖావేశక్షురదశ్రుబిందుతతి పేర్మీకాశబాభాసితం
బై వేగాపతితోష సంచయమొనానాక్రందముంజేయుచున్

గీ. నావనెక్కితిఁగాని ప్రాణంబులన్ని
యకట! మురళీస్వరూపమం దదికిఁ గొనెను
బ్రాణయనిర్యాసమునఁ జేసి, పట్టియెంత
లాగిననుగూడ రాక కలంచెనన్ను.

గీ. కలఁతపడినమదిని నావ మలపుతిరుగు
దాఁక మురళినిఁ జూచుచు దానిఁదిరుగు
పిమ్మటంగూడ నావైపె దృష్టినిలిపి
యుంచితిని జడీభావంబునొందిజనని!

చ. తరఁగలులేచియాకసముఁదాఁకి ఛటాత్కృతిసేయువేళ, దు
ర్భరతఁ దుపానువట్టి పడవందలక్రిందులు సేయువేళఁ, జి
చ్ఛలపిడుగుల్ పయింబడుచు సర్వమునాశముసేయువేళ, నా
మురళిచెలంగ నాకెలనఁ బొందవయోగతులంచు నేడ్చితిన్.

ఉ. కాయమడస్సికాఁడుపడి కాలుగదల్పఁగశక్తిలేక హా!
హా! యని నోరిఁగొట్టుకొనునయ్యెడఁ గాసినినీళ్ళుగొంతులోఁ
బోయఁగ దిక్కులేనపుడు ప్రొక్కితినామురళీలతాంగియే
నాయదు చెంతనున్నయెడ నాఁటుదుర్గతి కల్గదంచటన్.

సీ. శోకాబ్ధివీచికా స్తోమంబులంబోని
సాగరవీచికాచయమువంక
వృత్తిశూన్యంబైన చిత్తంబునుంబోని
సర్వశూన్యంబాకసంబువంక
విరహాబ్ధిలోమున్గి తిరుగుశరీరంబు
నాఁదగునాయున్న నావవంక

విప్రియుక్తునివోలె వెలవెలఁబోవుచు
వెతలొందుచున్న నావికులవంక

గీ. చూపునిగుడించినిగుడించి చూచిచూచి
నాసమస్తంబుతో సమన్వయముసేసి
యశ్రుబిందులు నేత్రద్వయంబునుండి
కాలువలుగట్టనేడ్చితిఁ గాలసేపు.

ఉ. ఆమహానీయభీకరమహార్ణవమందునఁ బోవుచుండ బా
వా! మతిమంతుఁడా! కనుముపారముఁజేర్పుము వార్ధిలోపలం
గామముమున్గుచుంటెనని కాంతతరంగతటాత్ప్రతిధ్వనిన్
శ్రీమురళీలతాంగియె వచించినరీతిగఁదోఁచనయ్యెడన్.

ఉ. ప్రాణములేచిరాఁగ ననుబావ! యటంచును బిల్తురెవ్వరం
బాణిమెఱుఁగుముత్తెములయంతటి బాష్పకణంబులూర నా
పాణినిఁజాఁచి యామురళిపాణిగ్రహింపఁగబోయి వంగఁగాఁ
బ్రాణముదూలి యట్టె జలగాశిజలంబులలోన దుల్లితిన్.

గీ. దుల్లినంతటనే నట్టుషగునకేఁగి
మరల దానితరంగాలయురవడిమెయి
నీటిపయిఁదేలియాడ మునింగితేలి
నట్టి చిన్నయోడపగిది నదవదపడి.

సీ. ఒకతరంగమునుండి యొకతరంగముపైకి
వేగధాటినిఁజేసి విసరివేయుఁ
బర్వతాగ్రమునుండి పడఁదోసినట్టుగా
నేలమట్టంబు నంటికొనఁజేయు

నోటికందిచ్చు తెన్నునఁ దిమింగిలనక్ర
ముల దృష్టిపథముల మెలఁగఁజేయు
ముక్కుజెవ్వులలోన నక్కళ్ళనీర్వోసి
కడుఁగడుచీకాకు గలుగఁజేయు.

గీ. నొక్కమారాకసంబంటనొక్కమారు
ఘోరపాతాళమంటంగఁ గొంతసేపు
వెలుఁగులోపలఁ గొంతసేపు గడుఁ గటిక
చీఁకటులలోనఁ ద్రిప్పె నాసింధురాజు.

ఉ. నాదురవస్థఁగాంచి కరుణాభరితుండయి కర్ణధారుఁడ
త్యాదర వృత్తినావ సతిదగ్గఱగా నడిపించి తెచ్చి నా
మీఁదను మోకునున్ విసరె మిక్కిలిగట్టిగ దానిఁబట్టుకో
నాఁదటఁబై కిలాగిరి ప్రయాసముతోనను నావికోత్తముల్.

ఉ. ప్రాణముసొమ్మసిల్లెను మదంగకముల్ శిథిలంబులయ్యె ని
ద్రాణములయ్యెఁగన్నులలఁతన్ మెయిజల్లఁబడెంగడింది ని
ర్వాణసమీపవర్తి గతభాస్వరదీపముఁబోని నన్ను సం
త్రాణమొనర్చిరాపడవ నావికులేసముదారభావనన్.

గీ. రెండుమూన్నాళ్లదాఁకను స్మృతినిఁదప్పి
యొక్కగదియందు సంబడి యుండినాఁడ
దోమలునునల్లులును గండుచీమలును గ
డుఁగమునెత్రుపీలిచి నన్ను డొల్లఁజేసె.

క. ఒకనాఁడద్దమరేయిఁగ
టకటా! స్మృతిఁగాంచినేఁగడంకనులేవన్

వికటాంధకారబహుళన
రకకూపమునంబడిన తెఱంగునదోఁచెన్.

క. ఆయంధకారబంధుర
మాయామినియందమోఘమై శ్రీమురళీ
భూయఃప్రణయజ్యోతియ
హాయిగఁగన్పట్టెమామకాక్షిద్వయికిన్.

గీ. నావికులునాదుస్వాస్థ్యమునకుముదపడి
నాదుజీవితవృత్తమంతవినిజాలి
గొనికడిందినాపైని నెక్కొనినప్రీతిఁ
గడుపునిండంగభోజనం బిడిరియెలమి.

గీ. దానిమఱునాటిరోజు ప్రాతస్సమయము
నందుసింహళద్వీపంబు నందునన్ను
డించిపోయిరినావికుల్ కొంచెపఱచి
రోసిదురదృష్టవిధిక్రిందఁ ద్రోసినట్లు.

సీ. తినుటకన్నములేక "దేహి" యంచునుగడు
పునుగొట్టుకొనుభిక్షువులనుగలసి
"జై విశ్వనాథం" చు ససరించిగడ్డాలు
తారెడుబైరాగి దండుగలసి
సర్వసంగంబు నిస్సంగంబుగాఁజేసి
క్షితిసంచరించెడు యతులగలసి
పాపకర్మంబునఁ బడఁతినిఁబాసివేఁ
దుఱువోలెఁదిరుగు పాంథులనుగలసి

గీ. యింకనావంటివారి ననేకమందిఁ
గలసిమెలసిచరించితిఁ గష్టములకు
నోడినిఁగట్టితిఁగాని యహాహా! యదేమొ!
మురళినాబుద్ధిలోనుండి మరలకుండె.

సీ. ఒకసారి బర్హిబర్హాబకములతోఁగూడి
యందుగాఁదాండవంబాడినట్లు
ఒకసారిఁజంద్రచంద్రికల మవ్వంబును
నవ్వంగఁగిలకిల నవ్వినట్లు
ఒకసారి మబ్బులందున్న చంద్రకళనా
నడరుచుదోఁబూచు లాడినట్లు
ఒకసారి మందానిలోదయంబైనట్టి
వేగునవాహ్యాళి వెడలినట్లు

గీ. దాఁగిమూఁతలనామచు దాఁగినట్లు
చిలుకపలుకలతోనన్నుఁ బిలిచినట్లు
మురళి నాప్రాణపదము నాప్రేమాలఁదోఁచె
జాగ్రదాదులయినయవస్థలనుసతము.

ఆ. వె. బావ! నీవుదక్క వసుధపైఁగలనరు
లన్నదమ్ములౌదు రెన్ననాకుఁ
జెలియలగుదునేను సిద్ధంబువారల
కంచుఁజెప్పినూఁది నట్లుదోఁచు.

ఉ. రాతిరినిద్రపట్టక కరంబనుతాపముచేతఁ గుందుచుం
జేతిఁదలాఁడఁజేసికొని చెట్టులనీడఁబరుండియుండఁ బ్రే

మాతురమై నితాంతముమదంఘ్రులనొత్తఁగవచ్చి చెంగటం
బాతరలాడురీతి నగపట్టఁగఁజూతును శూన్యదిక్కులన్.

గీ. కనులుమూసినఁ దెఱచిన గాఢనిద్ర
లోననుండిన నమృతకల్లోలమయక
టాక్షములఁ బ్రసరించుచు డాసినన్నుఁ
జేతితో మేనుఁదాఁకిన చెలువుదోఁచు.

గీ. నాదుగృహలక్ష్మి నాజీవనప్రసవవ
సంత మక్షియుగామృతాంజనము నాదు
హృదయకైరవశశికళయొట్టయొనుట
గట్టివట్లిప్పుడుంగూడఁ గానిపించు.

గీ. ననుఁబిలుచుఁగాని నేఁబిల్వఁగనుబలుకదు
డాసియునులజ్జచేవలెఁ బాసిపోవుఁ
గంటికగపడియట్లుండి కానరాక
హరిణశాబంబుబోలెను బరుగులిడును.

గీ. ఎవ్వరేమనుకొనుచున్న నెవ్వరేగు
సగుసలాడుచున్న నెవరుశ్వాసములను
విడుచుచున్న నామురళీప్రవృత్తియేమొ!
యనుచుఁ గనుఁగనుఁజెవియొగ్గి వినితిఁ జనని!

గీ. ఇంటికడనుండి యుత్తరాలేఁగుదెంచ
నాముకళిసంగతులుగలవేమొ! యనుచుఁ
దహతహంబడిమూది తద్భంగకలన
ద్విగుణితాత్మయు దుఃఖమగ్నుఁడనైతి.

గీ. శారదప్రభాతంబుల జలజముక్త
లలిత హైమనవార్బిందువులనుగాంచి
నాటిమురళీమనోహరి నయనబాష్ప
బిందువులు జ్ఞాపకమురాఁగ వెతలుగొంటి.

గీ. హృదయగగనంబునంబుట్టి దృక్తటముల
జాఱుశృంగారభావ నిర్ఝరములనఁగ
వదనసౌందర్యపీయూషవారిరాశి
చారునాట్యమానోర్మివారములనఁ
బ్రీతజనవశీకృన్మంత్రపూతవర్ణ
మాల జపియింపనగునక్షమాలికలన
గూఢగాఢానురాగ పరిఘోషములగు
ధమధమాత్కార రహితపటహములనఁగ
లక్ష్యసాధనాభ్యాస విలాసమదన
ముక్తసమ్మోహనాస్త్ర సమూహములన
మద్వరుండవు నీవనుమ్మా! యటంచు
కంఠమునఁ జుట్టవెట్టును క్రాలతలన
నవ్యలజ్జావగుంఠనాననమునెత్తి
కంబుకంఠంబుసాచి ప్రక్కకనుద్రిప్పి
పరిణయశృంగారములను మిశ్రణమొనర్చి
చిత్తమేకాగ్రసంవృత్తిఁ జేసిమెల్లఁ
గనుసమాసరిఘటాభిషేకంబుసేయు
కరణి మురళి నాపయిఁ గటాక్షములుబఱచు
సరసతందల్పహృదయంబు తత్తిగిపోవు.

సీ. ఫాలలోచనజటాభారబందీభూత
బాలకప్రాలేయభానురేఖ
సాంద్రవర్ణాంభోదసందోహమధ్యసం
ఛన్నశంపామనోజ్ఞతరవల్లి
దుర్నిరీక్షప్రభాస్తోమభూమీధరా
భ్యంతరగుప్తరత్నాంకురంబు
కంటకవృక్షశాఖాగణాగ్రిమాగ్ర
భూయఃపరీమళపుష్పకళిక

గీ. పంజరాంతరసంలగ్నబాలశుకము
శరధిగోపాయితానంగసాయకంబు
వ్యోమగంగానదీజాతహేమకమల
ముకుళమైయక్కటా! నాకు ముఱిదోఁచె.

సీ. బాలరంభాస్తంభజాలసౌభాగ్యంబు
మొత్తమొక్కటఁబోఁతపోసినట్లు
కోమలమల్లికాకోరకైశ్వర్యమొ
క్కటఁజక్కఁగాగడ్డకట్టినట్లు
విస్తృతహైయంగవీనమార్దవభూతి
యేకత్రరాశిగా నెసఁగినట్లు
పరిపక్వమాకంద ఫలరససంపత్తి
తనివార నాకృతిఁ దాల్చినట్లు

గీ. లలితనిర్మలసౌందర్యలహరియట్లు
మామకాక్షిద్వయానందధాతువట్లు

చెలఁగు కురంగి మనోహరి చెలువుఁదనము
సంస్మరింపఁగూడదయ్యె నాజన్మ కకట!

గీ. అనివచించి దృశ్యండలజనితబాష్ప
వాఃప్రవాహధారాతతి పక్ష్మయుగళ
పారగములనిండి పొరలి పెల్లుబుకఁగాఁగఁ
గంపిత స్తంభితశరీరకంఠుఁ డయ్యె.

గీ. కొంతసేపటిదాఁకను గొందలమునఁ
బలుకఁగాలేక దీర్ఘనిశ్శ్వాసకలన
వాతపరిధూతసాగరాభ్యర్ణసంస్థి
తోపమంబు తెఱఁగున నుండె నతఁడు.

ఉ. వానియవస్థఁ జూచుచుఁ దపస్విని యుత్కటబాష్పబిందు సం
తానము కంటివెంట బహుధా ప్రవహింపఁగ నొత్తిచెంగుతో
వానిముఖారవిందమును బాణితలంబున సంస్పృశించి శ్రీ
శా! నిలుపోపుమోయి! జలజాతము ఫుల్లముగాదె వేకువన్.

కం. అని బుజ్జగించి యాతనిఁ
గనుఁగొలకులనుండి కాల్వ గట్టిన నును వె
చ్చని కన్నీటిని దనదువ
సనంబునఁ దుడుచుకొనెను భృశప్రణయగతిన్.

వ. మఱల నాతఁ డిట్లు చెప్పఁదొడంగె.

మ. జననీ! ప్రేమను ఘోరదారుణమహాశార్దూలసంకాశమం
చును గాలాగ్నిశిఖాచ్ఛటావలితమంచుం గ్రూరచక్షుశ్శ్రవో
ఘనదంష్ట్రావిషసన్నిభంబటనుచుం గానీ తలంపం దలం
చిన, నిట్లా మురళీశశాంకముఖితో స్నేహంబుగావింతునే?

గీ. మేనితాపమడంచును దావానలంబు
అశ్రువర్షాంబుధారల నార్తిశోక
వేడఁదనిట్టూర్పుగాడ్పులు వీచుకలన
మాంత్రికరాటికెఁజెందె [illegible]

సీ. బాష్పాంబుపూర్ణదృగ్వ్యాప్తవ్యర్థధారాప్ర
వాహంబులో నవగాహమాడి
భూతధాత్రీభూరిభూతికదంబంబు
సర్వాంగములయందు సరవిఁబూసి
దేహసంభూతాతితీక్ష్ణతాపానల
జ్వాలికాముఖ్యదేశముపసలిపి
ముక్తిమార్గైకమంత్రపుణ్యాక్షరాలి
పఠితాత్మశక్తి [illegible]బునేసి
గీ. చిత్తమేకాగ్ర్యసంవృత్తిఁ జేసి పటుస
మాధినిష్ఠుఁడుగను నహర్నిశంబు
ద్వంద్వసంబద్ధములు నిరస్తములుజేసి
తపముసల్పితిఁదన్మయత్వంబుఁబొంది.

క. జననీ! సింహళదేశం
బున నేనాదు దురదృష్టమునకున్ హృదయం
బునఁబట్టరానిదుఃఖం
బునఁబొగులుచుఁగడపినాఁడఁ బొలుపఱి కట్టా!

ఉ. నాతలిదండ్రులిద్దఱు మరణంబునుగాంచక యున్న చోఁగటా!
ఆతతకష్టసాగరమునందు మునుంగుచుఁదేలుచీగతిం

ప్రేతకళావహుండనయి వెళ్లెలఁ బోవుచునుందునే ? ప్రమో
దాతిశయంబునన్ మురళిహస్తముఁ బట్టి సుఖింపకమ్మరో !

ఉ. విన్నను వొప్పనా మురళి పేరను మామ నరేంద్రు పేర నె
న్నెన్నొ లిఖించి జాబులన వెల్లను నూరక పంపఁ బోక చూ
డ్కన్ని గుడించి చూచుచు వికీర్ణ మనంబున దాఁచి క్రమ్మఱ౯
గొన్ని దినాలపై నిఁగని కొందల పాటునఁ జించి వేసితి౯.

సీ. ఒకసారి చెక్కుల నూఁగించి విస్వది
తిర్వునఁ బఱచు పూరేడుఁ జూచి
ఒకసారి పాయఁగా నుదధి భేదించియా
వలఁగట్టుఁ దరియు నావలను జూచి
ఒకసారి వాత్యారయోద్ధతిమైకడుఁ
గడుఁ బొలు తెంచు మేఘములఁ గాంచి
ఒకసారి దివ్యయోగికబలంబునఁ జేసి
యరిగెడు పటు యోగివరులఁ గాంచి

గీ. తద్గతుల నభ్యసింపంగఁ దలఁచి తలఁచి
బిక్కమొగమునఁ బరికించి దిక్కులకట !
దుర్మనాయమానుండనై తొట్రుపడుచు
సంచరించితి నాయాయి స్థలములందు.

గీ. రెండు సంవత్సరములు పూర్తిగఁ గడచెన-
నంతరంబున మురళి రోగార్తయయ్యె
మరణశయ్యనధిష్ఠించె సరగ నీవు
బయలుదేఱియే తెమ్మని వచ్చె జాబు.

గీ. దానిఁబరియించి తూచాలు దప్పకుండఁ
బిల్లవానిపగిదిఁ బెద్దపెట్టుతోడ
నేలపైఁ బడిపొరలుచు చాలసేపు
దాఁకనేడ్చితినాపసాధ్యంబుగాక.

గీ. నైళమే సింహాళమునుండి బయలుదేఱు
నావనెక్కి నిరంతర భావడోల
హృదయముయ్యాలలూఁగంగ నేఁగినాఁడ
నెంతలో వెళ్ళితినో నేనె యెఱుఁగనైతి.

మ. మురళీ! నీదగుతల్లిదండ్రుల మతంబుంగాలితో నెట్టియె
వ్వారిఁబెండ్లాడక ఖిన్నమూర్తివయి దౌర్భాగ్యస్వరూపంబనన్
దురవస్థంబడియెంత క్రుగ్గితివో? సంతోసంబు నోఁద్రోలినా
కొఱకేఁగా? యిది యెంత నాధసమ! నాకుండక్కితే క్రమ్మఱన్

శా. నాయర్థాంగము నాయదృష్టఫలమున్ నాజీవనాధారమున్
నాయానందసుధాసరిల్లహరి, నానక్తందివజ్యోతి, నా
శ్రీయుక్తంబగుభాగ్యరేఖ మురళీశీతాంశుబింబాస్య క
ట్టా! యీనాకొఱకే నొకో! మరణశయ్యారూఢయైయుండఁగన్.

కం. అనిలోలోపలఁగొందల
మునుగొనుచున్ నావడిగ్గి పోయితి మురళీ
జనకుఁడునరేంద్రునింటికిఁ
జనిపోయినవాఁడువచ్చు చందము మెఱయన్.

గీ. అమ్మ! యీమధ్యకాలంబు నందుమిగుల
నద్భుతంబైనయొకగాథ యచటఁజరిగె

దానిఁదలఁచినమాత్ర హృదయముబ్రద్ద
లగును విస్మృతిపాటు కలుగునుగడిఁది.

మ. మురళీ! చంద్రముఖీవివాహమదిరేపౌ! మాపొ! కానుండె నె
ల్లరువిచ్చేసిరి బంధుమిత్రులు గృహాలంకారముల్ పెక్కునే
సిరి పందిళ్లను వేసితోరణలు వాసింగట్టిరంతన్ హఠా
జ్జ్వరరోగార్తగనత్యంతతరుణీయాశల్ తూలఁగాఁజేయుచున్.

సీ. నెత్తమ్మిపువ్వుతో నెయ్యమాడు మొగంబు
కళలూడ్చిదుష్ప్రవృత్తికళవహించె
నవమృణాళముల విన్నను వొప్పుకరములు
గుడ్డపేలికలలాగునఁ జెలంగె
మెఱుపుతీఁగియవోలె మెఱసినయొడిమేను
ఒలిచెడిపోటకి పుల్లవలెనుండెఁ
కెంజగురాకనాఁగ్రొంజిగిఁదగుమోవి
వాడివత్తయయి ధవళితమయ్యెఁ

గీ. కనులుగుంటలుపడెఁ గనుఁగాఁగుపట్టు
లేక జబ్బుపడినయట్టిలేటిపిల్ల
వలెనుమంచములోనుండి ప్రాణములను
మాత్రవదలకయుండె నామిత్రురాలు.

సీ. మధుమాసమునయందు మందమారుతమందు
సలిలతచంద్రికాజాలమందుఁ
గోకిలకాకలీ కోకోరవములందుఁ
బ్రాంతపుష్పోద్యానభాగమందు

జాతీలతానికుంజప్రాంతములయందు
రమణీయపుష్ప వర్షములయందు
సకలజనానంద సమయంబులందున
లీలాలతానేకవిధంబులందు.

గీ. సహహా ! సీతతోడఁగూడి వాహ్యాళికేఁగ
మాటలాడంగఁ బహుళసమ్మదమొసఁగఁ
దూఁగుటుయ్యేలలూఁగ సంతోషమయ్యె
బావ ! రావోయి నాయెడఁ బ్రణయముంచి.

వ. అని యొక్కతెడవయు.

శా. బావా! సుందరమందహాసరుచిబాభాసంబునున్ మన్మనో
భావగ్రాహకదర్పణంబు ప్రణయప్రాగల్భ్యదృగ్భ్రమన్
శ్రీవర్చస్కకలితంబు మంజులతరమాశీతాంశుబింబాభమా
నీవక్త్రంబును జూపిసమ్మదము సంధింపంగదోయీ ! సఖా !.

వ. అని యొక్కసారియు.

ఉ. ముచ్చటలాడుచున్ మృదుళమోహనగీతులుబాడుచున్ సమ
భ్యచ్ఛయసౌహృదవ్యక్తసపూర్ణకటాక్షముపైనిఁబర్వచున్
అచ్చికబుచ్చికల్ సలుపు చయ్యెడపాయిగనుండుచుంచునే
ముచ్చటఁబొందితిన్ సకలమున్ మొదలంటనశించెఁగా సఖా !.

వ. అని యొక్కసారియు.

కం. శ్రీశా ! శ్రీశా ! రావో
యీ ! శీఘ్రగతిం బ్రణయమహితమతి నన్నా
దేశమునకుఁగొనిపొమ్మా !
యీశితులునాకుమాత్ర మేలా ! యిచటన్.

కం. అనిపలవరింపఁబలుమఱు
జననీజనకులును బంధుసమితియుమురళిం
గని "యేమ"ని యనవాశ్రి
తునివదనంబొక్కసారి చూపింపుఁడనెన్.

గీ. కనులుదిరుగుచున్నవి కంటకములు
వలెశరీరమునంబుట్టెఁ బులకములును
ఎలుఁగురాదెనుజననిరో! యిప్పుడనుచు
హృదయవిశ్రాంతికైయాతఁ డించుకాఁగె.

ఉ. పాపము! తత్తపస్వినికి బాష్పములూరెనుగన్నదోయి నా
సాపుటమందునిశ్వసితజాలముసుస్ఫురణంబుకల్గె సం
తాపముహెచ్చెమేన వదనంబుకళాపరిహీణమయ్యె నా
చూపుసుశూన్యమయ్యెనొకచొప్పుననుండెనుశ్రీశుఁజూచుచున్

వ. తిరిగియాతఁడిట్లు చెప్పఁదొడంగె.

ఉ. ఇంటికిఁబోవునప్పటికి నెల్లరుబంధువులు కౌఁగిలించిసం
గంటనుపీరువెట్టుకొని గాటముగారుదితంబుసేసిరా
వెంటనెవారినూర్చియతివేలమ్ముసుప్రీణయుప్రసక్తిమై
గెంటఁగనామనంబు బరికింపఁగఁబోయితినామనోహరిన్.

శా. కానీ, ద్వారముదాఁకఁబోవుసరికిన్ ఖట్వాప్రసన్నాంగయై
నానాబంధుభిసత్పరీవృతయునై నష్టస్వసౌందర్యయై
ప్రాణాపాయనసూచకాకృతికయై యామ్లానపుష్పంబునై
కానంగాఁబడెనాసమస్తమగునాకంజాక్షి కందోయికిన్.

కం. నడవఁగనడుగులుగదుగదుఁ
దడబడ,వడవడవడఁకఁగఁ దనువుంగాలం

బడితినిఁ జిడిముడిపడుచుం
గడచిపోయినయెడఁద కోడఁ గటకట ! యచటన్.

ఉ. మెల్లఁగ లేచి మంచముసమీపముఁ జేరితి, నన్నుఁ జూచి యా
హల్లకపాణి దింపుపయి హస్తముఁ జేర్చి శనైశ్శనైస్స్థితిన్
అల్లన లేచి మంచమునయందుపవిష్టగనై కడింది నా
యుల్లము జల్లుమంచఁగఁ గనొయ్యన నాపయిఁ దృష్టిఁ బర్వుచున్

శా. ఆనందాశ్రులు రాల మెల్ల మెలఁగా హస్తాబ్జముం జాఁపినా
పై నిన్ వేసియు వెచ్చనూర్చుచును బావా! వచ్చినావా! ననుం
గానంగాఁ బ్రియవృత్తి, నాజ్వరము భగ్నంబయ్యె నిక్కంబుగా
నేనీరోగిణినైతి నీదుసముసన్నిదర్శనప్రాప్తిమై.

శా. బావా ! తావకదర్శనౌషధ ముల భ్యంబౌట నిన్నాళ్ళు నే
చేవంబాసి రుజార్తిఁ గ్రుస్సితిఁ గనున్ సిద్ధించె నాకోర్కె నా
దేవీపూజ ఫలించె నీదినము సందేహంబు లేదీవె నా
జీవానందమునన్ మహామహిత రాశీభూత భాగ్యంబనన్.

సీ. భవదీయసౌహృదాపాంగవర్గము లేమి
మామకతనువల్లి మాఁడుచుండెఁ
దావకీనమనోజ్ఞదర్శనంబు లభింపఁ
జాలమిన్ దృష్టులు జడములయ్యె
భావత్కమృదుకలభాషణంబులు లేమి
శ్రవణరంధ్రములు స్వశక్తిఁ బాసెఁ
దావకహస్తలతాస్పర్శనము లేమి
హస్తయుగ్మంబు ప్రశస్తిఁ బాసె

గీ. నిన్నియును నొక్కపరి లభియించినాకు
సర్వలోపములందీర్చి సంతసంబు
నిరతిశయముగఁ గలిగించె నిజము నేఁడు
హాయిగానుండె నాప్రాణ మోయి! బాల!.

మ. అనిలోద్వాహపుణ్యలీలాలతికాహారంబు నాకంఠసీ
మను వ్రేలాడఁగఁ జేసి ప్రేమభరసమ్యగ్దృక్సుమాసారసం
క్తిని వర్షించుచు వెల్లిఁగొన్న యనురక్తిన్ హీనుఁగాలేకదా
పునఁ గూర్చుండుము కొంతసేపనుచుఁ బుష్పంబోఁడి పల్కెన్ ననున్.

గీ. నామనోహారిణీ భాషణముల నాహృ
దయము భిన్నమైపోయె నేత్రములు తిరుగఁ
జొచ్చెఁ దలయూఁగిపోవు చొప్పున నతి
భారమగు బాధకలిగె నప్పట్టునందు.

సీ. కాలసర్పస్ఫుటాకల్పభీష్మోత్తుంగ
భంగిచ్ఛటలనుండి బయటఁబడుట
తన్మృత్యుదంతానుషక్తకంఠచ్ఛిద్ర
తల్పభ్రమణమునుండి తొలఁగిచనుట
ప్రేతరాజక్రూరపృతనాసమాహతి
కింకిలాదులనోళ్ళ మెలఁగకుంట
ఘోరనారకమహాకూపసమధ్వాంత
గృహమునందునుండి యివలఁబడుట

గీ. కష్టసంతానమునఁ జేసి కాఁడుపడుచుఁ
బడుచు లేచుచు వీగితిఁ బ్రతికియుంట

మురళి! శ్రీనిర్మలానందసౌహానంబు
త్వన్మృదుప్రణయప్రభావమునఁ జూవె!

మ. మురళీ! మామకదివ్యభాగ్యలహరీమోహాల్లసద్దీపికా
కరమా! మన్నయనామృతాంజనమ నే క్రూరాత్ముఁడన్ నిన్ను దు
స్తరదుఃఖావిలఘోరసాగరము మధ్యం ద్రోసితిన్ నీదు ద
గ్గఱనింకేమని మోము నెత్తుకొని పల్కన్నేర్తు నిర్లజ్జనై.

గీ. ఈడ జోడైన పడుచుల తోడఁ గలసి
ముద్దుముచ్చట్ల జూపుచు మురిపెములను
గఱపుమటంచుఁ దలఁచితిఁ గానికష్ట
ములఁబడెదవని కలలోనఁ దలఁపనైతి.

ఉ. నీరలిదఁ ద్రుతేర్చునరసన్ నిరయించి నివహమాడి హృ
త్త్రిప్పితిగ బంధజాలమునఁ బేరుప్రతిష్ఠలసంగ్రహించి సా
ధ్వీతిలకంబవౌచుఁ బృథివీతలమందెసలారుదఁచు నెం
తేతలపోసినాఁడనది యెల్లయునయ్యెను దారుమారుగన్.

శా. బాలా! బాలకరంగివోలెఁగరమన్ భాసిల్లుచున్ సర్వదా
లీలాఖేలనలోలబుద్ధివయి హృల్లీనప్రమోదంబునన్
హేలాదృష్టులనల్లడల్ నిగుడఁ బర్వెత్తంగ నిఁజూచిము
న్నాలోకింపఁగనేఁడు వేఁడయిన నిర్రైపోవఁడేనిల్వనన్.

కం. అనినేను బలుకుపలుకునఁ
గనులన్ బాష్పములురాల గాఢప్రణయం
బునఁ బలుకఁగనా మురళీ
వనితామణి నన్ స్పృశించి వచియించెనిటుల్.

కం. బావా! సర్వంబెఱిఁగిన
నీవేదుఃఖింతువేమి? నేఁడే స్వాస్థ్యం
బావిర్భవించె నాకుం
గావున విశ్రాంతిఁ గొనుము గతదుఃఖమతిన్.

చ. అనితల దిండుపై నునిచి హస్తము నొక్కటి నుంచి నాపయిం
గనుఁగవ మూసి శాంతమతి గాఢము గా నిదురించె నప్పుడా
వనిత మహానిదాఘ బహువాతయుతాతపతాంతమై ఘనా
ఘనజలసేచనంబున వికాసము నొందిన వల్లినాఁ దగెన్.

ఉ. పొందిక లేనివాగుడులు పుట్టని గాథలు లేనిపోని యా
క్రందములట్టహాసములు క్రన్నన మంచమునుండి లేచుటల్
గందరగోళముల్ దొలిసెఁ గాంచఁగ నూంత్రిసుపింబిశాచికా
బృందము వోలె నన్నుఁగను వేగ మైత్రీముఖశీలతాంగికన్.

ఉ. ఆవసనంబు క్రాలఁగ సమస్తకళాపరిపూర్ణమానస
చ్ఛ్రీవిధుబింబముల్ ధరసీమమునందున మందహాసముల్
నా వెలుఁగొందుచున్న సుధ నానయనాంజలిఁ గ్రోలి క్రోలి నా
జీవితమింక శాశ్వతము శ్రీమురళీతరుణీసహాయమై.

కం. అనిలోలోపల ముప్పిరి
గొను సంతోషమున నటుఁ గూర్చుండఁగ నా
య్యననామామకరేంద్రుఁడు
చనుదెంచి కవుంగిలించి సాదరమతియై.

శా. అన్నా! శ్రీశమహాశయా! కడుదురన్యాయంబుగా రోసితిన్
నిన్నున్నీ యెడఁ దప్పమై మసలితిన్ ద్వీపాంతరప్రేమమిం

కెన్నోకష్టములందుఁద్రోసితిని నవ్వెల్లన్ క్షమింపంగదే !
చెన్నారంగనునాదుపట్టిమురళిన్ జీవింపఁజేయుంగదే.

కం. నాప్రియకన్యారత్నము
నాప్రాణపదఁబు నీప్రణయమూర్తియిదే
నీప్రాణపత్నిగాఁగొని
సుప్రీతిని మాకుఁగూరుచుమ! సతతంబున్.

ఆ. వె. వెండిగిన్నె గోరువెచ్చనిపాల్పోసి
పంచదారవేసి పట్టుమనుచుఁ
జేతికిచ్చుచుంటి జిహ్వకురుచిగాఁగఁ
జేసికొనెదో? నేలఁ బోసికొనెదో?.

మ. అనుచున్ మామకపాణియుగ్మమును హస్తాబ్జంబులంబట్టిచుం
బనముంగైకొని సంస్పృశించిచిబుకప్రాంతప్రదేశంబు మె
ల్లననాపీఁపుఁగరంబుతోనిమిరి యాలక్షించి ప్రేమప్రకా
శనపూర్వమ్ముగమాటరాకనిలిచెన్ స్తంభించివ్యగ్రాంగుఁడై.

ఉ. ఆవఱునాఁటిప్రొద్దుటన యంబుజలోచన గేహసీమ స్వే
చ్ఛామతి లేచితాఁదిరుగఁ జాలినదానినిఁజూచియెల్లవా
రేమిది? వ్యాధియెల్లనశియించెను శ్రీశునిఁజూడనంచునే
మేమొ? సమున్నతప్రణయ వృత్తినిఁగూర్చివచించిరమ్మరో!.

శా. ఆనాఁడేవఃరళీలతాంగియును వల్దంచున్నివారించినన్
స్నానంబాడివిశుద్ధవస్త్రయయి పూజంబూర్తిఁగావించియుం

దానైకమ్మనితావినల్గడలఁ జిందంజేయుకత్తత్ప్రదా
ర్థానీకంబునుచండెనాకొలఁదు బ్రహ్మానందముం గూర్చుచున్.

సీ. కమ్మనినేతిలోఁ గాల్చి పేల్చినకర
  కరలాడు కూరముక్కలనుగొన్ని
కొత్తమిరియమొదలగు నవిచేరిచినస
  పడనూరిపెట్టి పచ్చడులుగొన్ని
పరిపక్వద్రవ్యసంభారములై చవిగూర్పఁ
  గలపంచదార లడ్డులనుగొన్ని
సేవియల్ మొదలుగాఁ జెన్నారుమధురపే
  యములైనమృతపాయసములుగొన్ని

గీ. అప్పడాల్గొన్ని చిరివడియాలుగొన్ని
చారుపులుసులునోరెంబు జక్కపఱచి
వెండికంచంబులోఁ గూరుచుండనాకుఁ
పీఁట వేసినాముంగటఁ బెట్టెమురళి.

గీ. అపుడునేనాపదార్థంబులందలి రుచి
కంటెఁబదివేలరెట్లధికముగ రుచి క
లిగినతన్నేత్రయుగ మండలీకటాక్ష
మాలికామృతధారలు గ్రోలినాఁడ.

కం. ఏమో ! కాని, మురళీ
భామామణి యింటఁ దిరుగుపట్టునమురళీ

భూమికిఁదాల్చినపేరిశం
బేమో ! నాకేగాఁ భయముదయించె నను మనసులోన్.

మ. మురళీ ! నీకవితంపు తీర్చైన గుణస్తోమంబు ద్రిభీక్షింపకే
జ్వరరోగాన్వితనాశిన స్తగుణ పుష్పంబుల్ సౌందర్యవి
స్తరసౌభాగ్యవిలాససంపదలు నాశంబొందగర్వమ్ముగా
కొంటికేఁగా మదిఁగుందుచుంటివి మహాగాఢానురాగమ్మునన్.

మ. మురళీ! నేనమహాకళంకమతినై మూర్ఖుండనై పాపినై
తరుణీ ముగ్ధను మోహనాంగిని నిను దగ్ధస్వాంతఁ గావించియు
త్తరణిన్ సింహళదేశమేఁగితిని గాదా! యింతకంటెన్ మహా
దురితంబెట్టిదిగాని యొందుగలదే? దోషంబు సైరింపవే !

మ. అనఁ, బావా ! మనప్రేమబంధములదా నట్టిట్టిదో ! దానిన
ద్రనలెవ్వార్? తనకీమ వాస్తవికత త్రెంపంబెట్టిదో ? గట్టిగా
గనఁగా దైవము గోర్చలంచి యిటులం గల్పించియున్నాఁడు కోఁ
చును లేకుండినఁ గల్గునే? తిరిగి యివ్వేళన్ సమావేశముల్.

గీ. నీవుచేసిన దేముండె బావ ! నీవు
మాత్ర బుద్ధిపూర్వకముగా మనలప్రణయ
బంధమును ద్రెంచి లేచిపో వంగఁదలఁచి
నావె? బలిమినంపెనుగాక నాజనకుఁడు.

చ. అనివచియించియామురళి యంతటఁ గొంచియ మూరకుండియా
వనదళ తద్రహస్థలము బాధుకతత్ప్రియమూపరి చారభా

వణములవెల్లఁ జిత్రజలజంబోకరీతిగఁ జేసెనేమొ? యొ
య్యనఁబరుగెత్తిపోయె సదనాంతరభూమికి జవ్వజవ్వనన్.

ఇది

సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిచే రచియింపఁబడిన

మురళి యను ప్రబంధంబున

ద్వితీయాశ్వాసము.

తృతీయాశ్వాసము.

సీ. మృదుళతరదళశిరీషపుష్పంబును
దద్గతమంజులత్వంబునుండి
పర్యాప్తకాంతివిస్ఫారరత్నంబును
దద్విద్రదీప్తిబృందంబునుండి
సారరసాధారశర్కరాఖండంబు
తద్భక్తసుమధురత్వంబునుండి
శీతలచంద్రికావ్రాతయుతేందువిఁ
దన్నిష్ఠసాంద్రశైత్యంబునుండి

గీ. సహజగాఢానురాగప్రశస్తమతుల
నొక్కదాని మఱొక్కటినుండి కడఁక
న్యాయమార్గంబుపాసి భిన్నములుసేయఁ
దెలుపుమోతల్లి! భగవదుద్దేశమేమొ.?

గీ. అకట! ఆనాఁటిమధ్యాహ్నమందుఁగూడఁ
దోడిసఖురాండ్రతో మాటలాడికొనుచుఁ
గొంచెమాయాసమొందినయుంచునఁదన
పట్టెమంచముపై నెక్కి పండె మురళి.

చ. కనుఁగవమోడ్చి శాంతముగ ఖట్వఁబరుండి మనఃప్రహర్షసం
జనితతనూలతాపరవశత్వముచే నతిగాఢమైన ని
ద్రనువహియించెనో! యనుచు భ్రాంతిజనింపఁగ నెల్లవారికిం
గనులనుబ్రామిప్రాణములు కైకొనిపాఱెనుమింటివింటికిన్.

కం. మురళీ ! మురళీ! యంచును
మురళీదసయిఃత్రి హస్తమునఁదట్టఁగనా
మురళీదేహంబకట ! య
త్రతినెండినయొకపుడకవిధంబునఁగదలెన్.

గీ. గగనమున ఱివ్వఱివ్వన నెగసిపోవు
పతగసంచయ మట్లాపె ప్రాణవాయు
గణమనంతనక్షత్రమార్గమ్ముపట్టి
యగపడక వేగముగ దూరమెగసిపోయె.

శా. తల్లిదండ్రులుదొట్టియెల్లరసమాప్తస్వోర్థదుఃఖాగ్నికిన్
లోల్లీఢాత్మశరీరవల్లులయి యయ్యో ! యింకనేముండె మా
యిల్లేకూలెనుమాసమస్తమునుపట్టేటంగటా ! చేరె మా
తల్లిఁజూడఁగలట్టిభాగ్యమిఁకలేదా ! మాకునీజన్మకున్.

మ. అనువాక్యంబులు తద్విరుద్ధరుదితవ్యాగ్రక్షురశ్రేణులై
వినఁగారాఁగ మదీయకర్ణములకున్ వేవేగనేఁబోయితిం
గనఁగానేమియుపద్రవంబొ!యనుచుం గాని కనంగం దప
స్వినిరో!మామకజీవనవ్రతతియేఛిన్నంబుచేయంబడెన్

గీ. ఇంతదాఁకనలుగురితో నిచటనచట
మాటలాడుచుఁగూర్చుడెఁదేటఁబాతి
యింతలోనెంతగారోగమెక్కువయ్యె
నక్కటా ! యంచుఁబలవించిరంతమంది.

కం. ఆవట్టికట్టెపైఁ బడి
బావా ! యనినన్నుఁబిలువవా? దగ్గఱకున్

రావా ? యీగతినన్నుఁ
జీవన్మృతుఁజేయనీకుఁజెల్లునె ? మురళీ !

సీ. ఆఁపఁగారానిమహారోదనారవం
బులచేతజనని ! నామెలుఁగురాసె
సంతతబాష్పవర్షమ్ములచేతనా
కన్నులుకాయలుగాచిపోయె
హృదయంబుబ్రద్దలయినగతిఁగాఢ్పడి
ఘోషించుకతమున శోషవచ్చె
ఉద్ధతమైననిట్టూర్పుగాడ్పులచేత
నాతనుస్వాస్థ్యంబునాశమయ్యె

గీ. మురళిమోమున నాదగుమోముఁజేర్చి
గట్టిగానాపెఁగేల్దోయిఁగౌఁగిలించి
యకట! యావట్టికట్టెపై నాసవిడిచి
పోకదానిపైఁబడిమూర్ఛపొందినాఁడ.

కం. ఆమూర్ఛాదశనుండఁగ
నామురళిని నాదుజీవనము నాబందుల్
తామైకొనిచనిరిఁకనా
కామురళీభస్మరాశి యాశ్రయమయ్యెన్.

గీ. ప్రాగ్దిశాతటమున బాలభాస్కరుండు
ఉదయమయ్యెను వలిగాలిపొదలుచుండెఁ
బద్మినీలత హిమబాష్పవారిఁదుడిచె
మొగముఁనందునలేనవ్వుమొలకలెత్తె

సరసపరిమళాసారప్రసారణములు
కొమరుమీఱ నల్దిక్కులగుబులుకొనెను
దేటఁబాఱెను గాసారతీర్థజలము
దానిమధ్య నానందసందాత్రివోలె
శ్రీవిభూతిని నిందిరాదేవివోలె
నమలకాంతుల కలిమి లేయంచవోలె
సొబగుగానుండెనని వినిచూడఁదలఁచి
వచ్చుచుండంగ నింతలోపలనయకట !
గంధవారణమొక్కండు గనులుకుట్టి
చూడలేకతటాలునఁ జొచ్చిసరసు
పద్మినీలతమొదలంటఁ బట్టిత్రుంచి
చెలఁగిచిందరవందర చేసిసరసు
తేటనీటినిఁగలఁచియుద్రేకమునను
ఫూత్కరించుచుబృంహితములొనరుచుచుఁ
జూచువారలకెదభయస్ఫూర్తికదురఁ
దిరుగుచుండెను గటకటా ! దిక్కెఁకేమి?

వ. అనియును.

గీ. వ్రేలితోఁజూపినన్నునీబాలుఁజూచు
కొఱకెజీవించియున్నదీ మురళియింత
దాఁక,నాపసితీఱునుతనదుదారి
దాను జూచుకొనితటానద్దాటిపోయె.

౪౦. అనికంటనీరుపెట్టని
మనుష్యమాత్రుండునాకు మందునకై నన్

గనఁబడలేదు ననుంగని
జననీ ! యేమనుచునూర్పుఁజాలెను చెపుమా !

గీ. జనని ! మామకరాట్కిరశాబమధుర
వదనవాక్యావళీమద్యపానవశత
మత్తతం గొననొకఁడేగ మహితపక్ష
వాతములదాని గొంచునుబాఱు తెంచె

గీ. కటకటా ! మాలదైవంబు కరుణమాలి
కండ్లలోఁగారముంగొట్టి గడియలోనఁ
బ్రళయకాలంబు కంటకల్పనముచేసి
తారుమారొనరించెనేతత్సకలము.

శా. దేవీ ! లోకముతారుమారయిన రీతింబోఁచెసర్వమ్ముఁనే
జీవింగాంచినఁగానియక్కటకటా ! చెల్వంబుగోల్పోయి దుః
ఖావేశంబునఁనావలెందిరుగుచు న్నట్లయ్యెమిన్నిక్కలిన్
ద్యావాభూములయందు రేఁగికొనె హాహాకారసంరావముల్

కం. ననుఁగనివిశ్వము విశ్వం
బునుగని నేనేడ్చుచున్న పోలికయయ్యెన్
జననీ ! యేమున్నదినా
ధనమపహరియించె దొంగ తాలిమియున్నే?

గీ. అమ్మ ! బాంధవ్యసంబంధమది తెగినను
ప్రణయబంధంబుబొందిలోఁబ్రాణముండు
దాఁకఁదెగనిది కావుటఁదత్త్వమరసి
యాపెభస్మరాశికడకునరిగినాఁడ.

గీ. చేరియాభస్మరాశిపైఁ గూరుచుండి
యెలుఁగురాసిననాద్రైనగళముతోడఁ
పలుకలేకున్న హృదయంబుకలఁత పెట్ట
నస్ఫుటంబైనమాటలనంటినిటులు.

గీ. లలితలతలార ! చూతపల్లవములార !
బాలకుంజంబులార ! చంపకములార !
పుష్పమంజరులార! నామురళినాదు
చిలుకమొకరిని నొకసారి పిలువుఁడయ్య !
అందచందాలపుట్టినిల్లైనయావ
సంతకాలంబు వచ్చె రసాలపల్ల
వములనాకంఠముగ మెక్కి బలితములయి
చెలఁగి వలరాజునకుఁ బరాకులునుడువుచుఁ
గండుకోయిల కొమ్మపైఁగూరుచుండె
భ్రమరవిద్యార్థిసంతతి ప్రసవములకుఁ
బోయి మధుభైక్షములనెత్తి పుష్పధన్వ
శాస్త్రమభ్యసియించెడు చందమునను
దిరుగుచున్నవి యానందకరములగుచుఁ
దోడిచెలికాండ్రు జవరాండ్రతోడఁగలసి
పూలనిండినతీఁగెటుయ్యాలలందు
నూఁగుచున్నారు నామనంబుత్సహించె
నేనుగూడనుమురళితో నింపుకూర్మిఁ
దూఁగుటుయ్యాలలూఁగనుత్సుకతఁగొంటి.

నొంటిరిగనూఁగఁగాఁజాలనొయ్యనొయ్యఁ
జెలిమిమైనాదుమురళిసిఁ బిలువుఁడయ్య !

కం. అనినేనువానివానినిఁ
గనియుచుఁగఁగ నవ్వియల్లఁ గనుఁగొని మదవ
స్థను నిశ్వసించిన తెఱం
గుసపీవఁగనొక్కగాలి కొంచెముమగుడఁ

వ. ఇట్లు పలికె.

గీ. బాలుఁడా! యింతగందరగోళమేల?
సోదెచెప్పెదవదికంతశోషగాని
నీచిలుక మొకరి పలుక నేఁదిపుడు
స్వర్గమందిరమందు స్వస్థముగ నుండి.
నందనోద్యానవనసీమమందు రమ్య
హర్మ్యభర్మడోలాందోళనాంగనామ
నోజ్ఞహస్తాంబుజములవినోదమధుర
భాషణములాడి సంతోషపఱచుచుండె
దానిజాడనుగనిపెట్టినానె? నీకఁ
జాలుఁజాలునువేమాటలేల ? యింకఁ
బొమ్మునీవొక్కఁడవయాడుకొమ్ము శ్రీశ !

వ. అనిప్రత్యుత్తరించెనేనుదిరిగివానితో నిట్లుపలికితిని.

గీ. రమ్యవృక్షప్రవాహతీరములయందు
మంజుమంజరిపుంజనికుంజమందు
వాలుకాపుళినంబులజాలులందు

బాలతృణసముజ్జ్వలితశాద్వలములందుఁ
జారుమాకందభూరుహచ్ఛాయలందు
జలజపరిమళయుతసరస్తటములందు
సరసవాసంతరాత్రులసమయమందుఁ
జంద్రమస్సాంద్రచంద్రికాజాలమందు
మందసురభిళమారుతబృందమందు
మావినోదఖేలనములుమఱఁగెనొక్కొ!
మావిహారంబులన్నియుభ్రమండెనొక్కొ!
మాప్రచారంబులన్నియుభ్రమగ్గెనొక్కొ!.

మ. అకటా! శ్రీముగళీహసన్ముఖము మాయావిద్ధచైతన్యమో!
స్వకళానాశగతేందుమండలమొ! నా సమ్యక్త్వముంబాసి భ
స్మకదంబంబయి మృత్యుదేవతకు సన్మానార్థమై యిచ్చుకా
నికయైవిశ్వముమాఱుచేసినె వర్ణింపంగ రాకెన్నఁడున్.

గీ. నామనోహారి దుర్మరణంబుఁబొంది
భస్మసాద్భూతయైనను వదలలేక
వచ్చియాభస్మరాశిపైఁ బ్రణయకలన
వ్రాసినాఁడ నీయక్షరపంక్తివితతి.

మ. మురళీ! మత్ప్రియయావనీజశుకమా! పుణ్యంబునంజేసి యె
వ్వరుఁ బొందంగనశక్యమైనపత్రికటస్వర్గస్థలీస్త్రైణ సుం
దరహస్తాంగుళివల్లరీతతుల నానందంబునంజేరి దు
ర్భరసంతోషముఁగూర్పఁబల్కెదవు నీభాగ్యంబుసామాన్యమే?

మ. మురళీ! నీవువినా ప్రపంచమునఁ బొల్పొంగాంచుపూఁబోఁడులె
ల్లరు ముమ్మాటికినమ్ము! నాదుజననుల్ నాయప్పసెల్లెండ్రు నా

గురువుల్ నాకులదేవతాగణము నాకుఁ సేవ్యులై యుంట వి
స్తరభక్తిస్థిరవృత్తి వారికి నమస్కారంబుఁగావించెదన్.

వ. అనిలిఖియించి

కం. శివ! శివ! జీవచ్ఛవమై
భువినుండుటకన్న మరణముంబొందుట యె
క్కువమేలని యుత్తాముగ
లవలీలత మెడఁబిగించి లాగుచునుండన్.

గీ. వలదు! వలదోయి! బాలుఁడా! వలదు! వలదు!
ఆఁగుమిదెవచ్చుచుంటిని వేగపడకు
అనిపిలుపుపైఁబిలుపు పిలిచినకతమున
నెవఁడో? యనివానిఁగాంచఁగమోమెత్తినాఁడ.

గీ. అపరశంకరపాదులోయనఁగఁజేయు
నొక్కసన్న్యాసి యేతెంచి పక్కనిలిచి
చేతితో వెన్నునిమిరి వచించెనిట్లు
ఆత్మహత్య మహాపాతకాస్పదంబు.

గీ. బాలుఁడా! యేలయడియాసపడెదవీవు?
కర్మబంధంబువలన సౌఖ్యములుకాని
దుఃఖములుకానియగునవి దూలిపోవఁ
బులుగడిగినట్టి ముత్తెమువలె నెసఁగుచుఁ
జిత్తశాంతిని వహియించి జీవుఁడమల
పటుతరానందడోల లోపలన యుండి
యూఁగుచుండును గాన వియోగభరము
నాఁచికొని జీవతత్త్వంబునరసికొనుము.

వ. అని జ్ఞానోపదేశంబు ప్రసాదించిపోయె.

గీ. నాఁటఁగోలెను నేను సన్న్యాసవృత్తి
స్వీకరించి విరాగినై చెదరఁగొట్టి
ద్వంద్వసందర్భములు జీవతత్త్వసార
మరసికొంచును సకలంబుఁదిరుగుచుంటి.

గీ. "జననిరో! నాయభాగ్యజీవనవిషాద
గాథవింటివా? యిది" యనికనులనీరు
నింపఁగా శ్రీశుఁడుతపస్వినియుఁగడింది
యూర్చి నిర్విణ్ణయై యుంగలార్చుచుండె.

గీ. శ్రీశుఁడంగదతోఁడవచించినట్టి
కథ నితిశ్రీగవిని విభాకరుఁడు కూడ
ఘోరదుఃఖాంబునిధిమధ్యఁగూలెననఁగఁ
బశ్చిమాంభోధిలోఁ బలఁబడియెనపుడ.

గీ. కొంతసేపటికి వారుగొందలంబు
మాని యంకిలిదేఱిచి మానసములు
సాంధ్యకృత్యనిర్వర్తనసమయమగుట
వెడలిపోయిరితచ్ఛిలావేదినుండి.

గీ. ప్రక్కఁబ్రవహించునలకొండవాఁగులోని
యచ్ఛనీరంబులందు నీరాడివార్చి
పూసి దేవాలయమునకుఁ బోయిరంత
దేవసందర్శనముచేయుభావమునను.

గీ. ఆతపస్విని(గూడి తదాశ్రమంబు
నందె శ్రీశుండు(గతగాథ నంతమఱచి
బ్రహ్మనిష్ఠాగరిష్ఠు(డై ప్రకృతిబంధ
ములవిసర్జించి బ్రహ్మసాయుజ్యుడయ్యె(.

ఇది

సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిచే రచియింప(బడిన

మురళి యను ప్రబంధంబున(

దృతీయాశ్వాసము.

మంజువాణీ ముద్రాక్షరశాల, ఏలూరు.

సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిచే రచింపఁబడిన

గ్రంథములు.

1. కుమారి.	0—2—0
2. మురళి (ప్రబంధము)	0—8—0
3. మరాళి (ఖండకావ్యము)	0—4—0

ముద్రణమందున్నవి.

1. కృష్ణాభ్యుదయము (శ్రీనాథునిశృంగారనైషధమునుబోలునది. ఇందు చమత్కారములయిన కౌముదీప్రయోగములుగలవు. 6 ఆశ్వాసములు. 1000 పద్యములు.

2. శతశ్లోకి. (సంస్కృతము)

3. లవలి. (నిర్యతిప్రాసము.)

శుద్ధపత్త్రము.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
2	5	ఒకనాటి	ఒకనాఁటి
11	15	చెటు	చెట్టు
13	2	మురళినిగూడి	మురళినిఁగూడి
16	2	వుష్ట	వ్లుష్ట
17	7	లతాచ్చద	లతాచ్ఛద
17	22	గటుచుండ	గట్టుచుండ
32	3	నాటి	నాఁటి
54	13	గూరుచుండె	గ్రాలుచుండె
56	13	మాఁటుకొని	మాటుకొని

మరాళి.

సీ. ఎవ్వాని మందిరం బిఁదిరాంబకుఁ బటు
క్రీడాసమారంభ గేహభూమి
ఎవ్వాని కరముదఃపృథివీసమారూఢ
కమనీయబృందారకల్పశాఖ
ఎవ్వాని కీర్తిబంహీయఃప్రదీప్తిన
భోవీథికాసరఃపుండరీక
మెవ్వాని సద్గుణబృంద మంభోధిసం
భృ తభంగచ్ఛటాభూతికమ్ము
గీ. ఎవఁడు విబుధజనవిధేయుఁడెవఁడు వైశ్య
బృందహారనాయకమణి యెవఁడు ప్రథిత
విమలమాజేటివంశాబ్ధివిధుఁడతండె
సరసతకుఁదావు మారామచంద్రరావు.

మరాళి.

కం. అనఁగనఁగా నొకక్షత్రియుఁ
డనఘుఁడు కలఁ డాతఁ డొక మహాకాంతారం
బునఁ బోవుచు మధ్యేధ్వము
జనితశ్రముఁడై పరుండె ద్రుమజచ్ఛాయన్.

గీ. ఎచటినుండి బయలుదేఱి యెచటకేఁగఁ
దలఁచెనో కాని యాతండు దెలియరాదు
కట్టుబట్టపై కండువా కరమునందు
వెండిపొన్నుకఱ్ఱ వినాగ వేఱులేదు.

గీ. నడచినడచి బడలికచే నడవలేక
నెత్తిపైఁదలగుడ్డను మెత్తఁజేసి
చేతిదండను గలదిండు సేసి కఱ్ఱ
నికటమున నుంచి గాఢంబు నిద్రపోయె.

చ. అతని మొగంబు చూడఁగ మహాకమలామహిళాకళాసము
ద్ద్యుతితము కాఁగఁ దోఁచెడిని యోజనచేయఁగ నాతఁడేటికిఁ
గతిఁబడియుండెనో! గహన కాననసీమను దారితప్పెనో!
మతిచెడెనో! అదృష్టవిధి మస్కువమై యిటకంపియుండెనో!

చ. అతని కళావిలాసతతి యాతని చారుదృగబ్జసంపదల్
అతని తనూప్రభావిభవ మాతని మంగళశాంతమూర్తి యా

మరాళి.

యతనిమహామహత్త్వము సమస్తముచాటకచాటుచుండె నీ
గతినిఁజెలంగెఁదానిగుఱుతప్పినవిప్పనబాధభావుఁడై .

మ. అరవిందుండనునొక్కరాజుమృగయావ్యాపారకేళీకళా
నిరతుండై చని తన్మహాగహనసాన్నిధ్యంబుఁదత్తన్మృగో
త్కరహింసాపరుఁడై కడుంబడలికంగాంతారమందున్న భూ
మిరుహచ్ఛాయను విశ్రమింపఁగను నెమ్మిన్ వచ్చె నవ్వేటకున్.

చ. చని,కని చెట్టుక్రింద నతిశాంతముగా నిదురించువాని యా
ననసరసీరుహంబును, మనంబున విస్మయమంది యెవ్వఁడీ
మనుజుఁ?డిదేల ? ఘోరవనమధ్యమునన్ శయనించినాఁడు కా
ననమృగభీతిలేకనుచు నవ్యసమాదృతిఁజూచె వానిపై .

గీ. నిద్రఁబోయెడువానిని నిద్రలేపఁ
బాపమొదవునటన్న పెన్ భయముఁదోఁచి
యెవలేపంగనుంకించు నంతనతఁడు
దలనుబైకెత్తెఁగన్నులు నులిమికొనుచు.

వ అంత నాక్షత్రియయువకుండు.

మ. కరకంజంబుల జంటయున్మొగిచి మోఁకారించి చేయున్న మ
స్కారణాంబాయరవిందభూమిపతి యాశ్వాసించియాశీఃపుర
స్సరుఁడై కైకొని యేలొకో ! గహన వృక్షచ్ఛాయలోనుంటివి
త్తటిని వెవ్వరవోయి! తావక చరిత్రం దెల్పుమా! సాంతమున్

ఉ. నేనొకక్షత్రియుండ వనీవర ! మిక్కిలిబీదవాఁడ, వి
జ్ఞానకళాధురంధరుఁడ శాంతుఁడునాదగు నాదు పేరు లో
కాన, సమస్తదేశములఁ గాంచితి నింకనుగాంచుఁబోవు చీ
కాననమధ్యమునుండి చనఁగానయి యిచ్చటికేఁగుదెంచితిన్.

కం. నావిని యాయరవిందము
హంసవరుఁడాశాంతుపై నహంసపరత్రే
మావేశంబును జూపుచు
నావానిని వెంటరమ్మటంచును బలికెన్.

చ. అతనియహేతుకాదరణ మాతనిదివ్యమ్మహాకీర్తిసంచయం
బతనికృపాళుతాగరిమ మాతనిశీతలసాంద్రదృష్టిసం
తతియునివియెల్లశాంతునకుదారమహాత్మభాగధేయసం
గతియుతమూర్తియో! యనఁగఁగట్టెదుటంగనపట్టెఁజక్కఁగాన్

కం. ఏలోకొ! దేవరవారలు
వాలాయముగాదమూర్తి భావము తోఁసి
వేళఁగటాక్షించిరి నా
పై లలి; నావలననేమి ఫలమో! మీకున్.

వ. అనియున నారాజు

శా. ఏమో! కాని భవన్ముఖాంబుజము నే వీక్షించుకోలేన్ మహా
ప్రేమానందఝరీనిమగ్నమతినై వీడ్కొల్పిపోఁగా మనం
బామోదింపద; మెట్టపూర్వభవభవ్యస్నేహబాంధవ్య సం
స్థామాహాత్మ్యమొ హేతువయ్యెడనిపస్మద్వ్యగ్రసంయుక్తికిన్.

కం. కావున నావెనువెంటన్
రావోయీ! నాదుమందిరంబున కచటం
గావలసిన భోగంబులు
దేవేంద్రునిలాగు కనెదు దివ్యతరముగన్.

గీ. శాంతుఁడాయరవిందుని సంగడమున
కీయకోలునుగావించి యేఁగుదెంచె

నతని నెనువెంటనేపడి యడవిదాఁటి
ప్రాంతమందున్న యీరాజుపట్టణంబు.

ఉ. ఆయరవిందభూమిపతి యీమహనీయుని శాంతునొక్క ర
మ్యాయతనంబునందు విడియంగనుజేసి నృపోపచారముల్
చేయఁగఁజేయుచుం దనదు సేవకుల న్నియమించి యద్భుతా
ప్యాయితసౌహృద్యమున నాతనితోజతగూడియుండెన్

గీ. ఎప్పుడోరెంబుఁగుడుచునో! యెప్పుడు పెర
రాచకజ్జంబులెల్లఁ దీర్పఁగఁజనునో?
యిప్పుడప్పుడనఁగనేల? యెల్లవేళ
లందతనితోడ ముచ్చటలాడుచుండు.

శా. శాంతుండాయరవిందభూపు నపరాస్తప్రేమవాక్ఝరీ
సంతానమ్మున నోలలాడుచు గుణస్థానాయమానుండనై
శాంతాత్ముండయి రాజహార్దభవదుష్టవ్యగ్రగర్వప్రథా
హంతాశాన్యుఁడుగాఁ జెలంగె జనతాహ్లాదైకసంధాయుతిన్.

శా. వాచాచాతురి నొక్కమారు కవితావ్యాహారసంపత్తి ప్ర
జ్ఞాచాతుర్యబలంబు నొక్కపరి విజ్ఞానాహ్వయోద్యత్కళా
వైచక్షణ్యము నొక్కతూరి నిజదివ్యద్దేశయాత్రాటన
ప్రాచుర్యంబులఁదెల్పు నొక్కపరి సంభావించునాభూపతిన్.

మ. అరవిందావనివల్లభుం డతని విద్యానైపుణ్యధోరణీ
స్ఫురణమ్ముల్ వినియాత్మచిత్తమున నామోదించు, దేశాటనాం
తరతత్సాహసకార్యగాథలకు నుత్సాహంబుసూచించు, భా
స్వరకంఠస్వరమాధురుల్ వెలయసంభాషించు, నాశాంతుతోన్

సీ. ప్రాక్కృతాగణ్యపుణ్యకల్పతరుఫలము
ప్రాత్నాస్థానకాంతివిస్తారసుమము
బహూంతరానోన్యస్యభావసంపత్తిగృహాము
హృద్యభాగాతము సతము సౌహృద్యమునఁగ.
ఉ. ఆనసుధాపురందరుని కాత్మజయైన మరాళినాఁగ వి
ద్యావతి, శాంతమూర్తి, రుచిరాకృతి, పూతచరిత్ర, సద్గుణ
శ్రీవిభవాభిరామ, స్వవశీకృతయౌవనరాజ్యలక్ష్మి, ల
క్ష్మీవనితావతారముసుమీ! యిదియంచునుతింపఁగాఁదగున్.
సీ. ఆమరాళి నిజాచ్ఛకటాక్షవీక్ష
ణాళి పూమాలెగాఁ గ్రుచ్చియుతనిమీఁద
విసరె శాంతుఁడున్నై జదృగ్విసరసుమ
మాలఁ గ్రిమ్మఱవిసరె మరాళిమీఁద.
కం. ఒక్కొకతటి నొండొరువుల
దృక్కులుమెఱిపట్టి ప్రేమదీప్తముగా
మిక్కిలి ముచ్చటిస్త్రాల
సక్కజమై పేరుచుండు రతిహర్షమునన్.
శా. సాయంకాలమునం దలంటుకొని ప్రాసాదాగ్రభాగంబునన్
వాయుల్ చల్లఁగవీచుచుండఁగరథూసంక్త్రిన్ స్వకైశ్యంబులన్
హాయింజిక్కడలించికొంచు నట వాహ్యాళిపరిచారంబునన్
బీయూషార్త్రకటాక్షమాలికలచే వీక్షించునాశాంతునిన్.
వ. మఱొకప్పుడు
మ. లలిహొంబట్టు మెఱుంగుకంగుగల వల్వంగట్టిజీరాడఁ గు
చ్ఛెళులున్నేలపయిం జిలుంగుపయిఁటం జిన్నారిపొన్నారి భూ

వలునర్తింపఁగఁగోపుమూఁపుఁగమిచేఁజాటించుచున్ భావమున్
లలితాస్యంబున మందహాసరుచిక్రాలన్ శాంతునిం జూచెనున్

వ. ఇటుల మరాళి శాంతునిపైఁ గోర్కెతగిలియుండ నాశాంతుఁడును.

శా. ప్రాసాదాగ్రమునన్ విహారగతిఁ గ్రమ్మ శ్రీమరాళీసమీ
ప్యాసక్తుండయి తత్సతీహృదయమాకర్షింప విజ్ఞాన వి
ద్యాసంబంధవిశేషముల్ కనుఁగనుందర్శింపఁగాఁజేసి వాం
ఛాసందోహము లాపె కాతనిపయిన్ జన్మింపఁగాఁజేసెడిన్.

కం. ఏవంవిధిగఁ బరస్పర
భావంబుల భావమెఱిఁగి వారిద్దఱు ప్రే
మావేశంబునఁ బొలుతురు
గై వెక్కి పరస్పరాంసశ్లిష్టమతులై.

గీ. ఆమరాళీకుమారిక యాత్మనిన
బహుతరోత్కంఠ హృదినిఁ దాఁపంగరాని
శాంతుపేరిట నొకకూర్మిజాబు వ్రాసెఁ
బ్రికటముక్తాఫలాంకుర పంక్తి గ్రాల.

గీ. నేవిశేషించివ్రాయఁగా నేర నీకు
సకలశాస్త్రార్థసార విజ్ఞాతవౌట
నెఱిఁగియేయుంటివి వద లిఖియింపనుంటి
నాదు సనుఁబ్రియపుంబల్కు లాదరింపు!

సీ. గుమగుమానెత్తావిఁ గ్రుమ్మరించెడుచంప
కప్రసూనము ముల్లెకంచెలోనఁ

గోమరారుక్రొంజిగు ల్గులకరింపఁగఁజాలు
మణి కోడెత్రాఁచుల ఫణములోనఁ
గమ్మనియమృతంబుకడవ నూరాన్నభ
స్తంభమునఁ జంద్రమండలములోన
బంగారుకొండను బరికల్పనముసేసి
సతతంబు వోరరాని స్థలములోన

గీ. దాఁచి యాయా యుతావుల దానిదాని
నభిలషించు జనంబులకందనీక
యకట! గ్రిక్కి-ళ్ళుమింగించు చాసఁ గొలిపి
బాధపెట్టుమనయ్యకు వందనంబు.

గీ. గంతుఁగోయిలపాటలోఁ గమ్మదనము
గుజ్జుతేనూవిగున్నలోఁ గొమరుఁదనము
కలిపినోరూర్చుచట్టాఁకఁగొలువుఁగాని
ఫలమనుభవింపనియుఁ డెవ్వండొ! కూళ

సీ. మందారసుమములో మంజిమంబుసృజించి
సౌరభ్యలహరికిఁ జాటుసేసె
రతనంబులోఁగాంతివితతినిఁదాపించి
భూమిలోపలదానిఁ బూడ్చిపెట్టె
బహుఫలదాయమై పరిఢవిల్లెడుకల్ప
కముమింటిపూవునుగాఁగఁజేసె.
బంగారునెత్తమ్ములంగల్పనముచేసి
యాకాశగంగకు నప్పగించె

గీ. నెవఁడుసంతోషపడుటకై యిట్టియిట్టి
వట్టిసందర్భశూన్యమైనట్టిపనులు
సేయునేమిసంకల్పముచే సెనో కర్త!
ఆవిధాతకు నానమస్కృతుల ఘటింతు.

గీ. కాలమా! యొక్కతీరుగాఁ గడచుచుండె
భావమా! యొక్కతీరుగాఁ బ్రాకుచుండె
దైవమా! నోటనీపూర్చిదాఁటుచుండెఁ
గాని సంకల్పసిద్ధియేగతిఁ గలుగునో?

శా. ఆకాశస్పృశమైన కంటకిత వృక్షాగ్రప్రదేశంబుపై
రాకాచంద్రసుధారసామధుధారాకోశమొప్పారెఁడ
త్ప్రాకారంబుసరీసృపప్రతతి కాపాడున్ బళా! దానినే
లా? కైకొనవలెనో! తదేకమతివై యత్యంతమూహింపుమా!..

మ. వలలోఁ జిక్కె విహంగశాబకము కాపాడన్ దయాశాంతు లే
రలుగానీతరియంగలేరకట! క్రూరస్వాంతుఁడై యల్లదే!
మఱలుకల్ వింటినిఁ జేతఁబూనితెరిసెన్ బోయండు పెవచ్చి యా
వలఁ ద్రాటింగని త్రుంచితుత్తమురుగాఁ బాలింపుమా!
శాంతుఁడా!..

గీ. కండచక్కెరఁ దేనెపాకమునఁ గలిపి
పైఁడిగిండియలోఁ బెట్టి బాలకునకు
నాల్కకందిచ్చిలాగుచున్నాఁడొకండు
దానిచవిఁగొన బాలుఁడాత్రముపడంగ.

సీ. విరియఁబూచినజాజి విరులపిందులనుండి
కమ్మతావులు దెసల్గడలుకొనియెఁ

గండచక్కెరచవుల్ కడనుండఁ బంచమ
స్వరముతోఁ గోయిలల్ బాటపాడె
అమృతంబు వెదజల్లు విమలదీప్తులతోడ
నబ్జారి వింట వాహ్యాళి వెడలెఁ
గుసుమరసంబాని కుత్తుకబంటిగాఁ
గావరించిచరించెఁ గంటుతేంట్లు

గీ. ప్రకృతిసుందరి యానందభాగ్యలహరిఁ
దోఁగిసౌఖ్యాళినుయ్యాలలూఁగుచుండెఁ
గొఱఁతఁ యందున కేనయ్యెఁ గొఱఁత కాని
కటకటంబడెఁ జక్రవాకములజంట.

గీ. వచ్చుకాలంబు తెలియఁగాఁ బడదు కొంచి
యంబు క్షణభంగురంబు గాత్రంబు నాఁగ
జీవితంబున సాధింపఁగావలసిన
దొక్కసౌఖ్యంబుమాత్రంబు నిక్కువంబు.

సీ. తమ్మిపువ్వులఁ బూచు తరుణజాతీలత
లానందకరములై యంపగించుఁ
గిలగిలనవ్వుచుఁ జిలికించుచమృతంబు
లీలమైచంద్రుఁ డుయ్యాలలూఁగుఁ
గమ్మని తేనెలఁ జిమ్ము చక్కజముగాఁ
బవడంబు గెంజాయఁ బఱచుచుండు
నానావిధపరిమానంబులు పూచుచుఁ
గాంతుల మిఱుమిట్లు గనఁగఁజేయు

గీ. అక్కజంబయి శోఁచు, వాంఛాళినొసఁగు
మదనకల్పకవల్లరి మృదులపత్ని
దానిహరియించి రాజునుద్యానకముఁ
బెరఁటిలోనాటి నీర్వోసి పెంచుకొమ్మ!

సీ. కండచక్కెరలోనఁ గమ్మందనము వెట్టి
వేఁపాకులోఁ జేఁదు దాపఁజేసె
దిరిసెనపుఁబూవులో నిరపించి మ్రదిమంబు
శిలయందుఁ గాఠిన్య మలవరించెఁ
గేతకీదళములోఁ గీల్కొల్పె నెత్తావి
పొలమునందౌర్గంధ్యముసురదించె
మల్లెపువ్వునయందుఁ దెల్లందనము పెట్టి
చీఁకటిమ్రాఁకులోఁ జేర్చె నలుపు.

గీ. చంద్రబింబములోఁ జాలఁ జల్లఁదనము
నేర్చె రవిమండలమున నుష్ణము ఘటించె
వృథగఁ గోపంబుఁ బూని హృత్పథమునందుఁ
బరఁగు నాపక్షపాతంపు బ్రహ్మదేవుఁడు.

గీ. అనుచు నిజమనోభావంబు వ్యక్తపఱచు
జాబు నొకదానిఁ బ్రియయపేశలత వ్రాసి
సిగ్గుతెరచాటు వెల్వడి చేటిచేతి
కిచ్చిపంపించె శాంతుపై నిచ్చ ముదరి.

౪౦. ఆచేటి లేఖఁ గైకొని
వేచని శాంతుఁడు వసించు వేశ్మంబునకుఁ

జూచెను బర్వఁగదృష్టిమ
రీచితటిల్లతలతని శరీరాభ్రమునన్.

గీ. చూచి దిగ్గైదోయి మోసుపుపాబఁగుఁజూపి
చేతి కీల్గాకుశాంతుని చేతికిచ్చి
మరలె శచియాన శక్రరాణ్మందిరమున
కేఁగిచనుదెంచు నొక దాసిలాగునంత.

శా. ఆలేఖంగని కంప్లక్ష్యప్రకోప హాహా! ఏమినాభాగ్యమం
చాలోచించుము, నిదంబిసుందిగునా? యంచుఁ బిచారించునెం
తేలోలోఁవల, మధ్యమధ్యవికచుఁ నిట్టూర్పుఁ, దత్తత్స్వచిం
తాలీలాపరివర్తితానన శిఖాభారుం జగాఁగన్నుచున్.

గీ, దానిఁబట్టియుంచి తూచాలుతిప్పకుండ
నంతరార్థంబుగ్రహియించి సాంతముగను
స్తంభితస్వశరీరుఁడై తనుపరిఁగను
హట్టె సశ్వేల్ల శ్రీనై చెప్పుపోలె.

కం. కొంతొకసేపటకాశాం
తుంపస్మృతిఁదెచ్చుకొని యాదూరస్థలమం
దుండిన కురిచీ గూ
ర్చుండె మరాళికి జవాబు సుదీవశిబ్రాయన్.

శా. వాత్రయుంబోవును, సంశయించు, దెసలంబల్మారువీక్షించు, న
త్త్యాయాసంబు వహించు, నుస్సురనియత్యంతంబు నిట్టూర్పు, దై
వాయత్తంబుకదా! సమస్తఘటనంబంచున్ విచారమ్ము మెలం
జేయున్, బిక్కమొగంబు బెట్టుకొని కుర్చీపైనినాసీనుఁడై

గీ. మరలఁ గొంతకుఁ గన్నీట మాసినట్టి
కాగితముఁ గొని తుడిచి యాకరిని నెత్తి
'శ్రీమరాళి' యటంచు హృత్ప్రేమ రేపఁ
బట్టుమని నాలుఁగక్కరాల్ వ్రాయునంత.

సీ. నాసాపుటీతటోష్ఠశ్వాసఘుంఘుమాని
లపహరింపఁగ ధైర్యమపహరింప
నేత్రపంకేరుహానిర్గళద్బాష్పధా
రావర్షధారలు చేనమాఁప
ఆందోళహిందోళ నాభ్రంలిహాభీల
భంగముల్ నైరాశ్యమంగమింప
అశ్రాంతదుఃఖగాఢాంధకారవ్యాప్తి
దృష్టిరోధకముగాఁ దీఁడిరింప

గీ. పాణిపాదాఖ్యపటుకేనిపాతకములు
శిథిలములు కాఁగ నొకఘోరసింధుమధ్యఁ
జిత్తనౌకను డపించఁ జేఁత గాక
శాంతుఁడాకర్ణధారుఁడు స్తబ్ధుఁడయ్యె-

చ. తుడుచుచు నున్న వీఁకఁ గనుదోయినిఁ జిప్పిలు బాష్పబిందువుల్
కడుఁగడు దృష్టిరోధములుగా నగుచుండు, శరీరవల్లికన్
జడిమ జనించుఁ, బాణిజలజంబు చెమర్చి నిరంతరంబుగా
వడఁకుచునుండుఁ గాగితముపైఁ గలమూని లిఖింపఁబోవఁగన్.

కం. ఈవృత్తాంత * ఖబాణము
వావిరిఁ బ్రసరించి వాడవాడల నరవిం

* (ఆకాశబాణమనఁగా బాణసంచులో అవ్వాయిఅని చెప్పఁబడునది

నావనిపాలుశ్రవోయుగ
ళీవరరంధ్రములలో బళీ ! యనఁజొచ్చెన్.

మ. అరవిందావనివల్లభుండువిని వృత్తాంతంబుసాంతంబుగాఁ
బరమానందముఁబొందియిర్వురకు సల్పంగావివాహంబు హృ
త్సరసీజాతమునందెలంచి నగరిం జాటింపఁగాఁ బంచె న
క్కఱనమ్మైయానతియిచ్చెఁబత్తనము శృంగారింప రమ్యంబుగా.

సీ. పచ్చనికొబ్బరిపందిళ్లు మామిడా
కులతోరణాల్గట్టి కొమరుమిగులఁ
గాగితంబులపూలుగత్తరించివితాన
తతిఁదాపినిల్వుటద్దాలమర్చి
విద్యుత్ప్రదీపికావితతియంతటఁగల్పి
ఘటపుష్పవిటపిసంఘములు పేర్చి
పండ్లయరంట్లకంబాలుగానిల్పి ముం
గిటరంగవల్లులుగీలుకొలిపి

గీ. గుమ్మములకెల్లఁబసుపుకుంకుములుపెట్టి
గోడలకువెల్లవేయించి క్రొత్తక్రొత్త
చిత్రపటములవ్రేలాడఁజేసి ప్రతిగృ
హమున వేడుకలంజేసి రతిశయముగ.

సీ. వచ్చుచుండిరిపైఁడిపల్లకీలం దెక్కి
వసుధాపురందరులసమయశులు
దిగుచుండిరిజయంతుపగిదినిఁ దెల్లగు
ర్రాలపైనుండిధరాపసుతులు

అరుదెంచి కోకకోరఁ దుఱుమిడి మీసాల
మెలిపెట్టి త్రిప్పుచు వెలమదొరలు
వాలిరి గుడ్డగుండీల చొక్కాలతో
రవశిల్లు పల్లెల రైతుపిండు

గీ. పండితులు పామరులు మఱిం బనుచువారు
బిల్లకాయలు పెద్దలు వేగ నడచి
యేఁగి యాయాయి వారికి నేర్పఱచిన
విడిది మేడలలో బసల్ విడిసిరంత

గీ. రాజుదేవిడీలో నగారాలు మ్రోఁగెఁ
బెద్దధ్వనితో ఫిరంగులు ప్రేలుచుండె
ఘనముగా బాణసంచులు గాలుచుండెఁ
జిత్తమానందమగ్నమై చెలఁగుచుండె

కం. ఆసంరంభము తెలిసి సె
బాసన వారిద్దఱపుడు భవ్యతరముదా
కాసారమున జలక్రీ
డాసంగతిఁ దోఁగి తోఁగి డస్సిరి కడకున్.

సీ. ఆకాశమా! నిర్మలాకారమై శాంత
మై నీలకాంతుల నీనుచుండెఁ
జంద్రుఁడా! నిజషోడశకళాళి వెదచల్లి
హాయిగా వెన్నెలఁ గాయుచుండె
మారుతంబా! మందమందంబుగాఁ జల్లఁ
గా గంధయుక్తమై కదలఁబర్వె

విహగంబులా! మధు విహితకంఠస్వర
    కోటితోఁ గూండ్లలోఁ గూయుచుండె

గీ. సకలజనతామనోనికుంజములదూరె
జప్పుడప్పున నానందాభిసారికాళి
కాని దారుణాభీలనిర్ఘాత మొకఁడు
పడెసమస్తమస్తంగమింపంగనపుడు.

సీ. పండఁబాఱిననాచు పింజఁగేరెడుజటా
    జూటంబుతీవియఁ జుట్టవెట్టి
సుడిగొన్న నల్లత్రాఁచులమలంకలవోని
    మాలలుకంఠసీమమునఁదాల్చి
కరువుబోసినపటికంపువిగ్రహమునఁ
    దెల్లసిబూది మేనెల్లఁబూసి
భరితరాగస్ఫూర్తి ఫాలనేత్రమునాఁగ
    బొమలందుఁగుంకుమ బొట్టుపెట్టి

గీ. పులికళాసంబుబట్టగా మొలకుఁజుట్టి
చేతనొక్కభిక్షాపాత్ర సేకరించి
సత్వమూర్తి తేజోరాశి శంకరుండు
నాసమీపించెశాంతు సన్న్యాసియొకఁడు.

గీ. దగ్గఱించినయతినినేత్రకమలముల
విప్పి వీక్షించి భక్తియావేశపెట్ట
వితతసాష్టాంగదండప్రణతులొనర్చి
కింకరుండయ్యెశాంతుఁడా శంకలేక.

శా. ఆశీర్వాదమొనర్చియాతనిమెయిన్ హస్తంబుతో దువ్వి యా
కాశంబుం బరికించిమెయ్యదియొ లోకంబుల్ విచారించి యో
యీ! శాంతా! యతిసావధానమతివై యేఁజెప్పఁగాఁబోవు వా
గ్రాశిన్ వాసిగఁజెవ్విఁగొగ్గివిని సార్థక్యంబు గల్గింపుమా! .

వ. అని యాయతిపలుక నాశాంతుఁడు

కం. మీయాయత్తమునాదగు
కాయముసర్వస్వమీవకావె? నాకున్
చేయుదు భవదాజ్ఞను బం
హీయస్సద్భక్తిజలములేర్పై పాఱన్.

వ. అన నాయతి.

గీ. బదరికావనసీమలో వకుళపుష్ప
వాటికాపరివృతమంటపంబునందుఁ
దబముఁగావించుకొనుచున్న తఱినినాకుఁ
గొంతకాలంబుశుశ్రూషఁ గొనవెనీవు?.

ఉ. పెడిలిమాని తత్త్వపరివిత్త్వమునుంగొని సన్న్యసించి చే
దండకమండలుద్వయము దాలిచికట్టియుఁగావిబట్ట భూ
మండలమందు శంకరునిమాద్రిఁ జరింతుమతోపదేశ వా
క్కాండముపన్యసించుచు నఖండముగానని యూఁదిపల్కవే?

చ. మఱచితివేమొ! కానిమతిమాలి, వివాహముఁదూలనాడి సు
స్థిరముగ దీనిమానెదనిదే! గురుపాదములానయంచు నా
చరణములంటలేదె! యటశాంత! యదంతయుధిక్కరించియీ
కరణినసీతిమార్గమునఁ గాలిడఁగాఁజెవి నెవ్వఁడూఁదెనో!

శా. సంసారంబనఁ గల్పవృక్షమట, తచ్ఛాఖాఫలంబందఁగా
హంసీయానయయొక్కనిచ్చెనటపీ! యద్దానిపొంటెంబరి
ధ్వంసంబుం బొనరింపఁగావలయు సద్వంశంబులంగొన్ని వి
ద్వాంసుల్ దానిని ముష్టిచెట్టుపగిదిన్ భావింతురశ్రాంతమున్
ఉ. చెండిలిపెళ్ళియంచు నవివేకతఁజంకలు మోఁదుఁగాని పై
నుండిన సుప్తకష్టముల ప్రవాహములందెలియంచునాన్నకున్
రెండవపెళ్ళియంచు మదినిన్ ముదమొందునుగాని యమ్మకుం
బుంచువకొంగటా! సవతిపోరనిమెంచని బాలుకై వడిన్.
వ. నేనొక్కకథ నొడివెద వినుము
గీ. దాఁటఁగారాని దైన సంద్రంబునందుఁ
గర్ణధారుఁడొకండు నౌకాప్రయాణ
మునను నొక్కమహాద్వీపమునకుఁబోవఁ
దలఁచి నావతో జలధిమధ్యమున కేఁగ
శా. జృంభించెన్ బహుచండవాతములు, వర్షించెన్ బృహద్ధారలా
నుంభద్రోణముగా, మహోపలములు పెక్కుల్ రాలె, గాఢాంధ్యసం
రంభంబయ్యెను, కేఁగినావికుల యార్తధ్వానముల్, జీవితా
రంభాశల్ నశియించెఁ, గానుపడె యాత్రం గర్ణధారుండటన్ .
గీ ఆదివస్ప్రనపీకుండికోదగంబు
బ్రిద్దలయ్యెను నొక్కపర్వతముదాఁక
నావ, దానిలోనుండిన నావికాళి
సంద్రమున మున్గిరంత శ్వాసములువిడిచి
ఉ. ఆసమయంబునందయిన నాపటుసాగరతారకున్ హృదా
వ సమునందునెక్కొలిపి పారము జేర్పఁగరాఁగదోయి! నేఁ

బాసితినిప్రపంచమును భారముసీదిసుమీయసంతు సం
తాప్రసభరంబుమాని తననానసుముంగలఁ బ్రేమమొట్టిదో !

గీ. కొంతసేపటుకాఁకలిఁ గానఁగఁడించ
దూపమోపయ్యెనంగముల్ తూలిపోయెఁ
జుట్టుప్రక్కలఁదనకనుపహాఫుగోన
రానెవరులేమిఁ తఁను విరక్తిఁజెందె.

కం. సంపాదించినసెన్నె !
కొంపలుగోడలునునెంటఁ గొనిపోవుదుతో
నింపగునే? వైరాగ్య
పాంపతిలో మునిఁగి తేలువానికవిబ్యా !

శా. వైరాగ్యంబనసౌఖ్యకల్పకము భవ్యస్వర్ణడోలాచ్ఛటా
పార వ్యంబులు సుందరీతనులతాసంశ్లేషసౌభాగ్యవి
స్తారంబుల్ రుచిమత్పదార్థతతియుద్యానక్ సదాకేల్గు దు
ర్వైరస్యంబునుగొల్పకుండు విఁజిత్రంబిద్దియత్యంతమున్.

చ. కరతలభిక్షలంగుడిచి క్రమముగాసెలయేళ్ళగట్లనో !
తరువులనీడనో ! విడిసి ద్వంద్వములన్నిరసించిసౌఖ్య సం
భరమున నాదచుండు యతివర్యునిఁగాంచసువర్ణడోలికాం
తరరమమాణమన్మథసుధాకరులై ననుసన్న్యసింపరే ! .

కం. అనుదీర్ఘోపన్యాస
మ్మునువినిమేల్కొనివివేకముంగొనిచిత్త
మ్మునమునుపటిప్రతిసన్నుజ్ఞ
ప్తినిఁదెచ్చికొనిఁలికెమ్మృదుపేశలఫణితిన్.

సీ. భవదీయవరవరివస్యాబ్ధిమధ్య మా
మకజీవికానౌక మందరగతిఁ
గౌశలవృత్తిమై గడపఁగాఁదొడఁగియా
సాగరాంతరమునఁ జనుచునుండ
నాదువిశాలమానసవిహాయసమున
మోహమేఘాళిగ్రమ్ముకొని పెద్ద
పెట్టునవర్షించెవిచ్చేఁబ్రచండవా
తములు తుఫాను దద్దయునుబట్టె

గీ. నాదునావ యాపగ్గము సఁబడితిరిగి
తుట్టతుదకొక్కద్వీపంబుఁ బట్టెదాన
స్థిరతరావాసమును జేసితినిఁగడంక
మగిడి చనలేక కాడ్పడిమతినిఁదప్పి

గీ. అనివచించివివాహకార్యంబునంద
సహ్యతంగని స్వప్రతిష్ఠానమగ్న
నాపరమతియై యాత్మసన్న్యాసమపుడ
సేకరించెనుశాంతుఁడచ్చెరువుదోఁప.

ఉ. అద్దములోనిపాపవలె నాశయముల్ తలక్రిందులయ్యె శ్రీ
మద్దమితామితాఘుఁడగు మాస్కరిసిర్ దరిసించునంతలోఁ
దద్దయుశాంతుఁడాయతిని దక్షిణమే బలవంతపెట్టె వా
రిద్దఱు ఘోరకాననమహీంపదవింబడి పోయిరేడకో!

మ. సుముహూర్తంబుసమీపమయ్యెననుచుఁ సూరుల్ నివేదింపవే
గముగా నాయరవిందుఁడేఁగఁ గొనితేఁగాశాంతునిం, గానిహా

న్యముగా, సర్వకళావిహీనముగఁ గ్రంధత్వసంభకుడ్యంబుగా
దమితానందముగాఁగఁ శాంతుని నిశాంతంబుం గనెం గన్నులన్

గీ. వెలవెలంబాఱు శాంతుని వేశ్మముఁ గని
వెలవెలంబాఱె నాయువిందు మోము
వెలవెలంబాఱు తూరుపుమలనుఁ గాంచి
వెలవెలంబాఱు చంద్రమండలమువోలె.

శా. ఉద్యానావళియాదిగా సకలవాయువ్యాప్య దేశంబులన్
సద్యశ్శోధనముం బొనర్చి యుచటన్ శాంతుంగనంగామిఁ దా
నుద్యోగించిన కూఁతుపెండిలికిఁ బ్రత్యూహంబదట్లుండ సా
హృద్యప్రాభవుఁడైన శాంతుకయి యెంతేఁ గొందలంబుం గొనున్.

కం. శాంతుఁడు లేకరవిందుఁడు
శాంతాత్ముండగుటకతన శాంతాత్ముఁడుగా
కింతయు నత్యంతము దుః
ఖాంతమహానాటకరసమాస్వాదించున్.

గీ. వెదకి వెదకి వేసరి తుట్టతుదను శాంతుఁ
గానలేక కూఁతురి ధరాజానిసుతుల
యందొకనికిచ్చి పాణిగ్రహణమొనర్చి
పిమ్మటన్ సన్న్యసింప భావించె నతఁడు.

గీ. ఆయుదంతము ప్రసరింప నామరాళి
మానసమ్మున గొంచొక మైకమొంద
గుండెలోన నాపెకు రాతిబండపడఁగఁ
ద్వరితగతినేఁగె నిజగృహోద్యానసీమ.

గీ. మంజిమంబునఁదనుఁబోని మాలతీల
తనొకదానినిఁద్రుంచి హస్తలతచేతఁ
గంఠమునఁజుట్ట భూషగాఁగ్రాలియుంతఁ
క్రూరభీకరకాలకాకోదరమనఁ
జ్రితపతికరచాపమౌర్వ్వలతయనఁ
బాపకమహీంధ్రభవ విషవల్లరియన
హాలహాలద్రివలిప్తశాతాసియనఁగ
మృత్యుదేవతాహస్తదుర్గేత్రియనఁగ
సర్వవిధ్వంసికాలపాశంబనంగ
గాలవృశ్చికదుష్టశూకంబనంగ
కంటికగపడి శ్వాసముల్ కానుపఱచి
ప్రాణతతిశూన్యకాంచనప్రతిమకరణి
విదళితప్రకాండకబాలకదళిరీతి
దావవహ్నిదగ్ధకురంగశావమువలె
రాహుసంగ్రస్తచారుచంద్రకళవోలె
నపుడసేసెనావల్లి మాహాత్మ్యమేమొ!

ఉ. ఆయరవిందభూమిపతియాత్మజయంతము విన్నవెంటనే
కాయముదగ్ధమైనగతిఁ గాడ్పడిముందునకేఁగలేక వా
లాయము నేత్రనీరజముల౯ బహుబాష్పకణాలుగాలఁ గు
య్యో! యనిమొత్తవెట్టిజనులూటటమానికలంతఁగుందఁగ౯.

ఉ. ప్రాణసఖుండుశాంతుఁడు, స్వభావముచే నతిశాంతుఁడాతఁడే
ప్రాణముపాయుచందమునఁ బాసెనునన్ను, మరాళియు౯స్వక

ల్యాణముకూడరోసిమృతయయ్యెఁగటా! యిఁకనాకుమాత్రమీ
రాణువలేల? యీమహితరాజ్యరమావిభవంబులేటికిన్.

ఉ. కాలముమారిపోయెఁ బ్రియకందగుకాలమునందుఁగూడ ము
ప్పాలుగతించెఁ గష్టములుపైఁబడితాఁచెను నింకరాజ్యభో
గాలనరోఁతపుట్టెనతిగాఁ, బ్రియమారఁగసన్న్యసించి ని
ర్మాలమొనర్చి దుష్టతమమోహభరంబునుముక్తుఁడయ్యెదన్

సీ. వచ్చినసనిజబాంధవగణంబులోఁగొంద
ఱనుధర్మపాలకుల నొసరించి
రాజ్యముపై వచ్చు ద్రవ్యమంతయుఁ బాఠ
శాలలకునుధర్మ సత్రములకు
వికలాంగులకుసర్వవిధసదుపాయముల్
జరుపునేర్పాట్లను సలుపుకొఱకు
దేశాంతరములసాధింప విద్యలుపోవు
నాకళాగ్రులకు సాయపడుపొంటె

గీ. ఏరుపాటొనరించి మహీంద్రపుంగవుఁడు
ధర్మశాసనమును గాగితమునవ్రాసి
ధర్మపాలురచేతుల దానిఁబెట్టి
సంశయముపాసినిర్ముక్తసంగుఁడగుచు.

గీ. వచ్చినతనబంధువితతి వచ్చినట్టి
దారిఁబట్టినాయరవింద ధరణిపతియుఁ
గావిరంగుపుట్టంబులు గట్టిపాద
చారియైయొక్కఁడయడవి దారిఁబట్టె.

ముక్తాలత.

శివరామకవి ప్రణీత గ్రంథములు.

(1)	సోముడు లేక ఉత్తరహరివంశ విమర్శము. (1919 సం॥ విరచితము)	1—0—0
	మేలుప్రతి	1—4—0
(2)	సోముని జీవితము.	0—1—0
(3)	ముకుందలత. చక్రనిబంధము. (1910 సం॥ విర)	0—12—0
(4)	తాంబూలవర్ణనము. (విమర్శనము) (1913)	0—4—0
(5)	గుంటూరుకాలేజీ శతావధానము. ఇందు మేలుపద్యములు కలవు.	0—4—0
(6)	కొవ్వూరు.	0—3—0
(7)	తెనాలి.	0—2—0
(8)	రాజానాపే.	0—2—0

[అవధానములన్నియు నొకతూరి గొనువారికి 0—8—0]

(9)	స్నాతకసూత్రము. [ఖండకావ్యము 1910]	0—4—0

[ముద్రణలోనున్నవి.]

(1) మణిమేఖల. గొప్పకల్పిత గ్రంథము.
(2) మాధవవర్మ. నాటకము. [విషాదాంతము.]
(3) మనుస్మృతి.

విలాసము:—

వేలూరి.

చిరివాడ, తెల్లప్రోలుపోస్టు,

కృష్ణాజిల్లా.

TO

K. C. K.

(Warm)

ఇందలి కథ కల్పితము. శమజయంతులు సహాధ్యాయులు చెలికాండ్రును. 'ముక్తాలతయను' వారకామిని శమునిఁ బ్రేమించినది. జయంతుఁడు ముక్తాలతా సక్తుఁడు. కాన శముని సమయుంచినాఁడు. దాన ముక్తాలతయు సమసెను. దాన జయంతుఁడును మడిసె. (ఇందు ముక్తాలతా పవిత్రప్రేమయు, శముని గాంభీర్యము శాంతియు, జయంతుని రాజసగుణమును, ప్రదర్శింపఁబడియె.)

ముక్తాలత.

శ్రీలకుం దావు విద్దెలకుం జేరికయై తగు నాంధ్రమండలిన్
గ్రాలుచునుండు పత్తసనికాయము లోపల మేలురీతిఁ గై
కోలానరించుచున్ 'ధరణికోట' పురం బొకఁ డొప్పు మీఱునా
ప్రోలున 'సింధులుండ' నెడు భూపుఁడు డెసంగుచు నేలుఁ జందుఁడై.

౧. ఆతనికి వేఱ లేక జయంతుఁడను కొ
మారుఁ డొకఁడు జనించి యల్లారు ముద్దు
గాఁ బెరుంగుచుఁ బత్పురిఁ గ్రాలుచున్న
మేటిపరిషత్తునన్ విద్దెఁ గ్రోలెఁ జాల

సీ. శుక్రుండు మొదలైన సూరు లేర్పఱిచిన
నీతిశాస్త్రంబుల నేర్పు బొంది
మనుయాజ్ఞవల్క్య సమ్మతముల్ తో స్మృతుల జా
ఱమ్ములం గల్గు సారమ్ము లెఱింగి
తొంటిరాజుల సంగతులఁ గూర్చి చెప్పు పు
రాణతోరణము కర్గంబొనర్చి
మదికి నానందంబు పొడలింపఁజాలు సా
హిత్యమార్గమున సౌహిత్య మొంది

క. కాన్పీర్యంతఃలోనైన క్షత్రియోత్త
ములు వచించుగదా యుద్ధమున విశాల
కౌశలంబంది గుర్వనుగ్రహము చెంది
యాహవరాజ్యశ్రీపిస్సిద్ధై యలరుచుండె.

సీ. అన్నవస్త్రములతో కల్గుమాపేదబీద
లకు నన్నవస్త్రంబులను నొసంగు
బ్రాహ్మణ పుస్తక పటలమ్ము లాహార్య
తెలుగుగాంగనో ప్రాయించియిచ్చు
దినుసులిచ్చి పోవవచ్చిన సహాధ్యాయుల
తోడ్పాటునందించి సంతోషమందు
నాయురాయినాల్గు శాస్త్రముల్ చేయించి
విద్యార్థులను గౌరవించి పంపు

క. బంధువులతోడు తాను గూడి యానందమొందు
యాచకుల నాదరించి భోజనము కావించు
దాన వరాత్మ్యమునందు బద్ధాభిషిక్తు
డై జయాంతుండు కీర్తిచే నవఘనించె.

క. అతిరాభ్యాస మాదిగా సకలశోడ
విద్యాసభ్యాస మాచరించి వినయసంయ
ముగుణ శోభనస్త్రీ తోడ దోస్తాయ్యవహా
రికను కేము డు ను ప్రాహ్మణుండు డలరుచుండు.

ఉ. నేకస్థము నాదేశమూలోనే కళ్యాలబ్బె శౌర్యవంత సంశయ
గ్రస్తముకాను పేరెలు గ్రాలగ భార్యానురాగ గౌరవా
భివ్యక్తి పరిస్ఫూర్తి ప్రణయానిలితుడై యలమర్దనాఘనుమల్
పర్పూరుండు బొల్లురతి భాసురుడై శము మన్ జయంతుడున్.

మ. ఒకనాఁ డాశముఁడనె జయస్తుఁడును గ్రీడోద్యానభాగంబు చెం
తను నేకాంతముగాఁగ నేఁగిరి లతాంత వ్యాప్తసౌరభ్య పో
షక మన్దానిలముల్ కదంబ మొలతెంచన్ గుజ్జుక్రొమ్మావులన్
పికముల్ రాచిలుకల్ కపుంజు మొదలౌ పిట్టల్ రవాళింపఁగన్.

సీ. గుమ్మటంబులఁబోలె గులకరించెడు రూపు
జౌరియు రేరాచిలుకల నాబగు
సౌడవుగఁజూఁచి సొంపుగ నాకునొట్టిన
దుంపతాప్పిడిపు మొకయింపు పెంపు
వ్రేలనై చిన చేతి వ్రేళ్లఁబోలిన పూల
సలగారు విసుగొడ్డియుల బడంగు
గంటలఁబోలు నాకారమ్ము తాల్చి సొం
పులుగుల్కు క్రొందూఁటిపూలపొలుపు

తే. విరహాభర ఖిన్నరామా మేలు వెలఁదిఁబోలెఁ
బొలుపుమీఱుచు చిగురు చెట్టుల వికాస
మారఁ గాంచుచు మునిమునఁ గూరుచుండి
రన్నుకోలిపెడి పలుఁగురా తిన్నెమీఁద.

వ. అయ్యెడ సచటనున్న వనపాలుండు వడివడిగ నేఁగి

సీ. మారుతమ్ముగ యందు మాలిన్య మొడలింపఁ
జాలిన తులసిదళాలఁ గొన్ని
విరిచిన మాత్రాన దాపిసి విస్మరిలఁజేయఁ
గలుగు సాంబ్రాణికాఁడులను గొన్ని
ఎలదేఁటికదుపుల కేలిసంక్షైన గ
ప్పులుకల్గు సంపంగ పూలఁ గొన్ని
నిండార విచ్చి యొంకొండ రేకులఁ దొంగ

లించిన బొండు మల్లియలఁ గొన్ని
గీ. పండఁ బాఱిన గజనిమ్మ పండ్లఁ గొన్ని
పగిలి విచ్చిన దానిమ్మ పండ్లఁ గొన్ని
చలువకూరా కాకెగడ్డిపోఁచలనుగొన్ని
తెచ్చి యిచ్చెను భూపాలతిలకమునకు.
క. ఇచ్చిన సంతోషముగాఁ
బుచ్చికొని జయంతుఁడతని పొందికఁ బొలుపున్
మెచ్చుచుఁ బాదుల పనికై
పుచ్చిన వనపాలుఁడరిగెఁ బోయినపోకై.
క. అంతట నాలోచించి జ
యంతుం డాశముని మోము నారసి యోగీ!
శాంతముగా విను చెప్పెద
డెంతయు, సటుప్పైనిఁ జెప్పుమా! ప్రత్యుక్తిన్.
వ. అని యుపోద్ఘాతంబు సేసి పిమ్మట నిట్లనియె
క. ఇన్నాళ్లు మనకు విద్యా
సన్నాహము సేఁగడఁచె సరిగా; నిఁకె ముం
దున్నవ్వా జీవితముకద!
అన్నా! మఱి దాని నెటుల నతివాహింతో!
మ. అనఁగా జీవితముంకనున్ మిగుల విద్యాచింతనాసంయుతం
బును గాఁ జేసెదొ! పాణిపీడనముకై పూఁబోఁడినిన్ స్వీకరిం
చి నితాంతంబును మోనమందెదవొ! నీ చిత్తంబునం దెట్లు పా
ల్పినదో యోజన చెప్పుమీ వినియెదన్ స్నేహానురూపంబుగన్.
క. అనుచుం బల్కు జయంతుం
గనుఁగొను చాశమునను నవ్వి కమునక్కజ మా

యెను నీ మాటలు నేనే
మిని యోజింపంగలేనుమీ! యనిపలికెన్.

చ. పలుకు శమముం గనుంగొని నృపాలకుఁడించుక కోపమొప్పఁ గన్
గొలఁకులు సంభ్రమింపఁ బలుకుంబడియుందునఁ గాఁకపుట్ట 'నా
పలుకులనిట్టులన్ నగవు పాలొనరింతువె' యంచుఁ జేతిలోఁ
గల విరిమల్లెపై చెనడి గట్టిగ వానియెడందఁ దాఁకఁగన్.

ఉ. ఈరసమొత్తెనంచు గ్రహియించి శముండు శమంబుతోడి పాం
దారసి యోజయంతుఁగని యల్లన నిట్లనియెన్ సఖా! మనో
ద్వారము విప్పవాఁడ వినుమా! సిరివచ్చిన క్షేమస్థమాపయిన్
గూరిమి నింతనింపుమె? కొందఱుమీగతి వారుదక్కఁగన్.

వ. కావున నాచెప్పునది సవిమర్శంబుగా నాకర్ణింపుము.

సీ. ఈలోకమంతయు నాలుగునొకటి జా
తుల క్రిందనేర్పడి మెలఁగుచుండు
నందవాంతరములై నట్టి జాతులుగాడఁ
గలిసిపోవును వాని కర్మజేసి
విద్యోపజీవియై వెలయు బ్రాహ్మణుఁడు రా
జన్యుండు రాచ కడ్గంబుచేత
సలరుఁ గోమటియు బేహారంబుచేత నా
ల్గవజాతి వాఁడు సేద్యంబుచేత

గీ. ఖ్యాతినింపుదు రైదవ జాతివార
లందఱకు దాసులౌచు దాస్యంబుసేసి
జీవనంబుల నెట్టెట్టొ చేయుచుంద్రు
కష్టసుఖములచే నవకృష్టులగుచు.

శా. చాతుర్వర్ణ్యము మంచికాదని మదిన్ జర్చించెదంగాని త

ర్వాశన్ గర్మబలంబు చొప్పడనోగిన్ వర్ణంబులింకెన్నియే
నోతప్రోతములై చెలంగుననియే యూహించెదన్ గావునన్
జ్ఞాతవ్యంబగు నెల్లవారలకిలన్ జ్ఞానంబు ముమ్మాటికిన్.

ఉ. జ్ఞానము కల్గు వెంబడినె కల్గును వర్ణవిభాగమెల్ల లో
కానఁ జెలంగు వారికుపకారక మౌనను జ్ఞాన మింక వి
జ్ఞాన పథంబునందును జనంబుల కల్లర రొక్క రూపుగాఁ
గానఁగ వచ్చు తెర్వు దొరకింగల దోయి సఖా! సుఖంబుగన్.

శా. కానన్ జ్ఞానము నెట్లు గాంచెడినొ లోకంబట్లు యోజించి య
ద్దానిన్ నేనును సల్పరించికొని సత్వస్ఫూర్తి శోభిల్ల వి
జ్ఞానంబున్ వెదఁజల్ల నెంచెద దిశాజాలంబులన్ నీవు నా
కానన్దంబును సంఘటింపుము సహాయంబుం బ్రసాదించుచున్.

శా. పాండిత్యం బది లేమిఁ జేసి కలయీవర్ణంబు లేకంబు కా
కుండున్నాతల పోఁతవృత్తిన సహాయత్వంబుచే జీవుల
ఖండత్వంబును నాదరింతురు దురజ్ఞానాప్తతాకారులై
'చండాలోస్తు సతుద్విజోస్తు' నుచు నాశాసింపరే? శంకరుల్.

క. కావున జ్ఞానగృహంబునఁ
గావలియుండెదను నేను కలజగతికై
జీవితము ధారపోసెద
నావిత మిటులూహ చేసినాఁడను మిత్రా!

క. అన విని లాగరిపిని యా
జనసాథకుమారుఁ డంతసంభ్రమమును మిం
చిన యాశ్చర్యము పొందుచు
ననువాదముచేసె నాతఁడనువాక్యములన్.

వ. ఇటు లనువాదంబుసేసి యంతట

శా. వేదాంతంబన నాకుమంట యదియేఁపక్ వాసనల్ బుట్టెనో!
కాదంచున్ మది ద్రిప్పికొన్న నగలంగంబారు దాదారి బు
ద్ధాదుల్ చేసిన బోధమేలనుచు లోనానందముం బొంది మీ
రేదో చెప్పుచునుంద్రు నా చెవికి నింతేనెక్కదోయీ! సఖా!
వ. ఆసంగతి యటులుండనిమ్ము. 'నీవిఁక నేమిచేయుదువ' ని నీవు
నన్నుఁ బ్రశ్న చేయుదేని వినుము.
శా. సంగీతమ్మొకవంక నొక్కయెడనున్ సాహిత్యమున్ వేఱొకం
టంగూడన్ గవితావిలాసములు వేడ్కల్ గూరుపంగా సభా
రంగంబందునఁ గూరుచుండి శుభమిత్రప్రాప్తి పార్శ్వంబునన్
సాంగోపాంగముగాఁ గఁదన్మయుఁడనై యానందముం బొందెదన్
వ. ఇదియ యిప్పటికి నాతలపోసిన తలపోఁతయని జయంతుండు
పలికిన విని సోముండు
ఉ. బాఁగుగఁ దెల్పితోయి! సరసాలకుమారకుఁడా! యిటైన నో
మాఁగుపకుంగదే! బ్రదుకు మాఁపడనమ్ముమునెత్తినందుకే
మూఁగురుపండితుల్ తెలుపుముచ్చటలన్ వినుటెంతియో ఫలం
బాఁగదె! నీకునిచ్చ యిటులాయెనె! వాసనకల్మిపెంపునన్.
శా. ఐనన్ నీవిటులోరుకోర్కి యెడ నావంతేని దోషంబుగాన్
గానన్ గాదుసఖా! సభాతురుఁడ! చాణక్యాంతులోనైన వి
జ్ఞానుల్ తెల్పిన నీతిశాస్త్రమును నిష్ఠంజూచి యున్నాఁడ వ
ద్దానిన్ దోషగనిర్వహించెదు ప్రమోదంబందఁగాఁ జూడుమీ!
వ. అన విని జయంతుండు నెడనెడ నవ్వుకొని యిట్లనియె.
సీ. గుమురుఁగొను చిగురాకు గములమీఁదుగ మావిఁ
గూర్చుండికూయుఁ బుంస్కోకిలములు
ఘంటిమ్రోగింపులై యిగురొత్తు మనములతో

సలిపె 'సంబా' యని యాలమంద
ఋషివాటికలనుండి ఋగ్వేదపాఠముల్
శ్రోత్రపేయంబుగా సోఁకుదెంచె
కృష్ణానదీతీర కీచకంబులు పాడెఁ
గోమరారిఁ బిల్లనగ్రోవిపాట

గీ. దిగుడుబావుల తీర్థమ్ము తేరుకొనియె
దెసల నెఱ్ఱనిరంగులు దీటుకొనియె
మందమలయానిలమ్ములు మలయుచుండెఁ
బోవుదమె నిమ్నగాతీరభూములకును.

చ. అనవిని యాశ్రముండు సరియంచు జయంతునికేలువట్టి యు
ల్లసనఁ జనఁగాఁదొడంగెను విలాసముగాఁ దదనంతరంబ యి
ట్లనియె జయంతుఁడాశ్రమునినారసి, యోచెలికాఁడ! రాష్ట్రియుల్
గనుఁగొనిరాఁగ నానయిడినాగలు నాజసకుండు మంత్రులుల్.

ఉ. కావున నెల్లి రేపకడఁ గట్టిద నేను ప్రయాణ మీవునుల్
రావలెనాదువెంబడి సరాతులకాఁజని దుర్గముల్ పుర
శ్రీవిభవంబు లింపయిన చెట్టులు జేమలుగూడు తోఁటలుల్
నోరివలఁ జూచుచుంజని వినోదముసేయుదమయ్య చిత్రముల్.

వ. అనినవిని యాశ్రముండు కొంతవడి యాలోచించి మొత్తని
పలుకుబడి నేసి యిట్లనియె.

ఉ. మొన్నఁగదే! వివాహమను ముచ్చటవచ్చెను నీకు, లగ్నమిం
కన్నెలనాళ్లుండె నటుకావున నందులకేఁగుదెంచు వి
ద్వన్నికరంబులం గవులఁ దక్కటివారలఁ గూడ గౌరవిం
ప న్నడికట్టుకట్టుకొనువాఁడను గావున రాక తక్కెడన్.

ఉ. ఇంతకుమున్న నీవటుల నిచ్చితివాచతిఁగాన దానికై

యెంతయొపాటుచేయవలె నేర్పఱుపందగు నేరుపాటులన్
వంతులునై చి కొందఱు పొనర్చిరఁగాని కొఱంతతీఱ దా
వంతయు నింతకాచరితమైనదిలేదుకదా! సుహృద్వరా!

వ. అని చెప్పఁగా విని జయంతుండు మాఱుపల్కక చనుచుండె నంత నొకయుపలస్థూణాం బభ్రంశిమంబును శతవ్యామగ్రాహ్యంబును నైనది పొడకట్టిన నిలిచి దానిశిల్పంబు చూచుచు దానఁ జెక్కంబడిన యక్కరంబులఁ గాంచి నమస్కరించిన శేషముంగని జయంతుం డిదియేమి యని యడిగిన 'నిదియొక జ్ఞానిచెక్కిన కవితాశిల్పంబు' అని చెప్పి జయంతునిచేఁ బృష్టుండై యిట్లు చదివె.

సీ. కొండలోయలలోనఁ గోమరారుకింజల్క-
పుంజంబుగల నోఁగుఁబూలయందు
కాఱుమబ్బులకూఁత కామగానెలకొన్న
విధినెసంగెడిమింటి వింటియందు
నిలువెల్లమవ్వంబు చెలువమ్ముగమిచియ
చ్చెరువొనర్చెడు చెట్టుచేమలందు
తారకాకోరకాంతరితమై విధుబింబ
విద్ధమై తగునభోవీథియందు

గీ. ఆమకొందును నీవుందువంచునెంచి
యచటికేఁగఁగ నాకేలయాసపెట్టి
పాఱిపోయెదు? నీతోడఁబఱవఁజాలఁ
గదలిపోయెదు నంతరంగంబుతోడ.

ఉ. మేరలులేని యాకసము మీఁదులుసూచి దిశావిశాలవా
ధారుణియెల్లఁగాంచి లలితప్రకృతి ప్రతివేశమెంచి వే

సారిలతాగృహాభిముఖచారుఁడనై యటుమోముపెట్టి వె
న్నాఁకయుఁదిట్టినట్టులయి యూరకసినాఁడనులేని నిదెసన్.

మ. పాదరింటంగనుదోయిమూసికొని యీపూఁదండఁ గైదండ కి
చ్చెదఁగాకం చుఁగడంగి మెల్లమెలగాఁ జేసాఁచియుందీయ నీ
వది కైకొన్నటులై కనుల్ దెఱవఁగా నవ్వోటలేకున్న ని
న్నేదకం గానఁగరావు పూవులఁకుతాపిన్ నేలఁబొర్లాడెనున్.

గీ. నీకొఱకుశాంతితోడ ధ్యానించుచుండఁ
బిల్లపీఁచరతీవియు మెల్లమెల్లఁ
గంఠమును జుట్టుకొనె దానికంటకములు
ద్రుంపకయె యోసరింపు మోర్పునుగమించి.

శా. సంపాదించితిఁ గస్తికోర్చిమిగులన్ సంపంగుల న్నిన్నుఁ బూ
జింపంగన్ గదళీసదాపనసరాజీవాదిపత్రంబులన్
నింపంగొందిఱుబాలకుల్ గనుచుసన్నిందించుచున్ నవ్వుచున్
గొంపోఁజూచిరి కంపులింపులగుచున్ గొంపల్ గుమాయింపఁగన్

వ. అనిచదువు నాశమునికడ్డంబై జయంతుం డక్కటా! యీకవి
తాశిల్పంబు గూఢంబై యున్నది. ఎవఁడో కాఁపువడిన నిన్ని
పద్యంబులతో విసుఁగుపుట్టునట్టు తేలవర్ణింపవలయునని పల్కిన
నాశముందు శాంతంబుగా జయంతుదిక్కుమొగంబై, చెలి
కాఁడా! ఇయ్యది తద్వర్ణన మాత్రమేకాదు; ఈశస్తోత్రంబుగా
గ్రహింపుమనిన విని పైనిఁ జదువుమని చెప్పినఁ జూచి యాశ
ముందు మఱల నిటులు చదివె:—

సీ. చెలికాఁడమఱచితే? చెప్పుమాయనియొకం
డింపారునెలుఁగుతో నేఁగుదెంచె
రెండుచేతులు తన రెండుచేతులతోడ

వలపుచేఁగాఁబోలు వడిగనిమిరె
సింగముల్ చెక్కిన బంగారుమురుగులు
తొడిగెను రెండుచేతులకుఁగూడ
తొడిగిసంతసెచూచి పులిపిముందటివాఁప్ర
వాహమ్మునందున నైచినాఁడఁ
గీ. బసుచులేచుచుఁబోయి యాపసుచువాఁడు
వెదకివెదకిగ్రహించి నాయెదుటనిడెను
వాఱునై చితి మఱల నావాఁకయందు
వెదకివెదకివిరక్తిచే వెళ్లెసతఁడు.
సీ. ఒకమాటు వెన్నెల నోడింపఁగాఁజాలు
మొలకనవ్వధరంపు మొనలమీఁద
ఒకవేళయందుఁగవోష్ణమై ప్రవహించు
కన్నీటిగుంపు మీఁగాళ్లమీఁద
ఒకతేపఁ బ్రకృతికంతకు వేఁడుకలుసూపఁ
పులకించుశాంతి కందోయిమీఁద
ఒకసారిమేనెల్లుంగకయుండఁ జేయు నౌ
దాసీన్యమమల చిత్తమ్ముమీఁద
గీ. ఒక్కతూఱిని నెల్లర నోరగించు
విస్మయావస్థసకలాంగ వీధిమీఁదఁ
గానఁబట్టుచునుండె నామానసమున
నిన్నుఁదలపోయునట్టి యానిమిషమునను.
మ. చెలికాఁడెందఱొ నామవంకఁగని యాక్షేపించి రావోయియా
పాలముంద్రొక్కఁగనేల? నీకువనుచుఁ బోధించుచున్నారలీ
కలుపుం గోలుఁదనంబు లించవలయూఁగాముల్ తలందూఱ ష్ప

ఫలమిత్రుఁ డిడనామునఁ దగ్రేశనయనాసార ప్రశాన్తాత్మునిన్.

కం. ఈరంబునఁ గూర్చుండఁ వి
హారముచేఁగంటినీరు జాల్వారెమ్మగా
జారసినాకఁదోడంగ నో
యారఫుఁబచ్చియలుచూపి యనిపితినటుగా.

వ. అని చదివిన విని నిట్టూర్చి జయంతుండు

శా. వేదాంతంబదియేడ? మంజుకవితావృత్తాంతమేడన్ స్పృహా
లాదుల్ విన్కలిమాత్రనే యెఱిఁగి పైనానందముంబొందఁగాఁ
గాదా! యీకవితాకళాఫలము జ్ఞానంబుంగనుందెల్ప సూ
త్రాదుల్ వాక్యము లుంబదంబులును లేవా? భాషలోఁగొల్లగన్

క. తీయని మామిడిపండును
నాయసపాత్రంబులోన నమరిచినగతిన్
మాయురె! తత్త్వజ్ఞానము
కైయొదవిన యీకవిత్వమదికనఁబట్టెన్.

వ. అనిన విని శముండు నిశ్చేష్టుండై కొంతవడికి

శా. ఔరా! యెంతవిమర్శధోరణి జయంతా! వింతలం గూర్చె వ్యా
హారంబీయది భూపుఁడొక్కఁడె కవిత్వానందముం జెందునా!
లేరా! లోకమునందు నెందుఁ గవితాలీలాకళాగ్రాహులై
వారల్ విన్కలి మాత్రనే తెలియుమేల్ వైదగ్ధ్యనూలంకషుల్

శా. పదములయందుసూత్రములవాక్యములన్గలతత్త్వశాస్త్రముల్
గుదురుగఁగూరుచుండి గురుగోష్ఠిని బుద్ధినిఁగష్టపెట్టుచుం
బదపడినేర్వఁగాఁ దగును పార్థివులెల్లరుదానిఁ గావునన్
బదిలముగాఁగ నీకవితఁబొల్పుమతత్త్వము వారికింపగున్.

వ. అనిపలుకుచుఁగృష్ణాతటంబెక్కి తత్ప్రవాహంబు దెసఁగాంచుచు

జయంతుతోడఁ బానపానచూషుమని తర్జనితో నిర్దేశించుచు

మ. కనుపట్టు న్నను తీయమామిపెను మోకంగట్టఁగాఁ బద్ధ యొ
ట్రనిచెంగావి ముసుంగు చెందిరికచాటల్ప్రేల్చు చెంగుల్ మరుద్
ఘన వేగంబున నట్టులిట్టులు తటాత్కారంబు గావింపఁ గ్రిం
దనెవం డోయొకఁ డత్యగాధమగు నిద్రం జెందుటల్ ముందటన్

శా. సద్యోముండిత శీర్షభాగచిబుకశ్మశ్రుండు కౌపీన మా
త్రోద్యద్వస్త్రపిధానుఁ డాస్యతల నిష్ఠ్యూతప్రభాంకూరుఁ డీ
యుద్యానంబున గుజ్జుమావికడఁ బన్నుండెన్ మహాబోధి వృ
క్షోద్యన్నాగ సమాధినిష్ఠుఁడగు మాయాదేవిపుత్రుండనన్.

వ. అని చూపి చెప్పి, జయంతా! నేనచటికేఁగి చూచి చనుదెంచువాఁడ, నీవు కృష్ణాతీరంబునందలి విహారనౌకపై నుండుమని చెప్పిచన్న పిదప జయంతుం డాందోళికారూఢుండై విహారనౌకకడకరిగె నదియు.

చ. గృహమువలెన్ విశాలమయి కేతనదీధితులెల్ల ప్రక్కలన్
బహుళములై చెలంగఁ బువుబంతులు తావులఁ జల్లఁ గ్రేవలన్
దుహినకర ప్రభాపటల దుగ్ధము లెల్లెడ వెల్లనై వఁగా
ముహురుపచీయమానరుచిపూరితమై వెలుఁగొందెఁ గృష్ణలోన్

క. యువరాజ దర్శనోత్సుక
మవునొక వారాంగనా సమాజము నాట్య
ప్రవహణమందు నభినయ
ప్రవీణతను జూపఁగడఁగెఁ బరమోత్సుకమై.

క. అందొక ప్రౌఢాంగన 'కవి
శేందిర' యని పేరు గలది యేతెంచుచు రా
జ్ఞందను నభిముఖముగఁ బొ

ల్పొందగ వచియించి నిట్లుపోద్ఘాతంబుల్.

చ. కవికిని(జిత్రకారునకు గాయక వర్యునకుల్ సదస్సులం
దవగత శక్తిమై నభినయమ్మును బట్టెడు రోవెలందికిన్
లవమును భేదమున్నది కనంబడదెందును బ్రాణికోటి కు
త్సవమును గొల్పి యాపయి నిఁదన్మయత న్బొనరించుచుండుటన్

చ. కవియునఁ జిత్రకారుఁడన గాయక వర్యుఁడునన్ సదస్సులం
దవగత శక్తిమై నభినయమ్మును బట్టెడు రోవెలందినా
భువి నవ సృష్టికర్తయని పోల్పఁగ వచ్చును గ్రొత్తసృష్టి సం
భవమును జేయుచుంట భగవంతుని శిల్పము కాక వేఱొకో!

ఉ. వేసఁగికాలమందు వినువీథిని గాడ్పులు నిప్పు గోల్కొనా
భాసము బొంది దప్పికకుఁ బొల్పెడు పట్టువనుల్ వసంతపుల్
మాసము వర్ణనమ్ము మనసమ్ము నొనర్చునఁ దన్మయత్వ సం
న్యాసువిశేషుఁడై మఱచి తానగి గ్రీష్మమటంచెఱుంగునే?

చ. విరహదవాగ్నిచే నొడలు ప్రీలి మనస్స్మృతి యేమిలేక దు
ష్కరమయి కోర్కులున్ వితగఁబొఱఁ జలించి నితాంతనిద్రమై
యురలినవేళఁ జిత్రపట ముంచిన నయ్యెడ, మేలుకాంచి యా
వరమును జూపదే? యువిద తా వలపింపదె? ప్రేమనింపదే.

ఉ. ఆలును బిడ్డలెల్లరును నావురుమంచును నేడ్వఁ దండ్రి ప్రా
ణాలకుఁ బాసిపోయిన దినంబున నేనియు వృక్షకోటరో
ద్వేల భుజంగముల్ వినఁగఁ దేఱఁగ రాళ్లు స్రవింప గానముల్
జాలనచేయ నెవ్వఁడు శుచన్ బడఁగాఁగలఁ డక్షుఁడున్ వినా.

సీ. తొలికాలు దివిచి యావలికాలువైచి గి
రుక్కునందిరుగు నారూపుఁజూచి
కనుఁగల్వలను వెల్వడిన సోగ చూపుల

గుదులపైఁ బొదలు సంపదలఁజూచి
కమ్మఁదూరుచుండి యాకసము వంకకుఁ జూచు
నెడ నిక్కు చనుఁగవ వెడఁదఁజూచి
శోలినమస్కారంబు వెలయించు నెడల సం
ఫుల్ల పద్మముఁ బోలు మోము సూచి
తే. వెనుకకేఁగెడిపట్టుల వీలుసూచి
ముందునకువచ్చుపట్టుల ముద్దుఁగాంచి
తూరుచుండెడిపట్టుల సౌరుచూచి
రాయియైనను గఱఁగు హార్దంబు పెఱుఁగు.
క. అలయభినయమందున సం
కెలమ్రోఁతల వడయదల్పు దిటమగుకటకం
బులరాయిడిఁ జెమ్మటసో
నలుకులెయుఁగఁదుమవఁగా మనంబుబ్బదొకో !
ఆ. అతివయిట్టులుచెప్పచున్నంతలోనఁ
'గాయకంటెను వోఁడిమమెందాయె' నంచు
రాకతే గజ్జెలు ఘల్లన సూపెఁగాలు
నంతమార్దంగికధ్వాన మతిశయించె.
సీ. దీపించెఁగమ్మెచ్చు తీయుతీవియభంగి
రమణీమణీ మహారాగభంగి
రాణించె గజ్జెలు రవమొనర్చెడురీతిఁ
తరుణీ గళో ద్గళ త్తాన రీతి
ఒప్పారెఁదోలిమబ్బు లుఱిమినసరణిమా
ర్దంగికాభ్యస్త మృదంగసరణి
ఏపొందె రాయంచ యెలుఁగొనర్చినభాతిఁ

గాల క్రమో ద్భూత తాళభాతి

గీ. మెఱుసెగీతంపుముంజేయి మేలుతాయి
పరివెఁజక్కనిఫణితిఁ బ్రబంధఫణితి
వరలెమేలై సజాతిగా వర్ణజాతి
యలరెమించునయంబున నభినయంబు.

ఉ. ఆయెడఁగృష్ణసీగొఱసి యాకసమంటెడు నొక్కమేడపైఁ
దోయజనేత్ర గోసతి కుతూహలదోహల యొర్తు నాట్యశి
ద్యాయతనంబులైన గణికాంగనలం గను పొంటెనిల్చె నా
కాయజుఁడెల్లపేరెదలఁగాఁడఁగ నేసినబాణమో యనన్.

సీ. ఆడుచున్నారుగాని యోచేడెలందు
కాంచుచున్నారుగాని ప్రేక్షకులుముందు
కూరుచున్నాఁడుగాని రాడ్దారకుండు
చిత్తమామేడపైని నొచ్చెల ! పరుండు.

గీ. ఎఱుఁగఁడావేళయందు నాయెమ్మెకాఁడు
సరవి నేతెంచి కూర్చున్న సంగడీని
నాట్యమొనరించురోయెలనాఁగపిండు
కాంచమూఁగినయట్టి ప్రేక్షకులదండు.

వ. అట్టియెడ.

శా. రాజద్వారముదద్దడంబున నగారా మ్రోయఁగా వారనా
రీజాతంబులు నాట్యమాఁగిరియథారీతిన్ ; శకుంతాళి భూ
మీజాంతంబులనుండిపాఱుగతినేర్మిన్ బ్రేక్షకుల్ వోయిరా
రాజున్ లేచెజనంబులొత్తిగిలఁగా రాయుంచచందంబునన్.

ఉ. గాలముమేనఁగ్రుచ్చికొనఁగా బెగడొందెడుచేఁపవోలె భూ
పాలకుమారుఁడయ్యెడల బ్రద్దలువాఱినడెందమొప్ప నాం

డోలికనెక్కెనాశముచితో, బయకారులువోలె సేవకుల్
మూలుఁగువోంకృతుల్ చవిరిముప్పదియిద్దఱుముందువెన్కలన్

ఇది
శతావధాని శివరామకవి ప్రణీతంబయిన
ముక్తాలత యను ప్రబంధంబునఁ
బ్రథమాశ్వాసము.

ముక్తాలత.

రెండవ యాశ్వాసము.

సీ. తారసించనో లేదో తారకా మండలో
న్మృథితపాటల సౌధ మండలంబు
ఆచరించెనో లేదో యలవోక సౌగంధ్య
భరితశైలమున నభ్యంజనంబు
ఆరగించెనో లేదో యాలదుగ్ధముతోడ
నుదిత ధావళ్య శాల్యోదనంబు
కూర్చికొందెనో లేదో కోమలారు శేష కు
ప్పసము పోలిన పూలపాన్పునందు
గీ. పూరితంబాయె మలయజమారుతంబు
మొగ్గదొడఁగె నవోద్యాన పుణ్యలతలు
ఒప్పఁ దొలసెను కృష్ణ వేణ్ణోదకంబు
వెన్న ముద్దయనంగాల్చె వేగుఁజుక్క.
శా. పూవిల్తుండు పురారి సంభవ పరాభూతిన్ బరిత్యక్త బా
ణావిర్భూతమనీషుఁడౌచు దధిమాధాల్లోల లోలేక్షణా
శ్రీవేణి మిషచేఁ గృపాణఘనరేఖిలన్ ప్రభాతంబులన్
బ్రాపిణ్యంబును బొందుచుండె భువనప్రైషాజిగీషారుషన్.
తెరు. శ్రుతికి నెక్కుడగుచుఁ జాలుపంచమంబు
పోఁకార్చె షడ్జంబు సోఁకు పోకార్చె

తతమును ఋషభసంధానహీనమ్ము
దనరించి కాకువుల్ దాఁకకుండంగఁ
గతులు చక్కనిరీతి గ్రాహ్యంబులైన
గమనరీతులు సొంపుగాఁ గూర్చుచు 'సహి
ప్రతి' యనంగనవుడు పాడిరి చల్ల
వంది మాగధులనిష్పంద గాత్రమున.

వ. అందొకం డిట్లు పాడె

సీ. ప్రాల్మారె నాకాన కల్పభూమిజశిఖా
తనుఫలంబనఁగ నౌత్తానపాది
సంపతిల్లెను మీఁద సప్తగవంబైన
బండినాసప్తర్షి మండలంబు
పలుకఁబొల్చు వియోగభరితాంగనాగండ
మండలంబనఁ జంద్ర మండలంబు
రాణించెఁగుంకు మార్ద్రింబైన కమలినీ
కందఖండంబనంగాఁ బ్రతీచి

గీ. అలనిశాపతి, నెంతయు నభిసరించి
శ్వసనసురభిళగంధియై సత్వరముగ
నంబరాంతమ్ము వహియించి యరుగుచుండె
రజనికామిని ప్రాతరారంభవేళ.

వ. కొండొకఁడిటులు పాడె.

శా. ఇందున్వ్రేఁడఁగవాడుఁజందనముఁమాయించున్ మృణాలంబులన్
నిందించున్ శతపత్త్రిలక్ష్మిఁదెగడున్ నీహారహారంబులన్
జిందంజేయును నీదుకీర్తి విరహశ్రీయుక్తయా కాంతనా
నెందేనిల్వక మూఁడులోకములఁదా నిట్టట్టు లూఁగాడెడున్.

వ. ఇటులు వంది సందోహ సంగీతసంబోధితులై

ఉ. మంగళస్నాతవస్త్రములు మండనముల్ సరిగా ధరించి యా
యంగజుఁబోలెఁ బొల్చినజయంతుఁడు నాశముఁ ద్రొక్కి మత్తమా
తంగము నెక్కి గౌరజల్లదంబులనంగను రాజమార్గసా
రంగతులై ధనాంగనల రంగములుంగల వీధి నేఁగుచున్.

వ. ఆయెడ

సీ. చేతిచేఁ బల్లొత్తు చీరచే గోరొత్తు
దాఁచితి గంధంబు దాఁగు నెట్లు
చెంగున నెదపోటు చేతఁ బెంజడ వ్రేటు
దాఁచితి ప్రియకోక దాఁగు నెట్లు
మూఁతిగాజులకోఁత పూఁతఁ గస్తురిగీఁత
దాఁచితి కాటుక దాఁగు నెట్లు
వంగి సిందురసొక్కు పొంగినాలుక సొక్కు
దాఁచితి కుంకమ దాఁగు నెట్లు

గీ. అనుచుఁ బలికి కవోష్ణ బాష్పాంబుధార
విడుచు నింతినిఁ బ్రియుఁడుల్ల వేఁడికొనుచు
మోఁకరిల్లఁగ సంతోసమును నొకింత
దుఃఖమొకకొంత పొందె నా తోయజాక్షి.

వ. ఇటులు తచ్చేష్టఁ గాంచుచుఁ బోయి.

చ. అనుదితపటుయాయులయి యాజ్యలఁ జక్కని సామిధేనులన్
గొనకొని నాల్గురీతుల్ గొనఁ గూడఁగ సుస్వరమొప్ప మేలుదా
రినిఁ బ్రకటించుచున్ మెలఁగు ఋత్విజులిచ్చెడునట్టి హోమముల్
గొనియెడు నగ్నిహోత్రుఁ గనుఁగోఁదగె వారికి దవ్వుదవ్వులన్.

సీ. కూలంకషోచ్చలద్గోపురప్రాకార

పటలకేతన కళాభాసురంబు
ధీవరబాహుసాధిత జాలరంధ్రోత్ప
తితఝషోన్మేషసం దీపితంబు
తీరద్వయీసముత్తేజితావనిజాత
పర్ణమర్మర రవవ్యాపృతంబు
నీలనిర్మలజలాన్విత విస్తృతప్రవా
హాభ్యస్తశాంతి రసాంచితంబు
తే. ప్రవహణాన్యోన్య సంఘాతవలయితంబు
మారుతాపూర్యమాణ వంశారవంబు
శంకుహతిసూచ్య సంకేతజలతలంబు
చక్కఁగనఁబట్టెఁ దరువాత సహ్యజాత.

శా. ఏనుంగుందిగి భూమిపాలసుతుఁడంతే మెల్లఁగాఁబోయి కృ
ష్ణానీరంబులపై గృహంబులనొగిన్ గన్నారఁగాఁజూచుచున్
దానానావనునెక్కనప్పుడువెసన్ జాఁపన్ సరంగత్తి సం
ధానించెన్ మరకాండ్రపిండుకరసంతానమ్మునన్ దెప్పలన్.

ఉ. ఆఁగెదనంచుఁదెల్పెను జయంతునికోడశముంను, భూమిలిన్
నాఁగలిచీల్చికొంచుఁ జనునాయమునన్ జలమొత్తగించి బి
ట్టేఁగెను నావ దానిఁగని యించుక నాశముఁదక్కడంబు కై
కోఁగఁదఁగాలునన్ విశదకూలముపీఁడి జలంబుమధ్యగాన్.

క. చనునావ కానఁబడమిని
వెనుదిరిగెడునంతలోన వెలఁదియొకర్తా
తనికడ్డమయి నమస్కృతి
పొనరిచి 'మీఁదాసిచూచి పోవఁగఁగోరున్'.

వ. అని తెలిపిన విని యాశముఁడు కృష్ణాప్రవాహంబునఁ దేలి

యోషు మహానౌశయననొప్పు మలయసేనా ప్రాసాదంబు
ప్రవేశించె నంత.

ఉ. తాలిమిఁ జెందిమ్రోఁగు నల తంబుర నక్కడ నిల్వఁ బెట్టి కై
కోలొనరించియున్న సుడిగోరది యున్నది యున్నటుండ నీ
లాలకజాలముల్ మసరి యానన మందము లీనుచుండ 'ము
క్తాలత' వచ్చెఁ దానెదురుగా 'శముఁ' గాంచు తలంపు పెంపునన్

శా. పూర్వాచారపరాయణత్వమున నాపూఁబోఁడి భాసించుచున్
దూర్వాలంకృతమైన చౌకమున యందున్నిల్చి శాంతంబుగన్
సర్వాంగీణము కాఁగఁ బొల్వఁగ నమస్కారంబునుం జేయ నా
శీర్వాదంబొనరించె నా శముఁడు వాసింబోల్చు నుచ్చారణన్.

శా. ప్రాసాదంబును నెక్కి రంతటఁ దటిత్ప్రాంచత్స్ఫటీసంహతి
వ్యాసక్తప్రసవంబులం దగులుచున్ వారిద్దఱంతంత, న
భ్యాసప్రోషిని లేమ యొక్కతె యథాన్యాయ్యంబుగాఁ బీఠవి
న్యాసంబుం బొనరింపఁగా శముఁడు తా నాసీనుఁడాయెన్ రహిన్

వ. అపు డాస్థలంబేకాంతంబు సేసి యందఱుచన్న పదపడి శముండు

క. నీమాత మలయసేనకు
సేమమె? నీతమ్మునకును సేమమె! నీకున్
సేమమె? విద్యాభ్యాసం
గామోదము వడయుచుందువా? యహరహమున్.

క. అన విని ముక్తాలత, యో
యనఘా! మీ నిక్కవంపు టాశీర్వాదం
బున సమకూరెను సర్వం
బును గీవన లెటులు మీవి పొల్లయిపోవున్?

ఉ. మాడలు వెచ్చపెట్టెనను మాయు రె! మీ దగు దర్శనంబు చే

కూడదు పున్నెముల్ తొలుతఁ గూడఁగఁ బెట్టఁగఁ బోలు నాకు కే
పాడినె మిమ్ముఁ జూతునని యంటిని వీరలతోడ నిన్న నే
'యూడఁగఁ బోవు తీర్థ మెదురైనది' నేఁడిటు మాకుఁ జూడఁడా!

చ. చదివితి మిందు నేకగురుసన్నిధిఁ జిన్నతనానఁ గొన్ని నా
ళ్లదియునుఁగాక మీరలపుడప్పుడు చింతన చెప్పినార లీ
యదయత నేఁటఁగాక మఱియప్పటఁ గల్గెనె? వారకామినీ
సదన మిదిం తకుఱ్ఱ మదిపఱ్ఱమిము నాఱడిపెట్టనేటికిఱ్ఱ

సీ. కొలముస లేకున్న గొప్పఁదనంబు పెం
చియుఁ జెప్పఁబోవ నా చేతఁగాదు
ఉన్నగానంబులే యొకసాంద్యమైనను
వచియింపనాకోడఁ బాటుకాదు
అనవరసంబులై సట్టిప్రసంగంబు
కొలుపంగ నాకియ్యకోలు లేదు
అందఱతో పాటు నాచరింపఁగ నంత
రంగంబు నాయది రాయికాదు

గీ. మీ సమో ద్రేకమునఁ జేసి యేదొగతి
తెలిసి చేకూరి యున్నది, దీనికిటులు
ఇటులు చెప్పిన నతిశయం బెఱుక పమను
ఎటులుగొ చెప్పంగ వలెఁగదా వృత్తములను.

ఉ. ఈ కొలపుం బ్రసంగముల నెత్తిన సౌందము చండ మెల్లఁ జీఁ
కాకయి పోవుసిందు జనిఁగాంచి రయుకించుక తెల్వి తేటలన్
జేకొను టొక్క తప్పిటులు జెప్పట యింకొక తప్పు కాస నీ
కాకులముందొఱంగు విధ్యై తపియించెద నెల్ల వేళలన్.

క. అని చింతాకులమై యా

తని పాపము లంటఁబోయి ' తాఁకినచో నం
టును బొందు మీశరీరం
బను కొనియెద ' నంచు వెనుక కల్లనఁ జనినన్.

వ. అన విని శిష్యుండు కరుణాభరితుండై ముక్తాలతం గాంచి

ఉ. తాఁకుట తాఁకకుండుటయు దాపుగనుండుట దాలనుండుటల్
తేఁకువలేనివారు గణుతించెద రూరక యంతెకాని ము
క్త్యాఁకలు తీరు జ్ఞానులటు కాదని బోధయొనర్తు వారికిన్
మోఁకరిలంగఁ జెల్లును నమోనమయంచు నితంబినీమణీ!

చ. కొలమునఁ జేసి దోసమొనగూడునె? బుద్ధుఁడు క్షత్రియుండు; వ్యా
సులు నొకపల్లెదానికిని సూనుఁడు; నీతులరీతిచే మహా
ర్షులకును వంద్యుఁడైనవిదురుండల నాలవజాతివాఁడు; వీ
రలకును నెక్కుడయ్యెదరె? బ్రాహ్మణులెందఱు కాఁడికేరియున్.

మ. కులభేదంబులు లేవటంచు దెసలన్ ఘోషించెఁ గోటాన కో
టులు లోకంబులు నాలుబిడ్డతలిదండ్రుల్ జ్ఞానుకౌనట్టు ల
చ్చలమహాబోధమొనర్చె నెల్లెడ వహింనా ధర్మముం జాటె మే
పులకింపంగను బుద్ధులం గఱపె నా బుద్ధుండు సామాన్యుఁడే?

ఉ. కుండలఁ గ్రుమ్మరించి చనెఁ గోమలమా పదగుంభనంబుతో
మెండుగ నెల్లకోటులను మేఘుఁడు నీరముచల్లినట్లు వ్యా
సుండు శ్రుతిగ్రహించు పరిశుద్ధుఁడు తత్త్వరసాయనంబు బ్ర
హ్మాండము ముక్తిఁ జెందు నటులాతఁడు కొండికయే! కొలంబుచేన్

ఉ. అగ్నిబలెన్ విశుద్ధుఁడయి యాదట నింద్రియజాలవాసనా
మగ్నుఁడు కాక భూమిజసమాజ విరాజితకాననంబునన్
నగ్నతఁ జెందితత్త్వమును నారత మూఁకసి ధర్మదేవతా
లగ్నుఁడు కాఁడె? జ్ఞానముకలన్, విదురుం డతఁ డల్పుఁడయ్యెనే?

వ. అటులుకావున,

ఉ. తాఁకుటతాఁకకుండుటయు దాపుగనుండుటదౌలనుండుటల్
తేఁకువలేనివారు గణుతించెద రూరక యంతెకాని ము
క్కాఁకలుతీరుజ్ఞానులటుకాదని బోధయొనర్తు వారికిన్
మోఁకరిలంగఁజెల్లును సమానమయంచు నితంబినీమణీ!

వ. అని యిటులు దీర్ఘోపన్యాసంబు చేసిన విని యాముక్తాలత.

సీ. జీరాడుక్రొంబట్టు జిలుఁగుఁబయ్యంటలోఁ
బాలిండ్లు రారాపు పట్టుచుండ
అవలగ్నమందు నింపారు నొడ్డాణంబు
కూయని పింపిళ్లు కూయుచుండ
ముంగాలిమునివ్రేళ్ల మొకరిమట్టెలమ్రోఁత
మధురనిక్వాణంబు మనుచుచుండ
కోటేరుసందంబు కొంచెంబుగాఁజేయు
సాపటు తీరి చూపట్టుచుండ

గీ. గండపాళిలసందంబు పంచుచుండ
అవటుదేశంబుపై జడయాడుచుండ
బ్రాహ్మణోత్తమమృదుపాద పల్లవముల
సంటికొంచు నమస్కార మాచరించె.

వ. ఇటులు నమస్కరించి కూరుచుండి

సీ. ఎన్నాళ్లనోయుండి యెదుటనమస్కార
పరిపాటి నాచరింపంగఁ దలఁతు
ఎన్నాళ్లనోయుండి యేకాంతగోష్ఠిలోఁ
బాడిగా ముచ్చట లాడఁదలఁతు
ఎన్నాళ్లనోయుండి యీజీవిభావిజీ

వితచరిత్రము కొంత వినుపఁదలఁతు
ఎన్నాళ్లనోయుండి యేఁకరియున్న కం
దోయునిమిముఁజూడఁజేయఁదలఁతుఁ

గీ. గోర్కులన్నియు నేఁడొడఁగూడెఁగాన
దీనిపైఁగొంత మీకుఁగన్నానెఁగాన
దేవుఁడీరీతి మిమ్ములఁదెచ్చెఁగాన
నేఁడు సుప్రాతమైనదీ నింద్యజీవి.

చ. ఒకతెకు నిష్టుఁడైన సఖుఁడు గ్మలిపై వలపూనఁబోవఁడు
ఒకనికి నిష్టయైనసఖి యుంపద యాతనిమీఁదఁబ్రేమ, యొం
కొకళులకున్ సమానముగ నూర్జితమౌనవలపున్నచోఁ బ్రశ
స్తి కెసదిహేతువౌను సుఖసీమకుఁ బెట్టనికోట యయ్యెడిన్

శా. నేనీలోకమునందు నొక్కనికినై నిర్మాణమైతిన్ ద్విజే
* శానా! నిక్కమిదెంచుమీ! యతనియూష్మస్పర్శముల్ తక్కనొం
డైనన్ గిట్టవునాకు నీవిషమువిన్యాసంబునందున్న నే
నానందంబెటులూనుదాన ! నలవాఁడానందముంజెందమిన్.

వ. అని చెప్పఁగా విని శముండు చిఱునవ్వువెట్టిన నెమ్మొగంబు త్రిప్పికొని గవాక్షంబులోనుండి తొంగిచూచి సూర్యభగవానుం డిదె వెలుంగొందువాఁడని తెలిపె నాయెడ.

చ. అరుణములైన పద్మముల కన్నులుచాఁచి ద్విరేఫమాలికల్
గురువుగనున్న తేనియలఁ గుత్తుకబంటిగఁ ద్రావి మత్తుచేఁ
దరుణి కటాక్షపాతములు తామనుకొంచటఁ గ్రుమ్మరిల్లఁగాఁ
గరకర ప్రొద్దొగిఁ బొడిచెఁ గమ్మనిగాడుపు వీచె దిక్కులన్.

వ. ఆయెడ నాముక్తాలతయు మంథరంబుగాలేచి శముని నెమ్మొ

---

* 'శ' 'మ' అను నక్షరములు, ఊష్మస్పర్శములు, అని గూఢార్థము.

గంబుఁ గాంచి సూర్యభగవానునకుఁ గేలుమోడ్పుసంధించి
మంజలికూరుచుండి మెల్లఁగా నిటులనియె.

శా. నాకున్నంతటిప్రేమ మాతనికిని౯ దానుండునో! యుండదో!
తే నొక్కింతయు లేనెలేదో! తెలియ౯, లీనంబులై యుండు నీ
యాకారంబు లెఱుంగఁగా వశమె? శేషాద్రీశు పె౯గాథల౯
దాకట్టించెద మీకు నయ్యెడల నాతద్జ్ఞత్వము౯ దెల్పఁగ౯.

సీ. కొలమునామములు నవ్వకొందురుగాక యీ
కూళ, 'కులానుకూల' యంచు
కన్నతల్లికడంగి కన్నార్పుఁగాక యీ
'రాలుగాయి, పరాస్తశీలయంచు,
పొఱుగువారలు నాడిపోసికొందురుగాక
యీ తాఁగ సౌఖ్యమ్ము లెఱుఁగదంచు
తోడిసానులు దూఱ దొరకొంద్రుఁగాక యీ
'చెనఁటి పూవిల్తుపూజింపదం' చు

గీ. కొంటె గోవాండ్రు కూడి రేఁగుదురుగాక
యిష్టసఖుఁ డిది కొలమున కీడుకాద
టంచు రోయునుగాక యీయంతరంగ
మతనియందె విలీనమై యలరుఁగాక.

చ. ఇఁక మలయానిలుండు ప్రవహించునుగాక దిగంతరంబులం
దిఁకఁ బరిపూర్ణచంద్రుఁ డుదయించునుగావుత మంబరంబునం
దిఁకఁ గుసుమాయుధుండు రచియించునుగాకనురాగముల్లమం
దిఁక రచియింత్రుగాక సుకవీశ్వరులున్ రసవత్ ప్రబంధముల్!

క. ఇటు వాకొని ముక్తాలత
ఘటితాంజలియగుచు నిలువఁగాఁబడ శేముఁ డ

ప్పటి కేమియుఁదోఁపక త్రొ
క్కుట పడుచును మూక భావ కలితుండాయెన్.

క. ఆసమయమ్మున యందున
భాసురమయి శబ్దశాంతి పరఁగియెఁయున్నన్
డాసెను హృదయమ్ములలోఁ
గాసట బీసటగఁ బ్రళయకాలారవముల్.

వ. ఇటులు కల్లోలంబైన మానసంబున నాశముంచు

సీ. అనురాగసంపత్తి నాదరింపఁగవచ్చుఁ
దప్పించుకొనరాదు దానివ్యాధి
మోహమున్న లతాంగి మోముచూడఁగవచ్చు
దాఁటిపోఁగారాదు దానిచూపు
హృదయరహస్యంబు నెఱిఁగింపఁగావచ్చుఁ
దారసింపఁగరాదు దానిపీడ
అతిదీనవాక్యంబు నాలకింపఁగవచ్చు
మానుపింపఁగరాదు దానిమొదలు

గీ. చెలియనెమ్మోని సముఖంబుఁ జేరవచ్చుఁ
గానితప్పించుకొనరాదు దానితాఁకు
పలుకవచ్చు నసత్యసంభాషణంబు
కానితొలఁగింపఁగారాదు దానిచేటు.

వ. అని తలంచుచుఁ బ్రత్యుత్తరం బెటులు చెప్పను దోఁపక కొంతవడికి డగ్గుత్తికవడిన యెలుంగుసేసి

ఉ. నీయభిసంధియున్ ధృతియు నిక్కువమైచలియింపకున్న చో
న్యాయముగాఁగనుండెనుఁజూమాతుదిదాఁకనునిల్చియుండిమేల్
చేయనిపించుకోఁగఁ బ్రతిచేష్టితమందున దుష్కరమ్మ ప

ద్మాయతంచనా! జయమునందుము నీయభిసంధియందునన్

వ. అది యెట్లుండె

శా. రాజీవున్ యువరాడ్వివాహసుముహూర్తంబో సతీయెచ్చటన్
వేఁజోకల్ మలుసంజలం చనక యే, విద్వత్సభారంగముల్
కాఁజోవంగఁ బ్రయత్నముల్ సలుప సంకల్పించియున్నాఁడే నీ
పైఁ బ్రాపింపఁగఁ బోయియుత్తు హితభావప్రోత! ముక్తాలతా!

వ. అనవిని యా ముక్తాలత

ఉ. కంటకితాంగియయ్యు నవికాసితఁగానఁగనీక కాఁక చే
నొంటరిమింటరంబులగు నూర్పులు పుచ్చక భాషణంబులన్
గొంటెదసంబు చూపకయె క్రోలెను వానిమొగంబునందముల్
కంటనె, తుమ్మెదల్ విరియుకంజము లందలి తేనియల్ వలెన్

వ. పదపడి

ఉ. నాతుక గాజుపళ్లెరమునన్ గనులన్ మిఱుమిట్లు గొల్పు రు
గ్జాతము చేతి మెఱుఁజలజాతము చేయఁగ పన్నమాల స
గాతమునఁ జేసి వాని కరకంజములందిడి తాల్పుమీ! యొగిన్
'బ్రీతికిఁ దూతియీయదిచుమీ'! యనిమెల్లఁగనాచిపల్కెన్

ఉ. మట్టెలప్రోవితోఁ గలిపి మంగళగానము తేంట్లుపాడఁగా
నట్టులొసంగిపల్కె చెలియాలిని నారసి 'కొల్లమీనుతా
కట్టె' దియేలపెట్టితివి కావఁగఁజాలనునేను దీనిఁ జే
పట్టఁగజాలనయ్యెదిను బాలకురంగవిలోలలోచనా!

వ. అని పల్కి యాశేషుండు మఱియు

శా. రాజాంతఃపురకామినీగళములన్ రమ్యప్రకాశంబుతో
రాజిల్లందగుఁగాకయెల్లపుడు నీ రత్నాలపెందండ యీ
తేజోహీనుని కంఠసీమ భరితాతిశ్రద్ధమై వైచుచో

గాజుల్ వాఱిస్వకీయకాంతికిఁ జెఱుం గాదోకొ ముక్తాలతా !

వ. అని పల్కిన నాముక్తాలత నెమ్మోము క్రొవ్వాళ్లుసేసినఁ జూచి శముండు తన యెదయందు.

గీ. చూపుతాఁకునఁగందునే సొబగుఁదనము
మాటవినుకలిఁ గరఁగెడి మానసంబు
గలదియీసుకుమారి నాపలుకుఁ జేసి
వదనపద్మంబునిటులు క్రొవ్వాళ్లుసేసె.

సీ. మావిచిగుర్నగుమోవి కదలఁబల్కి-
యెలగోయిలలను గూయించుఁగాదె
కమ్మగాడ్పులచేతఁ గదలుముంగురులచే
మించుతుమ్మెదల నాడించుఁగాదె
కెలసంపుమధువాను క్రేఁగంటిచూపాన్ని
వలరాజుచేవిల్లు పలుపుఁగాదె
అలవిశారదమైన యాస్యంబుపై కెత్తి
యిందుచేజ్యోత్స్న కాయించుఁగాదె

గీ. కూయువిప్పదుకొంతేనిఁ గోకిలములు
ఆడవిప్పదు కొంతేని యళికులములు
పలుపఁడిప్పదు విలుకొంత పంచశరుఁడు
కాయఁడిప్పదు వెన్నెలల్ కంజవైరి.

క. అందముకల వస్తువులవి
యందులునేనియును జూచువారికి నేదో
యానందం పొకతీరగు నా
నందంబుదయింపఁ బోలునాకుంబలెనే.

వ. అని తలపోయుచుండ నంత.

క. పండిన తములపుటాకన
నిండారిన మేనిచాయ నిగుడొందంగాఁ
గొండొకతె శోభురా, వ
చ్చెం గొంగడివోలె మలయసేన కడంకన్

క. వచ్చుచున శమునిచేతులఁ
నెచ్చుపెరుఁగు కాంతితోడ విలసిల్లెను నా
యచ్చపు గాజుంబల్లెర
మెచ్చుగు రత్నాలదండ నీక్షించె నెసన్.

వ. ఇట్టులు వీక్షించి కసుమాలమ్మగు నెమ్మనంబున

క. ఇది మా ముత్తెవ ముత్తెవ
మనిరావతి నేఁగిరాజు మలయధ్వజుచే
ముదమొప్ప నొక్క తేయునిఁ
గద నిక్కృత యాయెఁ బొల్లఁ గన్నెకమునన్.

చ. తగులముఁ బొంది సిరియెడఁ దత్తిఱపాటున ముందువెన్క లన్
వగులక యన్నదమ్ములను దల్లినిఁ దోడు గణింపఁబోక యీ
నగ శముచేతఁ బెట్టినది నాసుత మాకొలమందు నెవ్వ రేఁ
బగతురనుండియేనిఁ గొనువారలు గాకిటులిచ్చువారలే?

ఆ. రాలుగాయ దీని వాలకంబునుజూచి
వేయిసారులైన నోయుదానఁ
గన్నకడుపుగానఁ గన్నుము కనలేక
చూచుదాన నోటుఁ జొచ్చుదాన.

వ. అని యిట్టులు లోలోనఁ గటకటంబడి చాతుర్యంబువడసి
నగుమొగంబువెట్టి శమునకు దండంబిడి

క. ఓయయ్యా! నీదు చేతులు

మాయునో! పంకేజదళసమంబులు మోవక్
మాయునో! కాయలుకాచునో?
యీయదది యున్నదియు మీకు నెందులకుశ్రమల్.

క. అనుచిటుల శముని ముంగల
కను జని యతఁడీయ సందికొని చాతుర్యం
బుఁ మాటలఁ సంపాదిం
చిః మాదిరి సంతసంబు చేకూర్చుకొనెఁ.

వ. తదనంతరంబున ముక్తాలతంగాంచి యామలయునేః

సీ. కూరుచున్నారు నీకోసమై చెలులెల్లఁ
జలిఁదద్రై పసిఁడికంచములముందు
వేఁచుచున్నాఁడు నీవేసంబు సవరింప
దగ్జయతెంతు సౌధంబునందు
చూచుచున్నాఁడు నీశుభదర్శనంబుకై
యగిసాలెవాఁడు కేపాడినుండి
కాచుకొన్నారు నీకై కొందఱుకుముల్
గలపరించుచు నెత్తపలక పఱిచి

గీ. ఎంతమధురిమ యెంతటి ఋజిమ యెంత
యెంతనాధిమ యింకను నెంత యెంత
పండితిమ కలవారలో వారు, యూతి
యుఁఱకటించితి వోరంతప్రొద్దునుండి.

వ. అని పలుకుచు శమునిదిక్కు మొగంబై

ఉ. నేఁటనె మీసమక్షమున నేత్రము సల్పుట మాత్రకాద యే
పూఁటను మీజపంబు నెఱపుంజుఁడి భక్తిగ నాకొమారి యే
తోఁటనుజూడ మీపట మెదుర్పడు పూజలఁగొంచు నేటికిఁ

మాఁటుమఱుఁగునియవిశమా! కుసుమాయుధునానకాన్పుమా!

వ. అని మఱియు నేమోపలుకంబోయిన

క. కనుఁగొని యామ్ముక్తాలత
చనుదెంచుచు నుంటిఁగాదె సత్వరముగ నో
జనని! యేమిపలుకఁగ వల
యునో తెలియద యేండ్లు వచ్చియున్నను నీకున్.

వ. అని పలుకుచుఁ గటకటంబడి మలయసేవతోఁ జనుదెంచిన దాసిఁ బిలిచి

ఉ. ఇంపెసలార మాలకరి యొంతెయుఁ గ్రుచ్చిన పూలదండ వే
యింపుము సుందరంబుగను నేనిక పైఁడపు హోలుపందుఁ, బూ
యింపుము గంగసింధురము నేనిక హామునయందు వేగ రా
గింపుము మేషమట్టముగ క్ష్వేపిని మాపటివానిచే నొసఁగన్.

వ. అని చెప్పుపంచిన సంతఁ గృష్ణాస్నానంబు నిర్వర్తించి యలంకృతయై.

సీ. కటకట కటకటి వచ్చి పటకనార్చిన భంగిఁ
గాంతిపుంజంబు సల్గడలఁబాఱ
రాకాపరార్ణాంతరవిశశాంకులరీతి
బంగారుగంటలిర్వంక మోయ
కాలకాకోదగోద్వేల స్ఫటయసంగ
నెత్తిపట్టినతొండ మింపునింప
అంజనాద్రికిఁ బైని నరుణబింబముఁ గోలె
జంపివాచోడోలు చొకళింప

గీ. స్థూలముక్తాలతోరు వక్షోజములకు
మచ్చరంబునుజూపు కుంభస్థలంబు

అభ్రవీధికయందు దీపారుచుండ
వచ్చె నొయ్యారముగ మత్తవారణంబు.

ఉ. వచ్చినదానిఁ గాంచి యలవారసతీమణి దాసియోర్తు పె
న్నిచ్చెన మావటీనికివి నేర్పలరారఁగ మేడనుండి యం
దిచ్చిన భద్రబాహుఁడయి తీయుచు నాచతురంతిడోలికన్
గ్రుచ్చియుఁ బట్టు నాశమునకుంజను మార్గమనర్గళంబుగాన్.

వ. సమనంతరంబున నాశముంచు వారి నమస్కారంబు లందికొని యీశ్వరానుగ్రహంబున మంగళంబు కావుత మని యాశీర్వదించి మేడపై నుండి నిశ్చలంబుగా నడచి యొనికగున్నపై నధిష్ఠించె నంత

సీ. పాదవిన్యాస సౌభాగ్యంబు వీక్షించి
యబలాజనం బట్టు లభ్యసింప
సౌవర్ణ ఘుంటికా స్వానంబు లాలించి
నెలఁత లాగతి పల్కు నేర్చికొనఁగ
కర్ణికాకాశల్య గరిమంబు గాంచి స్త్రీ
లారీతిఁ గౌశల్య మలవరింప
శాంతమైన మొగంబు సంపత్తి చూచి స
త్సంఘంబు లెల్ల శిష్యత్వమొంద

గీ. నడల సొబగులు గంటల నాదములును
గర్ణికాకౌశలంబు మొగంబు డంబు
చూపుచును నేఁగె గజము ఘంటాపథంబుఁ
గడచి ముక్తాలతాకటకములు దాఁటి.

ఇది
శతావధాని శివనామకవి ప్రణీతంబయిన
ముక్తాలత యను ప్రబంధంబున
రెండవ యాశ్వాసము.

ముక్తాలత.

మూఁడవయాశ్వాసము.

సీ. ప్రతిరాజభవనంబుపై నాకసంబంటి
యెత్తు జెండాల గుంపెగురుచుండె
ద్వారదేశములందుఁ బార్శ్వరంభాభిరా
మంబులౌ జలకలశంబులుండె
బంగారు నగలచే రంగారురాట్కన్య
కలు జరీ గాఁగరాల్ గట్టినారు
క్రొమ్మావి మేలియాకుల తోరణంబుల
గుజ్జుపుంబీఁటలఁ గ్రుచ్చినారు
గీ. ఆపణంబుల విపుల ఘంటాపథముల
నగరులందునఁ జేయుచున్నారు పెక్కు
కర్మకరులెల్ల నూత్నసంస్కారములను
ధరణి కోట పురీ వరాంతరమునందు.
సీ. దిగుచునున్నారు చెందిరికపాగాలతో
నేలికల్ మేలిమోసాలముందు
చేయుచున్నారు మిశ్రిత వేదఘోషముల్
బ్రాహ్మణుల్ కొబ్బరిపాకలందు
వార్చుచున్నా రెల్లవంటగుండిగెలఁ బెం
డ్రాళ్లతో రాజసత్రంబులందు

కూడుచున్నారు మిక్కుటముగా విటులు వా
రాంగనా క్రీడా గృహంబులందు

గీ. పాటలాధర లోయలపాటఁబాడి
యానుచున్నారు నారికేళాసవంబు
అరఁటి దొప్పలయందు నిండారనించి
వల్లభులతోడ నుద్యాన వనములందు.

గీ. ఇన్ని చోటులయందున నిన్నివిధుల
టంచు నేలన్ని చోటుల నన్నివిధులఁ
గ్రాలుచున్నది చాల శృంగారరసము
పెంచి శృంగారయోని సృష్టించినటులు.

వ. ఇటులు ప్రతివ్యక్తియుఁ బరిత్యక్తసుఖంబును, ఆసక్తసుఖంబు నునై యుండ, మలయసేనయుఁ గృష్ణానది యావలినుండి యీవలికిఁ దోరణంబులు మొదలయిన నూతనాలంకారంబులఁ జేయించెఁ గ్రీడానౌకల నిలిపించె మఱియు

శా. ఎత్తించెన్ శిఖరంబులన్ గసటునన్ సీటార్చి జెండాలొగిన్
మొత్తించెన్ మృగనాభి పంకములచే మేడల్ సమగ్రంబుగా
హత్తించెన్ మణిమాలికల్ వరుసగానాయాయి కుడ్యంబులన్
ముత్తోనుండి గడించువస్తువులకున్ ముచ్చట్లు చేకూర్చెన్.

వ. ఇటులు తన యింటనే పెండిలియగు చందంబున నంతయుఁ జైసేసి విలాసంబుగా నొక్క మృదుశిలాతలంబునఁ గూరుచుండి యొక బందుగుఁ బిలిచి ముక్తాలత యేమి చేయుచున్నదో చూచిరమ్మని యానతివెట్ట నదిపోయి కొంతవడికిఁ దిరిగి వచ్చి.

క. పొలుపగు నుప్పరిగెను దా

విలసిల్లి తదేక దీక్ష వీక్షించుచు న
గ్నలితో శ్రీనాథుని గా
థలఁ ద్రవ్వుచు నున్న దేకతంబగు నునికిన్.

వ. అన విని యా మలయసేన విస్మయంబొంది, ఔరా! శ్రీ
నాథుని గాథలఁద్రవ్వుట కిది విరక్తి చెందెనా యేమి? యని
స్థూలంబుగాఁ బలికిన నగి.

క. కాదమ్మా, నీకెంతయుఁ
జేదస్తము పోవలేదు శ్రీనాథుఁడనన్
గాదే! కవీశుఁ డతఁడును
వాదించెన్ గాథలతను బలగాథలుగాన్.

వ. అనిన విని యాలోచనా యుక్తంబుగ మొగంబు సేసికొని
యా మలయసేన, మఱల 'దాని యిష్టసఖులెవ్వరు నచట
లేరా'? యని ప్రశ్నించిన విని.

ఉ. నిన్నఁట నొక్కమాదిరిగ నేఁటను నింకొక వేఱు తీరుగా
నున్నవి నీవి చందములహో సుమధన్వుని దెంతకాఁకయో!
కన్నెతనంబు నింతపడిగాఁ దెమలించె నటంచు నవ్వుచున్
గన్నులు గీఁటికొంచుఁ జెలికత్తెలు పోయిరి వారియిండ్లకున్.

వ. అని చెప్పఁగా విని సంశయించి దాని నెమ్మదికి నొవ్వి కలుగ
కుండునటులు, 'కరాళినిటకుఁ బంపుమని' చెప్పియావలికిఁ బంపి నైచి

ఉ. తావి మెటన్ గుబుల్కొనఁగ దానికిఁ దోరణకట్టుఁ దుమ్మెదల్
పూవిలుకాని నారి యని పోలుపఁబట్టియు చెంగలించు క్రొం
బూవులదండ నొంపకయుఁ బూనుచుఁ గూఁతును జూచు నిచ్ఛమై
జేవదలిర్పఁగా మలయసేన చనెన్ వడి మేడమీఁదికిన్.

వ. ఇటులు చని యా మలయసేన యంగనంబుననుండి లోపలనుండి

వీఁతెంచు చుండిన యొక్క యెలుంగు నిటులు వినియె

గీ. సుఖముతో మీకుఁ బనియున్నఁ జూచికొండు
పెక్కువిధములఁ బ్రయతించి యొక్క ప్రియుని
నెచట నెది లేనిచో సుఖయింప రాదొ
అట్టియనురాగములను మీఱందనేల ?

వ. ఇటులు వినుచు లోనికం జని యొక్క వేదికమీఁద నానికొను
టకుఁ దాఁచిన రాతికి నాపూమాలవైవ నది జాఱుటయు
మలయనేన పైకిఁ ద్రోయుటయు మఱలనది జాఱుటయుఁ గా
నుండఁ గొంతవడికి ముక్తాలత కాంచి

కం. రాతికిఁ బూవులు ముడిచెద
వేతత్కార్యంబు చూడ నీహీకాదే
చాతుర్యము కై వలసిన
మాతా ! యొక మేకుపాతి మఱి నిల్పుమొగిన్.

వ. అనిన విని యమ్మలయనేన

కం. ఈకాలపు సంగతులవి
నీకుం దెలియవ కొమారి ! నిర్మలకుసుమా
నీకంబులనున్ రాతికి
చేకూర్తురటంట వినయ శీలము లొప్పన్.

వ. అని మఱియు, నయ్యది నాచేతఁగాదు నీవెయటు లొనర్ప
మనినఁ దెలిసి నగి యాముక్తాలత ' అగును; రాతికెకూర్తు '
రనిన మాఱుమాటాడ కుండునంత

ఉ. కాయము పండి ప్రత్తివలెఁ గాంతులచేఁ దెలుపారియుండినన్
రాయియనన్ జెలంగెను కరాళ యరాళవిలాసలీల వా
త్స్యాయన కోహళాదులగు నయ్యల భావము క్రొత్తగీతిగా

మాయలమారి వేశ్యలకు మాఱిచి చెప్పుచు వచ్చెనచ్చుగన్.

వ. ఇటులు వచ్చిన కరాళిం గాంచి మలయకేన యాదరించి యొక్క పీఠంబు నెట్టి కూరుచుండఁజేసి మిగులువారల సముచితంబుగా గౌరవించి కరాళి దిక్కు మొగంబై

ఉ. కాయజుఁ గన్నవాని మెడ కౌస్తుభమైనను దెచ్చి యిత్తు వ
ధ్యాయములైన సంగతుల నెన్నియొ చెప్పఁగఁ జాలు నీవు వా
త్స్యాయనకోహళాదులకు, నంత చమత్కృతి కల్గు నిన్ను నున్
మాయురె! నన్నుఁబోలు నొక మానిని స్తోత్రముచేయఁజాలునే.

వ. అని కొండాడి ముక్తాలతకుఁ గరాళి బుద్ధి నైశద్యంబు కొంత యెఱుకపఱిచి తానేదో యొకపని కల్పించుకొన క్రిందికిం జనియె నంత నాకరాళి ముక్తాలతం గాంచి కొండొక యుపోద్ఘాతంబు సల్పికొని యిట్లనియె

ఉ. అందము చందముల్ వలపు యౌవనదర్పము పేఁడి నేత్రవి
స్పందవనోవిలాసయయి వారవిలాసిని కామిలోకముల్
జందిన మాకువక్కలనె సత్కరణం బొనరించి పాడి యా
నందము వెట్టి రొక్కముల నాఁచికొనన్ వలెఁ దెల్విదేటలన్.

వ. అని యిటు లుపన్యసింపఁబోవుచుండ

సీ. పుష్పాడి మైపూసి పూనీట జలకంబు
సలుపంగ సరియైన సమయమాయె
చాకలి తెచ్చిన జలతారుగాఁగరా
తడిపి యారఁగ నైచి దాసి వేచె
వేంకటేశ్వరపాద విన్యాసమొనరింప
వైష్ణవోత్తముఁ డదే వచ్చె వాఁడు
ప్రతిమలఁ బూజింపఁ బరిశుద్ధుఁడై స్నాత్వ

కేశ్వరుం డిపుడె విచ్చేయఁ గలఁడు

గీ. అమలకృష్ణాసముప్రవాహంబు నుండి
దిగుచునున్నది మరనుండి తియ్యనీరు
చెఱువులోనికి, దాని వీక్షింప నిన్నుఁ
గోరుచున్నాఁడు భటుఁడు విచ్చేసి యుండు.

వ. అని తెలిపిన విని కొంతపడి యూరకుండి మొగంబు విప్పా
రన కెందమ్మి ననుకరింపఁ గరాబ్జం గాంచి యమ్మరాళగమన
కడునెమ్మదిగా నిట్లనియె

శా. నేనే మీశుభదర్శనంబు మదిలో నిక్కంబుగాఁ గోరుచుం
దానుండంగను మీరె వచ్చితి రపారంబైన యానందముం
బూనం దానలమయ్యె నాకు నిదియే పుణ్యాహమిన్నాళ్లకుం
గానన్ వస్తురె? మిమ్ముఁబోంట్లిట్టులు వక్కాణింపఁగా నిండ్లకున్.

క. అపచారము సహియింపుము
కృపతో, నాచేయవలయు కృత్యంబులు కూ
రుపు చెందియున్నవి పోన
ర్చుపొంకు నెడలంగ వలయుఁ జూనె కరాఘా!

వ. అని పలికి తా నాసనంబునుండి దిగ్గన లేచినఁ గని సంభ్రమం
బుతో లేచి యందఱు నాకరాజిలోఁ జనిరంత నాముక్తాలత
యుద్యానంబులోనికి మంథరంబగు గమనంబునఁ బోవ దాసీ
జనంబులును జుట్టుకొని పోయి రచట

గీ. అమలకృష్ణాప్రవాహంబు నందునుండి
చెఱువులోనికి నీరు రాఁజేయునట్టి
మరల కొక్కఁడు చూపింప మదులఁ దనిసి
యెల్లవారును నాశ్చర్య మొగసికొనఁగ.

వ. ఇటులు చూచుచున్నంతె

ఉ. మేఘములన్ని యెంతయు సమేఘములై పొలుపారి యున్ననున్
గోలగఁ గూయు కూఁతలనుఁ గొక్కొరొబిక్కొరొయై వినంబడెన్
డాలగు తెప్పుటల్ గలసి డాంకృతు లీనఁగఁ, జూచు పొంతము
క్కాలత మేడపై కరిగె దాసికలందఱు నెంట నంటఁగన్.

క. ఒక గుంపు వచ్చుచుండెన్
గొకబికిగా, రమ్ము తోలుకు ప్పను నిడుచున్
లేక తేర నెండ నైచినఁ
దికమకగా నెగురు కరణిఁ దెగక యెగురుచున్.

వ. ఆగుంపున ముందు.

ఉ. మొత్తఁదనంబు లేదొకట మేఁగల యంగములందునన్, ఘృణా
యత్నము కాదు చిత్త, మగురా! యనిపించెడువాఁడొకండు పెన్
గత్తెనిఁ జేతఁబూనిలయకాలునిఁ బోలఁగవచ్చుచుండె 'నా
పత్తు నొసర్చు నీతఁడ' సిద్ధాలు పై నులుసుకు మొందఁగన్.

వ. ఆగుంపు మధ్యమ్మునందు.

సీ. కృష్ణలంకల పెరింగిన వంపుమట్టిలోఁ
జెలువారు క్రొత్త పచ్చియల నెసి
ముప్పొద్దులను మూఁడుపొట్టులఁ బ్రత్తిగిం
జల మొత్తతపుడు చిట్టులను బెట్టి
నలుపుకాంతుల మీఱు నల్లపాషాణంబు
వలె నున్న నలుతఁ బూవులను జుట్టి
నున్నఁదనంబుగా నూనియ రాచి క్రొ
మ్మెఱుఁగు దేఱఁగ గవ్వమెఱుఁగు వెట్టి

గీ. మొగమునందునఁ బసుపార్చి బొట్టుఁ దీర్చి

వదులుగా జన్నారక్రొంబలుపుఁ గూర్చి
దున్న నొకదాని నేనుంగుగున్నఁ బోని
దానిఁ గొని వచ్చుచుండె భూజానిభటుఁడు.

వ. ఇటులా జనప్రవాహం బాకృష్ణాప్రవాహంబు పొచ్చి నిలిచి
యుండ నొకఁడు.

గీ. కాసరంబును గంధదన్నుంబులైన
జలచరులను నిల్పి యొక లోహశంకువునకుఁ
గట్టఁబలుపును జార్చి శృంఖల యమర్చఁ
జెలఁగె నది యప్పు డొకనీటియేనుఁగనఁగ.

గీ. దాని పింగ నొకఁడు పెత్తనము చేయు
చుండె ముంగలఁ గత్తి చేనూని యొకఁడు
మలయుచున్నాఁ డదెంత యమూయికంబో
కొంచె మొఱఁగక నీరమ్ముఁ గ్రోలుచుండె.

వ. ఇట్టి యీవిపరీతవృత్తంబు కనులారఁ గాంచుచు ముక్తాలత
'యిదియేమి' ? యని యడిగిన నొక్క దాసి

ఉ. శ్రీరమణీయమై యొసఁగు సింధులవంశము వందమున్న యా
చారము మానుమా కనువిచారము వృద్ధిమఁబెండ్లిముందు వి
స్తారము జయ్యఁబట్టి మహిమప్రభు నొక్కనిఁ దెచ్చి నీటిలోఁ
గూర్చిచి లోహశంకువునకుం బలియిత్తురు కృష్ణవేణికిన్

వ. ఇంతియ కాక తొల్లి మానవులనే బలియిచ్చువారుగా
నుండఁ గొంతకాలముముందు వారు తిరుగఁబాటుసేయ
నిప్పటి యాచారంబు పాటించుచున్నారని తెలిపిన విని
ముక్తాలత,

చ. అనసరమైన యప్పుడు నిరంతరముగ్ వచియింతు గల్లమా

నవ్వులకుఁ దేటతెల్లముగ నాయకు లేలినవారిచెయ్వులౌ
ట్లవని జనంబులున్ దిరుగుపాటొనరింతురు, నోరులేని జం
తువులుకదా! వచింపఁగను నోరుకలాఁడొకఁడేని లేఁడొకో.

కం. ఈపాపకృత్యమునకే
నోపనువిన్నందులకును నుపవాసంబున్
జేపట్టవలయు నటులే
జ్ఞాపింపుముదాసి! వంటచావడిలోనన్.

కం. అనుచుండ మలయసేనయు
చనుదెంచుచు విని యిదేమి చాపల్యంబో
తనయా! పిరికితనా! యని
యనుదానన్ బలియసంగ నపచారంబే!

వ. అనిపలుకుచు ముక్తాలతశిరంబు చుట్టు ముమ్మారులు వ్రేళ్ల
చిటికరించుచుఁ ద్రిప్పినఁ గని దైన్యపడక ముక్తాలత

కం. ఔరా! పాపపుఁగర్మము
క్రూరులు పెద్దల్ జూడఁగూడదు కృష్ణా
నీరంబులలో దీనికి
మారకుఁడైనాఁడు నృపతి మాలవిధిఁ మదిన్.

వ. అనిపలుకుచుఁ గృష్ణానిలజలకాంతితోఁ గలసి యేర్పరింపరాక
యున్న కాసారంబును జూడక దృష్టి నుపసంహరించికొనను
లోనికేఁగను దలంపుఁ గొనుచుండ.

ఉ. గుంపులుగుంపులైన జనకోటులు కన్నులు మూసి మోవులన్
గంపము పెంపునింప ననుకంపతలిర్పఁగ మెల్లమెల్లఁ బో
రింపొలయంగ ధ్యానమున నీఁగిరి, యీఁగిరి కృష్ణనీట, నా
డింపరు కాలుగేలు కడు డక్కొను నేనియు భక్తిపెంపునన్.

వ. అట్టి జనసంఘంబుం జూచి ముక్తాలత, బకధ్యానంబువలె వీరి యీధ్యానంబేమి యని యడుగ దీనిఁ జంపువాఁడు కనులు మూసికొని కొట్టును, అది సరిగా నమరుటకు నిట్లుధ్యానంబు చేయుచుండని తెలుపునంత

ఉ. వాయి యఘ్యస్థలంబునకు వాలుగఁ బెంపొనరించి నాలుకల్
గ్రోయు మెఱుంగు గుంపులు విలోలములై సమకూడి నిష్ఠ్యదం
డాయితమై యొకసంబడ దృఢంబగు చేతను గత్తినెత్తి కం
దోయిఁ మూసి ఘాతకుఁడు నోవఁగనేయఁ దలంపుపొందినన్

వ. ఆయెడఁ గాసరంబు సపనయించి శముండు తన క్రొమ్మెడ వంచియున్నఁ జూచి కంపితాంగియై డబ్బాటుపేరెలుంగు సేసి ముక్తాలత

గీ. వలదు వలదుగు మాఁగుము వాఁడుజూడు
మోయి పాతకుఁడా! యంచు నొక్కపట్ట
నోలమెట్టుచుఁ బెను చంద్రశాలనుండి
క్రింది కుఱుకంగఁ బోఁ దల్లి యందిపట్టె.

వ. సమస్తరంబున నెల్లవారును నాచిచూచి వలదుషుగుము వలదుషుగుమని యాక్రోశించిన, ఘాతకుండు తెచ్చవడి బాహవేగంబునుపక్షణంబు కావించి కనులుదెఱచి చూచుఁడు

గీ. జందె మొక ఘ్రాలమాలయై సంఘటింప
విప్ర చఱచిన క్రొమ్మెడ విశదమాయె
శముఁ డటంచును వాఁడుపసంహరించి
యెదిఁగె బ్రాహ్మణతేజ మిం తొప్ప నొక్కొ.

వ. ఆయెడ నా కాసరపోతంబు నీర మాయుకంబువలెఁ గానంబడుచు నెవ్వరికిఁ బట్టుకొన నలవి గాక కృష్ణాజలంబులఁబడి

సుదూరం బీడికొనుచుఁ బోయెఁ దదనంతరంబ, జనులు గుంపులు గుంపులై శమూఁ డింత కరుణామయుండే యను వారును, బల్యర్థంబైన పశువు పాఱిపోవుట యశుభసూచకం బను వారునుగా నుండ నా మలయసేన విస్మయంబొంది యొడలు మఱచి

ఉ. ఇంతటివాఁడటంచు శము నేను తలంపఁగ లేదుసూ, దయా
వంతుఁడు బుద్ధిమంతుఁడు ప్రభాపటలంబుల పెంపుఁజేసి భా
స్వంతుఁడు హృద్యవిద్య లను సైంధవముల్ నడిపింపఁజాలు శ్రీ
వంతుఁడ టంచు నగ్గణిక బట్టువలెన్ బొగడెన్ మహీసురున్.

వ. అందొక దాసి యాశమునిఁ గాంచుచు

గీ. కాసరప్రాణములఁగాయు కొసమితఁడు
పాఱఁజూచుచుఁ దనయైదుప్రాణములను
బాటిసేయఁడసూ! తృణప్రాయముగను
ఇతనిజన్మమె సార్థకం బీధరిత్రి.

వ. అనిపొగడుచుండ లోలోపల సంతసించుచు ముక్తాలత.

ఉ. ఆసమయమ్మునందు మెడయందు నెసంగెడు రత్నమాలికన్
దీసి జలంబులందు గుఱుతించిన ఘాతకు కంఠసీమలో
భాసురతమై తగన్ విసరివైచెను దానినిఁ జూచి వాఁడునున్
భూసురుఁడున్ దటంబులను బొల్చినవారును సంతసింపఁగన్.

ఉ. చంకలబంటి లోఁతుగ వెసన్ నిలు నాశముఁజూచి కంధరా
లంకరణంబుగాఁ బరిమళమ్ములఁ జిమ్మెడు పూలమాలగుం
పింకనునింకనుం బయికి నెట్టులవైచె నటుల్ శముండు దా
నింకనునింకనుం బఱపె నీక్షణమాలికలన్ మృగాక్షిపై.

గీ. వైవుఁ డింకను నింకను వైవుఁడంచు

మలయుసీస ముదంబున నూసరిల్ల
సరసి ముక్తాలత సఖీసహస్రములకు
నాసయిడె మాడలను గుంపుపైనిఁ బోయ.

వ. మఱియు నాముక్తాలత యొక్క దాసిచేత నూతనకౌశేయద్వ
యంబుఁ దెప్పించి జాతివాసనావాసితంబును సుగంధద్రవ్య
పూతంబును హారిద్రాయుక్తంబునుగాఁ జేసి యాశ్రమునకుం
గట్టఁ బనిచె నంత నవ్వార్త సింధురంబునకుఁ దెలిసె నంత నాతని
సంపుటఁ గొందలు వచ్చి రందపు పోకఁడు.

శా. ఓరీ బ్రాహ్మణధూర్త! యిందుబలిన్నైయున్నట్టి యీమున్నునున్
స్వైరంబుం జరించినాఁడవు ధరాపాలాన్వయాంచత్పురా
చారంబుం బరిహాసఁ జేసికొని, నిక్ జాంగోష్టినక్ యుక్తమా,
నేరం బీయుడ పెనులార విని మన్నింపఁ డెంక సైరించునే?

క. 'మేమేమో కతుమేధా
భూమికలము' టంచుఁ దలఁచి పొగరుం బోతుల్
భూమిని రాజులకును దల
గాములుగా వఱల వారిఁ గట్టికుడుపరే?

క. అని యధికారి విలక్షణ
తను జూపుచుఁ గోపపడఁగఁ దాలిమి శమునఁ దే
మన లేదు కాని ఘాతకు
ముని కనుఁ గొలుకులను నీరు బొటబొటఁగాఱెన్.

వ. అపుడు శమునుడు వానిం గాంచి

క. ఘాతకుఁడా! దీనికె యు
త్యాతురతన్ దుఃఖపడెద వాహా! కనుమా
పోతును ఛేదించిన నో

భీతిల్లునో! చావ నెంత వెలవెలఁ గనునో!

ఉ. మేసి బలాన్వితంబయిన మేనుగలట్టి మృగాలకుత్తుకల్
గోసి వధించుపట్లఁ గనుఁగొంటివె? వానిమొగాలచందముల్
మూసెనొ మూల్గెనో చనెనొ మూనుమునా బతిమాలెనో యెటుల్
దూసెనొ, వేఁడెనో, కనెనొ, దోసిలిమొగ్గెనొ, తత్తరించెనో!

వ. అనిన విని యుపక్షీణంబయిన ఘోరాకారంబును నతిశయితంబయిన యనుతాపంబును బరిస్ఫుటంబయిన దయారసంబునుఁ బొదల నాఘాతకుండు

ఉ. భాసురమైన ఘోరకరవాల మవారణవేగభాజియై
తీసి పిఱాన బోయిన దేశముసంసారఁబాఱనైచె 'నీ
చేసినపాతకంబులవి చెల్లనుగో యనుభంగి నీరముల్
పోసెను మీఁదికొక్క మొగి బ్రామఁతలు స్రుక్కుచుఁ గృష్ణ పెల్చనన్.

ఉ. ఆయుధ మెల్లవారలును నాసనముల్ వికచామలాంబుజ
శ్రీయుతముం గనర్చుచుఁ బరిస్ఫుటగాత్రములన్ జెలంగుచున్
'గో' యని మూర్ఛ రాశమునిఁ 'గో' యని ఘాతకుమోముఁ జూచి యా
ప్యాయన మొందుచున్ విశదమైన దయారసమానసేయుచున్.

కం. తెలతెలఁబోయిరి యాలో
పలఁ రాచటెకంబు చూపఁ బడిపోయినయ
ట్టుల వచ్చు రాజభటులు వి
కలమానసులౌచు శముని ఘాతకుఁ గనుచున్.

గీ. ఏమి యనినను బ్రజ లెల్ల నెదురువార
టంచు మదులందు మిక్కిలి సంచలించి
యేమి యనలేక భటులెల్ల నేఁగి రాజ
సన్నిధినిఁ జెప్పవారైరి చరిత మెల్ల.

వ. ఇటులు వారు వెనుదిరిగి పోవఁ గాంచి యాజనులెల్ల నేమి యాపద సంభవించునో యని బెగడొందు వారును జనులెల్ల నేకీభవించి చెప్పుదమను వారునునై యుండ

ఉ. కాలము మాఱునో! విధి వికారముచెందునొ! లోకమెల్ల శూ
న్యాలయమై కసంబడునొ! యార్యులపున్నెము సన్నగిల్లునో!
యేలిక కార్యపై నిఁగను నీరసమెత్తునొ! యేమొయంచు ము
క్తాలత చాలఁ జింత లను తంతువులం దగుఁగొంది యుండఁగన్

వ ఇటులు శముండు జలంబులంద యుండి యెల్లవారికిఁ దేటతెల్ల మగునటు లహింసాప్రశంస యుపన్యసించుచుండ నెల్లవారును నానందనిమగ్నులై యొడలెఱుంగక ప్రొద్దుపోక లెఱుంగకుండిరి. బౌద్ధులు జైనులు నెల్లరు పరవశులై తాండవం బొనరించుచుండిరి.

క. ఆయెడ మఱలన్ జనపతి
రాయిడి పెట్టంగఁ బనుచు రాజభటతతుల్
మేయెఱుఁగక వినుచుండిరి
వాయడరింపకయ శముని పలుకుంబనులన్.

వ. అచందం బెఱింగికొని సింధులుండు మంత్రిపుంగవునిఁ బనుప

శా. ఆరీతిన్ విని మంత్రిపుంగవుఁడుతా నాయాయి సేనానులన్
ఘోరాకారుల వెంటఁబెట్టుకొని పెన్ గుఱ్ఱంబుపైఁ బోయి వాః
పూరంబందు నుపన్యసించు శమునిన్ బోధాన్వితున్ సారవా
గ్ధారాధౌతుసిఁ జూచె సర్వజనతాంతర్వర్తి సన్మూర్తిసిన్.

క. వినుచును మెయి మ్రాన్పడుచు వా
రినిఁ దనవచ్చుటలు తెలియురీతులు లేకుం
డినవారిని నలవారినిఁ

గనుఁగొనియెన్ మంత్రివరుఁడు కడుఁ జిత్రముగన్

క. జను లింతలుగా నీతనిఁ
గనుఁగొనుదురె! జనుల బలము గాదే రాజున్
ఘనుఁజేయు వీనిఁ బట్టిన
ననుఁ బట్టుదు రేమొ యంచు నలిరేఁగిమదిన్.

వ. అతని యుపన్యాసాంతంబువఱకు వేచియుండ సేనానుల కాన యిడి యామంత్రి నిలిచియుండెను. అనంతరంబ కొంతవడికి

గీ. శముఁడు బోధముఁ జాలించి శాంతి తోడ
ధరణిపతిమంత్రి కడను శుద్ధముగ నిల్చె
జనము కాంచుచునుండ విస్మయము చెంది
యల్ల ముస్తాలతియు మదిఁ దల్లడిల్ల.

వ. అపుడా మంత్రి తన మనంబున సుదూరం బాలోచించి శమునిం గాంచి మొక్కవచ్చిన సమంతభద్రున కనుగూరాయి వైతి వట్టె? అదితగునే? అని యిట్లనియె

ఉ. శుద్ధులు సర్వపూజ్యులు విశోధితచిత్తులు బ్రాహ్మణుల్ కదా!
శుద్ధమతావలంబివయి బాధలఁ ద్రుంపఁగలాఁడవే? యనా
రాధకభావిలాసులు పరస్పరమున్ నచియించుకొంద్రుఁగా
కిద్ధము శుద్ధమంచు వచియింతువె? నీవు వివేకహీనుఁడా?

సీ. ప్రకృతి యీమనుజంబు వికృతి యీజీవితం
బనుచు నార్యకులంబు లరయు లేదె?
సుఖదుఃఖభాగులై వ్యోలుఁగ్గింప మాన
వులటంచుఁ బెద్దలు తెలుపలేదె?
తిర్యగ్జడంబు లెంతే దుఃఖభక్తంబు
లనియు మునీంద్రులే యనఁగ లేదె?

లోకంబునను సుఖం బాకీర్ణముం జేయఁ
జేతఁ గాదని వారె చెప్ప లేదె?

గీ. కాన నీకింక జ్ఞానంబు కలుగుఁగాక
సారమైన పురాతనాచారములను
బాముచేయఁగ రాదింకఁ బలుకకుండు
మిదియ నాశాసనమ్ము సుమ్మింకమీఁద.

చ. కరుణ గలాఁడ నౌనెడలఁ గన్నుల గంతఁదగిల్చికొమ్ము కా
సరములఁ జూడఁ బోవకుము జాగ్రదవస్థను గాంచు మీ ధురఁ
ధరమగు రాజసౌధమునన్ నివసింపక లేచిపోయి ము
ష్కరతనువీఁడనాడుచునికన్ 'మొగసాల' వసింపుమీయనెన్.

వ. ఇటు లని మఱియు 'నిది ప్రథమప్రమాదము కావున నీయంతట నీవు ముప్పదివేల మాడలిచ్చి యీనగరమున నివసించునది'; 'ఇది రాజునాసతి' యని సేనానులకుఁ జెప్పి తాను సవేగుండై గుర్రమును నూఁకలించి పోయినఁ గని జనులు కటకటంబడి శాంతప్రాప్తునకు 'నీ యానతివలన సంతప్రమాపద యిపుడు లేదుకదా'! యని శాంతులై మూకుండై నశమునకు మ్రొక్కరిల్లుచు వారివారి నివాసంబులకుఁ జనిరి. అంత

ఉ. ఏలినవారి యానతుల నిట్టులు వించును మేడనుండి ము
క్తాలత క్రమ్మరించె లలితంబుగ ముప్పదివేల మాడలన్
దౌలను నున్నవారు కని దంపము పెట్టుచునుండ, గాని, భూ
పాలుఁ డనాదరించె నని వార్తలు వచ్చెను వెంటవెంటనే.

వ. అంత నా సేనానులు ముక్తాలతాకటాక్షంబులతో నాశమునిఁ గొంపోక చోటక నపసయింప నాస్థలంబు శూన్యాటవీభాగంబు ననుకరించె.

ఇది శతావధాని శివరామకవి ... మూఁడవయాశ్వాసము.

ముక్తాలత.

తురీయాశ్వాసము.

శా. ఏనుంగొక్కటినిల్చియుండె యువరాజే తెంచునంచున్ గడున్
గానంబుం బచరించుచుండెను తెరన్ గాణిక్య ముద్యోగులున్
ధ్యానింపన్ సమకట్టి రెల్లరును బ్రాచ్యాలోకన వ్యగ్రులై
తోసన్ వచ్చె జయంతునొక్క తటికిన్ దుర్వార వేగంబునన్.

మ. దిగధీశుల్ మహితానురక్త వశవర్తిత్వంబునుం జెంది పె
న్నగలన్ గాన్కల నీయఁ జేకొని మహానందంబునన్ శౌర్యపా
రగతన్ వేగమ వచ్చి సింధుల మహారాజాత్మజాతుండు తా
దిగుమాత్రంబున మిన్నుముట్టిన వమందీభూతమోదార్భటుల్.

శా. పారావారముఁబోలెఁ బౌరులన్ బంధువ్రజంబుల్, భటుల్
మేరన్ నిల్చి పరాకుపాడఁ దటభూమిన్ బ్రేక్షకుల్ గూడ, రో
నారుల్ ముంగల నాడ నెల్లజనులున్ దర్పించి వేఁటాడఁ గ
న్గో రమ్యంబగు దంతిపైఁ జనె జయుతుం డాజయంతుండనన్.

గీ. బందుగులఁ గిందుగులఁ గాని బంటు గింటుఁ
గాని తాఁ జూడకున్నను మానెఁ గాని
ప్రాణమిత్రుండు తనసహాధ్యాయుఁడైన
శముఁ డెచట? యంచుఁ బ్రశ్నంబు సలుపఁడతఁడు.

చ. ఎఱుఁగను రాట్కుమారుఁడిటు లేఁగుచునుండెనటంచు బంధులం
దఱు చనుదెంచి ప్రేమభరితంబుగఁ గూడను వచ్చువా రటం

చుఱుముఱుకొలుమద్దెలలయెచ్చు ఔలున్గులివంచుఁగంతుపెన్
గుఱుముఱునాటుకొన్న మెదఁగ్రొవ్విదమై మొల కెత్తుచుండుటన్

గీ. ఏరిక సఖీలమై యెకిమీసి మేలి
మోసలకు నేఁగి మెల్లఁగా మోఁకరిల్ల
దిగియె నచ్చుట నెటులొ దిగ్గేశరాజ
రాజికో భయపార్శ్వంబు రాట్సుతుండు.

వ. ఇటులు దిగి హృదయంబునుగొంత పదిలపఱిచికొని కూడఁ జనుదెంచు రాజపుంగవులతోడను బంధుజాలంబులతోడను మంత్రికులంబులతోడను బ్రవేశించి వినయవినమితుండై సింధులమహారాజునకుం బ్రణమిల్లిన నాతండు గ్రుచ్చి కవుంగిలించికొని యానందపరవశుండై

సీ. కుశలమే! యతినిరంకుశపరాక్రమసమా
కీర్ణనశా నీకు గాక్షేయమునకు
క్షేమమే! సకలదిగ్దేశసంభరితరా
జన్యమూర్ధన్యసౌజన్యములకు
ఫలితమే! సకలభూభాగంబు పచ్చపై
రుల మీఱి నిండు పంటలఁ జెలంగి
నివసింతునే! జనానీకంబు గొంకొండఁ
బరిచితి స్నిగ్ధ భావంబు కలిమి

గీ. ఎచటఁ జూచిన నారోగ్య మెసఁగు నొక్కొ?
ఎన్ని పురములు నీ మది కెక్కెనంచుఁ
బెక్కు ప్రశ్నల నడుగ నాదిక్కుఁజూచి
పలికె యువరాజు వినయంబు పరఁగ నిటులు.

సీ. ఉపనిషత్సార సంగ్లపిత సంసారబం

ధామాసుఁడై ద్విజుం డాడికొనును
అరిభీకరచక్రమోక్షుబాణ సంపాతుఁ
డై రాసుతుండు చెన్నారుచుండు
పరభీతి శూన్య మందర హృద్వినోదియై
తనరి వైశ్యుఁడును వర్తకము సేయుఁ
బన్నులబీతులోఁ బడక శూద్రుండిల
రకముగఁ బచ్చ్వోరణముకట్టు
గీ. నిటుల నేజాతి కాజాతి యిపుడిరాజ
హావములు లేక రాష్ట్రి మేపారుచుండె
నేల నాలుగుఁజెఱఁగులఁ గ్రాలుచుండెఁ
బంటచే నెల్లఁగుత్తుకబంటి గాఁగ.

వ. అని పలిక యామినిచె సంభావితుండై జయంతుండు తన
శాభంబున నేకాంతంబుగా విశ్రమించి

శా. ఆముక్తాలత చూచుగోతె ననురాగాయత్తచిత్తాబ్జుఁడై
భూమీశాత్మజుఁ డుండెఁగాపురము నాపూఁబోఁడి నేకాంతమా
భూమిన్ భావనజేసి సంతసపడున్ బోరాని చుట్టంబవన్
గాముల్ కట్టుమనుప్రమాదె యలయూకాశంబునన్ మేడలన్

శా. మూఁరంబందున నున్న యుస్వను జయంతుండంతరంగంబునం
దూరంజొచ్చుచు నిత్యసన్నిహితగా నున్నట్టు లూహించుఁదా
దూరంబందున లేనియుష్వను మహాదూరప్రదేశంబునఁ
నారీరత్నమదుండి నట్టుల నెవన్ భావించుఁ గామార్తుఁడై.

వ. ఇట్టులు తనలోఁ దాను గ్రంథమునిఁడగుచు ముక్తాలతాగ్ర
హంబునకు నేఁగ నాలోచించి వివిధమార్గంబుల నెఱుఁగు
నొకదూతి మలయసేనాప్రాసాదంబునకుఁ బుచ్చి వెడలఁ బ్రతీ

క్షించుచుండె.

సీ. కంటకంబులు లేవు కార్ముకంబులు లేవు
విచ్చుపూవానుపై గ్రుచ్చుకొనియె
శత్రురాజులు లేరు సాధనంబులు లేవు
విపులభావంబులే వెన్ను సఱచె
కటికచీకటి లేదు కడిది గంతలు లేవు
కనులఁ గ్రొవ్వలపుతోఁ గన్నుఁ గ్రామె
మందుమాకులు లేవ యింద్రజాలము లేద
మానసం బది తానె మూర్ఛిల్లె చె
గీ. యోగధారణ లేదు విరాగపూరి
తాత్మబోధము లేదు దృఢానురాగ
మతని నిశ్చల సద్భక్తి కాగ్రచిత్తుఁ
గా నొనర్చె విచిత్రంబు గలదె యింక.
గీ. ఇనుఁడు గ్రీపించి యపర మహీధరాంత
రితుఁడు కాఁజూచి సంజ సంప్రీతిఁ బొంది
× రాగ కలశ మహిత రీతి రక్త నూనె
నినునిపైఁ దనకుఁ బ్రేముడి యెంత లేదొ.
ఉ. ఆశచినాథు దిక్కు తిమిరావళిచే నలిప్త మాయు నీ
పాశకరాశ సాంధ్యపరిపాటి గభస్తుల నెట్టఁ బాఱ నా
కాశ మిటుల్ పృథగ్విగవకాశముచేఁ బొలుపారి యద్ధినా
గీశుని రూపసంపద వహించుచున్నది దర్శనీయమై.
వ. తదనంతరంబున నాజయంతుండు వార్చి శోడి కట్టి పూసి
ముక్తాలతా ప్రాసాదంబునకుఁ బోవ నెంచి
గీ. ఏకతాము పరిగృహమున కేఁగవలయుఁ

× రాగ. కల. శమ, హితరీతి అనియూ పాఠము.

జేయఁ దగు మంత్రణంబు ద్వితీయుతోడ
సమర మొనరింపఁ దగు బహుజనులఁ గూర్చి
యంచు నిది శాస్త్రనిర్ణీత మార్గ మౌఁ దొల్లి.

వ. అని యాలోచించి రాత్రిచారంబునకుఁ గొంత సందేహమును
దై మానసంబు బిగ్గఁబట్టి పరాక్రమంబుఁ జెంద

ఉ. కొందఱు మాత్రమే వలచుకొన్నటువంటి పరాక్రమంబునుం
బొందుచు రాగలోభమదమోహములు గాత్రులయందు సంచరిం
పందొరకొందు రెందులను 'పౌరుషసాక్షి' యటంచుఁ బెద్దపే
ర్పొందిన రాత్రిచారము తివురన్ గనుఁగష్టము నైన సుఖంబు నై.

వ. అని యిటులు తలంచి యుండెడి నాయెడ

మ. పలునిద్రించజనమ్ముల్ల మోహపడె గర్భస్థుల్ వలెన్ హార్మ్యముల్
తఱుగొత్తెన్ సుఖసుప్తమూకజన మై ధ్యానించుచున్నట్లు కొం
డలు చీఁకట్లఁ దిగంగఁబడ్డ యటులన్ స్వర్గాను మేయంబులై
తలచూపెన్ జగమెు ప్రపంచమయియంతర్ధానముం బొందెనాన్

గీ. ధ్వాంతములఁ బాఱు నటులుండె దారినదులు
పులినములు నోలె నేడలు పోలుపు మీఱ
దెసలు పది చీఁకటి మునుంగు తెలుఁగు దోఁచె
నంధకారము పొల్చె నావ్యం బనంగ.

వ. అట్టి యంధకారబంధురంబయిన రేయిని జయంతుండు వడి
గా నడచి యలయకనాగానాదంబు సమీపించి గాంధర్వ
విద్యను సేనలార వినుచు నట్టిట్టి చూచి

చ. పలు విపులంబె మైనను విభాగముచే మితరూపసంపదు
జ్జ్వలితములై క్రమోన్నతిని భాసుర మాచుఁ బెరింగి దట్టమై
తొలఁకెడుహార్మ్యమాలికలతో నుత మాభవనంబుమించి భూ

స్థలమునను౦డియాకసము చాయలఁబోయెను నాఁజెలంగెనున్

వ. అని యిట్టులు వర్ణించుచుఁ బ్రాంగణంబుఁ బ్రవేశించిన మలయసేన సపర్యాద్రవ్యంబులతో నెదురువచ్చి తగునట్లఁ బూజించి లోనికిఁ దీసికొని పోవఁ బ్రథమద్వారంబున నుభయపార్శ్వంబుల గ్రువ్వఁబడి యున్న ప్రాచీనకవుల కవితాశిల్పంబులఁ జూచి

ఉ. దేవతలున్ సురారులును దేరఁగ వచ్చిన బంతికూర్చుకున్
సేవల మారుచున్ గడుపు నింపుకొనంగనుగాదు కావినె
మ్మోవిసుధారసమ్మునకు మోదముఁబొందిరో యట్టి మోహినీ
దేవి నుపాస్తిఁ జేయుచుఁ బదింబదిగా జనులార! మ్రొక్కుఁడీ!

ఉ. శ్రీపతిపేరురంబునొగిఁ జెంది యటుల్ విపరీతరీతులన్
జూపుచుఁ జెన్నుకాని సొగసుందనముం గని కోలుపోయి యా
లాపన మూని మానసతలంబున భక్తినిఁబొంది మోహిని
రూపమునుం దలంచెను సరోరుహగేహిని యిచ్చు భద్రముల్

వ. ఇటు సదివికొని చని మఱియొకద్వారంబున

గీ. శిల హీనప ఖలాస్వార్థ గోళ మందుఁ
బుటముఁ బెట్టిన శుద్ధినే పొందుచుండు
మేలి బంగారరంగ నమేయ గుప్తఁ
బోఁచు పరిశుద్ధమా ప్రేమ మన్మథంబు.

మ. వరిఁగొల్వఁగనగుమాని కెంగొనిభయభ్రాంతాత్ముఁడై సేద్యగాఁ
డిరవుం బొక్కఁ గుబ్బగవయుం దేపొంది యొయ్యారమా
నర హాబిల్లిక సముజ్జోడగుచు జన్యం బయ్యెఁ గెంపారుడా! లుర
లన్ వ్యాధియిదేమొకోయనుచుఁదా నూహించుచున్నాఁడహో

వ. అని చెప్పుచుం బోయి యింకను గాలయాపన మాచరింప

లేని యాతని చందంబు గుఱుతించి మలయసేన మెల్లగాఁ
బ్రాసాదాగ్రంబునకు నాతనిఁ దీసికొని చనినఁ జూచి యా
తండు

చ. రతనమఁతోడి మానికపురాతుల సంచలు సందెఁ బిల్లికన్
రతనము ముత్తియంబుల నొనర్పఁబడెఁ సికతాప్రతానముల్
జతపడె మేల్ప్రవాళముల స్తంభము లివ్విధ నేల వేలువా
క్తతులు! మణీంద్రకాంతులను గాజులువాఱెను నెల్ల దివ్వియల్

వ. అనుచు ముదంపడి మలయసేన ముందు నడచి చనఁజన ము
క్తాలత యేతెంచి యొక్క పీఠమునెట్ట జయంతుండు కూరు
చుండె నామెడ మలయసేన క్రిందికి దిగిపోవ నంత జయం
తుండు ముక్తాలతం గాంచి

ఉ. సూనశరాసనుండు సొగసుందన మొప్ప సృజించినట్టి నిన్
గానఁగ ముచ్చటింపఁగను గల్గెను రీతిఁ దలంచుచుండు నీ
గానము నాటకేట వినఁగాఁ గనఁగాఁ జెవికోసికొందు చం
ద్రానన! సంఘటించిన వివన్నియు నేఁట ఫలాను భూతికై.

వ. అనిన విని మాఱుపలుకక తలవాంచికొని కూరుచుండిన,

గీ. చెలియ! పెచ్చుపెరిఁగెను సిగ్గువీడి
యులఁతిగా నెత్తిచూపుమీ! యూననేండు
వొండు నాకేల? ' జాయాజితుండ 'టంచు
యశము వ్యాపించి జగతి నిండారుఁగాక.

వ. అని పలికిన విని యనాదరంబునొంది చూపు కొండొకటకుం
ద్రిప్పినఁ గాంచి రాజసుతుండు ముక్తాలతం డగ్గఱఁ బ్రయ
త్నించినఁ గాంచి

మ. అతిశుద్ధుండు శముండు నీహితుఁడు తా నల్లుండు మాతల్లికిన్

గుతుకంబొందఁగ నాశరీరము నొసఁగి గొన్నాఁడు ప్రేమప్రమా
న్వితన్నై యాతని కీశరీరము నెడఁ నే నమ్ముకొన్నాను రా
ట్పుతుఁడా! నీచెలికాని భార్యయిదియు వోఁజూడఁ మానెమ్మదిన్

వ. అని ముక్తాలతపలికిన విని యిదియేమి విపరీతంబు! శముని యెడ నీచంపంబు నేనెన్నఁడుం గని విని యెఱుఁగ; ఇది నన్ను వంచించుటకుఁ గాఁబోలు నీరీతిఁ బల్కుచున్నది, అని యెంచి వలపునఁ గూరి జయంతుండు.

శా. రాకాచంద్రముఖీ! శముండు భువిఁ గీర్తి రాజు నీ సద్రూపభాగ్య
శ్రీయం దాతని నెట్టులన్ పలతువో సిగ్గయ్యెడున్ జెప్పఁగా
నాకై కన్నది నీదుసంబికి నిమున్ నాపూర్వపుణ్యంబునన్
నీకై కన్నది నాకు నంబిక నమున్ నీపూర్వపుణ్యంబునన్.

చ. అని విని నాపు నెక నవ్వుచును నాట్సు నిమోముఁగాంచి యో
జనపతిపుత్ర! నే వినఁగఁ జాలను, రాజవు నీవు నాదుపం
పున నొకనింతియేమునకుఁ బూర్వచితంబగునే పరేషువం
ట్లనిఁ బొంగించుకొం దలఁచు లీల గలాఁడ వికెట్లు నాయనే!

గీ. వేఁగిదేశపురాజ వివేకధనుఁడు
అతని కూఁతు స్వయంవర యామెవిను నే
చాప మాయనుబంధంబుఁ బాపికొలు
పారదారికుఁడవు కాఁగఁ బాతకంబు.

సీ. ఒకకన్ను సౌందర్యమకరాకరంబు రెం
డవకన్ను శత్రుపాటనహారంబు
ఎదయందు నొకపాలు మదనునిప్రోలు రెం
డవపాలు వీరరసాతిరేకె
ఒకకేలు మరునిపూనికఁ బెంచు లతిక రెం

డవ కేలు ద్వేషిశిక్షాపహారి
ఒకకాలు సింగార మొలుకు నసంటి రెం
డవ కాలు నైరవిహారహారి

సీ. యగుట శృంగారవీర రసాయనమ్ము
నెనసి నిన్నును నర్ధనారీశుఁ జేయఁ
నగ్నిసాక్షిగఁ బెండిలియాడఁ బోవు
నా మనే తెలఁపుఁ గొనసాగ్న జయుంతె! యింకి!

వ. అని పలికిన విని నెమ్మిగి మ్మెత్తను మాయురూ ...డను లేక
కొంతవడి సగ్గువడి మనల ధైర్యముఁ దెచ్చికొని సగ్గుత్తిక
నడిచి యిట్టులని పూజయను సనుడు

ఉ. పెనులు నగాపెండెపని వి...త్రితిఁ గొంపెంగ నాయు నాకు నీ
పీరిది ...ము ...ండిలి వివేకముస్తై గ్రహియింపు మింక న
ద్దానిది పెండ్లి యిట్టులని తెర్చపు నిమేయుఁగంగ నీవె? ఓ
మానవతీ! కంటకముల మాపయిఁ గ్రొవ్వఁగఁ బంపుమింపుగన్.

వ. అనిన విని కొంచెము కోపంబుఁ గొంది ముద్దాలుకె

ఉ. 'పీరిది కాము పెండిలి వివేకముస్తై గ్రహియింపు మింక న
ద్దానిది పెండ్లి' యంచనుట తప్పిది ప్రేమముతోడ నొక్క కో
చానను బ్రేమభక్తిముల చాయ తెలుంగని నీవు కోరుటల్
మానుము మానసంబెకనుమాన్పికొనం బ్రయతింపు మింపుగన్.

వ. అనిన విని పల్లటిల్లి యప్రతిభుండై జయుంతుండు

మ. కలికీ! క్రొన్ననవా! నెమ్మలికి! నాకందోయి పెన్నవింద! నమ్ం
గుల కీరితిని నేడిపించెదవు నన్నున్, నిన్నునే తక్క నొం
డుల నేఁగోరనివాఁడఁ గాను మదిఁ గొమ్మింక నావంక నీ
కలవింకారవ మింకఁ జేయకుము నాకైంకర్యపుం జేతకై.

చ. విధి యెటులుండెనో యెఱుఁగ వేఁడెద నే నిఁకమీఁదనుండి నీ
యధరమునందు బిందువును నర్తిపయిన్ మణిమాల వేరెదన్
బుధితముగా శశపుత్రకమున్ రచియింపఁగ నెంతు గోర నో
మధుమిళితాధరా! ప్రియునిమానసరీతిఁ జరింపఁ గోరుమా

వ. అనిన విని ముక్తాలత చిఱునవ్వు నవ్వి

ఉ. ఘట్టకుటీ ప్రభాతముగఁ గానఁబడెన్ భవదీయచర్య యి
ప్పట్టున రాకొమారుఁడ! కృపారస మానుము దీనిపై నిన
ట్టిట్టనఁ బోకు మాశమునినే యెదయందు వరించు దాన నే
కట్టడి కేనిఁ బాత్రమను; గాఁదలఁపన్ మదినొక్క దీనికిన్

వ. అని పలికిన విని ప్రమానుపడి ముక్తాలత కేసి చూడ మోము
రాక కొంతవడి కారఁగూరిన పేరిమి నడఁచుకొని యుబికికొని
వచ్చు క్రోధోద్వేగంబు నాఁగుకొనలేక యధరంబు కంపింప
నాజయంతుం డిట్లనియె

ఉ. రాజసుతుండు తాను యనురాగము తాలిచి నీగృహంబులన్
శ్రీజనియింప వచ్చినను జేసితి విట్టుల మేజువాణి య
వ్యాజమృదూక్తులం బలికినందులకా? వెలిచూపుచూపితీ
పై, జరుపంగఁ దగ్గ పనిపాటలు చూపు మిఁకేను పోయెదన్

క. అన విని తాలిమిఁ మాలిమి
దనమున వదనమునఁ దేజు తళుక్కొత్తంగాఁ
జని సదనములోనికి నో
య్యన నాకులుఁ బోకలైన వన్నియుఁ దెచ్చెన్.

వ. ఇటులు తెచ్చినఁ జూచి జయంతుండు

క. ఆకులుఁ బోకలు సున్నము
మాకును గలవో మృగాక్షి! మది మాఱినచో

నాకులుఁ బోకలు సున్నము
లేకున్నను బెదవులం దలిర్చెను నెఱుపుల్.

మ. అనుచున్ దిగ్గన లేచిపోయెఁ బటుపాదాఘాతనిశ్వద్ఘటీ
స్వనమై కంపిత వల్లరీ ఘటిత భాస్వత్కాయమానంబునై
జనితోద్వేగ పరంపరా చటుల వాచాటాఖిల ద్వారమై
యనిదంపూర్వ కఠోర తార రవమై యామేడ వాపోవఁగన్.

ఉ. ఈగతి లేచిపోవు ధరణీశకుమారుని విభ్రమంబు ను
ద్వేగముఁ గాంచి యాపిలమతిన్ వగపూని సుతామతిప్రభా
శ్రీగృహయాళినై మలయసేన వికారముకాఁగఁ బిల్చె 'ము
క్తా!గజనై చిరమ్మిటుల' యంచుగృహంబడిమాఱుమ్రోయఁగన్.

క. పిలుపును విని ముక్తాలత
పలుకులుచున్ జిన్నమోము వెట్టుకొని కుమా
రిలు తల్లికడకుఁ బోయెన్
మెలమెలగా మేలిమేడ మెట్టులు దిగుచున్.

వ. ఇటులు చేరవచ్చిన యాకుమారిం గాంచి మలయసేన

ఉ. రూపమునెత్తు కోపమును రోయఁగ నైనది నేఁడు నాకొగిన్
గాపురుషుండు వోలె వడిగా దిగపోయిన వాఁడు దుర్మదో
ద్దీపితచిత్తవృత్తుఁ డయి తేరి కనుంగొన రాక, యారయే
యూపదమూఁడునో తెలియనయ్యెదనింకనుముందుఁగూఁతురా!

వ. ఇటులు పలికిన విని స్వాంతంబు శాంతంబొనర్చుకొని యా
ముక్తాలత

ఉ. వీలును జాలులేక యవివేకముగాఁ జరియింపఁగూడదం
చేలినవాఁడు నీతి వచియించినవాఁడు గదా! మదంబ! ము
క్తాలత కెట్టి భీతి 'సహి' తాలిమిఁ జెందుమి యీశ్వరుండె తాఁ

పాలనఁ జేయువాఁడు పరిపాలనఁ జేసెడు వారి నేనియున్.

వ. అని పలికి యామెను దేర్చి స్వస్థానంబున కేఁగి యేకాగ్రచిత్త
యై యీశ్వరుని ధ్యానించుచుఁ గలఁత నిదురం గూరి

క. గాసుతుఁడు వచ్చినటులును
నీసును బ్రకటించినటులు నెంతయు హానిన్
జేసేఁత సేయునటులును
గాసటఁబసటగఁ గాంచెఁ గలలం బెక్కుల్.

వ. ఇట్లు రాత్రిభాగశేషంబగు ప్రొద్దు నెంతయు జాగరజాగరూక
సమయంబై కడపి రేపకడ

క. శమునందున్న తాపసకుం బో
సమకట్టుచు వలయుపట్టి సన్నాహమ్ముల్
సమకూర్చి తల్లివద్దకు
గమనం బొనరించె సెలవుకై కొను మదితోన్.

వ. ఇట్లు చని మలయసేనకు నమస్కరించి విన్నపం బొనర్పఁ
జేర్చి తాపంబు తెలియనీయక, యమ్మలయసేన, సలలిత
తోచ్చారణంబులతో దీవించి పుచ్చిన, ముక్తాలత పరు
లెఱుంగకుండ నుపాయంబునఁ బ్రయాణంబుఁ గావించి మొగ
లూరు ప్రాపించి కొండఱు లెంకల శమనివాసంబుం గనుం
గొనఁ బంచి మఱలి వచ్చిన యాలెంకలచే

ఉ. ఊరికి వెల్పటన్ వెలయుచుండిన జీబురుచెట్లలో ఘనా
ధారణమైన మట్టికడఁ దాలిమి మాలిమిఁ జేసినట్లు చె
న్నారు శముండటంచుఁ దెలియంబడి నెంబడి దుఃఖితాత్మయై
చేరెఁడు కన్నులన్ జలము చేరఁగఁ జీరఁగఁ బోవ నెంచుచున్

ఉ. దయ్యమువోలు చీఁకటికిఁ దాభయమొందక యాశముం గనన్

నెయ్యము సూపు నెమ్మదికి నెమ్మదిఁ గూరిచి చుట్టుకాఁపుగా
నొయ్యనఁ గొందఱన్నిలిపి యోరిమి కూరిమిఁ జెంది ప్రేల్మిడిన్
బయ్యెరగూడినై చనియె భామిని యామిని జాగరూకయై.

వ. ఇటుల చని విశాలమైన యొక నైయగ్రోధతిలంబున,

గీ. చలన మెఱుఁగని మనసు నిచ్చలముగనర్చి
ధ్యానమున నున్న శమునిఁ గాంచి దండమనఁగఁ
జాఁగిలంబడుచును నమస్కారములను
సలిపె ముక్తాలత వినయసక్తయగుచు.

ఉ. చేరునఁ దన్నుఁ గోరు వెలచేడియ వచ్చినదంచుఁ దా నమ
స్కారమొనర్చనంచు నెఱుఁగంచు శముండటు కొంతగాలికిన్
జేరఁగరాని వోటఁ గలశిగతదీపము వోలె నిశ్చలా
కారతఁ గ్రాలుచుండె నెసకంబెసఁగన్ వటవృక్షసీమలోన్.

గీ. శమునిఁ గాంచుచు నాలేమ చాలసేపు
నిలువఁబడి యుండె నెదురుగా నిదురలేక
కొంతసేపటికాతఁడొక్కింత తెలిసి
వెలఁది నెట్టెదుటం గాంచి విస్తుపోయి.

శా. ఏకాంతంబుగ భీకరంబయినతేయిం జీఁకటుల్ గ్రమ్మఁగా
నాకై వచ్చితివేల? యాపదలకుండావుల్ గదా చీఁకటుల్
నీకై కొంకెద వచ్చునాపదగదా సిగ్గున్ మఱిన్నాకునున్
రాకాచంద్రముఖీ! తలంపు మదిలో రాగంబు పోకార్చుచున్

వ. అనిన విని యాముక్తాలత

శా. రాగంబుం బెడఁబాయుటెట్లు? పరమార్థ ప్రక్రియం జూచినన్
ద్యాగంబుం బొనరింపరానిదిగదా! తథ్యంపుఁ బ్రేమంబు న
ద్వేగం బెట్టుల నాఁగికొందు సఖుఁడా! విశ్వంబుతో మేఘుముల్

ప్రోగ్గై నట నది యంబుధింగుఱిఁచి తాఁ బోకుండఁగా నోపునే?

౧. అని యిటులు విషయంబులోఁ బఁ బలికి జయంతుండు వచ్చు టాదిగాఁ గల సకలవృత్తాంతంబు డగ్గుత్తిక వడిన పలుకుం బడిని నెఱిఁగించి

ఉ. నాకయి రోసముం బెనిచినాఁడు మహాపదఁ జేయఁబోవు నా
రాక్షొమరుండటంచు మది రాయిడిఁ బొందను దీనికోసమై
నీకెటువంటి యాపద జనించునో యంచుఁ జలించుదాన న●
చాకడఁ గౌఁగిలించుకొని 'యావురు' మంచును నేడ్చెఁ బెల్చనట

వ. ఇట్లు లువందుఱిన నోదారిచి యథాస్థితఁ గావించి,

ఉ. నవ్వి యొకింత యాశముఁడు నాతి! భయంపడఁబోకు నాకున్నై
పువ్వును బోలెఁ జూచికొను భూపకుమారుఁడు నన్ను నింతకుట
దవ్వుగ నున్నవాఁడేఁకను దాపునకుం జనుదెంచి ముచ్చటల్
ద్రవ్వి మహాపరాధమని తాను వచించి ననుం గ్రహింపఁడే?

వ. ఆతనివలన నీకు నిసుమంత భయంబు లేదు; కరుణామయుం డగు నీశ్వరుని యనుగ్రహంబున నాతనికిని వేగమ వృత్తిమాఱఁగలదు; నేను కొలఁదినాళ్ళలో నచటికి రాఁగలవాఁడ విశ్వసింపుమని పలికి నీవు నారాకఁ బ్రతీక్షించుచుండు మని చెప్పిన విని ముక్తాలత యాలోచనగ్రస్తయై కూరుచుండుతఱి భటుండొక్కండు వచ్చి శమునకుఁ గేలుమోడ్పు జేసి ముక్తాలతతోడ నిట్లనియె.

ఉ. దూరపుభాషణల్ చెవుల దూఱఁదోడంగెడు మిశ్రరీతిగా
తూరుపు తెల్లవాఱు ననితోఁచును రేకలుతీరుచుండె శృం
గారముగా సభంబను నగారమునం దటుకాన వెంటనే
తీరుపఁ దగ్గ కృత్యము మదిం బరికించి తటాననఁ జేయుఁడా!

వ. నా విని శమునకు

ఉ. ఆలస మేల చేసెదిఁక నాదటవోవని చూపు చాలు నాల్
జాలును మేలుకొంటి వలచక్షువు లొచ్చెల! యెఱ్ఱఁబాఱె నా
కేలినవాని నుండి విను మెల్లిమె వార్తలు వచ్చుఁజుమ్మ! ము
క్తాలత! పొమ్మ నాకెదురుగాఁ జనుదెమ్మట కేను వచ్చెదన్

వ. అన విని పోవలేక పోవలేక గూరసంభాషణశ్రవణంబున నెట్టకేలకు లేచి వందనంబొనరించి యాశీర్వాదంబొంది గాఢంబుగా నాముక్తాలత చనియెనంత

గీ. వినతతొలిచూలు గమకొన్న వేఁడినార్చి
నులవ గుగ్గిళ్ళఁ దెచ్చి నోరూరఁ బెట్టి
గుఱ్ఱముల నేమ తేరునఁ గూర్చి తోలె
నుప్పరంబునఁ గొరడాను ద్రిప్పికొనుచు.

ఇది
శతావధాని శివరామకవి ప్రణీతంబయిన
ముక్తాలత యను ప్రబంధంబున
నాలవ యాశ్వాసము.

ముక్తాలత.

ఏడవయాశ్వాసము.

గీ. అంత భటుఁ డొకండు వచ్చి 'దాసోహ' మనుచు
సాఁగిలంబడి మ్రొక్కి యాశమునిఁ జూచి
రాకొమారుండు పనుచు కిల్లాను నిచ్చి
సెలవు గొనిపోయె మఱల వచ్చిన విధాన.

వ. అంత నాశముండు జయంతునివ్రాలతోఁ జెలువారు నాకమ్మఁ గాంచి యిటులు సదివికొనియె.

శా. సంతాపంబును జెందినాఁడ సఖుఁడా! సఖ్యంబె సాక్ష్యంబుసూ
మంత్రుల్ చేసిన మోసమీయది పరామర్శించి నీచెంత దం
డింతున్ వారిని వారినెల్లరను దండ్రిం గూడఁ బాటింప, నే
తెంతున్ నీకడకెల్లి నేను భవదాదేశంబు పాలింపఁగన్.

వ. ఇటులు సదివికొని యాశముండు

క. సంతోషించెను భూమీ
కాంతుతనూజుండు వ్రాయు కమ్మను గని తా
నంతట నీరపుటూడల
క్రంతలలో గ్రుచ్చె దానిఁ గడుభద్రముగన్.

వ. ఈరీతి నాకమ్మను గ్రుచ్చి యాశముండు శమకలితుండై యీశ్వరనిష్ఠంబైన చిత్తంబున నకళంకంబైన యానందంబుఁ బొందుచుఁ గ్రాలుచుండె నంత

గీ. అగరుపుల్లల కట్టలో నగరువత్తి
కొనను గ్రహియించి మెల్లగాఁ గొనెడురీతిఁ
బ్రాణికోటుల యాయువునందు నొక్క-
దినముఁ గైకొనెఁ గాలుండు తెలియకుండ.

వ. ఇటు లాదినంబు కడచనిన నామఱునాఁట ధ్యానపరాయణుండై శముండు కనులు మొగిచి చిత్త మేకాగ్రంబుసేసి కొంతవడికి లేచి సికతిలంబగు నొక తలంబు సమంబుగావించి వ్రేలితో నీరీతి వ్రాసికొనియె.

శా. 'జీవుల్ దుఃఖవికారదగ్ధులు పరిక్షీణాత్మవిజ్ఞాను లీ
చావుంబుట్టుల కాలవాలములు హింసాకారులంచున్ దయా
భావుండై కనుచుండలేక నయనద్వంద్వంబునున్ మూడ్చె నే
దేవుం డాతని బుద్ధునిం దలఁచెదన్ దీపించు బోధంబునన్.

గీ. ఆత్మదర్శన మందని యట్టివారి
కడవి గ్రామంబునా భేద మలరుచుండు
నాత్మదర్శన మందెడు నట్టివారి
కగు నివాసంబు లావివిక్తాత్మ యందు.

క. తన తనువుఁ బోలు నొక పర
తనువు నచేతనముఁజూచి తజ్జ్ఞేతరుఁడా
తనువుఁబరాత్మాధిష్ఠిత
మునుగా నెఱుఁగకయు, భిన్నముగ నూహించున్.

చ. ఎఱుపగు చేలఁ గట్టుకొని 'యెఱ్ఱనివాఁడ' నటంచు నెల్ల రూ
పఱు పుటముంధరించి 'తన యాకృతి పోయె' నటంచుఁబెంజరీ
నెఱికనుదాల్చి నేను ధరణీపతినంచుఁ దలంపనట్లు వే। రెఱుపు
నుమాపుమేలుగలయీమెయియాత్ముఁడుకాఁడు చూడుమా!

క. సఖభావితమగు జ్ఞానము
సుఖసన్నిధియందు వాడు చూపును గానన్
సుఖమును గోరక కస్తికి
సఖుఁడై పరమాత్మ నెఱుఁగఁ జాలఁగ వలయున్.

వ. ఇట్టులు వ్రాసి చదివికొని మజిల నామఱ్ఱినీడఁ జేరి యుపవాస
శుష్కంబైన శరీరంబు నూడల కాన్చి ధ్యానపరాయణుండై
నివసించి యున్నంత సూర్యుని కిరణంబులు పరిపక్వంబులై
తేజోవసానమును సూచించె నంత

ఉ. గోత్రము చాటుచేసి కొని క్రొల్పులి చందము దాఁగె మెల్లఁగా
మిత్రుఁడు రాగరక్తముఖమిశ్రితుఁడై వికళత్కరుండుకా
గాత్రములందునన్ తిమిరకాండము ఘూసెనునాఁ జెలంగె సా
న్విత్రికులా జనంబులు నివాసములన్ వసియించి కల్లెడన్.

వ. ఆయెడ నాశముంచు బలం బెడలిన శరీరంబు నేలపయి నిడి
కనులు మొగిచి

సీ. అలరు జొంపంబుల నలరారి యొండొండఁ
గలయు క్రొమ్మ్రాఁకు కానలకు నేఁగి
వలిగాలిఁ గదలెడు సెలయేటి తరఁగల
తెలినీటఁ దడియు తిప్పలకుఁ బోయి
తెలిద్రాచు పడగల వలె వేచు నలలచేఁ
దనరు సందరపుఁ బెందరికి నరిగి
ఇసుకతిన్నెలచేత నెలరారు చిట్టడ
వులకు వెన్నెల బయలులకుఁ దఱలి

గీ. ధ్యానముం జేయుమోయి దయాస్వరూపుఁ
డైన భగవంతు సహరాది యందు నిదురఁ

గూరు వేళలఁ గాయమ్ము పారవశ్య
కలితమై పోవఁ బులకలు గ్రమ్ముదేల.

వ. ఇటులు తలంచుచుండు నంత

మ. పొదరింటన్ వసియించు క్రోలుపులి యాఁబోతున్ సమీక్షించి
యం। గదచే నెత్తిన యీరసంబున నఖాగ్రద్యోతితంబై యురుం
తుదమై మీఁదికి దూఁకు రీతిని జయంతుం డాసురప్రక్రియల్
పొదలంగా శముమీఁదికిన్ దుమికె దుర్బుద్ధిన్ విడంబించుచున్.

ఉ. కన్నుల నెత్తి చూచు శముఁ గాంచఁగ నీయకచీరనై చిక్రొం
బన్నుగడన్ గమించి పటుబాహుబలంబునఁ గంధరంబునం
దున్న నరంబులం బిసికి యూర్పులు పుచ్చఁగ వీలులేమి వ్యా
పన్నునిఁ జేసినైచి చనెఁ బాహుపాలంబులదారిఁ బట్టుచున్.

వ. ఇటులుచని కృష్ణాతీరంబున కేఁగి

శా. ప్రాసాదాగ్రమునందు నిల్వఁబడి నిద్రాహీనయై సహ్యజా
దాసిం బోలె విలాసవైభవములన్ దర్పించు ముక్తాలతన్
దోసంబొప్పఁగఁ గాంచియాత్రి విజయాంతుం డూష్మలంబానటుల్
నానానాళములందునూర్పులెగువంగాఁ దొట్రుపాటొందుచున్.

గీ. ఎవని ప్రాపునఁ జేసి మోఖుంపువదన!
రాజరాజాత్మజుఁడు యువరాజుఁ గూడ
నిచ్చ కిసుమంత యేనియు నచ్చలేదొ
వాఁడె శముఁడు శమించె మేవేఁడె పోయి.

వ. అనిన విని ప్రమాసుపడి కూలి కొంతవడికి లేచి యశ్రువదనయై
రోదనస్వరంబు సేసి

సీ. పాల మున్నీటిలోఁ బాలన్నియును దెచ్చి
కడిగిన నీచేతి కసటు పోదు

కమలారిబింబంబు కళలన్నియును గూర్చి
గచ్చుచేసినను నీమచ్చ చనదు
తేజరిల్లుచునుండు త్రేతాగ్నులను దెచ్చి
సంస్కరించినను నీసఖులు పోవు
పరిపక్వమైన త్రిపాద్విభూతినిఁ దెచ్చి
నీలోని కిచ్చిన మేలు రాదు

గీ. ఒంటిపాటున వసియించి యున్న వానిఁ
జీఁకటులఁ బాఁఱఁదోలు మై చెలువు వానిఁ
బ్రాణమిత్రుని శమ సహాధ్యాయు నట్టి
వాని నేమి యొనర్చితో పాతకుండ!

వ. అని యఱచుచుఁ గ్రిందికిఁ జనుదెంచుచున్న సవ్వడిఁ గనుం
గొని జయంతుండు జంఘాలుండై పాఱిపోవ నంత

క. క్రిందికిఁ జని ముక్తాలత
యందునఁ బొడగాన కాజయంతుని దుఃఖ
స్యందన మెక్కుచుఁ జనియె న
మందంబగు గతిని మట్టి మ్రాని కెలనికిన్.

వ. అనంతరం బా ముక్తాలతాముక్తకంఠధ్వనినిఁ గొంద ఱాలించి
లేచి చూచి వగచుచున్న మలయసేనం గాంచి సర్వంబు
నెఱింగి తాము నవగపుఁ బొంది రంతఁ గర్ణాకర్ణికగా నా
వార్త పురం బంతయు వ్యాపించిన.

ఉ. గుంపులుగుంపులై ధరణికోటపురంబున మానవుల్ సమా
కంపితచిత్తులై శమునిఁ గాంచు తలంపునఁ బోయి రెల్లరున్
'చంపునె? రాజరాట్సుతుఁడు, చాలెనె? చేతులు, మానసంబులో
నింపితమాయెనే' యనుచు నేపుమెయిన్ భువి యీనినట్టులన్.

క. చని యంద ఱచేతనుఁడ
య్యును జేతని వోలెఁ గాంతి నొందిన శమునిన్
గనుఁగొనిరి వటమహీజం
బుప క్రింద సమేయ శోక పూరితు లగుచున్.

క. కాళులకు దాపునంబడి
యాలింగి సౌందర్య మింక నినుమడి కాఁగన్
గ్రాలుచు నుండిన యాము
క్తాలతనుం గాంచి చాలఁ గరుణాలయులై.

క. శోకం బాఁగుకొనంగా
లేకెల్లరు పాంసుకణమలీమసతనులై
శోకించిరి యొండొరు నా
లోకించుచు హృదయములు విలోలమ్ములు కాన్.

వ. ఇటులు వగచివగచి యువరాజింత ఘాతకుఁడే? యనువారును
సింధుబలుం డింత యంధుండే? యను వారునునై, 'దేవాల
యంబుల కేఁగి ప్రార్థనంబులు సలిపి యేమి యొనర్ప మది
నిశ్చయించునో యటుసేయువార' మని తలంచి యందఱును
మఱలఁబోవుచుండ నాజనసమూహంబునుండి సమంత
భద్రుండను లేచి,

శా. ఆలాపంబులు మాని కొంచె వినుఁడయ్యా! మీరలున్ మీరలి
క్లేలా పోయెదువారు? దేవగృహమందే యీశ్వరుం డుండునే?
శీలోన్మీలితులై కనుంగొనుఁడు వాసిన్ దేహగేహంబులన్
గ్రాలున్ సర్వమునందు నెల్లెడల 'నీనా' భేదముల్ రూపఱన్

మ. శమిమూర్ధన్యు శమున్ దయామయునిఁ దాఁజంపెన్ జయన్తుండను ని
క్కము ముక్తాలతకూడ నీల్గినది తత్కార్యంబునంజేసి పీ

రుమహాబుద్ధి కలట్టివారలు కుబేరుం గెల్చువా నొక్కింత రొ
క్కముచే వీరినె యిట్లు చంపిరను వీరికిన్ లోకమిం కాఁగునే?

ఉ. ఇండ్లకు నిండుగన్ ధనము లిండు గృహంబుల నిండు పంటలన్
బండు పొలంబు లిండు పరిపక్వములై తగు తోఁటలిండు చెం
బిండు పటంబు నిండు పెరుఁగిండిటు వేయును నేల? మా
కుండున దెల్ల నిండు మఱియున్ మఱియున్ యువరాజు చేతికిన్

ఉ. నోరొక యింత లేక కడు నొవ్వనిఁ గూరిన కాసరంబు వాః
పూరమునందుఁ బెండిలికిఁ బో బలి నిచ్చుట కాదు వీని దు
ర్వార మదాతిరిక్తపు వివాహముకై యిటు రెండు దేహముల్
చేరిన వీధరిత్రిని నిషిద్ధములైనవి వీనిఁ గాంచుఁడా!

ఉ. కుత్తుక నొక్కెనో! మఱియు ఘోరబలంబున రాక్షసుండు నా
మొత్తెనో! యేమిచేసెనో! సమున్నిపదంబుజనాథు కాంతికిన్
క్రొత్త యొనర్చువాని శముఁ గోలుమసంగినవాఁడు చాల దు
ర్వృత్తుఁడు; వచ్చునే? శముఁడు వీఁడు జగంబులు ధారపోసినన్

ఉ. ఏలెడువాఁడ నేననుచు నేలిద మైతిని నీకటంచు ము
క్తాలత చెంత వాపిడిచి కన్నులు గానక ప్రాణమిత్రుఁ బు
ణ్యాలయమైన యీశముని నంత మొనర్చినవాఁడు క్రూరుఁడై
స్త్రీలెటు లీస్థలంబులఁ జరింతు రికన్ గడు నిర్భయంబుగన్

ఉ. స్త్రీలకు నెల్లవారలకు సేసలు పెట్టఁగ వచ్చునట్టి ము
క్తాలత చూడుఁడా! గణిక కాదిది మేలి పతివ్రతావళీ
మాలకు నగ్రరత్న మిది మ్రాన్పడియున్నది మ్రానిక్రింద నా
యేలికచంద మెట్టిదని యెంచఁగ నేర్తును మీరెఱుంగుఁడా!

మ. అని యారీతిని జెప్పి యంతకును మున్నా మఱ్ఱి పేరూడలం
దున నేసారెడు చీటిఁ బట్టుకొనియే దుఃఖించుచున్నాఁడు కా

వృష దానిం బయికెత్తిచూపెజనముల్ ప్రోవౌచుఁజూడంగ వె
చ్చనిసిట్టూరుపులూరుపుల్ నిగుడ నాస్యంబుల్ నిగారింపఁగాఁ

వ. ఇటు లందఱకు నాచీటిం జూపి యాతండు

శా. చేయంగాఁ దగు కార్యముఁ విను మహింసింపంగ రాదెవ్వరిఁ
నాయంబొప్పఁగ ముట్టడించి యవనీనాథాన్వయం బంతయుఁ
స్వాయత్తంబుగఁ జేసి మేలుబడి పాయంజేసి వేఱొక్కనిఁ
జేయంగాఁ దగు రాజు గాఁగ ధరణిం జెల్వారఁ బాలింపఁగఁ

వ. అని యెల్లరకుఁ దెలియఁజెప్పి

గీ. రాష్ట్రమందున నివసించు ప్రజల కెల్లఁ
జెప్పి యీయువినీతుని చేఁత లెల్ల
నందఱును బ్రోవుచేసి యమంద గతుల
రావలయు మీరుమీర లూర్జస్వు లగుచు.

వ. అని బోధించిన విని యాజనంబులు

క. ధరణీపతి సుతు కృత్యము
పరమ భయావహము దుఃఖ పరిణామమ్మౌ
పరిపాకము నొందుటచే
నరిగిరి యందఱకుఁ దెలుప నపరస్పరులై.

క. అంతట నాపురుషుఁడు భూ
కాంతుని సేనానులకును గల జనములకుఁ
గాంతామరణమ్మును శమ
నంతముఁ దెలుపంగఁ బోయె నతివేగమునఁ.

శా. వ్యాపించెఁ వడిమైన గాలివలె దుర్వారంపు వేగంబునఁ
భూపాలాత్మజుఁడుద్ధతుండగుచుఁ దాభూమీసురుం జంపుటల్
తాపాలింగతరూపమై నృపతివాత్రప్తి ముక్తాలతా

దీపం బొలుటయుఁ మహీపతిదురుద్దేశంబు దేశంబునఁ
గీ. ముట్టడింపంగఁ బ్రయతినమ్ములను జేసి
రాష్ట్రిమందున నివసించు ప్రజలు క్రోధ
కలితులును దుఃఖదగ్ధులై కాలుకొనిరి
కృష్ణ పొడుగున రెండవ కృష్ణ వోలె.
వ. ఈరీతిం గూడుకొన్న జనంబులు వ్యూహంబులు వ్యూహంబు
లుగా విభక్తులయి ధరణికోటచుట్టును గోటవెట్టి రయ్యెడ
శా. సేనానుల్ తమసేనలం గని సమీచీన ప్రకారంబుగా
నానల్ వెట్టిరి యాయుధం బొకఁడు చే నందంగఁ బోరాదిఁకే
వానిన్ హింస యొనర్పరాదు ధరణీపాలుండు శాసించినం
గానీ రాష్ట్రిమునందునం బ్రజలనుం గాఱింపరాదంచొగిన్.
క. ఈయానల విని సేనలు
నాయుధముల నెల్ల నేరి కగపడకుండన్
జేయును దగుగతి నానో
పాయములను బొట్లు పడిరి పదిలము తోడన్.
వ. ఆయెడఁ దమ యభీష్టంబునకు సేనానులు తోడుపడ నెల్లవారు
నత్యుత్సాహభరితులై ముందునకుఁ ద్రోసికొనిపోయి రంత
ఉ. కాలము మాఱిపోయి పలుకష్టము మీఁదికి నేఁగుదెఱఁగాఁ
గాలరు లాజయుంతుఁ గనఁగాఁ జని చెప్పిరి యొక్కపెట్ట ము
క్తాలత మైదొఱంగుటయుఁ గ్రన్నన లోకులు ముట్టడించుటల్
చాలిన సేన లన్నియును శస్త్రములన్ విడనాడి పోవుటల్.
వ. ఇటులు కాలరులు ముక్తాలతావసానంబు చెప్పఁగా విని
వారినిం బుచ్చి రాజయుంతుండు
గీ. ఒంటి పాటునఁ గూర్చుండి యుమ్మలించి

కనులు గాయములై పోవఁగా జలంబు
వలువ లన్నియుఁ దడుప రాపడి విలోల
హృదయుఁడై తల్పు గడెవెట్టి యేపు మీఱి.

క. మిసమిస లాడెడు కాంతులఁ
గసిమస పసుచుండు వెండిగలఁతియ యందున్
మసృణంబుగఁ బూరించుచు
విసుమానముగా నతండు విసమున్ మెసఁగెన్.

వ. ఆయెడ పెచ్చుపెరిఁగిన జనంబులందఱు ప్రాకారంబు నిర్భయంబుగా దాఁటి సింధులుఁ బట్టుకొనిన నాతండు సైఁపలేక

ఉ. పట్టుఁడు వీరి నందఱను బాపులఁ బట్టి వధింపుఁ డోరి యి
ప్పట్టున నేమి చేయఁగను బాల్పడు? సైనికులార! నన్నుఁ జే
పట్టుఁడు శస్త్రసంపదలఁ బాడఱఁ జేయకుఁ డోరియంచుఁ దాఁ
దిట్టుచుఁ దిమ్ముచున్ గతమతిన్ జడిపించె జనంబులందఱన్.

వ. ఆయెడ నాజనంబులు తదీయ ఘోరకృత్యంబు లన్నియు గ్రుచ్చియెత్తి పేర్కొనుచు

ఉ. నవ్వి నృపాలుఁడా! యిఁక ననాథుఁడ వీవయినావు పాలనం
బెవ్విధిఁ జేయఁగా వలెనొ యించుక నీవెఱుఁగంగలేవు దా
నవ్వుల నుండు మింకఁ జరితంబుల మంచిగఁ జూచికొమ్ము తా
నివ్వసుధన్ భరింపఁ గల యేలిక కొండొకఁ డేఁగుదెంచెడిన్.

గీ. సైనికులుఁగూడ నీదు దుశ్చరితములకు
సైఁపలేక త్యజించిరి శస్త్రములను
నైనఁ గాసిమ్ము నీకేమి యధిక భీతి
లేదు నీమేనికినిఁ గస్తి లేదు చుమ్ము.

వ. అనుచుఁబలికి యంత యువరాజాగారంబులోనికింజనఁ బ్రయ

తించి తలుపులు రాక యుపాయంబులఁ గొని యెట్టకేలకు
లోఁబ్రవేశించి రంత.

శా. కానంగాఁ బడె రాజసూతి లలితాగార ప్రదేశంబునన్
బ్రాణంబుల్ విడనాడి కృష్ట రసనా పర్యస్త ఘోరాస్యుఁడై
నానారీతి వికార విస్తృతి కృతా సంత ర్భవ ద్భావుఁడై
దీనత్వ ప్రతిపాద కేంద్రియ తతి స్థిత్యావిలాకారుఁడై.

వ. అట్టివానిం గాంచి జనంబు లాక్రోశించి చేయంగాఁ దగు
కృత్యం బాలోచించి

గీ. శిల్పులను బిల్చి మానవ కల్పముగను
బుద్ధదేవుని ప్రతిమను బొనరఁ జేయ
నాన యిడి వారలట్లు చేయంగఁ దెచ్చి
ధరణికోటను నొకచోట దానినునిచి.

చ. పదపడి సింధులానుజు సపత్న్యము నొక్కని రాజచిహ్న కా
స్పదముగఁ జేసి గద్దెపయి వానిని నుంచి సమంత్రకంబుగా
నుదకముఁ దెచ్చి శీర్షమున నుంచి జనం బభిషేకమున్ బదిం
బదిగ నొనర్చె పయ్యెడల వాదిదముల్ వెదచల్లె వర్షమున్.

క. అటుపిమ్మట జనతా సం
ఘటిత ప్రేమమ్మునన్ 'సుగతు' పేరిట నా
'వటు' నామ భూమి పతి యా
పుటభేదన మందు నుండి పుడమిని నేలెన్.

ఇది
శతావధాని శివరామకవి ప్రణీతంబయిన
ముక్తాలత యను ప్రబంధంబున
సర్వంబును బంచమాశ్వాసము
సమాప్తము.

ఉప టీక.

౧ ఆశ్వా.

5. పుట సౌహిత్యము=తృప్తి 6. తోష్టూయ్యమాణుఁడు=మిగుల నుతింపఁబడువాఁడు 7. గులకరించు=రమ్యమగు। రేరాణితీఁగయు=దీని నింగ్లీషున Night queen అందురు। విసబొద్దియలు=దీనికి సంస్కృతము పాత; లాటిను Gloriasa Superba 9. చాతుర్వర్ణ్యము=నాలుగువర్ణములు। 11. బాఁగు=లెస్స; దీనియందు అరసున్న కలదు. కన్నడము బాంగు। 13. స్థూణంబు=స్తంభము। శతవ్యామ=నూఱు, బారలు। ఊఁతకామ=పోటీ కఱ్ఱ। తారకా...మై=నక్షత్రములు అను, మొగ్గలచే, లోఁగొనఁబడిన। విధు...విద్ధమై=చంద్ర, బింబముచేఁ, గ్రువ్వఁబడిన। ప్రతివేశము=ఇరుగు పొరుగు ఇల్లు। 15. వాఃప్రవాహము=ఉదకప్రవాహము। కవోష్ణము=గోరు వెచ్చ। 16. ఆయసపాత్రము=ఇనుపగిన్నె। 17. సద్యో...శ్మశ్రుఁడు=అపుడుగొఱుగఁబడ్డ తల, గడ్డము, నందలి వెండ్రుకలుకలవాఁడు। బోధివృక్షము=మఱ్ఱి। మాయాదేవి పుత్రుండు=బుద్ధుఁడు। కేతన...తులు=జెండా, కాంతులు। తుహిన...దుగ్ధములు=చంద్రునికాంతుల, గుములు, అను పాలు. ముహు...పూరితమై=మిగుల, నెక్కుడగు, కాంతులచే, నిండిన। ప్రవహణము=నౌక। 20. తాయి=స్థాయి। దద్దడము=మిద్దె। 21. బయకారులు=గాయకులు। 10. ఓతప్రోతములు=పడుగుపేకలు.

౨ ఆశ్వా.

22. కుప్పసము=కుబుసము। కృష్ణవెణ్ణా=కృష్ణవేణి. "వేణీ" అని సం. "వెణ్ణా" కన్నడశాసనములలో నిటులు ఉన్నది। పరి...మనీషుఁడు=వీఁడినబాణములయందలి పెచ్చుయిచ్చుగలవాఁడు। దధి...మిష=పెరుఁగు, ద్రచ్చుటచేఁ, గదలు, వెలఁదుల, గుముల, (వేణి) జడ, అనుమిషచే। కృపాణఖురళి=కత్తిసాము। భువన...రుషా=లోకుల, ఉద్గతిని, జయించు, నిచ్చచేనైన, రోషముచే; చూ. బాలభారతం (అమర) "దధిమథన"। 23. ఆకాశ...ఫలంబు=ఆకసమను కల్పవృక్షపుకొమ్మయందలి చిన్నపఁడు। ఔత్తానపాది=ధ్రువుఁడు। సప్తగవము=ఏడుఎడ్లతోఁగూడిన। శ్వసన...గంధ

రైయై=గాలి అను నెత్తావికలదియై। అంబరాంతమ్ము=వలువతుద, (ఆకాశము తుద అని శ్లేష) 24 పల్లొత్తు=దంతక్షతము। గోరొత్తు=నఖక్షతము। 25. శంకు=మేకు। సహ్యజాత=కృష్ణ। 27. రేపాడి=ప్రాతఃకాలము। 29. పింపిళ్లుగూయు=చప్పుడుచేయుచు ఆడు। 30. అవటుదేశంబు=ముచ్చిలిగుంట। 30. సుప్రాతము=మంగళమైన, ప్రాతఃకాలముకలది. [చూ...మాఘు ౧౦ సర్గ. తుదిశ్లోకము] 31. శా॥ "నాకున్నంతటి" పామునకు, కాళ్లులేవు కాన, ఎఱుకయు అసత్యమని తాత్పర్యము। 32 అభిసంధి=ఉద్దేశము. 33. కొఱ్ఱమీనుతాకట్టు: కొఱ్ఱమీనునీరినుండి పైకిఁదీసి బయటనుంచిన వెంటనే చచ్చును. అప్పుగొన్నవానికి మఱలనది యిచ్చుట దుశ్శకము. 34. సీ "మావిచిగుర్నగు" మోవికనలఁబల్కవలయునక్కరములు. ఉ, పవర్గము, ఃకః పలు। ప్రకృతమున, పకారముకై కొనఁదగు. పకారము పంచమమునకు గుఱుతు, అని భావము. (పికఃకూజతిపంచమమ్) మధువు=తేనె, [వసంతముఅని శ్లేష] అల, విశారదము అనియు, అలవి, శారదమనియు ఛేదము। 35. డొంగ=దొంగ। 36. నెత్తపలక=జూదపుబల్ల. [మధురిమాదులు ఇమనిజంతములు. "పృధ్వాదు"లలోనివి. ౫-౧-౧౧౨ చూ] ముఱకటించు=త్రిప్పు। 37. మాలకరి=పూమాలగ్రుచ్చువాఁడు చవుడోలు=అంబారి. [చతురంతడోలిక] రాకా...రీతి=పూర్ణిమనాటిసాయంకాలమున సూర్యచంద్రులవలె। కాల...స్ఫట=నల్లత్రాఁచు పెనుపడగ। 38. కర్ణిక=తొండముతుద

౩ ఆశ్వా.

39. కర్మకరులు. జీతముపుచ్చికొని పనిచేయువారు. [కర్మణిభృతౌ. ౩-౨-౨౨ చూ] 40. ఓయలపాట=పూలఁగోయునపుడు పాడుపాట। ముత్తో=ముత్తవ 41. గాథలు=చాలఁగవులుచెప్పినగాథలను శాతవాహనుఁడు ఒకపుస్తకముగాఁ గూర్చెను. శ్రీనాథుఁడు వానిని తెలిఁగించెను. 45. రమ్మ=సారా। 46. పింగళి=పార్శ్వము। 47. వీతనయ=పోయిననీతికలది. 48 మాయూకము=గజవిశేషము, 50. రాజులు=ప్రభువులు; చంద్రులు అని శ్లేష తలగాములు=ప్రాంతవర్తులు; రాహుగ్రహములు అనిశ్లేష।

౪ ఆశ్వా.

56. గుఱుములు=బీజములు. 59. నావ్యంబు=ఓడచేదాఁటఁదగినది। 60. సరోరుహాగేహిని=లక్ష్మి। "వరిఁగొల్వంపగు మానికెంగొని" అనుటచే,

పామరత్వము సూచితము. "అరజాబిల్లికి నీడుజోడగుచు జన్యంబయిన వ్యాధి" నఖిక్షుతము. దానింగాంచి తాను పామరుఁడగుట వ్యాధియని తలఁచుచున్నాఁడు. చూ "ఆర్యాసప్త" 61. పిల్లికన్నతము=వైదూర్యము. 64. బిందువు, మణిమాల, శశపుత్రకము, ఇవి గోరొత్తులపేరులు చూ. కుట్టనుతమ్. "అధరే బిందుః—" ఘుట్టకుటీప్రభాతము=పయనమైపోయి తిరిగి మఱల బయలుదేరినచోటికేవచ్చుట. "క్రీత్వా కశ్చిత్పణ్యా వస్తూని పుర్యాం। శుల్కం హృత్వా గన్తుకామో నిశాయాం। తుర్యే యామే౽గచ్ఛ దారాత్తు మార్గా। న్గత్వా గత్వా ఘుట్టకుట్యాం ప్రభాతమ్" 65. పటు...ప్వనమై=బలమైన కాలితాపుచేవ్రీలెడు (పూల) కుండులచప్పుడు। కంపిత...కాయమానంబునై=కదల్పబడ్డ, తీవలచే, కూర్పఁబడిన, మేలిపందిరి। జనిత...పాదమైన వేగముల, సముదాయముచే, కదలునవియును, మ్రోయునవియును అగు ద్వారములు। అనిదంపూర్వ=అపూర్వము। 67. నైయగ్రోధ=మఱ్ఱిసంబంధము వినతతొలిచూలు=అనూరుఁడు। 68. అగారము=ఇల్లు

౨ ఆశ్వా.

70. కల్లాకు=చీటి। 72. గోత్రము=పర్వతము; వంశము। మిత్రుఁడు=సూర్యుడు; చెలికాఁడు। విగళత్కరుండు=పోయినకిరములుకలవాఁడు; జాఱుచేతివాఁడు. సంవరము=సముద్రము। 77. అపరస్పరులై=ఎల్లపుడు, ఎడతెగక. [అపరస్పరాః క్రియాసాతత్యే ౬-౧-౧౪౪ చూ] 80. కృష్ట...ఆస్యుఁడై=లాఁగబడిన, విపరీతము భయంకరము అగు మొగముకలవాఁడు। నానా...భావుఁడై=పలు, రీతులయిన, వికారముల, యొక్క—సూచనముచే, కాఁబడిన, లోఁదాఁగనిభావములుకలవాఁడు। దీనత్వఆకారుఁడై=దైన్యమును, తెలుపు, ఇంద్రియావళియొక్క, స్థితిచే, కలుషమైన, ఆకారముకలవాఁడు. సుగతుపేరిఁట=బుద్ధునిపేరిట। పుటభేదనము=పత్తనము.

మంజువాణీ ముద్రాక్షరశాల, ఏలూరు.

శుద్ధపత్త్రము.

పుట	పఙ్క్తి	తప్పు	ఒప్పు
7	3	క్రొ్రమ్మావి	క్రొమ్మావి
19	9	పెఱుఁగు	పెరుఁగు
28	7	బోధకౌన స్త్రు	చెప్పుచునుండు
29	4	...	...
30	7	సుప్రాతమై	సుప్రాతయై
35	13	సత్ప్రతయూర్యుఁదొల్లి	కదకొన్నదిమెలపుతోడ
38	5	తీయుచు	ఎత్తుచు
63	21	వాని	విల్లు

మాధవవర్మ.

వెల ౦—౧౮—౦.

పాత్రములు.

పురుషులు.

౧ బల్లహుఁడు - రాజు
౨ సీరదేవుఁడు - బల్లహుని దండనాయకుఁడు
౩ సోమదేవభూపాలుఁడు - రాజు
౪ పేమసీఁడు - సోమదేవుని తమ్ముఁడు
౫ మాధవభట్టు - విద్వాంసుఁడు
౬ విధుశేఖరుఁడు - మాధవభట్టుని కొడుకు
౭ సైంహికేయుఁడు - ఒక బ్రాహ్మణుఁడు
౮ మాధవవర్మ - సోమదేవుని కొడుకు
౯ సూర్యదేవుఁడు - బల్లహుని కొడుకు
కంచుకి పారావాంద్రుఁడు - మొ॥

స్త్రీలు.

౧ సిరియాలదేవి - సోమదేవుని మహిషి
౨ మంజుమతి - బల్లహుని మహిషి
చెలులు - మొ॥

శోధనపత్రము.

పుట.	పంక్తి.	అసాధువు.	సాధువు.
2	10	న్యాయ్యము	న్యాయము
	11	అన్యాయ్యము	అన్యాయము
	16	యులవరిఁచి	యులవరించి
	21	కలుపుగోలుతనము	కలుపుఁగోలుతనము
3	9	కుటీరము	కురీరము
	10	అరుగబోలు	అరుఁగఁబోలు
6	9	ఒండొండఁగ	ఒండొండక
	20	పరాభనము	పరాభవము
7	7	ప్రా	ప్రాఁ
	10	తేరించి	తేటిచి
	18	గాటులు	కాటులు
8	1	ఆది	అది
		దూఁబ	దూబ
	7	గ్రోల్ మసఁగు	కోల్మసఁగు
	16	పెనుచప్పుడు	పెనుజప్పుడు
9	11	మెదడుఁదాచి	మెదడుతాఁచి
10	8	పెల్కురి	పెల్కుటి
	15	లేపుదుకడఁగి	లేపుదుఁగడఁగి
	16	పెలుకురం	పెలుకుఱం

పుట.	పంక్తి.	సాధువు.	అసాధువు.
11	24	పోఁకుమర	పోకుఁడుర
12	10	కానుపించి	కానిపించి
26	17	”	”
47	2	...	...
	12	...	...
	13	...	...
51	17	...	...
70	9	...	...
12	20	తఱగి	తఱిగి
13	1	మూగఁ	మూఁగ
	12	అపద	ఆపగ
14	11	నెగని	నెగసె
	12	తాప్ర	తాఁప్ర
	13	నేలఁకూ	నేలకూ
	20	దడదడఁగా	దడదడకా
15	12	వాచి	వాఁచి
18	8	పోఁవుడా	పోవుఁడా
	16	వైరి	వైఱి
	22	వఁలు	వఱలు
19	3	వ్రూఁడి	వ్రూడి
	5	వేఱు	వేరు
	12	ఖండ	వగ్ష
20	12	సాగుతూండి.	సాగుతూండి !
21	23	ఓరిమిదూరి	ఓరిమిఁదూఱి

పుట.	పంక్తి.	సాధువు.	అసాధువు.
26	12	వేఁగుల	వేగుల
41	1	...	...
42	9	...	...
26	22	ఎత్తుఁబాటి	ఎత్తువాటి
27	2	తటతటఁగా	తటతటకా
30	2	చులక	చులుక
31	15	పాలా—	పా గా—
35	2	బూసం	బూనం
37	16	నిప్పులు దిరుగాడు	నిప్పులుఁబడి తిరుగాడు
42	22	చేకూటిన	చేకూరిన
44	6	తోఁపంచు	తోఁగఁజేయు
	14	జుట్టువారు	జుట్టువాలు
	18	నాఁథుడు	నాథుఁడు
46	2	శార్ఙ	శార్ఙ
49	10	ఏర్పటింప	ఏర్పరింప
64	18	...	...
50	22	ఎండమావి	ఎండమావులు
51	1	...	...
	6	దేరి	దేటి
	22	తూటి	తూరి
70	7	...	...
52	12	తువ్వు టి	తువ్వులక టి
57	2	చెవ్వను	చెప్పను
60	9	గని ట్టైనా	గనిపట్టైనా

పుట.	పంక్తి.	సాధువు.	అసాధువు.
62	18	సీర దేవులు	సూర్య దేవులు
66	5	పరీక్షితు	పరిక్షితు
67	28	కాఁటు	కాటు
70	16	సాగిలుమింటి మొగంపు	సాగిలిమిన్ను లఁదన్ను
76	7	కాఁడు	కాడు
	16	అదర్భ	అదభ్ర
77	14	పాతించెదన్	పాఁతించదన్

మాధవవర్మ.

[నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశించును]

సూత్రధారుఁడు—

ఉ. శ్రీధవళాయతాక్షి యెద, శీతమయూఖుఁడు సూర్యుఁడుం గనుల్
భూధరసాగరాదిపరిపూర్ణజగత్తతి కుక్షి, చేతనుల్
ద్వైధముగాని యాత్మమయతత్త్వపుఁబ్రోదినిసుంగు లేని కా
మాధవుఁ డెల్లమీకుఁ బరమంబగు కర్మఫలంబు లీవుతన్.

[పరిక్రమించి] ఆర్యమిశ్రులకొక విన్నపము. [వినుట అభినయించి] ఏమది ! నేను విన్నపించుకొనఁబోవుచుండఁగా నేదియో వినవచ్చుచున్నది ! ఆలకింతుఁగాక !

[తెరలో]

అహో! బల్లహుని కల్లువిందు !

సూత్ర—ఆఁ. తెలిసినది.

గీ. సోమదేవమహీపాలు, శూరవరుఁడు
పేరునీనినిఁ జల్లఁగాఁ బిలువనంపి
కల్లువిందునుగాఁబోలు బల్లహుండు
చేయుచున్నాఁడు చెడుపని చేయఁదలఁచి.

[నిష్క్రమించును]

స్థాపన.

శుద్ధవిష్కంభము.

[అంతట కంచుకి ప్రవేశించును]

కంచుకి — అహా బల్లహుని కల్లువిందు! [చింతచేఁ గలిగిన యలసట నభినయించుచు నిట్టూర్చి] కటకటా!

ఉ. కన్నులు గానఁగాఁబడవు కాళులలో జవలేక మోమునన్
వన్నెయు వాసిలేక తుదివాతిని బింకము చాలఁ దూర్పులం
దిన్నఁదనంబు లేకటులఁ దిన్నది జీర్ణము గాక మన్కికై
కొన్న ఫలంబదేమగునొకో! వ్యసనంబులఁ బొందఁదక్కఁగన్.

[దుఃఖముతో] నేను బల్లహుని కొలువుకూటములోని వాఁడనైనను న్యాయ్యము చెప్పవలసినపుడు సోమదేవభూపాలునిపక్షముననె చేరుదును. ఏలన, అన్యాయ్యముగా నాలమందల నపహరించిన దండనాయకులనోర్చియు అపర భీష్ముఁడనందగు పేర్మినిమాట వినుకలిచే విడుమర కావించిన సోమదేవభూపాలుఁడు న్యాయవేత్తకదా! పిదప మాబల్లహమహారాజును, ఆతని సాధుత్వమునకు లోనయి రాయబారమంపి యాతని మైత్రి యలవరిచికొన్నాఁడు. మంచితనము ఎంతచెట్టనైనను దనవైపునకుఁ ద్రిప్పుకొనును ననుట కిదియే తార్కాణ. నేఁడు మా మహారాజు సోమదేవభూపాలునిఁ బేర్మినిఁ దన కతిథులఁగాఁ గొనివచ్చి విందులు నడుపుచున్నాఁడు. ఈవిందుతన ముభయరాజ్యములవారికి నెంతయో కలుపుగోలుదనంబు సమకూర్పఁజాలు

నని యందఱు తలపోఁత. ఈ రేయిఁ గల్లువిందువలెఁ గనుపట్టుచున్నది. ఏలన అన్ని దేశాలయందును గల్లుతాపు లీనుచున్నది. రాజుల కిది వ్యసనములలో మునిమొదటిది. అగుఁగాక. ఇఁక నా యాయుశ్శేషమును సేవకవృత్తినుండి తొలఁగించుకొనులోపుగా మహారాజుఋణము సరిగాఁ దీర్చికొనఁ దత్సేవకై యరుగుదుఁగాక. [నడచి, చూచి] ఓహో! ఈ చీఁకటికి ఈ కాఱుమబ్బు తోడగుచున్నది. ఔరా! ఈ మెఱుఁగుఁదీఁగ కనులమిఱుమిట్లుగొలిపి కాలికిఁ జుట్టవైచుకొనునట్లున్నది. ఇఁక వానయుఁ గుఱియుచో నాపని యిచటనే తుదముట్టును. ఇఁకఁ దత్సేవ కరుగబోలు.

[నిష్క్రమించును]

శుద్ధవిష్కంభము.

[తరువాత బల్లహుఁడు శస్త్రపాణియై ప్రవేశించును]

బల్ల.—[కలయంగాంచి] బలే! ఈ ప్రకృతియంతయు నా ప్రయత్నమునకుఁ గడు ననుకూలముగా నున్నది.

సీ. కాలాంజనముతోడఁ గలసిచీఁకటిగుంపు
ప్రకృతి కాంతయుఁబూఁత వైచుఁగాక
కాళి పెన్నెఱులతోఁ గలసి కార్మబ్బుగుం
పాకాశమంతయు నల్లుఁగాక

క్రొవ్విసంబునఁ జెనఁగొన్న వాయువు లెల్ల
వీథులఁ జెలరేఁగి వీచుఁగాక
అజ్ఞానభరమునం దణఁగి యీజగతి సం
పూర్ణంబుగాఁ గన్ను మోడ్చుఁగాక
గీ. తనపయిం గూర్కుఁ జెందిన జనములకును
మేలుకనుశక్తి భూమి పోఁద్రోలుఁగాక
జ్ఞానమయమైన చైతన్య శక్తికూడఁ
బెల్చ గాఢ జడత్వంబుఁ దాల్చుఁగాక.

[నిర్దేశించి]

ఉ. కొంచెపుదూదిపింజెలనుఁ గోఁదగి గేదగిఁబోలివచ్చు నీ
మంచుతుపానుగాలి 'కనుమూలపు దయ్యపుఁ బెట్టరూపు సం
ధించి కడంగి యేయి నడతెంచుచునున్నదియేమొ' యంచుఁ గా
న్పించుచునుండెఁ జూపఱకు బెట్టిదమైన భయంబుఁ గొల్పుచున్.
గీ. తాలుమబ్బులలోపలఁ గలసిపోయి
యంధతమస లగత్పరమాణుసమితి
భీరులం జూచి పేర్వెట్టి పిలుచునటులు
పొలుచుచున్నది భీకరముద్రతాల్చి.

ఎవండయినను సాక్షిమాత్రుఁడుగానుండ, ఈ రాత్రియే ఎంతఘోరకార్యమునైనను జేయింపఁగలదు. నాకు సంపూర్ణముగ ననుకూలమయిన ప్రకృతి నేమని కొనియాడుదును!

సీ. పిటికిపందలకుఁ గ్రొన్నెలులు వ్రేలాడ న
ల్లాడెడు మాయదయ్యాలవిధాన
పోటుబంట్లకు భయంబులఁ బాయఁ జేయు నీ
శ్వరవిశ్వరూపదర్శనము భంగి

పరిశీలకులకాత్మ పరిపోషణ మొనర్పఁ
దైవారఁ బాలిచ్చు తల్లిరీతి
తత్త్వవేత్తలకు సంతతసచ్చిదానంద
మహితమై యొప్పు బ్రహ్మంబువోలె
గీ. ప్రాఁబగలు తీర్చికొనునట్టి వారి కెల్ల
కరణిఁ గులదైవమో యన, ఘాతకులకు
నిష్టదేవతవోలె నీ వెసఁగుచుందు
ప్రకృతి! నీకంటె వేఱె దైవంబుకలదె?

ఓయి సోమదేవా! పేర్మిఁడా! నిద్రింపుఁడు. నిద్రామాత్ర మే కాదు. దీర్ఘనిద్రఁ జెందుఁడు. [ఆలోచించి] రాజనీతిపా రంగతులగు వీరు నా కతిథులుగాఁ జనుదెంచుటయుఁ విడి గా నేర్పఱిచిన దేరాలయందు నిదిరించుటయు, మైక మొద వించు కల్లుద్రావుటయుఁ జూడ విజయము నాదెసనే ము ల్లు సూపుచున్నది. అన్నివిధముల నీశ్వరునకు జిగీషుల యెడఁ బక్షపాతము మెండు. [చిఱుగంటచప్పుడు నాలకిం చి] బలే! సరిగా అటులు మ్రోఁగవలయును. ఈ సంజ్ఞ సీరదేవునిది కావలయు. అతని హృదయము గాఢముగాఁ బరీక్షింతును.

[సీరదేవుఁడు ఖడ్గపాణియై ప్రవేశించును]

సీర—[నమస్కరించి] ఏమి సెలవు?

బల్ల—నీవింతపని చేయఁగలుగుదువో లేవో యని సందియ ము కలుగుచున్నది.

సీర—[తెగిన వెంట్రుకలఁ జూపించుచు] దేవా! వినుము.

మ. "వలదోయీ! వలదోయి! సోదరుఁడ! జీవశ్రేణికిం బూతమౌఁ
దల; యద్దానిఁ దిరస్కరించుట యనాత్మజ్ఞత్వ, మాచేఁత మం
గలి చేయందగినట్టి దట్లగుట నుగ్రంబౌ ప్రతిజ్ఞన్ విడన్
దలఁపం బాడి ప్రతిజ్ఞలిట్టివి యనిత్యంబుల్ విసర్జింపుమీ".

అని సోమదేవుఁడు నివారించుచున్నను వినక,

"సీ. పలుదెఱంగులగు పూవులనూనియలతోడఁ
ప్రియమార ముద్దుగాఁ బెనిచి పెనిచి
ఒండొండఁ గలియక యుండఁ జిక్కుందీసి
తోలుకాడ నున్నఁగా దువ్విదువ్వి
మెలుపారఁగాఁ జుట్టి మేలుకుచ్చుం బోల
నొకమూలకొనగా నొత్తియొత్తి
అఱచేతఁ దిగిచి వేఱుచేతఁ దెమలించి
వట్రువగా ముడి వైచివైచి

గీ. పెనిచినాఁడవు పాపమీ వెంట్రుకలను
నీవు పూనిన ప్రతినపై నేను పూను
ప్రతిన పరిపాలనము చేయ వలయుఁ గతన
వాఁడి కత్తినిఁ గోయంగ వలసె నేఁడు".

అని పలుకుచు దుష్టుఁడై పేర్నిఁడు ఈ శిరోజములఁ గోసి వైచినాఁడు. ఈ పరాభవమును నేను తీర్చికొనక జీవింపఁ జాలను. మీసందియము నన్నేమిచేయును?

బల్ల—[తనలో] ఈతని నింకను బరీక్షింతుఁగాక. (పైకి) ఓయీ! ఈ పరిభవమునకుఁ దగిన పరిభవమే యొనరింపఁ గలవు గాని ప్రాణముల హింసింపఁగలవా?

సీర—దేవా! నాకీపరిభవమొనర్చుటకన్న నన్నుఁ జంపినఁ జాల సంతసింతును. తలకొట్టుటకన్నఁ దలదీయుట పవిత్రమైన పని.

బల్ల—అటులయిన నీవ యిందుల కర్హుఁడవు కాని సమర్థుఁడవేనా?

సీర—(చేతులొగ్గి)

ఉ. ఏలినరాజులొద్ద నొడలిచ్చినబంటులు మాకొలంపుఁ బ్రా
ణాలులు, వారి నెత్తురులచుక్కలు నావెనువాడులందునన్
జాలువుగాఁగ జాలుకొనఁజాలినచోఁ గనుమూయునంతలోఁ
దేలికగాఁ ద్వదాజ్ఞఁ గడతేరిచివచ్చెద వారి నిద్దఱన్.

మఱియు,

ఉ. ఉల్లములందొకించుక యపోహములేక గళంబుదాఁకఁ బెన్
గల్లునుద్రావి మత్తుఁగొని కాయము సర్వము శక్తిదూరమై
చెల్ల శవంబునా నిదురఁజెందినవారినిఁ జీరి యమ్మనేఁ
జెల్ల! వధింపఁజాలనె? యిసీ! యిటువల్కిన మేనునొచ్చెడిన్.

(ఉద్రేకముతో)

గీ. నాసెలుల వెన్ని తెగియెనో వానిమేన
నన్నిగాటుల పొనరించి మన్నిఁగొందు
నచటి బయలెల్ల నేనయి యాక్రమించి
చదురుగాఁ బాడుచంపు చంపుదు గమించి.

(అసి పోఁబోవును)

బల్ల—[ఆఁపి] ఆలకింపుము. ఆ ధ్వనియేమి?

సీర—(ఆలించి)

ఉ. అదియొక గూబదాఁ బవలె నార్చుచున్నది జాముజామునం
గొందవయొనర్పఁ బోక యిటుకూయుట దానికి నైజమయ్యెడుం
గద కడురెండుయామములు కాఁదగునిప్పుడు మంచికాలమై
వది విపశాత్ములై నిదుర వత్తు విరోధులనుఁ వధింపఁగన్.

ఓ యులూకవరా !

శా. విశ్వంబంతయు నీవయై యొసఁగి యూర్వీజంబునం బిట్టలం
త్యశ్వాసల్ విడనాడఁ గ్రోల్మసఁగుటల్ తాఁజూచి యారేయి న
య్యశ్వత్థామయుఁ బాండవేయులను సంహారంబొనర్చెన్ గదా
యాశ్వాసంబును బొందువాఁడ నిను నే నాలోకనం జేయుటన్

(అధికారము నటించుచు)

ఉ. ఓసి యులూకమా ! యిఁకను నోర్వను నీరవళిన్ వినంగ నో
ర్మ్మాయము మౌనవృత్తి శుభముంగన నాకు జపించుచుండుమీ
కోయఁగఁబోదు వారి పెనుగొంతులు, అంతులుమానుమింక నీ
కూయికి వారికూయి కొనగూడు భిదల్ కనిపట్టఁబోవుదున్.

బల్ల—[తనలో] చాల నుద్రిక్తుఁడయి యున్నాఁడు. [పైకి]
ఈ పెనుచప్పుడేమి ?

సీర—ఇది యీఁదగాలి.

సీ. మలయాచలమునందు మలయు గంధపుఁజెట్ల
వెలయు పెంజిలువ క్రొవ్విసము ద్రావి
ఆకాశమున యంతు నారయఁగాఁబోవు
కడలి రేఁద్రాడుల కల్లుఁద్రావి
తాఁకినమాత్రఁ జైతన్యంబు నెడలించు
మూఁడవంచుల సీతుతోఁ డఁగూడి

జముని బెట్టిదపు టాస్థానంపుసీమలోఁ
బరఁగు కాఠిన్యంబు భద్రపఱిచి
వచ్చు ఘూతంబు నా గాలి వచ్చుచుండె
దీనితోఁగూడ నే నేఁగి తీఁడిరించి
వారిలోపల నల్లాడు శ్వాసములను
గలికి మే ప్రచ్చి దీనిలోఁ గలిపివైతు.

ఓ విషపుగాలీ !

చ. వడివడి నీవుపోయి పరువంపుఁదెరల్ బలు నేలకట్టు లు
ల్లెడలును నున్నచీరలుఁ దలిర్చెడు చప్పరమందుఁ గల్గు ద్రా
వుడు మెయిఁ పాము పచ్చినటుపోలెఁ బరుండిన వారి పెందలల్
దడవి దృఢంబుగా మెదడుఁ దాచి విసం గలుషీకరింపుమా !

బల్ల—ఓయీ ! ఒక వాయువేశాడు.

సీ. ప్రకృతికఁతటికి నుపాదానకారణం
బగు పరమాణువు లన్ని కలసి
కినుక యంతర్లీనతను బొల్చు రౌద్రర
సంబు ; తదధిదైవతంబుఁ గలసి
వారియుర్వ్వరకున్న పరమవిశ్వాసంబు,
మద్ఘోరరోమధూమంబుఁగలసి
పేర్చిఁడొనర్చిన పృథులపాపవిపాక
కార్యంబు, నీకున్న కసియుఁ గలసి
వారిపాలిటి మృత్యుదేవతగ వెలసి
చయ్యనంబోయి క్రోలుమసంగుఁగాక
నీకు నాకును మోదంబు నిండుఁగాక
నూటిగా గెల్పు పైనుండి దూచుఁగాక.

సీర దేవా ! ఇంతకంటె మనకు సరియగు సమయము చిక్క-
దు. ప్రకృతియు నీసమయమునకుఁ జాలఁ దోడయియున్న-
ది. నిమిత్తమాత్రముగానుండ సర్వము నీప్రకృతియె నెఱ-
వేర్పఁగలదు.

సీర—(రోమాఞ్చముతో) అగును.

ఉ. జానులఁ గ్రుచ్చి డొక్కల బుజంబుల గొంతుక పట్టునుల్పి నె
మ్మేనఁగలట్టి నెత్తురులు మిన్నులఁదన్నఁగ గోళ్ళ ద్రవ్వుచుం
బీనుఁగు పెంటలై బడిసి వెల్కురిపోవఁగఁ జేసిచేసి పే
ర్మిని సోమదేవునిని నేలపయిం బొరలించి వచ్చెదన్.

ఇఁక ననుజ్ఞయిండు. [అని పోఁబోవును].

బల్ల—(ఆఁపి) ఓయీ ! వారు మెలకువఁగనినచో గంట మ్రో-
యింపుము. నేను వచ్చి కలియుదును.

సీర—ఏమది ?

గీ. మెలకువను మాయఁజేయఁజుమీ గమింతుఁ
గాని మునుముందు లేపుదు కడఁగి వారిఁ
బెలుకురంజేసి చంపుదుఁ బిదప సౌఖ
శాయనికుఁడగుఁగాక యా జముఁడు వీఁక.

బల్ల—ఓయీ ! ఇపుడాక్రమము విచారింపఁ బనిలేదు. ప్ర-
కృతియె యన్నిక్రమముల నేర్పఁగలదు.

శా. నీమేనంగలయట్టివాడులవి యుష్ణీభూతరక్తచ్ఛటా
ధామంబై యలరారుఁగావుతము నీద్రాఘిష్ఠమౌక్యాసలున్
భీమంబై యలవారిగుండియలనున్ వేధించెడుం గావుతన్
నీమార్గంబులు సర్వముల్ కడుశుభాన్వీతంబులౌఁ గావుతన్.

సీర—(ఉద్రేకముతో)

సీ. నాతిలపోఁతకన్నను మునుముందుగా
నడువంగఁ జూచుఁబో నాదు మేను
నాదు నెమ్మనికన్నను మునుముందుగా
నడువంగఁజూచుఁబో నాదుచేయి
నాదు వెంజేతికన్నను మునుముందుగా
నడువంగఁజూచుఁబో నాదుకత్తి
నాదు పెక్కగత్తికన్నను మునుముందుగాఁ
దరలంగఁజూచుఁబో దానివాయి
దానివాదరకన్న ముందరగఁ బోడవఁ
దరలుఁబో దాని మొన యింకఁ దడయఁజాల
నంతకునకును గూడ నే నంతకుండ
సీరదేవుండఁ దీర్చివచ్చెదను బోయి.

(అని నిర్లక్ష్యముగా రౌద్రముఖుండయి నిష్క్రమించును.)

బల్ల—(సీరదేవున కేసి చూచుచు ముందునకుఁ బరిక్రమించి).

ఉ. ప్రాణముతీయఁగాఁదగు నుపాయములార! కడంగి సీరదే
వానుగతంబులై చనఁడీఁ కచ్చటనున్నవి రెండులక్ష్యముల్
వానిపయిఁగ్రమించి పరిపాకము తెచ్చుకొనంగ నెంచుచోఁ
గానఁగవచ్చుచున్నయవి గావుకొనుండు త్వరాపరీతతన్.

సీ. మాయయు మాయయుమర! తల్పులు రెండుఁగూడఁదీ
సినరానియట్టులో సీరదేవ!
రాకు రాకుఁడుర! దీర్ఘముగాఁగ గోండ్రువె
ట్టినను నేడ్చినను నో జనములార!
పోకు పోఁకుఁడుర! వీర్యగియునందాఁక నో
విష వాయుసహిత దుర్వ్యాప్తులార!

ఆటుఁడాటుండు స్నేహముచూపెనేనిఁ బె
న్వత్తులులేని దీపంబులార!
జముఁడుచొచ్చెడుఁ గాలపాశములతోడ
నతులబలమైన మహిషవాహనముతోడఁ
బ్రబలతరరోషరుష్టులౌ భటులతోడ
నిల్లిదే కాచియున్నాఁడు బల్లహుండు.

(గాలినిఁ దాఁకిచూచి) బలే! వీవుమువీవుము. ఆఁగకు మాఁగకుము! సీరదేవా!

సీ. లేపినపిదప నాలాపంబుమాని భీ
కరముగా వారికిఁ గానుపించి
గాయంబొనర్పఁగాఁ గడఁగినతరువాత
నఱికివైవంగ మానకుము వేగ
దొసఁగు నిబ్బరముగాఁ దోఁపంగఁబలికి ప్రే
మింపకు మలనీతి మిడుకఁబోయి
నీపగ యొక్క సేర్నినిమీఁదనె యైన
సోమదేవునివీఁడఁ జూడఁబోకు
దారుణకృపాణ తీవ్రఘాతము నొనర్చి
యపునరావృత్తి యగునటు లాచరింపు
ప్రాణములఁబాసిపోవు దేహములనుండి
శిరములను బిట్టు తఱిగి తీసికొనిరమ్ము.

[తెరలోఁగలకలము]

బల్ల—అదిగోఁజప్పుడు ప్రారంభమయినది. ఇఁక నేను మాటలాడక వినవలయును. (ఆలకించును).

[మూఁగ సైగలు]

—వారు లేచి చూతురేమో! ఇరువురచప్పుడే విననగుచున్నది కాని మూఁగురచప్పుడు విన వచ్చుటలేదు. ఈలోపుగా నాతఁడు లేచి కలయఁబడఁడుకద! వారిద్దఱు. ఈతఁ డొకఁడు. ఇంత యనాత్మజ్ఞతగా నాతని నొక్కనినే పంపితినేమి? (అను, భావముల నభినయించుచుఁ గ్రోధ ముఖుఁడై పరువెత్తి నిలిచి) ఆఁ! తొందరవలదు. లేచినను గల్లుమత్తుచే నేమియు నొనర్పలేఁడు. (పరిక్రమించి ఆలకించి)

లేపఁబడినవాఁడును మాటలాడుటలేదే! ఏమి! గొంతు నొక్కియుండును. అదిగో! గోంద్రు వినఁబడుచున్నది. ఈ గోంద్రునకు రెండవవాఁడు లేవఁడుకదా! ఏమగునోకదా!
(అని ఆలకించుట యభినయించి)

ఈ గోంద్రు క్షీణమగుచున్నది. ఒకచోటనుండి యీశబ్దము వచ్చుటలేదు. అతఁడు తల వట్టి యీడ్వఁబడుచుండఁబోలు. (అని అభినయించి) ఈతఁడు సీరదేవుఁడే కాఁడుకదా!

(అని పరువెత్తి) అపద తటస్థించుచో గంట చప్పుడుచేయుమంటినిగదా (అని యభినయించి, పరిక్రమించి ఆలకించి)

మఱల బిగ్గఱగ గోంద్రు వినఁబడుచున్నది! ఈ గోంద్రు రెండవవానిది కాదుకదా! (కొంచెము సేపు నిశ్శబ్దత) కాదు. ఆధ్వనియు ఈధ్వనియు నొకటియే.

(ఆలకించి) కృశించిపోయినది. ఈతఁడు మరణించినాఁడు. ఇఁక సంశయము లేదు. ఈచప్పు డెవరిది? ఇది రెండవవాని గొంతుకవలె నున్నది. మత్తుచే నీపలుకు ఈడిగిల్లఁబడుచున్నది. (అని యభినయించును.)

[తెరలో గంటచప్పుడు వినఁబడును. బల్లహుఁడు పరుగిడును. సీరదేవుఁడు పరుగిడివచ్చి బల్లహునిఁ బట్టుకొని యావలికిఁ గొనివచ్చును.]

సీర—[రొఁజుచు] క్రూరముగాఁ బేర్నినివధించితిని. అంతలో సోమదేవభూపాలుఁడు లేచి కలవరించినాఁడు.

బల్ల—అయ్యయో యేల విడిచి వచ్చితివి? వడిగాఁ జెప్పుము.

సీర—[రొఁజును]

బల్ల—అలయికచే విడిచివచ్చితివా ?

సీర—[తలయూఁపును]

బల్ల — [తనలో] పేర్చిని బలదర్పములు శ్రుతపూర్వములు.
[పైకి] ఓయీ! నేనేఁగి యాతని శ్రమందించివచ్చెదను.

సీర — [తలయూఁపును]

[బల్లహుఁడు వడిగా నిష్క్రమించును]

సీర — [రోఁజుచు, కూలఁబడి కోసిన వెంట్రుకలు తీసి, సంతోషముతో] తొల్తటనే గుద్దు గ్రుక్కి చేతులఁగట్టితిఁ గాని లేకున్న నాకె చావు మూఁడియుండును.

సీ. కలుత్రావియున్న నబ్బలియుండు పుడమికిఁ
దిగియుంగఁబడియును దియుగఁబడియె
డొక్కలో మోఁకాల డొంకియు వెలకిలఁ
బడక డీకొంచు నాపైకి నెగసె
కాలితాపునకు డొంకక కేళ్ళు డొంకిన
వోలెఁ జొన్పి శిరంబు నేలఁ దూఁచె
నూఁచినలేచి నేనొరయుదెంచఁగ మత్తు
చేఁ దుళ్ళిపడి సొమ్మ చెందియుండె
సంత నా మొలలోనున్న చాయుధంబు
వెలుకుచును రెండుచేతులు నలికివాఁడ
గోండ్రుపెట్టిన వెంట్రుకల్ కోసి వడిగఁ
బాఱుతెంచితి నెట్లొ జీవంబు తాల్చి.

నాగుండియలు దడదడఁ గొట్టుకొనుచున్నవి. కొంచెము లేవను గాళ్ళు మల్లాడియగుచున్నవి. ఇంతయవస్థనూ బల్లహుఁ డనుభవింపవలసి వచ్చునేమో! ఆలకింతును. (ఆలకించుట నభినయించి) ఒక కొంచెమేనియు శబ్దము వినవచ్చుటలేదే! (సోన్మాదముగా లేచి)

ఉ. భారతసంగరాంతమునఁ బార్థసుతుం జంపఁగఁ బోవు ద్రౌణి, య
వ్వీరునకుం గసంబడుచు విక్రమ ముగ్రత నేర్పుగూబయున్
శూరత తెచ్చికోల్గఱపు శూలియు శక్తియు వీరు నల్వురుం
జేరుచు సోమదేవుపయిఁ జిందులుద్రొక్కుచు నుండ్రు గావుతన్.

(అని కూలఁబడి యాలకించును)

ఇల్లిదిగో! ఇటు వచ్చుశబ్దము వినవచ్చుచున్నది! (అని చూచును)

(బల్లహుఁడు నఱికిన సోమదేవుని తలతోఁ బ్రవేశించును.)

సీర—దేవా! జయము. జయము.

బల్ల—(సోన్మాదముగా)

ఉ. మత్తునఁ గన్నులన్ మొగిచి మంజులశయ్యబరుండి యెంతయున్
మిత్తికి మోమువాచికొని మింటికెంగంబగు నుత్తమాంగమున్
గత్తినిఁ గోసి తెచ్చితిని గాఢముదంబెసఁగంగఁ జూచితిన్
జెత్తను జేర్పఁగాఁదగు నిసీ! యిఁక దీనిఁ బరిత్యజించెదన్.

(అని విసరివైచును)

(సీరదేవునకేసి చూచి) ఓయీ! ఇఁకముందు చేయఁగాఁదగు పనులు పెక్కులు కలవు. పోదము లెమ్ము.

సీర—చిత్తము. (అని కష్టముతోఁ లేచును)

ఇరువురు నిష్క్రమింతురు.

ప్రథమాంకము.

ప్రవేశకము.

(ఇరువురు చేటులు ప్రవేశింతురు)

ప్రథమ—బల్లహుఁడు ఎంతనమ్మించి గొంతుకోశాఁడు? చేసిందికాక సేనలని ధ్వంసంచేసి పట్నంకొల్లకొట్టి మహారాణీ వారినికూడా పట్టుకోవడానికి పన్నుగడ వేశాఁడు

ద్వితీయ—'బలిమిచే పాలైనా తాగించలేము; చెలిమిచే విషమైనా తాగించచ్చు.' అని వినలా?

ప్రథమ—ఓరి పీఁడికడుపుకాల! తనపెళ్లాముకూడా చూలు మోస్తూఉండఁట. ఆవెణ్ణికూడా దేముఁడు ఈలానడిపిస్తాఁడులే.

ద్వితీయ—ప్రతిమచెప్పింది.—'ఎటుకదేవుఁడితో ఈసంగతి అంతా చెప్పి అక్కడ దాఁగి ఉంటానికివీలుచేయమని'

ప్రథమ—ఔను. మనం తొందరగావెళ్లాలి. లేకపోతే ఈ పట్నంనుంచి పోనియ్యకుండాను, పైవాళ్లుపట్నంలోకి రానియ్యకుండానూ, కాఁపలా చేస్తారని తెలిసింది.

ద్వితీయ—ఇదికూడానా!

ప్రథమ—ఔను. ఐతేపమిలే. మహారాణీగారు నిండుచూలాలు అవడంచేత ముందు ఎల్లాపోయి ఎల్లావస్తుందో అని ప్రతిమ కోటలోని మహాబిలంగుండా అరణ్యంలోకి తీసుకోపోయింది. వారికి ఇఁక ఆట్టేఇబ్బందిలేదు. బతికితే తెరువు దొరక్కపోతుందాయేమి? ఐంది ఐపోయ్యింది. ఇఁక ఎటుక

దేవుఁడు దాఁగిఉంటానికి ఏదో ఉపాయం చేస్తాఁడు. ఏలాగో పాడుబతుకు బతుకవచ్చు. తలపోయిన మొండెం ఉంటే యెంత ఉండకపోతే యెంత?

ద్వితీయ—ఆలా కాదు. ఈచూలు ఫలించి మొగకుఱ్ఱాఁడు పుట్టఁగూడదా? అతగాఁడు మళ్లీ రాజ్యం సంపాదించుకో కూడదా? ఏమోలే. ఈశ్వరచిద్విలాసం ఏలాఉంటుందో! దానికేమిగాని అసలు ఎఱుక దేవుఁడు చేరుస్తాఁడో చేర్చఁడో అదేసం దేహం.

ప్రథమ—ఇటువంటప్పుడు ఎంత కర్కోటకుఁడైనా కాఁపాడఁడా? ఆలాఐతే వాఁడు మనిషి.కాఁడన్నమాట.

ద్వితీయ—అదృష్టం ఎల్లాఉందో! కనుక్కుందాం పద!

ప్రథమ—ఔను. తొందరగా ఎఱుకుదేవుఁడి దర్శనం చేయాలి పద.

(నిష్క్రమణము.)

ద్వితీయాంకము

(ప్రతిమయు సిరియాలదేవియుఁ ప్రవేశింతురు.)

ప్రతిమ—అమ్మా! భాషాదాసుఁడు బాఁగుగా శిక్షించినను గ్రామ్యభాష నానోటబోరలునని భయపడుచుంటిని. శత్రులు దాన మనలఁగనిపట్టనోపుదురు. కావున మీరునన్నుఁ గాఁపాడుచుండవలయును.

సిరి—ఇంక నేమిమాటలాడిన నేమి? ఎఱుకదేవుని సాహ్యాము లేదుకదా!

ప్రతి— ఇంకను నాకాశపోవలేదు. మనము కోటదాఁటిచాల దూరము వచ్చినను మఱల నేఁగి మనమై కనుపట్టినచో నభయహస్త మీయఁగలఁ డనుకొందును.

[తెరలో]

ఉ. సంగరరంగమందు నతిసాహస ధైర్యబలంబులన్ జయిం
పంగను లేము దుర్జయుని బల్లహు; నింతియ కాక మేము చే
యంగల మేలు మీరు శరణార్థినులై యిటు వచ్చినారటం
చుంగథియింపకుండుటయె చుండటు కావున లేచిపోఁవుడా!

సిరి—(విని దిగులు నటించును).

ప్రతిమ—(కూలఁబడినట్లై)

గీ. కాలమా! యెంతయడియాస కనఁబఱిచితి?
ఐనదైపోవఁగాఁ దల నేని యొకట
దాఁచికోవీలులేదు దుర్దైవమకట
పాలనీబల్లులనుబట్టి పాఱవైచె.

(క్రోధముతో పత్తనపు వంకలఁజూచి)

సీ. వెఱఁగితి రేల? పెన్ వారితలల్ గల తోఁట
కూరవాఁగను గోటగోడలార!
నిలిచెద రేల? పెక్ దేహంబులంబోని
పొలుచు తలల్ వోలె బురుజులార!
కోటచుట్టును పెసంగుదు రేల? పాడుబొం
దల చందమునను గందకములార!
వరలుచుంటిరి యేల? పాఁతియుంబీఁకిన
గూటంబులంబోలెఁ గోటలార!

చెలఁగుదువిదేల తురకమసీదు నాఁగఁ
బాడుపాపిష్ఠి పురమ! దుష్పాపధరమ!
విఱిగి, తెగి, ప్రూఁడి, పడిపోయి, వికాతమగుచుఁ
బాడుపడిపోవఁజెల్లు నీపాటికెల్ల.

ఉ. కూలుఁడుకూలుఁడోక్క మొగిఁ గూఁకటివేఁటులతోడ మాడువుల్!
కాలుఁడుకాలుఁడిప్పుడ నగళ్ళులు! ప్రోదిపునాదితోడుతన్
గ్రూలుమిగ్రూలుమీ! కెసను మానవనాథుకులంబ! యెల్లయున్
గ్రీలుమిగ్రీలుమీ! పుడమి! వీనిపురంబును లో నిముడ్పుమీ!.

మ. అరరే! పుట్టినవాఁడవెట్లెటుక దేవా! పుట్టుపోకాలు! నీ
పురుషాకారము బూడెనుంగలియ! ఁబోపో! పాడుచండాలుఁడా!
శరణన్నన్ విడవాడు పాతకివి నీచా! నిన్నునుంబోలి యీ
భరతాఖ్యంబగు ఖండమందునను నెవ్వాఁడేని జన్మించెనే?

ఇంక నీవు బ్రదికియుండుచో నీకులజులంద ఱిట్టివారే కాఁగలరు. ఇఁక నట్టి భీరువుల యుత్పత్తి లేకుండుకొఱకు నీవు చావుము. లేదేని,

క. వంధ్యత్వము నీభార్యకు
వింధ్యమువలె నడ్డుపాటు వెక్కసముగ రాఁ
గం ధ్యానించెదఁ బ్రాతః
సంధ్యల నధిదైవతముల సద్భక్తి మెయిన్.

సిరి—ఓయీ! 'కసిపోక మసిపూసికొనుట యేటికి? మన దురదృష్టమునే నిందించుకొనుట లగ్గు. ఈతఁడు మనకు ఉపకృతియె చేసినాఁడు.

గీ. వ్యాఘ్రజిహ్వాగ్రమునకంద కవలజాతి
కటికవానికి నందదుకాదె గోవు

కాతరిల్లినవాఁడిట్లు కడకుఁదోలు
నింతియేచాలు నుపకారమిదె తలంప.

(ఆకసముదిక్కు మొగంబై) అయ్యా! ఆలకింపుఁడు.

గీ. గోవుకూడను వవ్వానితావుఁ జేరి
యాపదలపాలుచేయద యదియడంగు
నొండె; నెట్లేని జీవించునొండె; భీతి
కలద యాగోవు త్రొక్కద వాని నేల.

(ప్రతిమతో) రమ్మా. ఈతని నేలదాఁటి జీవింతమొండె; లేదొండె; వడిగా రమ్మా. (అని నడచును)

ప్రతి—(వెంబడించుచు)

[తనలో] ఎటుక దేవుఁడికి ఉపద్రవం లేకుండా చేయడానికి ఈమె యెంతవడిగా సాగుతూంది. అలవాటు లేని యీమె కాళ్లు చాలా నొస్తున్నయి. ధైర్యంపోయిన నాకు ఈమె చాలా ధైర్యం తెస్తూంది. ఈలాగే నిండుచూలాలైన బల్లహుని రాణినికూడా యీశ్వరుఁడు ఎప్పుడు నడిపిస్తాఁడో కదా!

సిరి—ఆ కానంబడు నలుపు ఏమి? (వ్రేలితోఁ జూపును).

ప్రతి—(విడివిడిగా నిర్దేశించి) అది హిడింబాశ్రమము. అల్లది అనుమకొండ.

సిరి—మనమెచటికేఁగుదము?

ప్రతి—అనుమకొండకేఁగుచో మన కాశ్రయము దొరకఁగలదు.

సిరి—(అధైర్యముతో) మనకింకను ఆశ్రయమా? ఎటుక దేవుఁడే భయపడఁగా నింకొకఁ డెవఁ డాశ్రయమీయఁ గలఁడు?

ప్రతి—అమ్మా! అటులనఁదగదు. ఈ యనుమకొండయందు సకలనిగమములయం దధీతియు, వశీకృతసకలరాజన్యుండును, కరుణాలయుండును అగు నొక బ్రాహ్మణుఁడు కలఁడు. ఆతఁడు మనకాశ్రయమీయను దనను రక్షించికొనను సమర్థుఁడు.

సిరి—(పెదవి విఱిచి) చతురంగబలసమేతుఁడే భయపడఁగా శ్రోత్రియుఁడగు బ్రాహ్మణుఁ డేమిచేయఁగలఁడు?

ప్రతి—అటులుకాదు. రాజసుండగు రాజెక్కడ? శాంతుండగు బ్రాహ్మణుఁడెక్కడ?

శా. నిండున్ నిండుసమాధిఁ జిత్సుఖసుసందిగ్ధంపు డెందంబునం
దుండున్ వాక్పరిశుద్ధి నిత్యకృతకర్మోపాసనం జేసి వి
ప్రుండే రక్షణసేయఁగాఁగలఁ డటుల్ భూపాలుఁ డెంతే సమ
ర్థుండైనన్ శరణార్థిఁ గావఁగ నశక్తుండౌను ముమ్మాటికిన్.

సిరి—ఆఁ.? కల్పన మితిమీఱుచున్నది. ఆతఁడు శక్తుఁడే కానిమ్ము. ఇఁక మన మొకని పంచకేల చేరవలయును? (ఆవేశముతో)

ఉ. బల్లహుఁ బంపుచే నెవరువచ్చిననేనియు నుంతయేని భీ
తిల్లను రాణివాసములు తీయక తాల్చెదు కత్తిచేత నా
ప్రల్లదునీలుగం బొడుతుఁ గ్రమ్మతి యీల్గుదు నొండె నింక నే
నొల్లను నొండ్లపంచలను నోరిమి దూరి వసించు చందముల్.

ప్రతి—అమ్మా! బ్రాహ్మణాశ్రయము నింద్యముకాదు. అది యట్లుండఁ బరాక్రమించుచో గర్భహనన పాతకమునకుఁ దావీయవలసివచ్చును. కావున మాధవభట్టారకుని దర్శనము మన కావశ్యకము.

సిరి—(ఆలోచించి) సరియె. దారి తీయుము.

(ఇరువురును బరిక్రమింతురు)

ప్రతి—(తొట్రుపాటుతో) పాదవిన్యాసధ్వని వినఁగుచున్నది!

సిరి—(ఆవేగముతో) ఏమి? (కత్తిపెఱుక నుంకించును)

(తెరలో)

ఉ. క్రొత్తమనుష్యులేరయిన రోయుచు వచ్చువిధంబు తోఁచినన్
మెత్తఁదనంబులేక కలమేరకుఁ జాలఁబరీక్ష సేయు దు
ర్వృత్తుఁడు బల్లహాఁడు సెలవిచ్చినయట్లు పురాకుపుణ్యై మా
సత్తరువాశ్రయం బిడును జయ్యనఁబోవుఁడు పారదేశికుల్!

సిరి—(మెల్లఁగా) ఈమాయోపాయముకూడ బల్లహునిది కాదుకదా! (మేలిముసుఁగు వైచికొనును)

ప్రతి—(మెల్లఁగా) అయియుండదు. ఈసత్తరువు మాధవభట్టారకునిది. అందు బల్లహుని మాయకుఁ దావుండదు.

(సుబ్రహ్మణ్యుఁడు ప్రవేశించి)

సు—(ఉ. 'క్రొత్త.........అనుపద్యమును మఱలఁ జదువును.)

ప్రతి—అయ్యా! ఆసత్తరువును మాకుఁ జూపఁగలరా?

(తెరలో)

సుబ్రహ్మణ్యుఁడా సుబ్రహ్మణ్యుఁడా! క్రొత్తవా రెవరైన నున్నచో వడిగాఁ బ్రవేశపెట్టుము. వంట చేయువారు తొందరపడుచున్నారు.

సుబ్ర—అమ్మా! ఈలాగు రండు. ఈలాగు రండు.

(మూఁవురును గొంతపరిక్రమింతురు.)

(మాధవభట్టు విధుశేఖరులు ప్రవేశింతురు.)

ప్రతి—అయ్యా! మాకు సత్తరువుతో నంతగాఁ బనిలేదు. మాధవభట్టారకులవారి గృహముఁ జూపించి పుణ్యము కట్టుకొనుఁడు.

సుబ్ర—వీరే గురుచరణులు.

ప్రతి—ఆచార్యదేవా! నమస్కారము. (అని నమస్కరించును)

మాధ—(ఆశీర్వదించి, తనలో) వీరు కులకాంతలవలెనున్నారు. బల్లహునియాజ్ఞ క్రూరముగానున్నది కావునఁ గొంచెము తొందరింతును (పైకి) అమ్మా! మీరువడిగా రావలయుదురు. (సుబ్రహ్మణ్యునితో) ఓయీ! వీరిని సత్రమునఁ గాక మనయింటఁ బ్రవేశపెట్టుము.

సుబ్ర—చిత్తము. (స్త్రీలతో) అమ్మా! ఇటువిచ్చేయుఁడు.

ప్రతి—అయ్యా! భయగ్రస్తలకు గృహప్రవేశమేల?

మాధ—భయము పోవుటకే.

ప్రతి—గృహప్రవేశమాత్రమునఁ బోవునా?

మాధ—(తనలో) వీరుకులకాంతలు. నిస్సహాయలు. సోమదేవభూపాలుని రాణివాసమునవారేమోయని తోఁచెడిని. ఇతరలయినను దగినంత భయకారణములేక పురుష సాహాయ్యమునుగూడ లేక యిట్లొంటరులయిరారు. అగుఁగాక. వీరికభయమిచ్చుటకన్న గొప్పయుపకృతి యేమి

యుండును? (పైకి) అమ్మా! మీకు భయములేదు. నిర్భయముగా నాగృహముఁ బ్రవేశింపుఁడు.

ప్రతి—బ్రాహ్మణవాక్యమువింటిని. ఇఁక మీరు మాభీతినిఁ బోఁగొట్టినను బోఁగొట్టకున్నను సరియు.

మాధ—సుబ్రహ్మణ్యా! వీరిని మీయాచార్యకుఁ జూపుము లోనికిఁదీసికొనిచనుము.

సుబ—చిత్తము (స్త్రీలకేసి) అమ్మా! ఇటువిచ్చేయుఁడు.

విధు—(ప్రతిమతో) అమ్మా! మీకు సందియమువలదు. మీకెవరివలన భీతి?

ప్రతి—కారణము చెప్పచో మీరును సందేహింతురేమో!

విధు—అటుకాదు. వినుఁడు.

శా. సందేహంబనుమాటలేదు వినుఁడా! సంపూర్ణమౌ కారణం
బుం దెల్పందగు మిమ్ముఁ జోరుఁడెవఁడే మోసంబుపాటించుచుకా
బందీభూతలఁజేయ నెంచెనో! జనోపాయంబపాయంబులం
జెందంగాఁదగు రాజవిప్లవమునం జిక్కేమి వాటిల్లెనో!

ప్రతి—దానికి మీరు సందేహింపరు.

మాధ—(తనలో) ఈమాటవలన వీరు సోమదేవభూపాలుని రాణివాసమని తోఁచుచున్నది.

విధు—మీరు సోమదేవభూపాలుని రాణివాసమనుకొందును.

సిరి—(విచారము నటించును)

విధు—(ఆవేశముతో)

సీ. భాలలోచనమహా భాలసీమలనుండి
చిచ్చుఱకన్నె విచ్చేసెనేని

ప్రళయమహాబ్ధి గర్భప్రదేశమునుండి
బడబానలంబె తా వచ్చెనేని
యమరాజమహిత వాహద్విపద్రైవేయ
ఘంటాధ్వనులు మ్రోయఁగడఁగనేని
పాకశాసనహస్త పర్యంతముననుండి
వజ్రంబె తానెత్తి వచ్చెనేని
సకలసామంతభూపాల సంఘములను
జేర్చుకొని బల్లహుండు తాఁ బేర్చెనేని
ఎల్లలోకంబులును నెదురేచునేని
యంతరాయంబు గల్పించి యాఁగువాఁడ.

ప్రతి—అయ్యా! మీరే వాక్రుచ్చితిరి, బల్లహుఁడే భయకారణము.

మాధ—(తనలో) ప్రమాదముచే నింతవట్టుసంభాషణ మీడిగిలఁబడినది. (పైకి) సుబ్రహ్మణ్యా! వెంటనే వీరల మీయాచార్యకుఁ జూపింపుము. సత్వరము తీసికొని చనుము.

సుబ—చిత్తము. (స్త్రీలతో) అమ్మా! ఇటులు దారి, ఇటులు దారి.

(ప్రతిమ, సిరిమాలదేవి, సుబ్రహ్మణ్యుఁడును నిష్క్రమింతురు)

మాధ—విధుశేఖరా! చూచితివా! ప్రమాదముచే సంభాషణ పొడవైనది. ఎల్లర యీప్సితార్థంబు లొసంగు కల్పలత మనల నభ్యర్థింపఁ జనుదెంచినది. బల్లహునివలన నపాయమేమియు రాకుండఁ గాఁపాడవలయుఁ గదా!

విధు—అగును.

మాధ—(చెవిలో రహస్యము చెప్పును)

విధు—(తలయూఁపి) ఈయాలోచన సరిగానున్నది.

[తెరలో]

ఉ. ఆలమునందు బల్లహామహావిభుచేఁబడె సోమదేవభూ
పాలుఁడు వాణిదేవి తనపత్తనపున్ దరినుండి యేడకో
తాళకపాటిపోయెడిని దానినిఁబట్టుఁడి ! యగ్రహారముల్
నాలుగు పారితోషికమనంతరమందున మీరుపొందుఁడీ.

ఏమనుచున్నారు ! ఏమనుచున్నారు !

మాధ—పాపముశమించుఁగాక. ఆలమునందఁట ! బల్లహుని చేనఁట ! సోమదేవభూపాలుఁడు పడెనఁట.

(తెరలో మఱల నాపద్యము)

మాధ—విధుశేఖరా ! చూచితివా ! వేఁగులవాఁడుకాఁబోలు మొఱఁగుచున్నాఁడు. అనంతరకరణీయమునకు నీవు కడంగుము. నీమార్గంబులు శుభంబులగుఁగాక !

విధు—మీయాశీస్సు వృథాకాదు. (నిష్క్రమించును)

(సైంహికేయుఁడు ప్రవేశించును)

సైంహి—అయ్యా ? సిరియాలదేవి మీకెవరికైనఁ గానుపించినదా ? ('ఆలమునందు' అనుపద్యమును మఱలఁ జదివి) ఏమనుచున్నారు ! ఎవరును బ్రత్యుత్తరమీయరేమి ? ఆమెకు గుఱుతులఁజెప్పెద వినుఁడు.

సీ. గొడిగరానేలల నడచివచ్చుటచేతఁ
పాదపద్మంబెఱ్ఱఁబాఱియుండు

వెంట నెవ్వారేని వెంబడింతురటంచు
గుండెలు తటతటం గొట్టుకొనును
ఐశ్వర్యమంతయు నడుగంటుటం జేసి
మెయిదీఁగయందున మెఱుఁగుతఱుఁగు
తనచరిత్రమ్ము స్వేతరులెఱుంగకయుండ
వేఱువేసముతోడ వెలయనోపు
ఎంత మాటిన మెయియందు నించుకంత
రాచపోలికి కనిపట్టరాకపోదు
ఆ మెసిరియాలదేవి యంచరసి వేగఁ
బట్టియిండతిలాభమ్ము కట్టుకొండు.

(సుబ్రహ్మణ్యుఁడు ప్రవేశించును)

సుబ్ర—(మాధవభట్టుంజూచి) అయ్యా! సత్త్రువులోని కొక క్రొత్తయాఁడుది వచ్చినది. తమ నెలవున దాఁగియుండఁగోరి మిమ్ము శరణు వేఁడుచున్నది.

మాధ— ఏమది? ఎవరా క్రొత్తవారు? ఇచటికిఁ దోడికొని రమ్ము.

సుబ్ర—ఆజ్ఞ నిర్వర్తింతును. (నిష్క్రమించును)

సైంహి—అయ్యా! సోమదేవభూపాలపట్టమహిషి పలాయితయై పోయినది. ఆమెయే యీమెయగుచో మీకు నాలుగగ్రహారములు కానుకయిప్పించెదను.

మా—నాలుగగ్రహారములే! ఎటులు? నిక్కువమేనా?

సైంహి—(జందెముపట్టుకొని) గాయత్రితోడు. బల్లహామహారాజుగా రిటుల సెలవిచ్చినారు.

మా—ఓయీ! సత్రము వేయలేక చచ్చిపోవుచున్నాను. సత్యమా? అసత్యమా?

సైంహి—(తనలో) ఈతఁడు లుబ్ధుఁడయినటులు కానఁబడుచున్నాఁడు. చెప్పకుఁగాక. (పైకి) నిక్కువము. నిక్కువము. మిమ్ముల మహారాజునకుఁ జూపించి యింక నెక్కుడుబహుమతి చేయింపఁగలను.

(సిరియాలదేవి వేషముతో ముసుఁగువెట్టుకొని విధుశేఖరుఁడును, సుబ్రహ్మణ్యుఁడును ప్రవేశింతురు)

సుబ్ర—అమ్మా! వీరే మా గురుచరణులు. (అని మాయా సిరియాలదేవికిఁ జూపును.)

మాయాసి—అయ్యా! శరణమునకై వచ్చితిని. రక్షింపవలయును. (అని పాదములపైఁ బడును.)

(మాధవభట్టు బ్రాహ్మణునకేసి చూచును. సైంహికేయుఁడు కన్నుగిలుపును. మాధవభట్టు తలత్రిప్పును)

మాయా—అయ్యా! శరణంటిని. కాఁపాడుఁడు.

మాధ—అమ్మా! మేము కొబ్బరిపాకలలో నివసించు బ్రాహ్మణశ్రోత్రియులము. మేమేమి శరణమీయఁగలము? ఐనను మీసంగతి తెలియనిది ఏమిచెప్పను వలనుకాదు కదా!

మాయా—(నిర్వేదముతో) అయ్యా! నాకు నాలుక రాకున్నయది. నే నొకానొకపుడు శరణార్థుల రక్షించుదానను. ఇపుడు శరణార్థినిని. నాపేరు సిరియాల—

(అని చెప్పఁబోవుచుండఁగా సైంహికేయుఁడు పట్టుకొనఁబోవును. మాధవభట్టు అడ్డగించును. మాయాసిరి-తొట్రుపడును.)

మాయా—అయ్యా! ఎవరో నాకు ఉద్వేగము గలిగింపఁబోవునటులు తోఁచుచున్నది. శరణంటిని. ఇదిమూఁడవమాఱు. సర్వము మీ యధీనము. శరణన్నవారిఁ గాఁపాడనిచో వచ్చు పాతకము మీ రెఱుఁగనిదికాదు.

మాధ—అమ్మా! తలకుఁ దగనిబరువు నేను మోయలేను. బల్లహుఁడు మిమ్ముఁగొనిపోవ నొకసేననిచ్చియొక బ్రాహ్మణునిఁబంపినాఁడు. మిమ్ము నేను కాఁపాడలేను. నన్ను మోమోటపెట్టవలదు. నేను మీతోఁగూడ నటకువచ్చి దిగఁబెట్టిరాఁగలను. ఇదియే నాచేయుసాయము.

(మాయాసిరియాలదేవి తొట్రుపాటుతోఁ బాఱిపోవనుంకించును. బ్రాహ్మణుఁడు కరతాళముచేయును. భటులు శిబిక గొనివచ్చి మాయాసిరియాలదేవిని బలాత్కారముగాఁబట్టుకొని యందెక్కించి మోసికొనిపోవుదురు.)

సైంహి—అయ్యా! మీరు గొప్పమేలుచేసితిరి. మీరును నాతోడఁజనుదెండు.

మాధ—అయ్యా! నేను గ్రహము చక్కఁబెట్టుకొనిగాని రావీలులేదు. తేపట బయలుదేరి మిమ్ములఁ గలిసికొందును. మీరుముందు నడువవలయుననుకొందును. నేనచటికివచ్చిన మఱువరుకదా!

సైంహి—అయ్యా! ఎంత తేలిక చేసితిరి? మాయుపాధ్యాయుఁడు కూడ నెన్నఁడు నన్నింత చులక చేయలేదు. తప్పక త్రేపు విజయంచేయుఁడు.

మాధ—మంచిది.

(సైంహికేయుఁడు నిష్క్రమించును)

మాధ—అనంతర కరణీయమునకు నేనును గడంగెదను. నేఁడో త్రేపో ప్రసవింపఁగల సిరియాలదేవి నిచటఁ గాఁపాడవలయును. అచట విధుశేఖరునివద్ద మృతపిండము నొకటి తెచ్చి పాఱవైవవలయును. నాశిష్యులతోఁగూడ నీకార్యము సమర్థింపఁబోయెదను. ఈశ్వరుఁడే శరణము.

(నిష్క్రమించును.)

ద్వితీయాంకము.

ప్రవేశకము.

(ఒక పారావాఁడు ప్రవేశించును)

పారా—ఇప్పుడు కొలువు మహాకష్టమైపోయింది. 'సిరియాల దేవి కొడుకును కని చచ్చిపోయింది' అని దివాణంలో మాఱుమోఁగినతర్వాత తప్పించుకొపోయిందని పుకారు పుట్టింది. ఏమిటో ఇది మాయగావుంది. తరువాత మాధవభట్టుగార్ని కొట్లోపెట్టాక మాపని అతలాకుతలం ఐపోతూంది. పెతి అజ్ఞైవెఱ్ఱిపాట్లకీ గీఁట్లు గీసేయంత్రాన్ని లాగుతూఉండకపోతే జరిమానాలు ఎక్కువైపోయాయి. (చూచి) అదుగో! వుల్లఁడులాగా ఉన్నాఁడు. మహావడిగ్గా పోతున్నాఁడు. పిలుస్తాను. ఏమోయ్!

(వుల్లఁడు ప్రవేశించును)

వుల్ల—నీపారాగడియ ఐపోయిందికాఁబోలు, తీరికగా కూచున్నావు.

పాలా—ఐపోతేమటుకు తీరికవేమిపడిసింది?

వుల్ల—నీవూ అలాఅంటే ఆశకు మితిలేదన్నమాట. నేను మాయింటిదాన్ని చూసివస్తామంటే వీలులేకుండా ఉంది. నాగడియకు ఇంకేవళ్ళైనా జతిమాలుకుంటే ఎవ్వఁడూ ఒప్పుకోడంలేదు. 'కత్తిమీఁదసామ'ని. దేవుఁడా! ఈ పని మానుకుందామంటే కడుపు కోసుకోవాలి. ఓయి వెంగఁడా! అన్నా! బాబూ! నీకాళ్ళు పట్టుకుంటా! నీవు

ఏమియ్యమంటే అదిస్తా. ఈవేళ నా అఱగడియకూడా కొంచెం నీవు పారాచేస్తే నన్ను బతికించినట్టు.

అని కాళ్ళు పట్టుకొనును)

వెంగ—ఓయ్! ఆఁడదానిమీఁదికి బుద్ధిపాటితే తిప్పుకోడం ఎవఁడితరం? పాపం నీసంగతిచూస్తే చిత్రంగావుంది. కాని నాకూ అటువంటిపనేవుంది. మాయింటికాఁడ యిదురయ్య అనే యేదాంతి ఉన్నాఁడే ఆయన్ని బతిమాలుకుంటా నీకోసం. ఆయన మాంవొడ్డయేదాంతి. పొద్దూఁకులు ఆయనతోటే కాలచ్ఛేపం. ఆయన ఇటుమంటి కక్కుర్తి వొస్తే అడ్డుకుంటాఁడు. ఆయన వొచ్చిందగ్గిర్నుంచీ నాకు చేసే ఉపకారాలిన్నన్ని కావు. మళ్ళీ మాయింట్లో మంచీ లయినా పుచ్చుకోఁడు.

వుల్ల—తమాసాగానేవుంది. ఆయనగుఱించి అంధఱూ అల్లాగే చెప్పుకుంటారు. పోయి ఆయనకాళ్ళు పట్టుకుందాంపా. నన్ను ఇయ్యాల రచ్ఛించు.

వెంగ—సరే. మంచిదిపా. మహాగుటకలు మింగుతున్నావు.

వుల్ల—ఇంకోగడియే మద్దె యెవధానం. వడిగాపా.

(నిష్క్రమణము)

తృతీయాంకము.

స్థలము—కారాగృహము.

(చేతులకుఁ గాలులకు గొలుసులు కట్టఁబడి తాళములును వైవఁబడి మాధవభట్టు కూరుచుండును. విధుశేఖరుఁడు పారాయిచ్చుచుండును)

మాధ—నాయనా! ఈమాటలసందున యంత్రములాగుట మఱవకుము.

విధు—మఱవను. (అనియంత్రములాగి) ఈతాళములకు సరిపోవు తాళపుఁజెవులను జేయింపవలయును. ఇదే యామదము. ఇదేమైనను. దీనింతో ముద్దరవైచి తీసికొనిపోవుదును. (అని సమీపించి అటులొనర్చి)

ఉ. దిమ్మలు దిద్దుచందమునఁ దీరికనంబడె లోని మేకు తాఁ
గమ్మినిఁదీసినట్టులను గానఁగఁబట్టె నవాంతరంపుఁ జం
దమ్ములు సర్వముం గలిపి దర్పణమందున వాత్తుకొన్న రూ
పమ్ములవోలె నేర్పడియె బాఁగు సమస్తముఁ కీఁదఁ జాలుదుణ॥

(పెదవి విఱిచి) శతకోటిదరిద్రములకు అనంతకోటిఉపాయములు.

మాధ—యంత్రము లాగుము.

విధు—(లాగి) తాతపాదా! ఎన్ని యేండ్లాయెనో యీపారావాంద్ర చెలిమి సంపాదింప మొదలిడి! నేఁటికి వీలుచిక్కినది. జేపటికి విశృంఖలతరాఁగలదు. ఎట్లందురా? జేపు కూడ ఆ వుల్లఁడురాఁడు. జేపటివంతునకు నేనెవచ్చెదను. తాళపుఁజెవులు తెచ్చెదను.

మాధ—యంత్రములాగుము. (విధు-లాగును) ఇది యంత గొప్పపనికాదు. బల్లహాదుర్మనః పేటి కాకుంచికల సంపాదింపవలయును.

విధు—అగును. ఇవి అందులకుఁగూడ నుపకుంచికలు.

మాధ—నీవు ప్రసవించితివని వచియించిన సమయమునకు సరిగాఁగలిగిన బల్లహుని శిశువగు సూర్యదేవుని విషయముఁగూర్చి లోకు లేమనుకొనుచున్నారు?

విధు—మీరు నాకడనుంచిన మృతపిండమునుదన భార్యవద్దను దనకొడుకును నావద్దను బెట్టి బల్లహుఁడే మోసపోయినాఁడు. లోకులు బల్లహుఁడును నన్నునిక్కమముగా సిరియాలదేవియనియే భావించినారు. (యంత్రములాగి) సూర్యదేవుఁడు సిరియాలదేవి కొడుకని లోకులకుఁగలిగిన విశ్వాసమును సిరియాలదేవి నిక్కపుఁ గొడుకగు మాధవవర్మ కూడఁబోఁగొట్టలేఁడు.

మాధ—మంచిది. మంచిది. ఈవిషయమే యాతనిఁజంపితీరునది. ఔఁగాక. సిరియాలదేవీ మాధవవర్మలు దుర్భేద్యులుగా నున్నారా?

విధు—వారిని సుబ్రహ్మణ్యాదులు మిగుల జాగరూకులై కాఁపాడుచున్నారు. (యంత్రము లాగును)

మాధ—వినుము.

శా. కారాగారమునందు జీవము చనుంగా కట్టులో బల్లహుం
డే రాకాసిబలెం బయింబడి వడిన్ హింసించుఁగా కింక నీ
కేరీతిన్ జెయిఁబోయఁగాఁదగినచో దెప్పెంచనా నేనిరూఁ
వారిన్ బల్లహుఁ డించుకే నెఱుఁగకుండం జేయుమీ! పుత్త్రుఁడా!

విధు—(యంత్రములాగి తనలో) అమంగళము శాంతించుఁగాక. (పైకి) తాతపాదా!

క. ఎందులకీ యారంభము
ముందరఁ జెనుబలిమితోడఁ బూనంబడెనో
యందులకా యారంభం
బిందులఁ దుదిదాఁక నిర్వహింపంబడెడుఁ గా,

ఇచట శంక కవకాశము లేదు. (యంత్రములాగి) జేపటితో మన నిగళములు నిశ్శంకముగా నూడిపోఁగలవు. ఆపైని గార్యసిద్ధియే తరువాయి.

మాధ—ఇంకి సికు వేళ యెంత మిగిలియున్నదో యిసుక గడియారము చూడుము.

విధు—(తలవాలిచి చూచి యంత్రము లాగి) సమీపించినది.

మాధ—నితరువాతఁ బారాయిచ్చువాఁడు వాకిటఁ బరుండి యుండును. దీపము తగ్గించి నీరూపు ఆతనికిఁ గానరాకుండునటులు చూచుకొని యాతని లేపి మఱివెళ్ళుము.

విధు—ఇచటివిధులన్నియు బాగుగాఁ దెలిసికొనియే (యంత్రము లాగి) వచ్చితిని. అన్నియు సక్రమముగా నిర్వర్తించెదను.

మాధ—మంచిది. మఱల గడియారము చూడుము.

విధు—(చూచి) ఆసన్నమయినది. (కొంతెత్తి బిగ్గరగా)

గేయము.

దొంగలొస్తుంటారు జాగర్తా - దొరలూవొస్తుంటారు జాగర్తా.
యంత్రమూలాగాలి జాగర్తా - యానమూచేయాలి జాగర్తా
(అని యంత్రము లాగును)

తంత్రమూ చేయాలి జాగర్తా - తప్పించుకోవాలి జాగర్తా.
మాదవుఁడొస్తాఁడు జాగర్తా - మాపాలిదేవుఁడూ జాగర్తా.
ఓహోయ్- ఓహోయ్- ఓహోయ్- లేవాలి- రావాలి.

(అని నగారా మ్రోఁగించి వాకిటికిఁ జని దీపము తగ్గించును.)

(పారావాడు కనులు నులుముకొనుచు లేచి)

పారా—అబ్బా కుఱ్ఱకాఱుకు గోలఅంటేఇష్టం. వాళ్ల ప్రాణాలు శాంతికంటె కంగారులో తొంగుంటయ్. (విధుశేఖరునకేసిచూచి) ఓరి వుల్లఁడా! నీకింకా సిన్నతనం పోలేదురా! మాధవభట్లోరి సంగతి నీవంటి ఉడుకురక్తానికి ఏమిటి తెలుస్తుంది? సరే! నీపనినీవుచేసొ్కని డోల్ బజాయించావు. ఇంకా గోలచెయ్యక. పో.పో. నేను ఆయనదగ్గఱ కూకుంటే ఆశ్రమంలో కూకున్నట్టు కూకుంటా. పో.పో.

(విధుశేఖరుఁడు నిష్క్రమించును)

పారా—(లోనికిఁజని నమస్కరించును)

మాధ—(ఆశీర్వదించును)

(పారావాఁడు అటుఇటు పారాయిచ్చుచు యంత్రములాగుచు)

పారా—అయ్యా! చుక్కపొడిచింది. వుల్లఁడులాంటి నడింకాఱు పారావాళ్లుచేసేగోలకు మీకునిదరట్టదు. ఇఁకమీారు కొంచెం నిదిరించే ఉపాయంచూడండి. నేను ఆట్టేకంగాలీ లేకుండా పారాయిస్తాను.

మాధ—ఏలొకో నేఁడు నిదురపట్టుటలేదు.

పారా—ఆలాఐతే ఒహాటి అడుగుదామనుకుంటుండాను. మనుష్యుఁడి జీవితాన్ని గుఱించి మల్లొకొంచెం చెప్పాలి.

మాధ—సరియకాని నాసంభాషణలో నీవు యంత్రములాగు
ట మఱవకుము.

పారా—చిత్తము (లాగును)

మాధ—

సీ. మహిలోన మానవు మనుగడయూహింపఁ
గా నొక పెద్ద సాలీని గూఁడు
ఆత్మనిర్గోవ్యాలంబు గాదారములనుండి
ప్రసరించి కదలు చొప్పుఱచుచుండు
తాఁదెచ్చికొన్న చేఁతలఁబొసంగిన కర్మ
ఫలము సాఁబరఁగు నీఁగల గ్రసించి
తాఱుమాఱయి తుదిదాఁక నూఱటలేక
తనకు నిత్యత్వంబు తారసింపఁ
గట్టుకొను గూఁటి యేర్పాటుఁ గాంచలేక
యూర్పు నిట్టూర్పులనియెడు హోరుగాలి
చేతఁ ద్రెవ్వంగఁబడి పునస్సృష్టిచక్ర
మంద నిచ్చలు దిరుగాడుచుండు.

తెలిసినదా?

పారా—(లాగి) చిత్తం. నాకు అడగడానికి అతికారం ఉంటే
ఒక్కమాటడుగుతాను. సెలవిస్తారా ?

మాధ—అయ్యో ! జ్ఞానమెంతకఱవైపోయినది ? ఓయీ !

ఉ. నీరును గాలి యాకసము నిత్యముకావలె నెల్లవారి క
వ్వారిగ, నట్టితీరునను బాఁపన కోమటి రాచరెడ్ల క
వ్వారికిఁగూడ జ్ఞానములవశ్యముకావలెఁ, దన్నుఁజెప్పఁగాఁ
గోరకయుండెనేనియును గోవిదుఁడెంచి వచింపఁగావలెన్.

జ్ఞానమునకు ఒకానొక బ్రాహ్మణుఁడును నధికారి కాకపోవచ్చును. నామతమున బ్రాహ్మణత్వమన వంశపారంపర్యముగా వచ్చునది కాదు ; జ్ఞానముఁజేసి వచ్చునది యీ పదవి.

పారా—(యంత్రములాగి) అయ్యా ! అయ్యా ! నన్నెక్కువలోకి తీసుకోపోతున్నారు. జాతి పడిపోతా.

మాధ—పొరపాటు. బ్రాహ్మణత్వములేక 'మేము బ్రాహ్మణుల' మనుకొనువారె జాతిపడుదురు. నినుఁబోలువారలఁ బైకినెట్టవలయు సమయమిది.

ఉ. దేశమునెల్ల 'విప్రులయధీనము జ్ఞానమ'టన్నపిచ్చియా
దేశము పాడుచేసినది దీనిప్రచారము దేవదేవసం
దేశముఁగూడి యాత్మపటుదివ్యకళామయజీవకోటివా
రాశితరంగనీరకణరంగములందున మాఱుమ్రోఁగుతన్.

సజాతీయుఁడవగు నో జీవీ !

చ. పరిణతిచేతనో యెటులొ పర్యవసన్నతఁ జెందినట్టి యీ
శ్వరుఁడను భూరిభూజమునఁ బండినపండులు కారె జీవు ? లీ
శ్వరుఁడను పూవుఁదాల వెదజల్లెడు తావులు కారె జీవు ? లీ
శ్వరుఁడను తల్లి యీను పసిపాపలు జీవులు కారె? చూడుమీ.

ఇపుడిట్టి దృష్టి నిష్ఠించి చూచునెడ,

ఉ. వైరములేద యించుకయు వర్ణవిభాగములేద సాంఘికా
చారములేద యెందు ననుచారములే దల యాత్మకందు నీ
తీరులు సాంఘికుల్ తటినిఁ దెత్తురు సూర్తురు, కాలధూములున్
నేరుపుచుండు మార్పుల ననేకములూసరవెల్లి పోలికన్.

శూద్రాదులకు జ్ఞానాధికారములేదని ఛాందసులందురు కాని యోగ్యులగువారికి యాజ్ఞవల్క్యాదులు అనుగ్రహము చూపినారు.

గీ. ఎల్లజాతులవారికి నిష్టరీతి
సరిగ నుపయోగపడనట్టి జ్ఞానమేల ?
ఎల్లమతములవారికి నిష్టరీతిఁ
దగి యుపాసింపఁగారాని దైవమేల ?

ఎంతబలము అంతబరువు మోయఁగలిగినటులు ఎంత బుద్ధి అంతజ్ఞానమున కర్హమగును. బుద్ధిలో భేదముకలదు గాని జ్ఞానమున లేదు. బుద్ధి పరిపక్వమగుచో జ్ఞానమున కర్హమగును. అంతియకాని జ్ఞానమునెడ వర్ణ విభాగము లేదు. అట్లనియుండఱును ఏకమగుటయుఁ బొసఁగనిపని. కూడనిపనియు. ఏలందువో?

శా. మాంసాహారము మద్యపానము కళామాత్సర్యమున్ జీవవి
ధ్వంసంబున్ విడనాడువారలకునున్ దద్రీతికిన్ వేఱుగా
హింసాపాత్రములైనవారలకు నెట్లే పొందు చేకూరునే?
హంసల్ కాకులు నొక్కపళ్ళెమున నీరానంగ నుంకించునే ?

పారా—అయ్యా! ఔను. మాయింటికాడ ముగ్గురముండాము. నేను నీచు తిన్ను. నాకు వాళ్లకీపం క్తికల్దు. ఇంకేటి? మాలో మాయింట్లో మాకే కలవకపోతే లోకం అంథా కల్దం ఏలాగ?

మాధ—ఈయుపన్యాస మధ్యమున నీనియత కృత్యమును మఱచిపోయినటులుంటివే! అందులకనియే నేను తఱుచు మీతో మాటలాడను.

పారా—(తొట్రుపాటుతో నిర్వర్తించి) ముసలాఁడని యిది వఱకు నన్ను కనికరించడం మామూలైంది లెండి. అంతగా యిఱగకోస్తే యిఱగకోసుకోనీండి. ఇంతకంటె నాకుమంచి సందర్భిస్తుందా యేఁటి?

మాధ—(దెసలఁబరికించి మూచూచి)

ఉ. పీనుఁగుకాచుకంపులను బీల్చుచునున్నవి నాసికల్ యమో
ద్యానములోన విచ్చినలతల్ నడయాడెడునట్టులుండె నీ
పైని ననర్థకమ్ములాగి వచ్చెడునట్టులఁ దోఁచు నైన నే
మౌను? సమస్తపాతకములార్చెడు నీశు భజింత మెంతయున్.

[అని కనులు మూసి కొనును]

పారా—(చకితుఁడై అటు ఇటు చూచి) ఏమీకనపడదే? (యంత్రములాగి) ఎక్కడా ఏమీలేదు. (అనిమాధవభట్టును జూచుచుండును.)

(ఒకచేతఁగత్తియు మఱొకచేత విషమునుదాల్చి బల్లహుఁడు ప్రవేశించును)

బల్ల—(తొంగిలోపలఁజూచి తనలో) అంతయునిరామయము గానున్నది. ఓహో! రాచఱికము బహుకష్టము. ఇదిగొప్ప వారిచే భరింపఁబడఁదగినది.

సీ. తొలుఁదొల్తనే తన కొలమునకుం బ్రవ
ర్తిలిన ధర్మ్మములఁ జింతింపవలయు
తనశక్తిచేత నెంతయుఁ బ్రెగ్గడలమతి
గతుల సంగతులను గాంచవలయు
కాలానుగుణ్యంబు కాంచుచు మార్దవ
పారుష్యములను జొప్పులుపవలయు

వేఁగులవాండ్రు దురవీక్షణంబులచేఁ గ
డంగి మండలము చూడంగవలయు
దేశవృత్తాంత మెంతయుఁ దెలియవలయు
రాగరోషంబులను దాఁచి క్రాలవలయు
యత్నమునఁ దన్నుఁ దానె కాఁపాడవలయుఁ
జివ్వ మొన దానికిని నపేక్షింపరాదు.

(తొంగిచూచి పైకి) ఓరీ! ఇటురమ్ము.

పారా—(తొట్రుపాటుతో నీవలికి వచ్చి నమస్కరించును)

బల్ల—ఇంత యజాగరూకతగా నుండుటకేనా నిన్ను నియమించినది?

పారా—అయ్యా! అయ్యా! అసలే ముసిలితనం. అందులో నడిరేయి. పెమాదం మన్నించాలి.

బల్ల—ఇన్నితూరులు మన్నించినందులకే ప్రమాదమెక్కుడగుటకు హేతువు. నీకుబదులు మఱియొకఁడు రాఁగలఁడు. నీవుపొమ్ము.

పారా—మారాజా మారాజా మన్నించాలి. (అని కాలఁబడును.)

బల్ల—(తన్ని) పొమ్ము పొమ్ము నీవావలికిఁ బొమ్ము.

(పారావాఁడు లేచి నిష్క్రమించును.)

బల్ల—(తొంగిచూచి, తనలో) సిరియాలదేవి కనినశిశువును జంపింపఁ దలఁచితిఁగాని యదిమృతపిండమయినది. సొమ్మలోఁబడియున్నయామెకుఁ దెలియనీక నా శిశువును నచట మాఱటగాఁ బెట్టి యామెకుఁజూపక విడిగానుంచి పోషిం

చుచుంటిని. పట్టమహిషికడ నామృతశిశువును బెట్టి బల్లహునకు శిశువుకలిగి నశించెననుసడి లోకమున వ్యాపింపఁ జేసితిని. ఇటులుకదా లోకమును వంచింపవలయును.

సిరియాలదేవి మృతిచెందినదికదా! అచట నచట 'సిరియాలదేవి బ్రదికి యెట్టులో తప్పించుకొని పాఱిపోయినది' అనిగూఢముగా వార్త ప్రాఁకుచున్నది. జంతువులయినను శిశువును, శత్రువుల కగ్గముచేసిపాఱిపోవునా? ఈమె పాఱిపోవుననుట సంశయము. ఆమెఁ దెలియుకొనుటకు నేఁటికిని వేఁగులవాండ్రు తిరుగుచునేయున్నారు కాని వృథా.

ఒకవేళ, ఆమె జీవించియుండునెడల భట్టారకుఁడుండుచోఁ బ్రమాదముకలుగును. ఈతనిఁజంపివైచుచో నామె యేమియుఁ జేయఁజాలదు. సరియ. సీరదేవుని ఈపనికై వినియోగించి పదపడి ఆతనిని గ్రహించెదను.

(అని గంట మ్రోఁగించును)

(ఆయుధపాణియై సీరదేవుఁడు ప్రవేశించును.)

బల్ల — గూఢామాత్యా! కాల మప్రమత్తముగా నున్నదా?

సీర — (తనలో, నిర్వేదముతో) ఔరా! మంత్రిత్వమనఁగాఁ గష్టము. ఏలన,

మ. సిరిచేఁజూరిన రాజుశక్తియనుచుం జేకైనచో మంత్రి దు
ర్భర ధీదోహమటంచు నెంచును జనవ్రాతంబు రాజుల్ శ్రవః
పరమానందముగా 'నమాత్యుల'నుచుణ్ వాకొంద్రు దారంబుగా
సిరిచేకూఱిన నాదరింత్రు చెడుచో శిక్షింత్రు ఘోరంబుగాన్.

(పైకి) అప్రమత్తముగానె యున్నది.

బల్ల — నేనిచటఁ గాఁపుకాయుచుందును. నీవు అడుగవలయు ప్రశ్నముల నడిగి నీపని నెఱవేఱుపుము.

సీర — (సంశయముతో లోఁ బ్రవేశించి, మాధవభట్టుం గాంచి)

ఉ. దిక్కు మొగంబులేదు పిఱువీఁకునఁ జంచలతానుగాములౌ
దృక్కులు లేవు మోమునను తేజము రూపముదాల్చి శాంతతన్
గ్రక్కుచునుండె నెట్టులఁ గరాచురి చేతఁ గసాయివోలె నే
నక్కట! బ్రహ్మహత్య నరుదార నొనర్తు? నశంకితుండనై.

ప్రత్యక్షక్రోధము చే మొదట నీతనికి సాయపడుటయే తప్పైనది.

బల్ల — (త్రోంగిచూచి, కత్తి యదలించుచు) ఏమంటివి?

సీర — (ధైర్యముతో) నే నీ హత్య యొనర్ప నసమర్థుఁడను.

బల్ల — (తనలో) ఈతని నిపుడేమియు ననఁగూడదు. కార్యము ముగించి యీతని నిగ్రహింపఁదగు. (ప్రకాశముగ) ఓయీ! అటులగుచో వెలికివచ్చి కాచుచుందుము. ఏమని యెదవు?

సీర — (తనలో) తప్పించికొని వెక్కిరింపవలయును. (ప్రకాశము) అటు లొనర్తును. (అని వెలుపలికి వచ్చును. బల్లహుఁడు లోనికిఁ జనును.)

(చూచి) గీ. ప్రాతరాయాతసూర్యబింబంబువోలె
యజ్ఞతృప్తానలత్రితయంబువోలెఁ
దేజముల వెల్లు తానెల్లదిక్కులందుఁ
గ్రక్కు నీతనిమోము నేఁ గాంచఁజాల.

(అని మొగమున నొకగుడ్డవైచి) భట్టారకా! లెమ్ము. ఇఁక నీ యిష్టదైవమును స్మరించుకొనుము.

[మాధవభట్టు సమాధిస్థుఁడై మాటాడకుండును]

బల్ల — కత్తిమొనతోఁ బొడిచి) ఏమియిది? మాటాడఁడేమి?
(అని యాలోచనాపరుఁడగును)

సీర — (తనలో) ఈ బ్రహ్మహత్యను నే చూడఁజాలను. ఈ దురాత్ముఁడు నన్నుఁగూడ నిఁకఁ జంపునటు లీతని వెనుక చేఁతలు తోఁపించుచున్నవి. ఈ సమయమున నె మెల్లగా నేనావలికి దాఁటి యీతనిమరణోపాయమును వెదకెదను.
(అని నిష్క్రమించును)

బల్ల — (చూచి) ఇంతరక్తము కాఱుచున్నను లేవఁడేమి? ఇఁక నాలస్యము కాఁగూడదు. ఓరీ బ్రహ్మబంధూ! లెమ్ము [అని మఱలఁ గ్రుచ్చి] పలుకవోటు [అని కత్తికి విసము పూసి మఱలఁగ్రుచ్చి]

ఉ. ఆఁగుడిగుండెలార! యిఁక నంతగనుంబనిలేద మీకుఁ జే
రీఁగలుఁ దోమలున్ ముసిరి యాతని మేనినిఁ జుట్టువారు నీ
వేఁగుము స్వర్గమే నరకమేనినిఁ గర్మఫలంబెటుండె వా
లాగున మాధవుండ! విఫలంబిఁక నీవొనరించుపూనికల్.

[అని యాలోచించుచు, తనలో]

క. ‘జననాథుడు తనగూఢపుఁ
బనులను నెవ్వారలకును వచియింపంగా
డునో యవ్వారలకును నా
పనిఁ జేసి యవశ్యముగను వధ్యుండగుగుఁ’.

అని పరాశరుఁడు చెప్పినటు లీ సీరదేవునకు నేను లొంగియుండవలసివచ్చును. ఇంతియకాక యీతఁడు విఘటించి

ప్రజలలోఁ గలవరముపుట్టించి రాజ్యమునకుఁగూడ నప
కారి కాఁగలఁడు. కావున నిఁక నీతనిఁ జంపితీరుదును.
[అని క్రోధముఖుండై బయటికివచ్చి చూచి] ఏమిది?
తప్పించుకొని వెక్కిరించినాఁడే! [అని తలుపుమూసి]

శా. అంభోరాశులు బాడబానలముచే నట్టే ద్యుమార్గంబునన్
జృంభింపంగనులేద సూర్యులును బన్నిద్దర్ ప్రకాశింపలే
దంభోజాసను జీవితంబు తటిత్తో నంతంబు కాలేద యా
లంభంబుం బొనరింపకే నినుఁ బెల్చం బోవఁగా నిత్తునే?

ఓరీ! సీరదేవా!

గీ. కుతలగర్భంబునందు డాఁగుదువు గాక
లింగదేహంబుతోడఁ బొల్చెదవుగాక
చెదిరి మఱియొకచోటఁ బుట్టెదవుగాక
మృత్యుదేవత నగుదు నీ కిప్పుడేని.

చ. నడువుఁడి! గాలులార! ఖరిణావాఫణంబుల మింటికెత్తుచున్
గడఁగుఁడి! దుర్విషాచితవికారతమఃపటలంబులార! వెం
బడుఁడి! చలత్కరాళపరివారితదంతురకాంతులార! నే
నుడిపెద సీరదేవునిదె యూఁదినిలుండు! కడిందిలావునన్.

[ఆలోచించి]

గీ. అకట! 'యింతకు నా సిరియాలదేవి
యుండెనా?' యని మదిలోన నూహసేయు
క్షణమునందున గుండెలు జలదరించు
నాపె పుత్రునె కన్నచో నోపనగునె?

[అని క్రోధముఖుఁడై పరిక్రమించి పరుగిడును]

తృతీయాంకము.

చతుర్థాంకము.

(శార్ఙ్గరవుఁడు సుబ్రహ్మణ్యుఁడు ప్రవేశింతురు.)

సు—శార్ఙ్గరవా! మాధవవర్మ మనస్సునకుఁ జీమకుట్టినట్లుల యినఁగనుపట్టదేమోయి! బల్లహుని మీఁది నా కసియెటులు పోవును? గురువు తరువాత గురువు నంతవాఁడగు విధుశేఖరుఁడు పితృవధ తెలిసినతోడనే మరణించెననియుఁ దన తల్లికూడ మృతిచెందెననియుఁ దెలిసికూడ మాధవవర్మ విరక్తునిపోల్కి నడవులఁబట్టి తిరుగునేమోయి! ఈబ్రహ్మహత్యకుఁదగు ఫలము బల్లహుఁడనుభవింపనిచో నిఁక శాస్త్రములేల? అందఱు చూచుచుండఁగా శాస్త్రములఁ దగులఁబెట్టుదును.

శా—(నవ్వి) కర్మఫలమును మనము ప్రతివ్యక్తియెడనులగించి సమన్వయము చేయఁజాలము. 'కర్మణోగహనాగతిః' కదా! అదియటుండె. సోమదేవభూపాలుని పాలనము విరామము చెంది పెక్కు శతాబ్దులు దాఁటిపోయినటులున్నది. మాధవ భట్టారకుని మృతియు విధుశేఖరు మరణమును నత్యాహితము.

మాధవవర్మ యెల్లపుడును జింతాక్రాంతుఁడై యడవులఁ బుట్టలఁబట్టి తిరుగుచున్నాఁడు. ఎంతయోప్రయత్నము చేసి యీపేరుసిరిచేతిని సంపాదించితిని. దీని నాతనికిఁ జూపి తనజీవితము సఫలీకరించికొనుమని యిచ్చివైతము. (చేతినిఁ బైకెత్తి)

గీ. పయిశరీరము క్రమముగాఁ బాసిపోని
లోని యెముకలు తెల్లగాఁ గానుపించె
వానకాలమున నల్లని వారిదముల
పోకడంగఁగఁ దెలిచందురేకవోలె.

సు—మంచిదియె. పొద. కర్మఫలమునకు మంచిత్రోవ తెలిపితివి.

(ఇరువురు నిష్క్రమింతురు)

శుద్ధవిష్కంభము.

(అడవిలో పులితోలుకట్టుకొని **మాధవవర్మ** ప్రవేశించును)

మాధ—తండ్రి పినతండ్రులు మడియుటకాక, నాకొఱకు గురువు గురుపుత్రుఁడును మడిసినారు. పవిత్రుఁడగు మా తండ్రి దైనందినమును దనకుఁ గలలోఁగానుపించుచున్నటులు సుబ్రహ్మణ్యుఁడు చెప్పుచున్నాఁడు. మహావీరుఁడగు పేర్నిఁడు విబాహుఁడై కలలలోఁగానుపించుచున్నటులు శార్ఙ్గరవుఁడు చెప్పుచున్నాఁడు. కోరికలుతీరనిది పునర్జన్మము గ్రహింప వీలులేదని లోకవాదముకదా!

అడవులలో నొంటరిగాఁ దిరుగు నపుడు నాకు దూర దూరముగా నొకవ్యక్తి శీఘ్రగమనము చేయుచున్నటులు కానఁబడుచున్నది. వడిగా నచటికిఁబోయిచూడఁగాఁ గానఁబడక మాయమై పోవుచున్నది. వెనుదిరిగి చూడఁగా విబాహువగు మఱొకవ్యక్తి కాననగుచున్నది. అచటికిఁ బోయి పరికింపఁగా నాపరిసరంబుల నదియుఁగానరాక

మాయమైపోవుచున్నది. ఇదియేమిమాయ! ఎవరితోనైన నీవిషయముఁగూర్చి చెప్పఁదలంచుచుందును గాని పరిహాస పాత్రమ నగుదునని మానుచుంటిని.

శత్రుల నిర్జించుమాటయటుండె. నాహృదయము నేనేను నిర్జించుకొనలేకున్నాను. ఏమిగతి! ఈరెండు వ్యక్తులును వెన్నుముందాడి నన్ను భీతియుక్తునిగాఁజేయుచున్నవి. నాచేతనున్న ఖడ్గముకూడ శిథిలమయి జాఱిపోవుచున్నది. నాహృదయమును నీఱయిపోవుచున్నది. చిత్తమునుజయించి యెటులీ యాపద దాఁటఁగలుగుదును? (ఆలోచించి) ఆరెండువ్యక్తులును నా తండ్రిబినతండ్రులగుదురేని వీల మాటాడకుందురు?

ఇది బల్లహామాయాకల్పితమా? లేక తద్వినాశకయంత్రమా? లేక శార్ఙరవ సుబ్రహ్మణ్య హృదయావేశ బల జనితవిలాసమా? లేక మఱల దేహముస్వీకరించుటకుఁ గల్లోలములగువారి దేహాంతరములా? లేక పిఱికిదైన నా హృదయము సృష్టించిన మిథ్యాసృష్టియా?

(ఆలోచించి) ఇదియేదియునగునని నిర్ధారింప నాధారమిసుమంతయుఁగానరాదు. కాదనరాదును.

ఔరా! ఈ ప్రకృతియందు మనము సాక్షాత్తుగాఁ జూచునవియేకాక తెలియఁబడనివి అనేకములు కలవు. ప్రకృతిజుష్టమయిన జీవిక్షేత్రము ఎంతని చూడఁగలదు? కంటికిఁ గానఁబడు బాహ్యాకారమునే చూడఁగలదుకాని

దానిని దాసిమనస్సును అమనస్సును నియమించు శక్తిని జూడజాలునా ?

శా. ఆ కాళంబునయందు మేఘములగుం పాలోకనంబేయఁగా
నా కారంబులు వెక్కు కానఁబడున ట్లాయాయి కాలంబులం
దేకీభూతమనోంతరాళములలో నేర్పాటునుంబొందిన యా
లోకింపంబడు నేవొరూపములు మేలుంగీడులం దెల్పుచున్.

కేవల మనోనేత్రమునకే కాక బాహ్యనేత్రమునకును దఱుచుగా నాకు ఆ రెండు రూపములును గానవచ్చుచున్నవి. తండ్రినిఁగాని పేరునినిఁగాని నే నెఱుఁగనుగదా ! వారేవ రని యేర్పఱింపను నే నశక్తుఁడను.

మ. కలలోఁగాంచినరూపు కొండొకఁడు వర్ణింపఁగా దానిఁదాఁ
గలలోఁగాంచియు విస్మృతిం గనియు నాకారంబు డెందాన ని
శ్చలతన్ భావనఁజేసి యెట్లెటులో తచ్ఛాయన్ వడిం జూచు న
ట్లెలమిన్ వారలరూపముల్ మునుఁగులో వీక్షింపఁగానయ్యెడిన్.

వారు నాకిటులు కానఁబడియు నిలుకడగా నుండరు.

ఉ. దయ్యమువోలె నుండొకఁడు తాఁగనుపట్టును దూరమందు నొ
య్యొయ్యఁ బరిభ్రమించి చని యోలములందున దాఁగినట్లులై
త్రుయ్యఁబడున్ మఱొక్కఁడును గొంచెముకానఁగఁబట్టి పిమ్మటన్
బయ్యెర దూదివై చనును బాహులవిచాలన లేకపోయియున్.

ఇవి యరణ్యములందు సంచరించుచుండు దయ్యములయి యుండునా ? దయ్యములేయగుచో నాకుఁ గానఁబడియు నిసుమంతయు నపకారము చేయకుండుటెటులు ? లేక వనదేవతలయియుండునా ? వనదేవతలే యయినచో ము

సుఁగు లేలయుండును ? అందొకఁడు విబాహువై యుండ నేమిటికి? ఇవినిక్కువముగా సోమదేవభూపాల పేరునీఁడుల దేహములే కావలయును. (ధ్యానమునటించి) ఓపితృచరణులారా! నాకుఁ బ్రసన్నులుకండు! అనుగ్రహము నింపుఁడు. ఆదేహములు మీవేయగుచో మఱల నాకుఁ గానఁబడుఁడు. నేనేమి మీకొనరింపవలయునో యాదేశింపుఁడు!

(కొంచెముకాలము నిశ్శబ్దత)

(మాధవవర్మ దృష్టిప్రసరింపఁ జేయుచు. ముసుఁగిడికొని యొకవ్యక్తి దూరముగాఁ బోవుచుండును.)

(ఎలుఁగెత్తి) అయ్యా పోకుము! పోకుము! నాకేమియైన నాదేశింపవలసియున్న నాదేశింపుము.

(వ్యక్తిమాయమైపోవును)

(వెనుకకుఁజూచి) ఇదియేమిమాయ! ఈవెనుకప్రక్కనుండి విబాహువై యావ్యక్తిపోవుచున్నది!

(ముసుఁగులో నొకవ్యక్తిపోవును)

ఎలుఁగెత్తి) ఓసూక్ష్మదేహమా! పోవకుము, పోవకుము! నాకేమయిన నాదేశింపవలసియున్నచో నాదేశింపుము. ప్రసన్నుఁడవుకమ్ము.

(వ్యక్తి యంతర్ధానము చెందును)

(నిర్వేదముతో) ఔరా! ఇదియుమాయమైపోయినది. ఈరూపులిటులు కనుపట్టి మాయమైపోవుటకు నాహృదయ మెండమావి కావలయును. ఇటులు నిక్కువముగాఁ

గానఁబడుచుండఁగా నెండమావియని యెటులు తలపోయ నగును? (ఆలోచించి) ఎండమావులలో మాత్రము నీరు ప్రత్యక్షముగానున్నటులు కానఁబడదా? కావున నిదియు భ్రమయే కాఁదగియున్నది.

ఉ. ఒరగ నోరఁగాఁ గనులనూఁది కనుంగొన నప్డు మెల్లఁగా
వారలుపోవుచుండుదుర ప్రాంతములందునఁ జేరిచూడఁగా
దూరతలంబులందునను దోఁచి రయంబు గమించి శ్వేతిమా
కారము తాల్చి గాలియుఁ గాఁ బరువెత్తుదు రౌర భీతిలన్.

ఈవ్యక్తులు వారివే యగుచో నాకు వారి వివక్షితములఁ జెప్పరాదా? లేక యివి వీరి యాతనాదేహములా? అటు లగుచో నీవ్యక్తులయందు దుఃఖము కానఁబడదే! అటులు సుఖమును గానఁబడదే? కావున యాతనాదేహము లని చెప్పను వీలు లేను.

ఉ. కాకులపిండు పిండమును గైకొనిడి వైచెడు వేళ నెంతయున్
సాకతమిచ్చి సాకడెనసంగను జెప్పఁగ వింటి స్వప్నమం
దాకలనంబు సేయ రెదుకై యొకకోరిక లేని నెమ్మియిన్
నాకును గానుపింపఁగ దోఁకింగియుఁ జెప్పర వారిభావమున్.

కావునను యాతనాదేహములుగాని కోర్కెచెల్లక ధరించు కొండొకదేహములుఁగాని యివి యెటులగును? కావున నివి నిక్కముగా దెవ్వో దయ్యములు. (యోజించి) నా హృదయమున నన్యసంకల్పమును బిఱికితనమును బాపి కొందును. ఇఁక నీతూఁజీ ఆరూపములకుఁ దావు ఉండఁ బోవదు.

క. భావం బేకముఖంబుం
గావించుకొనియు సమగ్రగాంభీర్యముచే
నే విహరించెద నటవీ
భూవలయంబునను సింగపుంగొదమంగతిన్.

జనాకీర్ణంబులగు జనపదంబులును బత్తనంబులును బాపనిలయంబులు. సాక్షాద్వధ్యస్థానంబులు. ఛీ. వాని దెసం బోవంగూడదు. ఈ యరణ్యమునకు నేను ప్రభుండనై వర్తింతుంగాక. ఈ ప్రభుత్వము తనంతం దానే వచ్చితీఱును.

మ. ఎవరా యిచ్చినవారు సింగమునకట్లే నిండుజాబిల్లికిన్
బవలుం జేయు వలంతికిన్ గరుడికిన్ రాజత్వమున్ సర్వజం
తువు[illegible] తెక్కుల గాములం బులుంగులం? దోడ్తోడ వారితోం బ్రా
భవముం బూనెద నిర్భయాటవ్యఖిల భూభాగంబునం జేర్చుచున్.

(అని చిత్తైకాగ్ర్యమునటించి) ఇంక నేను కుశలిని. (దృష్టి ప్రసరింపంజేయును)

[ఒకవ్యక్తి ముసుంగిడికొని పోవుచుండును]

ఔరా! మఱలంగానవచ్చుచున్నదే! ఈకత్తిచే దీనిం దుత్తునియలు గావించెదను.

ఉ. కంపములేదు తొంటివలెం గైనిడు కత్తియుం జాతిపోదు చా
లింపవు గుండియల్ కడుబలిష్ఠతం జేకొనుపూనికసొమ్మలో
దింపవు భీరుతల్ మదినిం దెంపునం జేసి పరాక్రమించుచుం
జంపెదం జంపెదన్ మిముం బిశాచములార! కరాసిధారచేన్.

[అసి కత్తివిసరివైచును, వ్యక్తి మాయమయిపోవును]

ఇదియేమి? ఇది కానరాకుండఁ బోయినదే! [అని వెనుకఁజూచి] ఔరా! ఈవైపున నీదయ్యము కాననగుచున్నది. దీనిఁదుత్తునియలు కావించెదను.

[అని కత్తినివిసరును, వ్యక్తిమాయమైపోవును]

[విషాదముతో] ఔరా! మీాముందు నాశక్తియంతయు వమ్మయిపోయినదే! [డగ్గుత్తికవడిన గొంతెత్తి ఆకసమువంకఁజూచి]

ఉ. ఓ భగవానుఁడా! కరుణనూని కనుంగొనుమయ్య నన్ను నే
లోభముచేత నా కనులలోఁ గనుపట్టుచునున్న వారలో
క్షోభమువొందనయ్యెడిని గోరికయున్నదఁ జెప్పఁజేయుమ
య్యా! భవదేకపుత్రునకు నాతురమూర్తి కరణ్యవర్తికిన్.

[అనికూలఁబడి చూచి, డగ్గుత్తికతో] ఔరా! మఱల నాముందర వారిరువురును గానఁబడుచున్నారే!

[రెండువ్యక్తులు విడివిడిగా మున్ఁగిడికొని పోవుచుండును]

[డగ్గుత్తికవడిన గొంతెత్తి] ఓపితృచరణులారా! మీారు నాపితృచరణులు కారనుకొనుచు సాహసించితిని. నాసాహసమును క్షమింపుఁడు. మీారెవరో యెఱుకలేక కత్తివిసరితిని. మీారు మఱలఁ గనుపట్టుటఁజేసి నాయెడ మీారనుగ్రహము తాల్చియున్నారని తలంచుచున్నాను. మీారే నా పితృచరణులగునెడల దయయూని వినుఁడు.

ఉ. ఎల్లి నిశాంతరాశమున నేపుదలిర్పఁ బరాక్రమించుచున్
బల్లహ బల్లహాత్మజులఁబట్టి పలార్తు వెలార్తు మిమ్ములన్

జల్లఁగ బంధమోచనముసల్పెద నిల్పెదఁ జేయనీని బా
హాల్లన సింహపీఠమున నయ్యె పతాక జగాన నెత్తెదన్.

వీరల నాచేతిలోఁ జంపక జీవించువాఁడఁగాను. ఇదియె నా ప్రతిజ్ఞ. ఇదియే మీకోరికయేని గుఱుతుకొఱకు నాకుఁ గానరాకుందురుగాక.

[వ్యక్తులు అంతర్ధానము చెందుదురు]

[చూచి] ఆహా! వీరికోరికలు తెలిసినవి. [దెసలఁ గల యంగనుంగొని] ఎక్కడను గానరారయ్యెదరు. ఆహా! నాకు ఉత్సాహము పొంగి పొరలుచున్నది. మఱలఁ గానవత్తురేమో! [చూచి] కానరారు. దిక్కులు శూన్యములుగా నున్నవి. నేను కృతార్థుఁడను.

చ. తిన నిదురింప మేల్కనఁగఁ దిరెను నట్టిది కాదు జన్మమె
త్తినపని లోన నెవ్వఁడో కదిల్చనరీతిఁ జలించు రేకులన్
మునుకొను చిత్తపద్మమునఁ బుట్టు వికారము లాగ్రహంబోక తీ
ఱనిదికదయ్య జీవుని తెఱంగు శరీరము మాసెనేసియున్.

కావున నేనిఁక ముక్తుఁడనయ్యెద. నాకుఁ బయివారు జయము పలుకుదురా? అజయము పలుకుదురా? ఇదియేమిప్రశ్న? [కొంచెము పరిక్రమించి ఆలోచించును]

[తెరలో] మహారాజునకుజయము జయము.

మాధ—[సంతోషముతో] ఎవరా జయముపలుకువారు.?

[అని తరళితుఁడగును]

[శార్ఙ్గదేవుఁడు సుబ్రహ్మణ్యుఁడును ప్రవేశింతురు]

శార్ఙ్గ } మహారాజునకు జయము.
సుబ్ర }

మాధ—మా పినతండ్రిచేతినిఁ దీసికొని వచ్చితిరా ?

శార్ఙ్గ—[చూచి తనలో] దైనందినమును ఆలోచనాగ్రస్తము గాను నిర్వేదోపహతముగాను గానఁబట్టు మాధవవర్మ ముఖము తేజస్సు గ్రక్కుచున్నయది. ఏమిహేతువయి యుండును?

సుబ్ర—ఏలతీసికొనిరాకుందుము? కర్మఫలము స్ఫుటముగాఁ గానరానియెడల శాస్త్రములకుఁ జూపుమూఁడినది.

మాధ—అదియేమి?

సుబ్ర—

మ. 'అదియేమి' యని పల్కరించెదవు కర్మార్థంబు గూఢంబటం
చదుకంజూచిన నూరకుండుదువె? వేదాంతంపు శాస్త్రంబులన్
గుదిగాఁ గూరిచి మంటలోఁ గలిపెదం గోసెత్తగా నెల్లరున్
మదిలోనున్న మహానలంబది యెటుల్ మాయింతుఁ గాకున్నచోన్.

మీతండ్రినిఁ బినతండ్రిని నకారణంబుగాఁ జంపిన బల్లహుఁడు తగిన కర్మముకుడవనిచో నిఁక వేదాంతములు కర్మము నెటులు సమన్వయము చేయఁగలవు?

శార్ఙ్గ—[నవ్వి] ఈ జన్మ మొకటియేనా అనుభవించుటకు ? ఉత్తరజన్మము లన్నియు నెందులకు ?

సుబ్ర—ఇది వెఱ్ఱివేదాంతము. పూర్వపుజన్మములలో వారు బల్లహునకు అపకారము కలిగించిరనియు దాన నీతఁడు వారల మడియించెననియు ననుకొన్నచోఁ దీరిపోవును.

శార్ఙ—అటులుమాత్ర మేల కాఁగూడదు ?

సుబ్ర—ఆఁ. కావుననే వెఱ్ఱివేదాంతము. ఇటులగుచో లోకమున దుష్కృతియన్నమాటకే తావులేదు. ప్రతిదుష్కృతి యకును ఈ విధము ముడిపెట్టుచోఁ గర్మఫలమునకు మంచి సమన్వయము! బలే ! బలే !

శా. వేదాంతంబున కట్టిపాటు లకటా! విచ్చేసె, నీపొట్టకై
యేదోరీతిఁ బఠింపఁగూడదు సదా యివ్విద్య, నష్టైనచోఁ
బ్రోదింగూర్చెడు జీవివేగములు బోవుక్ బ్రయ్యూత్రై, కర్మమ
ర్యాదల్ తాము సమన్వయంబునకునై రావే దెసం జూచినన్.

శార్ఙ—[తనలో] ఈతఁ డింత విశృంఖలతగా మాటలాడుట చిత్రముగా నున్నది. [ప్రకాశము] సహాశ్రోతా ! నీకేమ యినఁ గొంచెము పిచ్చియెత్తినటులు గోచరించుటలేదా ?

సుబ్ర—[కోపముతో] ఎవరిపిచ్చి వారికి గోచరింపదు. నీకు మాంద్యము ప్రవేశించినదని నాకు గోచరించుచున్నది.

శా. వేదాంతంబున మాంద్యరోగమటు లావేదాంతముం గారణ
ప్రాదుర్భూతిగ వీడఁ బిచ్చియగు నౌరా! రాజరోగంబులీ
మాద్రిన్ మాధవరాజవైద్యునికడన్ మందుం గ్రహింపంగఁబో
కీదౌర్భాగ్యము వీడిపోవదుచుమీ యెన్నేళ్లు చింతించినన్.

మిత్రమా ! ఏమి మందు చెప్పెదవు ?

మాధ—మీ రేల కల్లోలపడియెదరు? ఇటురండు.

[ఇరువురును సమీపింతురు. మాధవవర్మ రహస్యముగా తండ్రి పినతండ్రులయుఁ దన ప్రతినయు విషయము చెప్పును]

శార్ఙ—ఆశ్చర్యమాశ్చర్యము.

సుబ్ర—ఆశ్చర్యము. కర్మఫలమునకు ఇది సమన్వయము కాని వేఱొండు కాదు. బలే! బలే!

మాధ—చేతి నిత్తురా?

శార్ఙ—[తీసియిచ్చును]

మాధ—[చేతిని మెడకుఁగట్టికొని] అయ్యా! మీ రేఁగి త్రోవ నడిచేయి బల్లహమందిరంబు కడ నన్నుఁ గనుఁగొనుఁడు. నేను కార్యవ్యగ్రతమై పోవఁగలను.

క. ఊసిపాటికి బల్లహ
భూపతి తత్సుతుఁడు నాదు భుజమున కెరగా
నోపుదురు సింహపీఠము
మాపినతండ్రి భుజం బమాంతం బెక్కెన్

శార్ఙ }
సుబ్ర } జయము జయము.

నిష్క్రమణము.

పంచమాంకము.

[సూర్యదేవుఁడు చేతఁ గత్తిఁదాల్చి ప్రవేశించును]

సూర్య—మాయమ్మ సిరియాలదేవి యెటులో తప్పించుకొని పాఱిపోయినదని గూఢముగా వ్యాహరింపఁబడుచున్నది. భట్టారకుఁ డామెను దప్పించెనని యాతఁడు కారానిబద్ధుఁ డాయెను. నిన్నరేయి నాతఁడు కొండొకచోటికి మార్పఁ బడెనని తెలియుచున్నది. ఇందుఁగూడ నేమేని మోసము కలదేమో!

బల్లహుఁడు నేఁటిప్రొద్దున 'నీవు నాయాత్మజుఁడవు' అని తెలిపినాఁడు. 'దండపాణి' ఆసంగతి యసంగతమని చెవినిల్లుగట్టుకొని పోరుచున్నాఁడు. నాస్థితి యెంత విషమముగా నున్నది! మొదటినుండి విద్యాబుద్ధులఁ గఱపిన యాచార్యుఁడా! కారాగృహంబుననున్నాఁడు. కన్నతల్లి తెఱఁగు ఎఱుఁగరాదు. తండ్రి పినతండ్రు లంతకుముందె విశసింపఁబడిరి. అదియటుండ బల్లహుఁడు 'నీవు నాకొడుకవు' అని చెప్పుచున్నాఁడు; కాని నాకు సేనపైఁ గొంచెమేనియు స్వాతంత్ర్యము చూపఁడు. ఔరా!

ఉ. కోకిల గ్రుడ్డునుం బొదివికో నసమర్థతఁ జెంది దానినిం
గాకులగూఁటి గ్రుడ్లనిడఁగాఁ దనగ్రుడ్డని కాకిసాఁకి దా
కోకిల పంచమస్వరము గ్రోల్చిన దానినిఁ దన్ని బైటికిన్
జోకడఁబెట్టురీతిని ననుం ద్యజియించెను బల్లహుండహో!

నాపని 'రెంటికిం జెడిన రేవఁడ'యినది. విధివిధానమెట్టులున్నదో! బల్లహునిఁ దెగఁజూడుమని 'దండపాణి' నూఁతిపోయుచున్నాఁడు. బల్లహునిఁజూచిన నాకనురాగమే యుదయించునుగాని ద్వేషము జనింపదు. అతనిభార్య మంజుమతీదేవియు బల్లహునివద్ద నున్న నన్నుఁ గాంచ నరుగుదెంచుచుండును. నే నన్యపురుషుఁడనే యగుచో రాజమహిషి నన్నుఁగాంచ నరుగుదెంచునా ?

చ. కొడుకును దండ్రి యట్లు కనుఁగోఁ దగునో యటు బల్లహుండు నన్
గడుకొను పూర్ణవత్సలతఁ గాంచుచునుండును మాటిమాటికా
బిడయును గన్న కానుపును బిల్చెడుకైతిని నన్నుఁ బిల్చి యె
ప్పుడు తన మేల్మినుంగడల మోమును జూపును బ్రేమ చిప్పిలన్.

నాకును వారికిని జన్యజనకభావమే కానఁబడుచున్నది. వ్యవహారసందర్భములన్నియుఁ గృత్రిమములుగా నున్నవి. లోకమున నొక్కఁడయినను నన్ను బల్లహాత్మజునిఁగాఁదలంపఁడు. ఇపుడు నేను చేయఁదగినదేమి ? ఓ! దైవమా! ఏమిచేయుదును ?

దండపాణి నన్ను మోసములో దింపునని తలపోయుదునా ! దానికాధారము లేదు. నేను బల్లహాత్మజుఁడనే యగునెడల బల్లహునిఁ జంపినను జంపకున్నను నాకే రాజ్యము వచ్చితీరవలయును గదా ! నేను బల్లహాత్మజుఁడనే యగునెడల రాజ్యము సంపాదించుకొనుటకు బల్లహుని నిర్జింపవలసినదని యేల బోధచేయును? కావున దండపాణిద

మోసము కాదు. ఇట్లని బల్లహుని ప్రేమయు మంజుమతీ దేవి వాత్సల్యమును కృత్రిమములని తలఁపఁజాలను. అది యటుండె. దండపాణి యింకను రాలేదేమి ?

[దండపాణి ప్రవేశించును]

దండ—[చూచి తనలో] నేను నా వేషము మార్చికొనిననాఁటనుండియు సీరదేవుఁడు బల్లహునిచేఁ జంపఁబడియె ననిన ప్రవాదము మాఱుమ్రోఁగిపోయినది. నేఁడీతని యాలోచనాయుక్తమగు మోముచూడఁగా 'నన్ను సీరదేవునిఁగా గని తైనా'? యని తోఁచుచున్నది. ఇస్సీ! భీరులు తమ నీడ తాము చూచుకొని పాఱుదురు అటులేల తలఁపవలయును? నా యొనర్చినబోధ యీతని నిటు లుడికింపనోపు. పలుకరించి చూతును. [అని మాటలాడ నుద్యమించును]

సూర్య—అయ్యా ! [అను నర్ధోక్తి—

దండ—ఏమి చేయఁదలఁచితివి ?

సూర్య—అయ్యా ! నామనస్సు మల్లామడియగుచున్నది. నా యెడ నింత ప్రేమ చూపించు బల్లహుని మడియింప నాకు సందియ మినుమడించుచున్నది.

దండ—వ్యర్థుల కిటులే కలుగును. నీవు యుద్ధభీతయగు సిరియాలదేవికి జనించితివి కావున నీమనస్సు పిఱికియైపోయినది.

సూర్య—[తనలో] శాంతించుట మంచిది. [పైకి] అయ్యా ! అట్లనకుఁడు. బల్లహుని ప్రేమకంటె మంజుమతీవాత్సల్యము నన్ను అవశునిఁ జేయుచున్నది.

ఆ. అమ్మ సిరియాలదేవి గన్నారఁ జూడ
నోఁచుకోనైతిఁగాక యందులకు వగవఁ
దల్లికంటెను బ్రేఁగైన బల్లహుసతి
మంజుమతి యామె నిండుప్రేమకును వగతు.

దండ—అగును. మాయాకార్యములన్నియు నిటులే కదా యుండును.

సీ. తెలిత్రాఁచుఁబాము చూపుల నెల్లఁబులకింపఁ
జేయుఁ దద్విషము వంచించి చంపు
అగ్నిహోత్రుఁడు చూపు నాకర్షణ మొనర్చుఁ
జెఱఁగునఁ బట్టి భస్మీకరించు
ముసిఁడిపండును జూడ మోదంబుఁ జేకూర్చుఁ
దినినచో వాల్కు నెంతేనిఁ బీఁకు
మున్నీరిఁ జూడంగ ముచ్చట యొనరించు
మునుఁగుచోఁ బాతాళమునకు నీడ్చు
అవధరింపంగ జగతి చోద్యంబు కాదె
సవతితల్లికి బ్రేమపొసంగకున్న
వైరిభూపాలమహిషికిఁ బ్రబలమైన
ప్రేమ యెటనుండివచ్చెరా? బేల! చెపుమ!

సూర్య—[కోపముతోఁ గత్తితడవి] సరియ. ఆమె వాత్సల్యమునకుఁ బ్రత్యుత్తరమా యిది?

దండ—నాకేమి? [ఆలోచించి] ఐననాకేమి? ఆమె పుత్రనిర్విశేషునిఁగా నిన్నుఁ జూచికొనుఁగాక. నీవు మాతృనిర్విశేషగా నామెను జూచికొందువుగాక! తుదకుఁ జక్కసి

సమన్వయము కుదిరించితివి. కానిమ్ము. ఇఁక నీత్రిప్పలు నీవుపడుము. నే నరిగెదను. [నిష్క్రమించును]

సూర్య—ఏమిచేయుదును? ఓ భగవానుఁడా! ఏమిచేయుమని యందువు? ఈ దండపాణికూడఁ దొలంగి పోవుచున్నాఁడు. నాగతి యేమి?

ఆ. ఏల సిరియాలదేవి గర్భాలవాల
మునను బడ్డది యీపిండము వితగాఁగ
సేద్య మొనరించుచుండు నే సేద్యగాని
యాలికడుపునఁబడ్డ సౌఖ్యంబునందు.

ఈయనను మఱలఁ దీసికొని వత్తును [అనినిష్క్రమించును]

[అపటీక్షేపముగా మాధవవర్మ ప్రవేశించును]

మాధ—బలే! ఇది సమయము. సమయము ఇది.

శా. అంతర్వ్యాపినులౌచుఁ గోపపుఁబ్రవాహంబుల్ మనోగర్భసీ
మాంతః ప్రాంతములందుఁ బాఱినవి నేఁడత్యంతచింతాగ్ని దు
ర్దాంతంబై యెసికింపఁ బొంగి పలుమ్రోఁతల్ వెట్టుచున్ బాఱుచున్
గంతుల్ వై చెడి బల్లహా! యిఁకను వీఁకం గాచుకోఁగాఁదగున్.

[అని దూరదూరముగా నడుగులు పెట్టుచు నిష్క్రమించును].

[దండపాణి సోమదేవులు ప్రవేశింతురు]

దండ—నాకత్తిని బిఱికివాఁడవగు నీకిచ్చితిని. నాకత్తి నాకిచ్చివేయుము.

సూర్య—[ఆలోచించి] ఈయను.

దండ—ఇసీ భీరుఁడా!

చ. ఎలుకలఁ దొండలం గ్రిముల నెజ్జల నత్తల నూరఁబందులం
జిలుకలఁ గొంకనక్కలను జిమ్మటలన్ నలికండ్లపాములం
జలగల మీల జెల్లలను జంపెడువానికి వాఁడి వాదరన్
దలతలలాడు కత్తిఁ గయిఁ దాల్పఁగ నేటికి నీవు భీరుఁడా!
నాకత్తి నాకిచ్చివేయుము.

సూర్య—అబ్బా! మర్మముల భేదించితివి. నీవు బల్లహాత్మజుఁడవు అనినపుడును ఇంత వ్యథ కలుగలేదు. [కోపముతో] వినుము. అకారణంబుగ నీవు నన్ను మోసగింపవని నమ్మెదను.

శా. గుర్వాజ్ఞాపరిపాలనంబునకు నా కోదండ మెల్లప్పుడున్
దుర్వారంబయియుండు నందులను ముందుం దీక్ష్ణకాక్షేయు మం
తర్వాణీశుఁడ వీవ యిచ్చితి విఁకింతం జూడుమా వీఁకునన్
బర్వ గ్రంథుల నన్ని కోయుదు నొగిన్ భ్రష్టానురాగుండనై.

[అని కత్తిఁ జేతికిఁ దెచ్చుకొనును]

దండ—ఏమీ! నీపరాక్రమము! నీకొకరి యాజ్ఞకూడ వలయునా?

ఆ. ఇంటికిం బిల్చి కల్లు విందిచ్చి తెచ్చి
పటకుటీరంబునందున బండఁబెట్టి
గూఢరీతిని గొంతును గోసినాఁడు
అట్టి బల్లహు వధియింప నాజ్ఞయేల?

ఇదియంతయు నెందులకు ? మీతల్లి వెడలిపోవుము నాత నిపైఁ బగఁదీర్చికొమ్మని యెవరిచేతనో వార్తనంపెనని నీకు నీవ తెలిపితివిగదా ! ఇపుడది మఱవుము.

చ. గురువులయాన లేదనుకూలపుఁగోరికి కోరి నేను నీ
కరమునఁ గత్తిపెట్టితిని గాదది నీయది నాకు నిమ్మఁకా
ధరణిపుఁ బల్లహుం గడపఁదగ్గది కాదు నిరంతరంబునున్
వరవుడముం బొనర్చుకొని ప్రాణము ధారణసేయు మింపుమై.

సూర్య—అయ్యా ! కోపము చెందకుము. వినుము.

చ. గురువులయాన యున్న దనుకూలపుఁగోరికి కోరి నీవు నా
కరమునఁ గత్తిఁ బెట్టితిఁగఁ గాదది నీయది నీకు నీయ నా
ధరణిపుబల్లహుం గడపఁదగ్గది; కాదు నిరంతరంబునున్
వరవుడముం బొనర్చికొని ప్రాణము ధారణచేయు టింపుమై.

దండ—చేయఁదగినదేదియో యాలోచించికొని నీయంతట నీవ యనుష్ఠింపుము. నాకత్తి నాకిమ్ము నేనేఁగెదను.

సూర్య—నాపయి దయనింపుము. నాకింక వారియెడ నన్నృత భావము పుట్టలేదు. పుట్టకపోవనులేదు. నిర్ధారణమొనర్ప లేకున్నాను.

దండ—తలిదండ్రుల నేర్పఱించుకొనలేనివానితో నేనింక మా టలాడఁ దలఁపను. ఇంతవఱకు బోధించితిని ఇఁక బోధిం పను. నీవె నిర్ధారణ చేసికొని చేయఁదగినది చేయుము.

సూర్య—అయ్యా !

ఆ. కార్తెయందు విత్తి మార్తిభవించిన
మొక్క కింతజలము పోసిపోసి
పెంచి పెద్దఁజేసి వెన్ను వైచినతోన
విడిచిపోవువాఁడు వెడఁగుకాఁడె.

దండ—అయెన్ను పొల్లగుచో విచారమెందులకు ?

సూర్య—ఎన్నటికిఁ బొల్లుకాదు. నిర్ధారింపుము.

దండ—భట్టారకుఁడేమాయెనో నీకుఁదెలియునా ?

సూర్య—కొండొకటకు మార్పఁబడియెనని మాత్రము వింటిని.

దండ—కొండొకటకనఁగా గొండొకలోకమునకు. తెలిసినదా ?

సూర్య—అక్కటా ! వారివలన నా సంశయము వీఁడిపోవు ననుకొంటిని. ఔరా ! [దుఃఖముతో] వారి నాకుఁ జూపఁగలవా ?

దండ—నీ సంశయమంతయు నట్టె దీరిపోవును. రమ్ము.

[ఇరువురును గొంచెము పరిక్రమింతురు. ఒక తలుపుతీసి దండపాశి చనిపోయిన మాధవభట్టారకునిఁ జూపును.

సూర్య—[చూచి దుఃఖముతో]

ఉ. తండ్రి లేఁడు తల్లియును దా మరణించెనొ పాటిపోయెనో
తండ్రి తల్లి దేశికుఁడు దైవము సర్వము నీవటంచు నే
నుండితి నిన్ని నాళులును నోపికఁబట్టి, గతించితయ్య! నా
గుండెలు వ్రీలిపోయెడిని గోమలమా హృదయంబు మాఁడెడిన్.

కష్టా ! బల్లిహా ! ఎన్ని పాశము లొనర్చెదవు ? తుదికివచ్చినది. [ఉన్మాదముతో భట్టారకుని పాదములకు నమస్కరించి]

సీ. అల పార్థునిచేతఁ ననిఁ ద్రెవ్వఁబడి విమ
లుండు ద్రోణుఁడు చన్నలోకములకు
అల్ల శిఖండిచేనొల్లఁబోయిన కుశ
లుండు భీష్ముఁడు చన్నలోకములకు
అల పరీక్షితునిచే నలసటఁగని పర
ఖుం డుదంకుఁడు చన్నలోకములకు
అల్లసాత్యకిచేత హాస్తంబు కడసి యీ
ల్గు భగదత్తుఁడు చన్నలోకములకు
శరణుఁజొచ్చినబోయకు జాయ యిచ్చి
నాత్మదేహార్పణముఁగాంచి యాత్మ నగ్ని
లోనిడి పులుంగు చన్నట్టిలోకములకుఁ
దటిసియుండుమ మాధవతాతపాద.

దండ—చూచితివా ! ఈగతియె బల్లహుని నమ్మువానికి.

సూర్య—ఔరా ! సత్యమెంతదిక్కుమాలినది ?

దండ—ఇటురమ్ము.

మాధ—[వికారముగాఁ బ్రవేశించుచు తనలో] ఎటుదారి ! ఎటుదారి ? నేను వత్తునని గ్రహించు వేళొకటఁ బరుండి నటులున్నాఁడు. పసిపట్టుదును. [అని యున్మాదముగా నిష్క్రమించును].

[ఇరువురుఁ గొంచెము పరిక్రమింతురు. దండపాణి తలుపు మూసి, తలుపుమీఁద వ్రాసిన యక్కరములఁ జూపును].

సూర్య.—[చూచి] ఏమియిది ?

దండ—పైనిఁ జదువుము.

సూర్య—[చూచుచు]

శా. "లోకుల్ కాకులు చేలుమాటలను వీలుంబాలునున్ లేక ప
ల్గాకుల్ కూసినఁగూసికొండ్రు వితగాఁ గంఠంబుగోసైత్తిఁగా
వాకట్టుంబొనరించు యత్నములఁ గూర్పంబోవఁగా నేలా కో
మాకీ బాలుఁడు సాక్షియైచనఁ బరామర్శింపుఁడా! యందఱున్.

ఉ. కాలముమాఱి యుద్ధమునఁ గాడ్పడిపోయిన సోమదేవభూ
పాలుని సంస్మరించుమను బట్టముఁగట్టెద సూర్యదేవభూ
పాలున కీనిమ్ముంగునకుఁ బార్థివులెల్లరు కాన్కలీయఁగా
నేలఁగఁజేయుదున్ జలధి యెల్లఁగఁగల్గిన యెల్ల నేలయున్."

[అని చదివి] ఏమీ! ఇంత నేల యేలఁజేయువాఁడు భట్టారకు నేల పొరిమాల్పవలయును? ఔరా! నన్నుఁ దన కొడుకనియు సోమదేవభూపాలుని కొడుకనియు నిరుఁదలగా వ్యవహరించుచున్నాఁడా? ఛీ! బల్లహా! నీవు చచ్చితివి!

దండ—లేదు. ఇంకను జీవించియేయున్నాఁడు.

సూర్య—ఛీ.

గీ. ఆవులంబోలె నపకారి మరయఁజాల
నట్టి పేర్మిని సోమదేవావనీశు
మాధవాచార్యుఁ జంపిన మానిసీఁడు
బ్రతికియున్నను వాఁడు జీవచ్ఛవంబు.

[కోపముతో] ఇంతియకాక యిఁక నీతఁడు బ్రదుకఁజాలఁడు. బ్రదుకఁడు. సాధువులకింత యపకారమొనర్చిన యీతఁడు సగము చచ్చియేయున్నాఁడు. నా కనులకు ఆతఁడొక శవముపోలిక—కాదు; కాఁట సగముకాలిన—తలనుండి సగమువఱకు కాలినశవముపోలికి కానఁబడుచున్నాఁడు.

దండ—ఐనను జీవించియే యున్నాఁడు.

సూర్య—[కోపముతో మోముపై కెత్తి] ఇంకను జీవించి యున్నాఁడా ?

ఉ. ఈనిముసంబుదాఁక గడియించినవాఁ డెటులెట్లో జీవమీ
పై నిముసంబునన్ నిజము పాసినవాఁ డిదె చూడుమీ! సమీ
చీన భుజంగమంబువలెఁ జిందులుద్రొక్కెడు వాఁడుకత్తిచే
లూనగళోద్గళద్రుధిరలోహితతల్పకలాకలాపుఁడై.

ఇదె సమాప్తము చేసివచ్చెదను. [పరిక్రమించుచు] ఎవరయినఁ జూతురేమోయని సంకోచము కలుగుచున్నది.

ఆ. తొంగితొంగి కనఁ గడంగు నక్షత్రాల
మోము మబ్బులార! మూయఁబొండు!
కన్నుకన్ను గొంచె కావంగఁబడకుండఁ
గటికచీఁకటులు! వేగఁ గదలిరండు.

దండ—ఓయీ! ఇటులు సంకోచించువాఁడవు నీవేమి చేయఁగలవు? అయినను నీకట్టి ప్రతిభయము ఇసుమంతయు లేకుండుఁగాక. నేఁ డందఱు ఉద్దాలకపుష్పభంజిక యాడుకొని కొబ్బరికల్లు లోనగు నాసవములు త్రావి మత్తుగొని పదిరించినారు. ఒకరు చూతురను భయము నీకు అక్కఱలేదు.

సీ. నీకత్తియాతని యాకారముం జూచి
భ్రమించి యాపోక మఱచుఁగాక
నీచూడ్కి యాతని మే చూచి ఛేదించి
మగిడినంతనె యాదమఱచుఁగాక

నీబాహువాతని నెమ్మొడపట్టు ఛే
దించి దానిని విస్మరింపఁగాక
నీయెదయుతని హృన్నీరేజముం ద్రెంచి
ధారణాబల మేట దాఁచుఁగాక
నీదు పెనుకత్తి వాదర నిఖిలలోక
పాలకుల జిగిఁజెందఁ జొప్పడును గాక
అదియు బల్లహుదేహంబునఁ దొనర్చు
గాయమును జూడకుండెడుఁగాక యింక.

సూర్య—[కోపముతో]

మ. ఎవరా వచ్చెడువారు నాకెదురుగా నేతెంచ వేగంబుగా
శివుఁడా! విష్ణుఁడ! బ్రహ్మదేవుఁడ! యిసీసీ! వారలేలా? పుర
ర్భవుఁడా! బల్లహుఁడా! దురాత్మకుఁడ! ఘోరవ్రాత్యుఁడా! పాపుఁడా!
అదరుండా! యిదె చచ్చినాఁడవుర! బాహాఖడ్గధారాహతిన్.

[అని వడిగా నిష్క్రమించును]

[తెరలో]

ఎవఁడో రాక్షసుఁడు! ఎవఁడో రాక్షసుఁడు!

దండ—[ఈవలికివచ్చి] ఆ! ప్రారంభమయినది! దురాత్ముఁడగు బల్లహుఁడు తానొనర్చిన దుష్కర్మముల ఫలిత మనుభవించును.

[తెరలో]

ఔరా! లేవరేమి? లేవరేమి? కాగడాలు తెండు.

దండ—ఈసరికిఁ జాలఁగార్యమయియుండును.

[తెరలో]

ఔరా! ఎధ.

చ. గళమున నొక్కవ్రేటు పరిగాఁ గుడిచొక్కను నొక్కవ్రేటు గ
ఝిలియెదు బొమ్మపైని నొకవ్రేటు పదంపడి మస్తకంబు భే
దిల నొకవ్రేటువైచి కడతేర్చెను బల్లహభూమిపాలు నీ
పాలకులందిండి యెవ్వఁడొకో పొంచుఁడీ! పట్టుఁడీ! నిగ్రహింపుఁడీ!

దండ—ప్రారంభము అంతము ఒకతూటినే యయినవి.

[తెరలో]

గీ. కానుపింపక విసుమానమైన చంపు
చంపి పరువెత్తుచుండె రాక్షసుఁడువోలె
నోరి మీరేమిచేయుచు నుంటిరోరి!
కాలుఁగొంటిరె కొబ్బరికల్లుత్రావి.

దండ—కాఁదగినపని జరిగినది. [తొంగిచూచి] ఈ పులితోలువాఁడెవఁడు ? ఇదియేమి ? ఈతఁడు ఎంతచక్కగానున్నాఁడు !

ఉ. సామునఁదేరి విర్వీయయి సాగిలు మింటిమొగంపు మూఁపులున్
గామిడి వారిదెబ్బలకుఁ గాయులు కాచిన ముందుచేయియున్
మోమును బేరెడఁదయును బూర్ణలలాటము దీర్ఘబాహువుల్
శ్రీమహితుం డటంచివియె చెప్పక చెప్పును వీనిఁ జూచినన్.

[మాధవవర్మయు సూర్యదేవుఁడును బల్లహునిఁ బట్టికొని యొండొండ లాగికొనుచు వడిగాఁ బ్రవేశింతురు]

మాధవవర్మ—ఓయీ!

చ. గళమున నొక్క వ్రేటు సరిగాఁ గుడిడొక్కను నొక్క వ్రేటు గ
జ్జిలి యెదుఱొమ్ముపైని నొక్క వ్రేటు పదంపడి మస్తకంబు భే
దిల నొక్క వ్రేటు వైచి కడ తేర్చితి బల్లహభూమిపాలు నా
జ్జిలు తల నేలపాలు నొనరించితి సర్వము నాదుపాలుగన్.

సూర్యదేవా ! ఇఁక నీవు మిగిలియున్నావు.

దండ—[తనలో] ఎవరితఁడు ? [అని మూలకొదుగును]

సూర్య—[బల్లహుని క్రిందఁ బాఱవైచి] ఇదియేమి ? నడుమ నీవెవడవు ?

ఉ. కంపము కొంతలేక వెనుకంబడిపోవక త్రోసివచ్చి యీ
చంపిన చంపు నాది,
(నిర్దేశించుచు) యిట శస్త్రికకాటులు నావి, నావి యీ
దుంపతెగుళ్ళవోలె నటఁదోఁచుచున్నవి కుళ్ళగింపు లో
డింపుము నన్ను నెట్టెదుట డీకొని యేరుజయింత్రో తేలెడిన్.

[అని మాధవవర్మపైకిఁ బోయి]

చ. గళమున నొక్క వ్రేటు సరిగాఁ గుడిడొక్కను నొక్క వ్రేటు గ
జ్జిలి యెదుఱొమ్ముపైని నొక్క వ్రేటు పదంపడి మస్తకంబు భే
దిల నొక్క వ్రేటు వైచి కడ తేర్చితి బల్లహభూమిపాలు నా
జ్జిలు తల నేలపాలు పొనరించితి రాజ్యము నాదుపాలుగన్.

[అపటీక్షేపముగా మంజుమతి దుఃఖించుచుఁ జేత నొక
గిన్నెఁగొని ప్రవేశించును]

మంజు—[సూర్యదేవుని డాయంజని] నాయనా ! నీకుఁ బాలే
తేవోయి !

ఉ. పుట్టిననాఁటఁగోలె నొకపూఁటను బాలను నీయఁబోనినా
పొట్టఁబగిల్చి పాలొసఁగి పుక్కిటఁ బెత్తురొ క్రోలకక్కటా!
యెట్టులు తండ్రి నెత్తుటిని నేమరియుండఁగ నీవు పీల్చితో
పట్టి యభాగ్యుఁడా! నను బట్టి వధింపుము తీరు నంతతోన్.

[అని కంఠను కౌఁగిలించికొని యేడ్చును. సూర్యదేవుఁ
డధోముఖుఁ డగును.]

దండ—[తనలో] నే నిటనుండి తప్పించుకొనిపోయిన బాఁ
గుగానుండును. [పోవ ప్రయతించును]

మాధ—[దండపాణిని జూచి] ఓయీ! నీవెవఁడవు?

దండ—నేనా [అను నర్ధోక్తి—

సూర్య—మాయమ్మ సిరియాలదేవి పంపినవాఁడు. ఆ ప్రశ్న
నీకేల?

మాధ—[విస్మితుఁడగును]

మంజు—నాయనా! మీయమ్మ యీ యభాగ్యురాలేకాని
యామెకాదు. నాయనా! నన్నుఁగూడఁ జంపుము. చం
పక ముం దొక్కసారి కౌఁగిలించికొననిమ్ము. [అని కౌఁగి
లిఁ గొనును] [దండపాణి తప్పించుకొనఁబోవును. మాధవ
వర్మ పోనీయకుండ బంధించును]

మంజు—నా కేకపుత్రుఁడవగు నీదరికి మీయయ్య రాజ్య
కాంక్షచేతఁ దఱుచుగాఁ జేరనిచ్చి మాటాడనిచ్చినాఁడు
కాఁడు. ఔరా!

ఉ. తొమ్మిదిమాసముల్ కడుపుతో నిను బెంచితి నంతె కాని బా
ల్యమ్మున నొక్కనాఁడొడిని లాలనఁ జేసిన భాగ్యమేది? నా

యీయమ్మలికమ్ముఁ బాపికొన నూఱట యెట్టులు? కౌఁగిలింతతో
నమ్మకుఁ జెల్లెరా ఋణము లార్పితి దీపము గర్భశత్రువా?
నియందంతగా నీతప్పు లేదు. అంతయు దండపాణి వేషము
తో నున్న యీ సీరదేవుఁ డొనర్చినాఁడు. ఛీ! ఈ రాజ
ద్రోహి మోము చూడరాదు. నాయనా! ఇఁక నన్నుఁ
జంపుము. నీ వెటులు చంపఁగలవు? నీవె చచ్చితివి. అ
క్కటా! అమంగళము శాంతించుఁగాక. నేనె చచ్చెదను.

[అని గిన్నెలోని విసము త్రావి కూలును].

సూర్య—[విభ్రాంతిపడును]

మాధ—[తనలో] అక్కటా! ఎంత దయనీయముగానున్నది!

దండ—[తనలో] ఔరా! తుదకెటులుమాఱినదో? నాగతి
యేమి?

సూర్య—అనాత్మజ్ఞుఁడను. ఛీ, దండపాణిచే ననాత్మజ్ఞుఁడగాఁ
జేయఁబడితిని. తలిదండ్రులఁ జంపికొంటిని. [దండపాణికై
తిరిగి]

సీ. నాకుఁ దేజము నీరు నాకసంబును గాలి
మన్ను నీదైయెదింటి మయముగాఁగ
నెసఁగు నీతోడుగును సృజియించి ప్రత్యేకు
మగునట్లు సుఖముల ననుభవింపఁ
దావలంబుగఁజేయు తల్లిదండ్రులను జం
పించితివయ్యా, నీవే త్రిపుతకును
దగు నభాగ్యుఁడువీఁడె తనరారె సూర్యదే
వుండనాత్మజ్ఞతా పండితుండు

వచ్చు పాపంబు లవి రానెవచ్చు నింక
నిన్నుఁగూడనుజంపి యీనిముసమందు
దానివలనఁ బాపంబుఁగాఁదగినపాప
మనుభవింపఁగఁ దాల్చితిఁ బ్రాణములను.

ఇట్టివాఁడవు నీవాచార్యుఁడవా? ఛీ.

శా. ఆచార్యుండవె నీవు పాతకివిగా నత్యంతపాపంబులన్
నాచేతం బొనరింపఁజేసితివి నన్గన్నట్టి మాతాపితల్
నాచేఁ జావనెచచ్చినార లిఁకనుండన్ రాదు శేషంబులో
నీచా! చావుము చావు చచ్చితివినూ నిర్యత్కృపాణంబుచేన్.

[అని నఱుకఁబోవును. మాధవవర్మ పట్టికొని]

మాధ—ఓయీ! ఆఁగుము.

సూర్య—[విదలించికొని] సీరదేవా!

చ. పితృవధపాతకంబున నుపేక్షవహించెద, నిట్టి మాతృకా
మృతికగు పాతకంబున నుపేక్షవహింపను సీరదేవుఁడా!
బ్రతుకఁదలంచితేని యిటువంటి పనుల్ బొనరించువాఁడవే?
వెతకుము నారకంబునను విశ్రమసీమల నెప్పుడుండఁగన్.

[అని మీఁది కుఱుకును. మాధవవర్మ సీరదేవునివదలి సూర్యదేవుని చేయిపట్టుకొనును. సూర్యదేవుఁడు విదిల్చికొనును. మాధవవర్మ గట్టిగాఁ బట్టికొని]

మాధ—ఓయీ!

ఉ. లోకులఁబోలె నన్ను మదిలోఁ దలపోసెదవేమొ చూడు భ
ల్లూకపుఁబట్టువాఁడి యిదె లూనభుజుండవు కాఁదలంపు, మం
దూకము బట్టి రక్తమును నోఁటఁ గ్రమంబుగఁ బీల్చుచుండు ద
ర్వీకరుభంగి నెత్తుటిని బీల్చును నాచెయి కత్తి వీఁడుమా!

[అని మొత్తును]

సూర్య—[బుజమునుండి నెత్తురు కాఱుటఁగాఁ జూచికొని, తనలో] ఔరా! పలువురు మనుజులు వీనిలోఁ జేరి యొత్తుచున్నట్లున్నది. అక్కటా! [బాధ నభినయించి] ఇఁక నిలువలేను. [అని కత్తిని జార్చును]

[దండపాణి వేసముతో నున్న సీరదేవుఁడు పాఱిపోవును]

మాధ—ఓరీ! పాఱకుము. పాఱకుము. [మెడలోని చేతిని జూపుచు]

శా. నేనెంతేని దయార్ద్రచిత్తమునఁ 'బోనీ' యంచుఁ బోనిచ్చినం
గానీ, యిల్లిదె పేరునీనికర శాఖాశల్యముం జూడు మి
య్యాసన్ వచ్చితి నేను నీహృదయశల్యంబో యనం బొల్చు నీ
తా నేరీతిని నిన్నుఁ బ్రాణములతోఁ దక్కించి పోనిచ్చురా?

ఇదె వచ్చితిని. నిలుము. సూర్యదేవా! తాళుకొనుము.

ఉ. పాలకుఁడైన బల్లహునిఁ బాపఁగఁగోరిన సోమదేవభూ
పాలుని యుగ్రశక్తి యిది పాపిని బల్లహు వానియాత్మజున్
ప్రాలఁగఁ జేయఁగాఁగ నడుమన్ గనుపట్టితి సీరదేవ! నీ
కూలుట పేరునీనికిని గొప్పముదం బొడగూర్చఁగావుతన్.

[అని పరువిడును]

సూర్య—ఔరా! ఈతఁడు సోమదేవభూపాలుని యౌరసపుత్రుఁడని తేలినది. ఈ చండాలుఁడు సీరదేవుఁడు మా తండ్రి బ-ల్ల-హునితో విఘటించి తన్మారణమునకు నన్నుఁ బురికొల్పినాఁడు. కట్టా! కానిమ్ము. ఆతఁడు కర్మఫలమును గుడిచి తీరవలసినదే. నే నీలోపుగా నా కత్తిని విషదిగ్ధము చేసెదను. [అని చేతి నెత్తఁబోయి] అబ్బా!

ఎంత భల్లూకపుఁ బట్టుపట్టినాఁడు! [అని సర్దుకొని] మా యమ్మ మొగ మెటులు చూతును? కట్టా! కానిమ్ము. ఇది దుఃఖింప సమయము కాదు. కాదా?

ఆ. ఒక్కమూలఁ దండ్రి యొక్కమూలనుదల్లి
యొక్కమూల వీరి కెక్కుఁడయిన
దేశికోత్తముండు తెగిపడిపోయిరి
వల్లకాఁడు వట్టి వల్లకాఁడు.

అయినను నేను దుఃఖింపను. [మెల్లఁగాఁ బరిక్రమించి] విసపుగిన్నె యిది. [పట్టికొని పయికెత్తి]

శా. నీవే కత్తికిఁ బూసికొమ్ము విసమా! నే ముట్టఁజాలన్ నినున్
జావుంగూర్చితి నాదుతల్లికిఁ గటా! చర్మావిహీనంబుగాఁ
ద్రావన్ నిన్నును నాదుకత్తియు వెసం దాఁజచ్చునో యేమొకో!
ప్రోవన్ జాడుమి యెట్టులేనియు ననుం బూర్ణప్రభావంబునన్.

[అని విసము కత్తి వాదర పైఁబోసి]

మ. ప్రళయాభీలతరాతివల్గిత మహావాతంబు ఖండించెదన్
దళదంభోభృదదభ్రగర్భకుహరీ దావాగ్ని మందించెదన్
కులధారాధరగండశైలపటలిం గోసత్తఁగాఁ గోసెదన్
వలమానేంద్రకరాంగుళీతటనటద్వజ్రంబు వారించెదన్.

[అని కొంచెము పరిక్రమించుచుండును. మాధవవర్మ సీరదేవుని కాయమును లాగికొనివచ్చి పడవైచును]

మాధ—

ఉ. విందునకంచుఁ బిల్చి కడు వేడబముం బొనరించి పేరునీ
నిం దగు సోమదేవధరణీపతినిన్ వధియించినట్టి మీ

ఛందములెల్ల లోకులకుఁ జూపెద నింక సముద్ర సందునై
యుండుఁడు 'ఘోరపాపపరిహారము ప్రేతములార' వెల్వనన్.
ఔరా! మాధవభట్టారకునిఁ జంపిన మీకు నిష్కృతికూడఁ గలదా?

సూర్య—ఓయీ!

శా. న్యాయాన్యాయము లేర్పఱింప నిను మంతన్ శక్తిలే కిందు న
న్యాయంబిట్టులఁ దండ్రికిన్ జననికిన్ గావించియున్నాఁడ దుర్
జ్ఞేయంబైన విధాన మీగతిఁ బొసంగెన్, నీవో నేనో యిఁకన్
జేయంగావలె రాజ్య, మిర్వురకు రాజీ యిట్టులూహించితిన్.

మాధ—మంచిది. ఇది క్షాత్రధర్మము.

వ. ముదురంబాఱిన వాఁచుఁదీవలను నున్మూలించురీతిన్ దెసల్
చెదరన్ బల్లహసీరదేవుల నొగిన్ ఛేదించియున్నాఁడ నె
ట్టిదమైనట్టి ప్రతిజ్ఞఁ బూని యిఁకఁ జెట్టీవైవచో నిల్వు! నిన్
దుదిముట్టించెదఁ జీల్చివైచెదను దోడ్తోఁ గ్రొచ్చిపాతించెదన్.

సూర్య—ఏమంటివి? ఇదిగోఁ గనుము.

ఉ. దేహపుఁదిత్తియందుఁ గడుదీవరపున్ సెకఁ గ్రాఁగి వీఁకమై
నోహరిసాహరిం బెనఁగి యుయ్యెలలూఁగెడు ప్రాణనీరముల్
బాహిరపోవఁ జిల్లి నొకపాటిది చేసెద నేఁడు నీకుఁ బు
ణ్యాహము దీనినుఁడిచను మావలిలోకమునన్ వసింపఁగన్.

[అని గ్రుచ్చును]

మాధ—[పోటును జేతితోఁ బట్టికొని] ఓరీ! ఇట్టి యన్యాయము తగదు.

మ. విసముంబూసిన కత్తిఁ గ్రుచ్చెదవె? నీ విక్రాంతి పోకాలు! ని
స్సిసీ! తండ్రికిఁ దగ్గపుత్రుఁడవు నిన్నింకేల నిందింప? నీ

రసమూజంబులు మాచి మెచ్చికొన దర్పవ్యగ్రసన్నాహామిం
త సమాప్తింబొనరింతు నిన్నును గరాంతర్వర్తి ఘోరాసిచేన్.

[అని నెట్టికొని తెరలోపలికిఁ బోవును; శార్ఙరసుఁ డొక పెడనుండియు సుబ్రహ్మణ్యుఁడు మఱొక పెడనుండియుఁ బ్రవేశింతురు]

శార్ఙ—అక్కటా! ఇదియేమి శ్మశానమా? మాధవవర్మ యేఁడి?

సుబ్ర—బలే బలే! కర్మఫలమున కిది సమన్వయము. [అని నాట్యముచేయును]

శార్ఙ—ఈతనికిఁ బిచ్చి యెక్కుడైపోయినది.

సుబ్ర—నీకుపిచ్చి. నీఅబ్బకుపిచ్చి. నీఅమ్మకుపిచ్చి. నీమామకు పిచ్చి. నేనుతప్ప జగత్తంథాపిచ్చి. మాధవవర్మా! సమన్వయము ఐపోయింది. రా! ఇహా రా!

[సూర్యదేవుని తలచేఁగొని మాధవవర్మ ప్రవేశించును]

సుబ్ర—[మాధవవర్మను వెఱ్ఱిగాఁ గౌఁగిలిఁగొని నాట్యమొనరించును]

మాధ—[తనలో] ఇతనికి నిజముగా నున్మాదమా యేమి?

[అని రోఁజుచుఁ గూలఁబడును]

శార్ఙ—మాధవవర్మకు జయము!

మాధ—[రోఁజుచు] అయ్యా! సూర్యదేవుని మాయాఖడ్గముచే నా శరీరము విషజుష్టమయినది. ఇదిగో మా పేరుసీని హస్తము. ఈ రెండురాజ్యములకు ఈ హస్తమును సింహాసనమున నిలుపుఁడు. [అని కనులు మోడ్చును]

శార్ఙ్గ — అక్కటా! ఎంతఅత్యాహితము!

సుబ్ర — ఛీఛీ! వెధవశాస్త్రుల్లారా! మాధవవర్మకూడా చావాలిసిందేనా! మీ మూఁక తెగింది. వెనతుక్కుతాటాకుల్లారా! తగలఁబడండి తగలఁబడండి.

మాధ — [కనులెత్తి లేచి] అయ్యా! ఈ చేతిని నాకాఁడనుండి తీయుము.

[శార్ఙ్గరవుఁడు తీయును]

మాధ — ఈచేతికిఁ బట్టాభిషేకము చేయుము.

తెరు. అమరలోకముముందర రదె ద్వారయుగళి
యాలవోకవిడివడ్డ దదిగోఁ గనుండు
కౌమరార జనకుండు కులగురుణాడరుఁడు
కులధరాధరధైర్యగుఁడు పేరునీఁడు
జములు గానిలుచుండి జలజాప్తసములు
పరవిరమ్మనినన్ను సడిఁబిల్చువారు
క్రమముగాఁ బరువెత్తికలయంగఁదలఁతుఁ
గయికిఁబట్టముగట్టఁగఁ జనుండుమీరు.

[అని పడిపోవును]

శార్ఙ్గ — ఔరా! తుదికీలాగునఁ గావలసియున్నది కాఁబోలు! ఈ హస్తమునకు అభిషేకము చేయఁబోవుదము.

సుబ్ర — [తాటాకులకు నిప్పంటించి] ఉహూ! ఉహూ! తగలఁ బడండి!

[నిష్క్రమింతురు].

శతావధాని శివరామకవి ప్రణీతంబయిన మాధవవర్మ యను నాటకము సర్వము సమాప్తము.

బెజవాడ వాణీముద్రాక్షరశాలయందు బి. కే. స్వామిచే ముద్రితము. 1920

శతావధాని శివరామకవి ప్రణీతములు.

ప్రబంధములు.

ముక్తాలత— ౦-౧౨-౦

[ఒక స్త్రీ] అభిప్రాయము ఇచట పొందుపఱచుచున్నాము.—...... 'శూద్రకుని వసంతసేన తరువాత మీ ముక్తాలతయె గణికలలో చాలా ఎక్కువ ఐనది ముక్తాలతవల్ల నేర్చుకోఁదగు నీతి చాలా కలదు.......శైలిమాత్రము నాకు అనఁగా ఆఁడువాండ్రకు కష్టముగా ఉన్నది. అన్నిచోట్ల కాదు....'

కృతకసూత్రము— ౦-౪-౦

విమర్శములు.

సోముఁడు లేక ఉత్తరహరివంశ విమర్శము— ౧-౦-౦

[ఇందు మీరు ఔచిత్యమును లెస్సగా పాటించినారు. ...... గాణపత్యపరంజ్యోతి శబ్దముల చక్కఁగా నిర్వచించినారు. ఇట్టివి మీవంటి వైయాకరణులకుఁగాని సాధ్యములు కానేరవు. ...... అని వేదము వెంకటరాయ శాస్త్రిగారు]

తాలుకుట్టనము— ౦-౪-౦

శతావధానములు.

కొవ్వూరు శతావధానము	౦-౩-౦
తెనాలి ,,	౦-౨-౦
బెజవాడ ,,	౦-౨-౦

నాటకములు.

మాధవవర్మ— మేలుప్రతి	౦-౧౪-౦
మామూలుప్రతి	౦-౧౨-౦

అచలాయతనము— ౧-౧౨-౦

[శ్రీ రవీంద్రుని వంగనాటకమునకు ఆంధ్రీకృతి. వేలూరి చంద్రశేఖరం, బి. ఏ. చే రచితము.]

వేలూరి ప్రచురణాలయము,

(Velury Publishing House.)

చిరివాడ,

తెలప్రోలుపోస్టు, కృష్ణా.

శ్రీ

కృతకసూత్రము.

క. తనవచ్చిరానిమాటల
కు నుపాధ్యాయుండు మెచ్చికొనఁజూచెడివా
రును వ్రేలఁజూపి ముదముం
బనుపడఁగఁ గుఱంగియ నెడు బాలికయలఘున్.

మ. తనతోఁ బాటుగ 'నోనమాలు' తెలివొందంజాలి, 'అఆలు' ది
ద్దు, 'కాఖాలు' గడింపఁగా మఱియు, 'తాథాల్ యూఁర వాలన్న పా
లు'ను నేర్వన్ జెలికారముం బెనుపఁజాలం జాలు సిపిల్లవాఁ
డనఁగాఁ బొల్చు శరత్కుమారుఁడనువాఁడా బాలతో నాడుచున్

తే. ఈ నెఱుంగదు దుఃఖమ్ము నెఱుఁగఁబోదు
పాపమెఱుఁగదు తెలియదు ప్రాకృతంబు
పెరిమె చెలికారములమాత్రఁ బెనిచికొనును
ఎంచఁగా బాల్య మదియెంత మంచిదో కా.

తే. వాలుకా పులినమ్ముల వాగులందు
పొన్నమ్రాఁకుల నునుపారు తిన్నెలందు
బండిగురివెందతీవెల పాదులందు
ఆడుకొందురు మలుసంజలందువారు.

క. ఎడఁబాయని ప్రేముడిచే
నడుగడుగున కుబుసుపోక, అట్టే చెవిలో
గుసుగుసులాడుదురు ముదం
పడుదురువారిద్దఱౌర బాల్యంబందున్.

క. బడియాడఁ సడలిపోయెన్
బుడిబుడిచెలికాండ్రతోడి బుజ్జగముడిగెన్
వడిఁ బెండ్లినయసువచ్చెన్
నడయాడందొడఁగెజవ్వనము చెలిమేనన్.

మ. ఒకనాఁడించుకభూషితాంగియయిసూర్యుండస్తముంబొందఁగ
వ్వికచాంభోరుహనేత్రయందెలగొదల్ విశ్రాంతిఁ జెందంగ డె
లికగాఁ బాదములుంచుచున్ జనియెఁ బాలీలానికుంజంబుచెం
తకమందానిలమూఁచిఁబల్చినపువుల్ తాపుల్ దెసల్ గ్రమ్మఁగన్

గీ. పోయికూర్చుండునంతటఁ బోరువెట్టి
కూయఁదొడఁగెడు పెనుగండుఁ గోయిలలకు
రోసమీసును గెడఁగొని మోసులెత్త
నొసఁగ లేదు కురంగి ప్రత్యుత్తరంబు.

ఉ. నించినపూలయందు శయనించికపోలతలంబు నంటఁగా
వంచి కరాంబుజం బెడమవైపుగ నొత్తిలి కాలివ్రేలి నా
డించుచు నూర్పుగాలి ఖురుడింపఁగమోవియు నాడిపోవఁజిం
తాంచితమూర్తియాచుజవరాలసియుండెనుశూన్యభావయై

చ. తలఁపునఁబట్టనంత పరితాపము, కన్నులుచాలనంత పె
ద్దలు కనునీటిబొట్లుమదిఁ దాపఁగఁజాలనియంతయాసకొం
దలమునునాపెమోమనెడుదర్పణమందుఁ బృథక్ పృథక్ స్థితిన్
గళలధరించి రూపములుగాఁ గనఁబట్టఁదొడంగె వింతగన్.

గీ. ప్రక్కగాఁబోవుచుండె శరత్కుమారు
డప్పు డత్యరుణాంబుజాతాయతాక్షి
గువ్వకుత్తుకతోడను గొణుఁగుకొనుచు
వడిగ లేచెను పాదముల్ వడఁకుచుండ.

ఉ. చూచుశరత్కుమారునకుఁ జోద్యముగాఁ గనఁబట్టెనాకురం
గీచకితైణలోచన వికీర్ణమునొక బరీభరంబుతో
సూచితకోపరోష పరిశోషకషాయితమైన మోముతో
నాచిత బాష్పబిందువుల నంతట నానినకన్నుదోయితోఁ.

క. ఒకపాదునందుఁ బెరిఁగిన
యకళంకపుఁదీఁగ మోక లగుటనతం డా
సకియఁ గనుంగొనినంతట
వికలుండై మొగమొకింత వెనుకకుఁ ద్రిప్పెన్.

ఉ. ఆఁగుచునాతఁ డాపెహృదయంబున నేమికళంకమున్నదో
నేఁ గనుఁగొందునంచుఁ దరుణీమణి డగ్గఱి పల్కరింపఁగా
మూఁగదివోలె నప్పుడొకముచ్చటయాడదు తేఱిచూడదున్
దీఁగవలెం జలించుఁ బరిదేవనముం బొనరించు మించుగన్.

తే. ఆమెకంటను మిగుల నత్యార్ద్రచిత్తుఁ
డగుటఁ జూడంగలేక మాఱ్మొగము వెట్టి
యెఱుఁగమిన్ వెక్కివెక్కి తానేడ్చెనపుడు
ప్రకృతికింగూడ గుండెలు పగులువాఱ.

తే. తుదకునామెయె మనమును గుదుటఁబఱిచి
కాఱుకన్నీరు కొనగోటఁ గడకుఁజిమ్మి
ఊర్పు నిట్టూర్పులను సరి నొందఁజేసి
అల్లనల్లన 'నేమోయి' యంచుఁబలికె.

తే. అటులు పలికెడు చెలికార మాత్మఁదలఁచి
అందు 'నేమోయి' యనియెడు నందమెంచి
గండుమీఱి శరత్కుమారుండు చూచె
సారశారదచంద్రికా సారదృష్టి.

గీ. ,,వెన్నెలబయళ్ళకొంటిగా వెడలనగునె?
బొంగుపొదరిండ్లయందు నుండఁగఁదగునె?
మహిళకలటంచును శరత్కుమారుఁడనినఁ
దలనువంచికురంగి శాంతంబుపొంది.

గీ. వచ్చిరానట్టిమాటల వరుసతోడ
తెలిసి తెలియని ప్రేమ శృంఖలలతోడ
మఱచిమఱువనియనుభావ మహిమతోడ
మరగు శైశవమది యెంత మంచిదోయి!

క. నావుడు నెమ్మనమునఁ ద
ద్భావము ప్రేమానుబంధ పరమాయెనటఁ
చావిజ్ఞుఁడు తెలిసికొనెన్
బోవంగాఁదలఁచెవీఁడి పొలతుకనంతన్.

ఉ. కానిస్వకీయమైన చెలికారము చిన్నతనంబునుండి, యా
మానిని చేసియుంట నొకమాదరిగాఁగను జిన్నఁబుచ్చి యె
ట్లైనిఁ జనంగలేక యతఁడించుకమాఱుమొగంబువెట్టి వే
ఱైనప్రసంగమామెహృదయంబునజొన్పఁగనెంచియిట్లనెన్.

గీ. ధరణికోటపురీవరాంతరమునందు
స్థాపితంబగుపెను పరిషత్తునందు
విద్య నభ్యసనమొనర్ప నెడలువాఁడ
నీదుతండ్రియె ప్రేరేచె నిన్నునన్ను.

గీ. అనుచుఁబల్కిన నిస్పృహా యగుచునంత
బిక్కమొగమునువైచి విభీతనయన
తలనుబంకించి నిట్టూర్చి దళితహృదయ
యగుచుఁబోడకట్ట నతని కయ్యవసరమున.

మ. నెలఁతా! యీడునజోడువారమయినన్ నీకంటెఁ బుంధర్మతా
కలనన్ గొంచెము పెచ్చు నాకనుభవగ్రంథంబు, మీయింటిపె
ద్దలుచూపించిన త్రోవనెక్కరుని విద్యావాసనావాసితున్
బాలుపార్కన్ వరియింపుమంచు నతఁడప్పాబోఁడితోఁ బల్కినన్

గీ. పులుకుపులుకునఁ జూచు చూపుంగములను
బోఁడితనమును వైరాగ్యమును విశేష
నిస్పృహాత్వంబుతోఁప నా నీరజాక్షి
మొగముఁదన రెండుచేతుల మూసికొనియె.

గీ. తఱుఁగుకొనిపోయె హృదయ మాతనికిమిగుల
నప్పుడాజాణ నిముసమే నాఁగలేక
చిన్నతనముననుండియుఁ జేసినట్టి
కడిఁది చెలిమికిఁదగినట్లు కౌఁగిలించె.

ఉ. చేరల కెక్కుడౌ కనులఁ జేరిన వెచ్చని నీరెడల్చి చె
న్నారెడు కేశపాశమున యందుఁ దగుల్కొనిచిక్కువడ్డమం
దారపు లేఁతపూఁతను నిదానముగాఁ దెమలించి పొన్నపూఁ
గోరలనోసరించి సుమకోమలికిన్ ముదమారఁ గూర్చుచున్.

ఉ. పూలనుగొన్ని ద్రుంచి తృణముల్ మఱికొన్ని టిగోసి వానినిన్
మాలికగా నమర్చుకొని మంగళసూత్రముఁ బోలినట్టి పూ
మాల కురంగి నెమ్మెడను మల్చితగిల్చెఁ జెలంగ సౌరభో
ద్వేలసమాగతాళిరుతి దీపితమంగళవాద్య ఘోషముల్

క. సంతోషభరస్వాంతులు
నంతేవాసులు నటొక్కయాచార్యునకున్
గాంతస్వరూపులగువా
రంతట వేర్వేఱు బాట నరిగిరి పెలుచన్.

ఉ. ఆమఱునాఁటిప్రొద్దున రయంబున వెల్వడి బ్రహ్మచర్యదీ
క్షామహితంపు వేసమునఁ గానఁగఁబట్టెను 'భాగవిత్తి' వి
ద్యామహిళాధినాథునకు నచ్చెరుపాటుఘటించి తన్ను నున్
బ్రేముడిశిష్యమండలిఁ బరిగ్రహణంబొనరింపనింపుగన్.

క. గురుపాదసౌకఁ బట్టుచు
నురుతరవిద్యామహామహోదధినీఁదన్
బుఱికొనెశరత్కుమారుఁడు
పరులకుఁజొప్పడనిభయము భక్తియునిండన్.

ఉ. దోసములేని వేసము శ్రుతులఁ బ్రచరించె సురీతి నీతి ద
ర్శనమే యలంకృతిగ నల్లిన నెజ్జ యుపన్యసింప వి
శ్వాసముగల్గి పచ్చికలపట్టున నిక్కమొనర్చి బూదె కై
సేసి పఠించునెల్లపుడు శిష్యులలోపల శీఘ్రబుద్ధియై.

ఉ. సారముచాలఁ దేర్చి జగజంపనుమాటయెఱుంగఁ బోక వి
ద్యారసపారవశ్యుఁడయి తాల్మివహించుచు శిష్యకోటిపై
గారముకల్గి కూర్మిసుతుకన్న ననుగ్రహమూని దుష్టకృ
త్యారభటింగలంచినయమారఁగఁ జెప్పెను , భాగవిత్తియున్

ఉ. జీతముబత్తెమాటలకుఁ జేష్టలకున్ రుసుమొట్టుమస్తులున్
గైతవమైనడంబముల కల్పన గూఢగురుప్రసక్తిపై
పూఁతలు మేఁతలున్ బొసఁగుపోఁడిమిఁకూడనికృత్యముల్ సమా
నీతము కావొకప్పుడును నిర్మలమైన తదాశ్రమస్థలిన్.

చ. ఎనయుగుబల్ల లేదు, కొఱయేయది ? పచ్చికపట్టులుండఁ; సిం
పెనసెడుమస్తు లేదు, కొదయేయది? నారలచీరలుండఁ; బొం
తనమగుకుర్చి లేదు, కొఱంతాయది? దర్భకటంబులుండఁ; దం
ధనములు కైతవంబులివి తగ్గునకాదె నిసర్గసృష్టికిన్

ఉ. ప్రాణముఁబోయినన్ గురుని పల్కునకున్ జవదాఁటరాద తా
మానముఁబోయినన్ మృషను ముందునకైనను బల్కరాద వి
జ్ఞానముమాసిపోయినను గట్టడికిందొలఁగంగరాద ప్రా
మాణిక మేదుపల్కరుదుమమ్మరె! యాతనియాశ్రమంబునన్.

సీ. సాహిత్యసాహిత్య సందర్భముగ్రహించె
న్యాయవేదాంతంబు లభ్యసించె
వైయాకరణ సమన్వ్వయ సంప్రదాయంబు
తెలిసెఁ గెసాంఖ్యంబున నెఱుకఁజెందె.
యోగశాస్త్రమునందు యోగ్యతనుగమించె
గానాదమం దధికారమొనసెఁ
గవితావిలాసినీ కాముకుండయిమించె
ధర్మశాస్త్రముల సందర్భమెఱిఁగెఁ

క. బెండిలింజేసికొన భాగవిత్తికడను
దాననుజ్ఞాతుఁడై సముదారగతిఁ గు
రంగిఁజూడంగఁ గుతుకతరంగితుఁడయి
వెడలెను శరత్కుమారుండు విన్ననువుగ.

ఉ. తల్లినిగాంచుటొండెఁ దనతండ్రినిఁజూచుటయొండెఁ దమ్ములన్
బిల్లలఁజూచుటొండె మఱివృద్ధులఁజూచుటయొండె లేకయా
హల్లకపాణిపై నయిదుప్రాణములుంచి తదేకదృష్టిచే
నల్లయతండుమార్గమున నాతురుఁడై చనుఁబేర్మిబర్వగన్.

శా. మధ్యేమార్గమువచ్చెనెత్తిపయికిన్ మార్తాండబింబంబటా
మధ్యాహ్నంబునదగ్గఱం గొలుచుగ్రామంబందుదానాగియా
రాధ్యంబైతగుదేవతాసమితినారాధించి వేదంబునన్
నిధ్యానంబుననుండి కొంతవడికిన్ జేరెన్ గృహంబొక్కడున్

గీ. అందునివసించువారల కతిథియగుచు
నారగించెను శుభ్రింపు టన్నరసము
ప్రకృతిగాఁ బండు పండులు పాలులోను
నైనయాహారములను మధ్యాహ్న వేళ.

క. అలుపముగఁ బాఁడుకొనియతఁ
డలవారలకడను సెలవు నందిజిగమిషా
కలితుఁడయి బయలుదేరెన్
లలనాసందర్శనాభిలషితుండగుచున్.

గీ. తానుబట్టినమార్గమా ధరణిదేవు
దీసికొనిపోయె నెక్క- కృత్రిమవనంపుఁ
బజ్జకెటులఁగ కయెక్కిన పడవ సాగి
పాలమున్నీటినడుమకుఁ బట్టినటులు.

గీ. జీడిమామిడిచెట్లుకం చెలనుదాఁటి
లోనికింబోవదారిఁ దెల్పు చునునుండెఁ
గొన్ని చోటులనట్టికో ర్కులకుఁదావు
కొలుపకెంతయుగొడ్డంటఁ గొట్టఁబడియె.

క. చనియెడు శరత్కుమారుఁడు
తనముందటఁగాంచె నెక్కతరుణీమణిఁ జ
క్కనిపండు తఱపివెన్నెల
యనసౌందర్యంబు వెల్లియై పాఁఱగన్.

సీ. చెమరుఁజిత్తడిచేతఁ జెలువారుమోముపై
ముంగురులొకవింత మురుపుసూప
గొనవ్రేళ్లపై లేచి చనుటచేఁ బొడవగు
పొడవుందనంబున బెడఁగెలర్పఁ

గదలుబింకంపు టంగకములు చూచువా
రలకెల్ల నేత్రపారణమొనర్పఁ
గాటుకదీర్చిన క్రాల్గన్నుదోయి వి
చ్చిన నల్లఁదమ్మిపూ తీరుతోఁప

గీ. నెడసిపట్టిన కుచ్చెల లుజ్జ్వలింప
మృదులకురువిందమాలికల్ కదలియాడ
నెత్తి యరకాలుసూచుచుఁ దత్తరిలుచుఁ
గంచెనుందాఁటి వచ్చుట కాననాయె.

క. ఇదినఱకెప్పుడో చూచిన
యదియనుభావంబు తలఁపునందుఁ దలిర్పన్
మృదితమృణాళీశోభా
స్పదయగు నలదానిఁ గాంచె సందేహముతోన్.

గీ. పొంచిపరికింప దానిచూపునను బడక
యుండఁ దనసందియంబును నోసరిల్ల
ద్రాక్షపందిలిక్రిందికిఁ దారె నతఁడు;
అతఁడుకనకుండ దాఁగె నయ్యతివమిన్న.

గీ. కానలేకుంటనతఁడు తత్కాంచనాంగి
తొల్లివ్రాసిన లేఖను నల్లనల్లఁ
దాళపత్త్రాలఁబొల్చు గ్రంథంబునుండి
తెఱచెఁ గొంచెముమాసి పెంపఱిన దాని.

క. ఎవరును లేకుండఁగఁ దా
నవలోకించుచు దిశాంతరాంతరముల ని
క్కువపుం బ్రేముడిఁ జదువఁగ
నవునని యిటుసదివె నేలనాసీనుం డై.

‘ గురుజనానురోధమా? నాబుద్ధినిఁ బరీక్షించుటయా? గృహనివాసమునలదను ఎత్తిపొడుపా? ప్రేమవిచ్ఛేదాభిలాషమా భక్తజనపరిత్యాగోపాయమా? ప్రకోపమా? లేకయివన్నియు నా? సఖుఁడా నీపయనమునకు అర్థము నెఱుఁగనయ్యెద.

అతిప్రియుఁడవందునా! పౌనరుక్త్యము; నీకునేను ప్రియనన్నచో జడప్రశ్నము; నీయెడ నాకు వలపుచాలఁగలదనిన వేశ్యాలాపము; నీవులేనిది బ్రతుకఁ జాలననిన, అనుభవవిరోధము; నన్నుఁ బ్రావిలుకాఁడు పరిభవించుచున్నాఁడనినచో, ఆత్మదోషోపాలంభము; మన్మథుఁడు నన్ను నీకిచ్చెనన్న ఉపసర్పణోపాయము; నాచేఁదప్పక వరింపఁబడితివనిన బంధకీధార్ష్ట్యము; తప్పకరమ్మనిన సౌభాగ్యగర్వము; నేనేవచ్చెదననిన స్త్రీచాపలము; ఇదియనన్యయనినఁ గొదవ; నీవు కైకొనవే పోయెదనిన లేవనిచ్చని లేపుట; చావుచే నావలపు నెఱుంగుదువనిన నముఁగళంబు: కావున నీకేమివ్రాయుదు?

* * * * * * కురంగి.

సీ. అనుచునోపిక మిక్కిలి యనుగమించి
పర్ణసీమాయములను బ్రభ్రష్టపత్రి
భాగములఁగూడఁ బూరించి భావభరిత
మైన యాలేఖసదివెఁ బేశసఖుఁడు.

క. చదువున్ మఱలంజదువున్
జదివి తదీయాంతరార్థ సందర్భము నె
మ్మది విస్తరించికొను మో
హదశా దందహ్యమానుఁడయి కడుఁబొగులున్.

గీ. సర్వవర్ణస్ఖలిత సముచ్చారణంబు
గాఢగాద్గద్య సంరుద్ధ కంఠనాద
మూర్జితాశావ శానుకంపోదయంబు
తత్స్వనంబు వినంబడెఁ దగులఁదరుల.

గీ. అప్పురప్పుర! కాలపు వ్విపర్యాసమహిమ
బాల్యకౌమారములకు యౌవనమునకును
భావభేదప్రకార సంభరితలీల
వాస్తవంబుగ నెవనికవాచ్యమకట!

గీ. తలఁపునకునచ్చు సంకల్పితంబులైన
చేష్టలెల్లప్డు వానిలోఁ జిక్కికొనిన
మనము బాహ్యేంద్రియ నిరుద్ధము నపార
మైనయానందమందు లయంబుఁజెందు.

గీ. బాఁగుగాఁ బఠియించిన పాఠములను
నేని నీ కవిరాకున్న నేనుగూడ
రానివానివిధాన కురంగనేత్రి!
చెలఁగితివి, ఒజ్జ శిక్షచేసినను గాని.

గీ. సహజసర్వావయవ సువిస్తారలక్ష్మి
కనులఁగట్టినయట్టులఁ గానఁబడుట
నెత్తికట్టిన జెప్పుల నెల్లరేలఁ
గాచుకొనియుంటిఁ జదువున కన్నశ్రద్ధ.

గీ. కలలనైననునీరూపుఁ గాంచవచ్చు
నంచు నిదురింపఁబో, సహాధ్యాయులెల్ల
శేయుచింతనయలికిడి చేతలేచి
తెప్పిటిలి నన్ను నేనె నిందించుకొందు.

చ. కనులకు నిద్రరాక సరిగా నొకపొత్తము పట్టి దేనినై
నను జదువంగఁ బోవఁగ మనంబున నీదగు రూపమేర్పడన్
మననము చేయుచుంట నొకమాదిరిగాఁ బుటలన్ని విప్పికో
లునుగడు నేర్చి హస్తములుఁ గోలనఖారుణితోజ్జ్వలాంగుళుల్

గీ. కేల మిగిలిన నాలవ జాలులందు
మూసి తెఱచిన కన్నుదమ్ములు చలింపఁ
జాన! యేఁగెదెచటికంచ సత్యకంఠ
నాళవిన్యస్త బాహు బాధనుఁడనగుదు.

ఆ. "తెల్లవాఱె మోము నుల్లంబు కృశియించె
నందమైనదేహ యష్టి డస్సె
నెట్లు చదువుచుంటి వేమోయి" యనినన్ను
సరసమాడుచుండ్రు సంగడీండ్రు.

గీ. నయముగా వచ్చు నా యనధ్యయనదినము
లందుఁ గనరాక యుఁ సహాధ్యాయులకును
గొండ వాగుల కడ కేఁగి కూర్తు నీదు
చేష్టలను గూర్చి కవితావిశేషములను.

గీ. చేసిన సమస్తచేష్టలఁ జెప్పుచుండు
నాడు నాటలనుం దెలియంగఁ జేయు
నాడు పలుకుల నెల్ల రాపాడుచుండు
శైశవగ్రంథి కఠిన పాషాణసంధి.

మ. చెలియా! శైశవబాల్యభావములు చేసెన్నీకునున్ నాకు న
చ్చలమౌ స్నేహదశానుబంధమును సాక్షాద్యౌవనం బిప్డు ని
ర్మలమౌ ప్రేమను దానఁ గూర్చి స్థిరసంబంధంబుఁ గల్పించునో
బలవద్దైవనియోగదార్ఢ్యమున వేర్పాటుం బడం జేయునో!

క. కుపితా! వియోగ దుఃఖ
గ్లపితుఁడనై జీవ మూడ్వఁగా నెంచను నా
స పడుచు 'జీవన్ భద్రా
ణి పశ్యతి' యనంగ నొప్పు నీతి యెఱుకచేన్.

ఆ. ఆకురాలు కాలమందున పడెడు కా
రాకులనఁగ నాసయట్టెపడును!
తఱినిగట్టిపడెడు తరువుల చేవనాఁ
బెఱఁగి పెఱఁగి చాల బెనిచికొనును!

గీ. మొదలనద్దాననాకుఁ బ్రేముడియె లేద
యొండమావిని నాపె యొక్కింతనాఱ
నాట ననలెత్తె; ఔను. క్రొందళుకుపేర్మి
తమ్ముల నెడారినైన స్ఫుటమ్మొనర్చు

ఉ. వీనులవిందుగాఁగను సవిస్తరమాత్మ దశానుభావ సం
ధానముగాఁగఁ జెల్మికి నిదానముగాఁగ లతాకుటీరసం
తానన దత్ప్రతిధ్వని విధానముగాఁగ శరత్కుమార దీ
నాననసీమ నిర్గళితమైన వియోగపుసూక్తులాఁగినన్.

మ. అవలగ్నంబసియాడ మోముదరహాసాంకూరమై పొల్పఁగ
న్నవ లజ్జాపిహితాతిసాధ్వసమునై కాన్పింప ధమ్మిల్ల మా
యవటూదేశమునందుఁ బ్రోవుపడ దివ్యంబైన రూపంబుతో
నవలామానిక మేగుదెంచెను కవోష్ణంబైన నిట్టూర్పుతోన్.

గీ. వచ్చియును రాక ముందె యౌవనరుహాక్షి
మఱచినాఁడవె? నన్ను నో మానధనుఁడ!
యంచుఁ జిఱ్ఱిముగాఁ బ్రశంసించె నపుడు
నగవుమోమున మేలిరత్నాలురాల.

శా. ఆనారీమణిపల్కుపల్కులు శ్రవోవ్యాసక్తి నాఁబొంది బ్ర
హ్మానందంబుసుఖంబుకంటె నితమామానందసాంద్రోదయ
శ్రీవిర్వాణవిధాచమత్కలితుఁడై శీర్యజ్జగజ్ఞాన సం
ఖ్యానుండా యెశరత్కుమారుఁడదివో! గాఢానురాగంబునన్

మ. పయిపైఁబర్వెడు సిబ్బితిన్ విడిచి యాప్రాజ్ఞుండిటుల్ వల్కె నీ
పయిఁ బ్రేమంబున నిన్ని నాళ్ళుమగువా! ప్రాణంబులన్ జిక్కఁబ
ట్టియెటో కాయముమోవఁగాఁగలిగియుంటిన్ నేఁటికిం దావకా
భయహస్తంబునుబొందఁగల్గుటకు నాభాగ్యంబు సాయంపడెన్

క. అనవుఁడు గురంగి తన పెద
వినిఁగఱచికొనెన్ విరుద్ధవిస్మితచేష్టన్
కనఁబడియెమోమునందున
ననుమానము తేరికొనియె నంతస్సుననున్.

క. తదనంతరమున నాతఁడు
పదిలమొ నాకట్టినట్టిబల్బజపుష్పా
స్పదమగు మంగళసూత్రం ?
బదిమఱచితే? యనియెప్రేమ మన్నినమదిఁగోన్.

మ. అనినన్ సంకుప్రవోసిక్రొమ్మెడయెడన్ హస్తాంగుళుల్ సేర్చియా
వనజాతాయతనేత్ర సాధ్వస భరభ్రాంతాత్మయై పైట చెం
గునొకింతన్ దెమలించి తీసె మిగులం గ్రొవ్వాఁడుపూమాలయం
దనుసంధించిన తాళిబొట్టును మహీయఃకాంతి కాన్పింపఁగాన్

క. అప్పుడు శరత్కుమారుని
ముప్పిరిగాఁ బెఱఁగినట్టి మోహాపుఃపాశం
బొప్పరికించుచుఁ బ్రిదిలెన్
దప్పుకదా! తనదటంచుఁ దత్క్షణమాత్రన్.

ఉ. మంగళసూత్రదర్శనమిమంక్షిత మృత్యుసముద్రుఁడైయతం
డంగనమీఁదఁ బ్రేమవిడనాఁడఁగలేక తదీయసుందరా
పాంగవినర్దళద్ధృదయపంకజుఁడై ధృతిదూలియున్ వితా
కుంగడుబాం దెఁదా మొదలుగొట్టిన చెట్టునుబోలె వ్రేల్మిడిన్.

క. ఎక్కడనుంటి? కురంగీ!
యెక్కడనెక్కడ? నటంచు నింపొలసెడు మేల్
వాక్కులతోఁ గొందఱు చెలు
లక్కడకేతెంచి రొయ్య నా సమయమునన్

గీ. ఆస్వరంబది వినఁ బడునంతమాత్ర
వెడలిపోయెఁగురంగి సోద్వేగయగుచుఁ
గడఁగి వీతెంచుచున్న పెన్గాలిదెబ్బ
కోసరిలి పాఱునొకచిన్న యోడ వోలె.

గీ. పోవువెంటనె యాతఁడా పువ్వుఁబోఁడి
సంకువుంబోని మెడయందెసంగుచున్న
తానుగట్టిన కృతకసూత్రంబు తోడ
వఱలు నాతాళిబొట్టుఁ బైఁ బఱపిమనసు.

ఉ. "వంచన చేసె నన్నితివ వాంఛను దెల్పియు నాదుజీవితం
బెంచఁగవ్యర్థ మెవ్వనినె యింపుగఁ బెండిలియాడినట్టి యీ
చంచలనేత్రపై వలపుసల్పుటయుంగడుఁ బాతకంబహా"
నంచుశరత్తుమారుఁడురయంబునమోము నొకింతయెత్తినన్.

గీ. తనను గోరిన ప్రాగ్దిశాంగన కడంకఁ
జందురుం గోరుటది మదియందెఱింగి
పశ్చిమాంభోధిలోఁబడి ప్రాణమూడ్చు
వాఁడు వలెఁగానఁగాఁబడె వేఁడివేల్పు

గీ. వెంటనే లేచి యతఁడు వెన్వెంటనున్న
దీర్ఘికానీర మందున దిగియు మెల్ల
వార్చి తోడి డిల్లవడిన హృత్పద్మ మందు
నెక్కొనిన చింతతోఁ గాంచె నొక్కమఱ్ఱి.

శా. చూడాపాశములూఁగులాడఁగఁగడుం క్షోభించు భూతంబనా
నూడల్ పెక్కు పృథక్ పృథక్స్థితిని సంయుక్తస్థితిం గూడ వే
లాడన్ నిచ్చలు గోల్పుచుండు నటనాన్యగ్రోధ వృక్షంబటన్
నీడన్ జేరె శరత్కుమారుఁడు వికుంఠభ్రాంత చేతస్కుఁడై.

గీ. „కాలమా! యెంత యడియాస కనఁబఱచితి
మెడను విఱిచి యొనర్చు నీ బహుగు పెండ్లి
నొప్పికొనకింత వట్టు నేనుంటి" నంచుఁ
బరిమిత స్వరముగ వినఁ బడఁదొడంగె.

ఆ. చెవుల మూసికొంచుఁ జింతించె నిట్టుల
నతఁడు „నేను జగతిఁ బ్రతికియున్న
గోలుపోవు ధృతియు నిలువు యోగ్యత
కాన బ్రతికియుంట కాదనితి."

మ. అనియూహించి శరత్కుమారుఁ డెలమిన్ న్యగ్రోధదీవ్యచ్ఛా
ప్రవివేష్టీకృత కంఠ నాళుఁడగుచుం బ్రాణంబులం బాసి యొ
య్యనినాకాశమహాంతరాళమున బ్రేమాడెంద్వారం బొందియు
వ్వనజాతాయతనేత్ర నచ్చియపుడే వల్లించు వారింపఁబోన్.

శుద్ధపత్రము.

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
2	6	జెందంగదే	జెందంగఁ దే
...	8	తక	తకు
...	21	కుమూరు	కుమారుఁ
4	3	మహిళకల	మహిళలక
5	16	సుమకోమలికిన్	సుమకోమలకున్
6	6	దోసగుపోడిమి	దోసఁగుపోఁడిమి
7	9	గమించె	గమించెఁ
...	20	బర్వగన్	బర్వఁగన్
...	22	ఆగి	ఆఁగి
...	24	ఒక్కడున్	ఒక్కఁడున్
8	20	సౌందర్యబు	సౌందర్యంబు
...	...	పాంటిగన్	పాటింగన్
9	4	తీరుత్రోఁప	చెన్నడంప
...	19	పత్రాళిలబొల్చు	పత్రాళిలఁబొల్చు
10	9	మన్మథుము	మన్మథుఁడు
	11	ధార్ష్యము	దార్ష్ట్యము
11	11	మునపార	మునునపార

13	8	పెఱిఁగి పెఱిఁగి	పెరిఁగి పెరిఁగి
	14	సంథానము	సంధానము
	15	విథానము	విధానము
14	1	నాబొంది	నింబొంది
	3	విథా	విధా
	3	జగజ్ఞాన	జగజ్జ్ఞాన
	6	పయిఁప్రే	పయిఁబ్రే
	9	అనవ్రుఁడుకు	అనవుడుఁగు
	10	చేష్టన్	చేష్టల్
15	2	నాఁడఁగ	నాడఁగ
	18	వ్యర్ధ	వ్యర్థ
16	7	నిచ్చలుబొల్చు	నిచ్చలుఁబొల్చు
	17	దీవ్యచ్ఛిపా	దీవ్యచ్ఛిఫా

హితకారిణీ కార్యాలయము, ఏలూరు.

చాట్రాయి
శతావధానము

పీఠిక.

పాఠకమహాశయులారా !

శ్రీయుతములగు భారతీయకుటుంబముల పెండ్లిండ్లలోఁ గూడ విద్యావినోదములు అనూచానాచారములని తెలిసి మా శ్రీశ్రీశ్రీ వెంకటరామలక్ష్మీనరసింహారావుగారి వివాహమహోత్సవంబున శతావధాని శివరామకవిగారి శతావధానముజరిపింపఁబడినది. ఈ సందర్భమునందలి కవితల నేకీకృతమొనరించి ముద్రింపించి కవితారసగ్రాహులకు నివేదించుచున్నాఁడను.

శ్రీ యినుగంటి వెంకటరంగ సీతారామారావు,

చాట్రాయి.

అచలాయతనము:—శ్రీరవీంద్రనాథుని వంగభాషలోని మాతృక.
వే. చంద్రశేఖరం బి. ఏ. చే తెలిగింపం
బడ్డది. నాటకము. 0—12—0

శతావధాని శివరామకవి గ్రంథములు.

ఉత్తర హరివంశ విమర్శము.	1—0—0
తాలు కట్టనము.	0—4—0
మాధవవర్మ-(నాటకము) మేలుప్రతి.	0—14—0
మామూలు ప్రతి.	0—12—0
ముక్తాలత-(ప్రబంధము)	0—12—0

శతావధానములు.

కొవ్వూరు.	0—3—0
బెజవాడ.	0—2—0
తెనాలి.	0—2—0
లక్ష్మీనరసాపురము.	0—2—0
గుంటూరు- (అచ్చులోనున్నది)	0—5—0
చాట్రాయి.	0—4—0

వేలూరి ప్రచురణాలయము.

Velury Publishing House.

చిరివాడ-తేలప్రోలు పోస్టు,

కృష్ణాజిల్లా.

చాట్రాయి శతావధానము.

శ్రోతలొఁ జెప్పిన పద్యములు.

మ. జనసంచారము శూన్యమై దెసలఁ గాంచన్ జెట్టుచేమల్ ప్రభం
జన ధూతంబయి యాకసంబు తుదిదాఁ జుంబోవు నేప్రాంతమం
దునను దూఱఁగ బుద్ధిఁ గొల్పు పొదరిండ్ల్ మెండగు నీదుద
ర్శనసౌభాగ్యము నేఁడు చేకుఱియెనో చాట్రాయి! శోభామయీ!

మ. పౌరుషారుల్ బడి బస్సునెక్కి పయనంబుల్ సేసి యైదారువ
త్సరముల్ దాఁటును నేఁటికిన్ మఱలసందర్శించె నిమ్నోన్నతో
ర్వర దుర్వారరయంబునం జనెను నీబండ్లందు బోల్తాలనున్
జరగం జేయుచు మాఁటుచుండఁగదవే చాట్రాయి! శోభామయీ

శ్రీ శ్రీ శ్రీ ఇనుగంటి లక్ష్మీనరసింహారావుగారు.

శా. శ్రీలావణ్యవిలాసవైభవములం గ్రేఁగంటఁ దత్సర్వ గు
ర్వాళిన్ వేఁడుకకంటఁ దన్మహిత గూఢార్థంబులోఁ గంటఁ దా
శీలింపం గను దంట శ్రీవిభుఁడు మా సీతాంబికావేంకట
శ్రీలక్ష్మీనరసింహరాయుల కభీష్టప్రాప్తిఁ జేకూర్చుతన్.

క. ఇనుగంటివారి నింపఱుఁ
గనుఁగొంటిం దేజులఁ దొరగంటి కొఱఁగం

టెని బీరమునన్ ముక్కం
టెని ముక్కంటెన ప్రతాప నిరుపములంటెన్.

మ. ఇనుఁగంటెంగదఁ గన్నుదోయికిని జేజెంతేని జేకొంటి నో
మునిఁగంటిఁ వెనఁగొంతసేపటికిఁ నంభోజా ర్తినింగంటి నీ
యినుగంటెం గనఁగొంటి సంతసము నేనీరీతిగాఁ గొంటిఁ బై
నినుగంటిఁ నరసింహరాయ! యిటుపై నిందింతునేగంటినిఁ

సీ. 'అర్థోహ వా ఏష ఆత్మన'యన్న శ్రు
త్యర్థంబుఁ జక్కగా నరయుమయ్య
'పుత్రకామనయా సముద్వహేత్త్వ'న్న స్మృ
త్యర్థంబు లోపల నలఁదుమయ్య
'ఊర్ధ్వబాహు ర్విరౌమ్యేష'యటను బురా
ణార్థంబు మనసున నదుకుమయ్య
'త్యాగాయ సంభృతార్థానామ'టన్న కా
వ్యార్థంబుఁ దెలిసి యట్లలరుమయ్య
పేర కాళి తనానకు మేర మీఱి
చెప్పినాఁడ నటంచు యోజింపఁబోక
వీని నన్నిఁటిఁ దగ గారవింపు మయ్య
శిష్ట జనగేయ! లక్ష్మీనృసింహరాయ!

అవధానప్రారంభము.

నారాయణః. ౧

శ్రీలక్ష్మీ కుచకుంభ సంభృత లస ద్గంధాప్త వక్షస్స్థలం
గంధోద్యద్వన మాలికా పరిమళ వ్యామోహితేలాతలం

చాతుర్వైద్య కలా కలాప కలిత వ్యాపార పారాయణం
కల్యాణైక నికేతనం గుణగణం వందేయ నారాయణం.

ప్రోషిత భర్తృక. ౨

చ. అలరులువిచ్చెఁదావులు దిశాంతరమందున హెచ్చెఁదుంటక్రొ
వ్విలుతుని కాఁక రెచ్చెఁ గలవింకము కోయిల లాదియైన పి
ట్టల రవమెచ్చెఁగాలుల యడావడి భావముగ్రొచ్చెనాప్రియుం
డెలమిని రాఁడటం చొకత యేఁకరియెఁ విరహాజ్వరార్తయై.

వెలమవారు. 3

సీ. పులుల మీసముల నుయ్యేలలుగాఁ జేపట్టి
పొలుపార నూఁగి రీవెలమవారు
కొదమ సింగపు సటా కోటీర కూటంబు
విఱుఁగఁగాఁదాఁచి రీవెలమవారు
ముదురు ఏనిక కుంభములఁగల్గు ముత్తియం
బులగుత్తిఁ దెచ్చి రీవెలమవారు
మృత్యు ముఖోత్థ కర్మీరితం బొకోర
బెకలించి వైచి రీవెలమవారు
గీ. విజయ లీలలఁ దేలిరీ వెలమవారు
విమల కవితల వ్రాసిరీ వెలమవారు
విపుల విపులను నేలిరీ వెలమవారు
వెలమ వారల నెవ్వారు గెలుచువారు?

వేంకటేశ్వరస్వామి. ౪

ఉ. శ్రీలు వెలుంగు క్షేత్రములఁ జెన్నెసలారెడు కందుకూరిలోఁ
గ్రాలెడు వేంకటేశ్వరుఁడు కంటికి ఱెప్పయనంగఁ దోఁచుచున్

మాలిమిమీలు గ్రుడ్డలకు మావియనం బోలుపారుచుండితా
నేలెడుఁగాక యెల్లపుడు నీయినుగంటి కొలంబువారలన్.

వియ్యాలవారు. ౫

ఉ. తిండికి రెండు యామములు దేఁకె డికాతఁ నెసంగుకాఫినీ
ఖ్యుండకపోయె దేహమున కొప్పమి వుట్టె నటంచు బావలై
యుండెడువారు వియ్యమునునుండెడివారలఁబల్కుదుర్ వియం
కుండు సమస్తసౌఖ్యములఁగూర్చ్చనయేనియు నవ్వటాలకై.

తమోఽభిసారిక. ౬

గీ. మాలతీపత్రములు గండమండలమున
సిలికోకయు రైకయు నీటుమేనఁ
కనరఁగా నభిసారికాంగన యొకర్తు
క్రాలె గాఢేయ స్పృష్టయా రతియనంగ.

ఇరువురు పెండ్లములఁ జేకొనువాఁడు ౭

సీ. రెండునావలయందు రెండుకాళ్ళనుబెట్టి
నదియందుఁబోవు చందంబు నంది
రెండు గుఱ్ఱములపై రెండుకాళ్ళనుబెట్టి
స్వారి చేయంగ భావంబుఁ బొంది
రెండు విద్యలయందు రెండు బుద్ధులనుంచి
సాధింపఁ జాలు వైశద్య మొంది
రెండు యోజనలందు రెండు భావనలుంచి
గ్రహియింపఁ జాలు శక్తత్వమొంది
రెండు పంటల నొక్కసారిగను నొక్క
పాటి కేదారమునయందుఁ బండఁజేయు

శక్తి వైపుల్యములఁ బొందఁ జాలుదేని
యిరువు రిల్లాండ్రఁజేకొని యేలుమయ్య!

రాజ భటుఁడు. ౮

మ. అగురా!(పోకుముపోకుమంచు' భటుఁడాద్వారంబునందుండి కెం
పగు చూడ్కిం దిలకించి పైనిఁగొరడా నాడింపఁ జేదస్తమా!
మగ పుట్టుం దగఁబుట్టవా? జిలముకంపంబోలు నారాజునే
ర్పుగ వీఁడందగు ముష్టిమెత్తుకొనుమీ!రొక్కంబులేకుండినన్

విద్య. ౯

ఇలపయిఁ బుట్టి[illegible] నెందు మనుష్యులకుంబరోత్కరం
బులకును భేదభావములు బోధనముం బొనరింపఁజాలు చా
యల సముదాయమెల్ల సముపార్జనఁ జేయఁగఁజేసి తత్త్వముం
దెలిపెడి విద్య విద్యయని ధీరులు పల్కుదురూహపెంపునన్.

దంపతులు. ౧౦

చ. పతిపచరించుమాట సతి పల్కఁగ నా సతిమాట లెంతయున్
బతి పచరింప నొండొరుల భావము లేకతమై చెలంగఁగా
నతిథి సపర్య చేయుచును నాదట నీశ్వరభక్తి కల్గు దం
పతులను నెల్ల వేళ భగవంతుఁడు ప్రోచుతఁ బ్రేమదృష్టులన్

ఈ సభ. ౧౧

శా. రాజుల్ పల్వురు వచ్చినారు కవితారాజుల్ సుధీరాజుల
వ్యాజ భ్రాజితపాండితీ పరిచితీ పారంగతుల్ వచ్చినా
రోజన్ వెంకటరామలక్ష్మినరసింహాహ్లాదావహాపూర్ణశాలకున్
రా జద్రామ వివాహమందిర సభారంగానకుం బోలుచున్.

పుష్పలావికా నర్మోక్తి. ౧౨

సీ. నీవీ ధనంబట్లు నీవేల దాఁచెదే
పూల మాలికల నమ్ముటకుఁ జూపు
కలి గొట్టు పూవు నాకలి గొట్ట! విలువవే
కోరిన దిత్తు సంకోచపడకు
నీ దండ వెలయెంత? నిజము చెప్పంగదే
మైన నేమాయె నీ యాన తెమ్ము
గోరంట నీ యవే కొమరాగ నొకసారి
కులుకుఁ బెళ గుబ్బల కుదురులాఁడి
గీ. అంచు నొక్కట నొక్క సయ్యాట కాఁడు
పుష్ప లావిక తోడను బ్రొద్దుపుచ్చ
నీ సరికి నీ సరికి వెల లేర లీయ
లేరు లేరని పల్కెఁ బువ్వారుఁ బోఁడి.

దశావతారములు. ౧౩

సీ. మత్స్యావ తారమై మడఁచెనా సోమకుఁ
గూర్మావ తారమై కుతల మెత్తె
నల పందియై హిరణ్యాక్షుని వధియించె
నరసింహుఁడై హిరణ్యకునిఁ ద్రుంచె
వామన రూపియై బలిరాజు బలిఁ గోరెఁ
బరశురామతఁ బ్రభు వ్రజముఁ దునిమె
రామావతారమై రావణాసురు రాచె
బలరాముఁడై ప్రలంబకునిఁ గెడపె
గీ. బుద్ధుఁడై మేలి బుద్ధుల బోధ చేసెఁ
గల్కి రూపంబు తానెల్లఁ గాంచబోవు

నట్టి యీశ్వరుఁ డాది నారాయణుండు
శ్రీకరుఁడు బ్రోచుఁగావుత లోకములను.

కాకవులు + కాకవులు. ౧౪

మ. పదముల్ తొట్రిలు డేఁగనాఁగవులతోఁ బాటించిపోట్లాడు న
య్యదనందుం గ్రమమైన వేగములతో నల్లల్లనుం బోవు న
య్యదనం బక్షబలంబు పాడుట నౌరా కాకవుల్ కాకవుల్
గద లక్ష్మీ నరసింహరాయ! కవితాకాంతాకటాక్షోదయా!

రాజనీతి. ౧౫

శా. లోకంబుల్ సరిమైఁ రీతిఁ గనుటల్ లోపంబు లేకుండ న
స్తోక ప్రక్రియ శాంతి తేజముల నెచ్చోఁ బెంచునో నూర్మిమై
నే కర్తల్ లగియించుచుం గ్రమత నెంతేనేలు భూపాలు సు
శ్లోకుల్ మెత్తురు కానినాఁడు జనముల్ దూషింతురెక్కాలమున్.

బ్రహ్మానందానుభోక్త. ౧౬

మ. వనమందుంబోదరిండ్లయందుమిపుల్ వాలాయమాస్సైకతం
బున యందుల్ శవమో యనంగఁ బడుచుం బూర్ణంపు
యోగంబునం
దనయంబుల్ మనముల్ లగించుకొనిబ్రహ్మానందముంజెందువా
నిని వర్ణింతునమస్కరింతు నెద ధ్యానింతుల్ భజింతుల్ సదా

బండిపైఁ బోరుగూరేఁగుట. ౧౭

ఉ. ఓరిమి బండి నెక్కి పోరు గూరికిఁ బోయెడు పట్ల లోయలన్
దారుల మిట్టపల్లముల దాఁటెడు వేళలయందు నెందు బో
ల్తారచియింపఁ జేయకయ లక్షణశిక్షితమైన యెద్దులం
గూరిచి తోలుమెప్పు సెల గోల యదల్చుచు నోయి సారథీ!

సుకవిత్వము. ౧౮

శా. పద్యంబుల్ సరసార్థ పద్యములుగా భావింపఁగాఁబోలు సా
హృద్యంబౌ యతితోడఁ బ్రాసములతో నింతేని పోరాద గం
గోద్య త్స్వచ్ఛ మహాప్రవాహములతో నుద్ధాయనంజాలుసం
ప ద్యుక్తంబగు ధార కల్గినఁ గవిత్వంబుల్ సభం జెప్పుమీ.

రతాంతము. ౧౯

మ. కులుకుంగొప్పును గావిమోవితళుకుల్ క్రొవ్వారు పాలిండుల
చ్ఛలమా మాటలు కట్టుకోకకళుకుల్ సంపూర్ణచంద్రుండనన్
వెలయుం జాలెడుగోముమోము బెళుకుల్ విజ్జోడుకానేల? యో
లలనా! చెప్పుమటన్న నాథునకుఁ బెల్చెంజూపె సద్దంబొగిన్.

వసంతము. ౨౦

మ. మదిరాపానవిజృంభితంబులగు నా మత్తేభముల్ వోని తు
మ్మెద పిండుల్ రొదచేసెఁ జిల్కలును సామీచీన్యమై మ్రోసెన
మ్మదనుండమ్ముల నెక్కువెట్టుకొని భామాస్వాంతలక్ష్యంబులం
జెదరంజేసె వసంతికాలమునఁ దాఁ జేదోడుగాఁ జైత్రుఁడున్.

ఉత్పలమాల. ౨౧

ఉ. కాటుకపిట్టలో యనఁగఁ గ్రాలె సరస్సుల కన్నులో యనం
దీటయి చెన్నుమీఱె నలదివ్యకళామయుఁడైన మారుశృం
గాటకమందుఁ గ్రందుకొను గాజుల కుప్పెలనం జెలంగె నో
పాటలగంధి! చూడు! కనుబాటగు నుత్పలమాలికావళిన్.

ప్రణయకలహము. ౨౨

మత్తకోకిల.

మత్తకోకిల సుస్వరంబుల మానె మానిని మానినీ
కృత్తుఁడై యలనాయకుండును గేరి కేరడమాడ నా

యెత్తుఁడాయెను గాలి కొంచెగ నప్పుడీవఁగఁ జీరలున్
హత్తుకోఁ బాలయల్క నొండొరులాదృతిం గొనిరెంతయున్

ఒక కల్పన. ౨౩

చ. కుదురుగ గుజ్జుమావి నెలకొన్న కపోతము పోతరించి కూ
యఁ దొడఁగెనంచు జోడరసి యాదటనీడకు రాకతెక్కదో
మదవతి! యేడనుండినను మాటుటగా నిటగుంజ మందునన్
వెదకఁగనేల? ముంగులవి వీఁపులు రావులొనర్చెఁ జూడుమీ.

వాఁడెవఁడు. ౨౪

శా. వాఁడెంచుం దగనొప్ప నీపదము పూరేడందునంబొల్చు మా
రేడందుం బెగఁబొల్చు నియ్యదియ నేరేడందునంబొల్చు నీ
రేఖల్ వాఁడులుగావు తాపులుచుమీ వ్రేతేఁడు రేత్రేలతో
నీడుంజోడగు వాండ్లు వాఁడలుకదా యీరేడు లోకంబులన్.

శ్రీతిరుపతిశాస్త్రిగారి నిర్యాణము. ౨౫

సీ. ఆంధ్ర కవిత్వ పుణ్యాంగనా తిలకంబు
నుదుటి పెందిలకంబు చెదరి పోయె
వేంకటేశ్వర మహా విద్వాంసు వీశ్వరు
కుడి బుజంబది నేలఁ గూలిపోయె
శివరామ కవి వర్య శేముషీ సంపోషి
నికషోపలంబది నీటఁ గలసె
ఆంధ్ర గీర్వాణ భాషాభిజ్ఞరసిక లో
క గణామృత ఝురంబు లిగిరి పోయె

గీ. నల్ల యవధాని యాదిగా నైన పండ్లఁ
గాచి పండించుచున్నట్టి కల్ప శాఖి

విఱిగి పోయెను గూఁకటి వ్రేళ్ళ తోడ
నయ్య తిరుపతి శాస్త్రి! మీఱరుగు కతన.

ఆశీర్వచనము. ౨౬

సీ. ఆదికవీ శ్వరుం డైన బృహస్పతి
సంతాన ములను నొసంగుఁగాక
ఆది కవీశ్వరి యైన సరస్వతి
శబ్దార్థ మొఱఁగించి సాకుఁ గాక
ఆది దేవుం డైన యల బ్రహ్మణస్పతి
ప్రౌఢ సత్త్వంబు చొప్పఱచుఁగాక
ఆది దేవతయైన యుల్లపరాంబిక
ప్రథిత సంపత్తి నేర్పఱచుఁగాక
గీ. శ్రిత గుణాలంబయైన శ్రీ సీత యాంబి
కా వధూటిక కెందు సఁగాతి యగుచు
శిష్ట జన గేయుఁడైన లక్ష్మీ నృసింహ
రాయలకు నెల్ల కాలంబు బ్రాఁతిమీఱ.

ఆకాశపురాణము సరిగానుండవలయుననుట. ౨౭

క. ఆకాశ పురాణంబల
వోకం జెప్పంగ వలయుఁ బొంపిరి వోవన్
లేకున్నం జెప్పంగా
నూఁకొట్టన్ రాదు కవుల కుర్వీ తిలకా

రాజులు కవిరాజులు ౨౮

సీ. నడిపించె నేదేవి నవరాజ రాజుల
రథములకును మనో రథములెదురు

పరఁగించె నేదేవి వరమహీపాళుగ
ధారల కాళుగ ధార లెదురు
సృజియించె నేదేవి పృథుల రాజ్యముల కూ
రక కవితా మహీరాజ్య మెదురు
రచియించె నేదేవి రమణీయ మహనీయ
రాజులకును గవిరాజు లెదురు

గీ. అట్టి వాగ్దేవి జేసి రాజాధిరాజు
లకును గవిరాజరాజ తల్ల జులు దీటు
కాంత కవితాతి గేయ! సత్కవి విధేయ!
శిష్ట జనగేయ! లక్ష్మి నృసింహరాయ!

అప్పులఁబడువాఁడు. శ్లేష. ౨౯

సీ. అప్పులఁ బడువాని యాకార మెల్ల దు
స్తర వారిగ మిత్తమై క్షితి వహించు
అప్పులఁ బడువాని యాకార మెల్ల దు
ర్భరముగాఁగ నుపద్రవమ్ము నొందు
అప్పులఁ బడువాని యాకార మెల్లను
శఫరీతిఁ బొంది త్యాజ్యతను జెందు
అప్పులఁబడువాని యాకారమెల్లఁ బం
కజరూపరీతిగాఁ గ్రాలుచుండు

అప్పులను బడ్డవానిని నప్పులందుఁ
బడ్డవానిఁగఁ జెప్పంగ వచ్చుఁగాదె
కాంత కవితాతిగేయ! సత్కవి విధేయ!
శిష్టజనగేయ! లక్ష్మినృసింహరాయ!

జ్యోతిషమ్. ౩౦

చక్షుర్మార్గ మతీత్య దుర్గ పదవీ సింహాసనాధ్యాసితం
తారాజాల మనేక మప్యనుదితం విజ్ఞప్య విజ్ఞానతః
సర్వేషాం సకలాత్మనోపి కురుతే జ్యోతిర్మయీ సత్కళా
యాతాంనిత్యముపాసిషీమహిమహామోహాద్రుహాం సత్స్వ
హామ్.

దశావతారములు తలక్రిందుగాఁ జెప్పవలయును (వచనము) ౩౧

వ. కల్కివై చెట్లఁ గొట్టుచు బుద్ధుఁడవై యద్వైతంబు నకు దారిఁ జూపితి శేషునకు మాఱటగా నూఱటఁ గాంచితి రాముఁడవై రావణు రాచితి పరశురాముఁడవై క్షత్రియులఁ బాఱఁద్రోలితి వామనుండవై బలి బలిఁ గోరితి నరసింహుఁడవై హిరణ్యాక్షు నాశమొనరించితి వరాహమవై హిరణ్యాక్షు హింసించితి కూర్మమవై కుతలమెత్తితి మత్స్యమవై సోముకు మడఁచితి నారాయణా! నీప్రోపుప్రాపులకు దాపు జూపుము.

{ పర్వతము చిందము బిసనాళము సౌదామిని కుటిలత
నల్లందనము మృదుత్వము ఇవి వచ్చునటులు }
స్త్రీవర్ణనము. ౩౨

సీ. కుదురుమీఱిన మేలి గుబ్బపాలిండ్లలోఁ
బర్వతంబులప్రౌఢి పాదుకొల్పి
కరమక్కజంబునౌ కంఠంబునందునఁ
జిందంబునందంబు పొందుపఱిచి
పదనుగాఁదోఁచిన బాహుయుగ్మంబులో
బిసనాళసౌభాగ్య మెసఁగఁజేసి

అస్తినాస్తి విచికిత్సాస్తమధ్యంబులో
సౌదామినీరీతి సంతరించి
కుంతలంబులయందున కుటిలతలును
లవణి వేసలియందు నల్లందనంబు
తనువునందెల్లెడఁ మృదుత్వంబునించి
నలువ నిర్మింపఁబోలు నీ నాతి మిన్న

లక్ష్మీ సరస్వతుల సంవాదము. 33

మత్త-ఎద్దునెక్కును నీమగండని హేలచేసెడి లక్ష్మినిం
గ్రద్దనెక్కును నీమగండని గౌరిపల్కఁగ లక్ష్మియున్
మొద్దునీమగఁడంచుఁబల్కిన మూరిబోవుచు గౌరియున్
మద్దికృష్ణుఁడు నీమగండను మాట లెల్లరఁ బ్రోవుతన్.

కన్యాప్రదానము. ౩౪

మ. ప్రిదులం బాయని పారు నీరు నదిలో రెండొడ్డులం దట్టి రెం
డు దెసల్ పూతము చేయుచందమునను బూతంబుగావించు రెం
డు దెసల్ బాల్యుకాలంబువారలకు నెందుంబుణ్యదంబౌను భో
గదమౌ యోగదమౌను రాగదము నోఁగన్యాప్రదానంబిలన్

టెంకాయ పిచ్చికొండ. ౩౫

గీ. ఒకఁడు రారాజు నిండువే రోలగంబు
ముందటకుఁబోయి టెంకాయ పుచ్చికొండ
టంచుఁ బల్కంగఁ బోయి భయంబుచెంది
యనియెఁ 'డెంకాయపిచ్చికొండా' యటంచు.

దారిద్ర్యము దారిద్ర్యము పోఁగొట్టునుట. ౩౬

క. దారిద్ర్యంబను భాగ్యము
దారంగా దుష్టపాప దారిద్ర్యంబుల్

తాఁటియును తాఁతడీని జగ
ద్ధారా విద్యావిశేష దారిద్ర్యంబుల్.

అవధానములఁ గవి మనస్సు ౩౭

ఉ. కత్తిమొనల్ వలెం గసు నిగారములన్ వెలుఁగున్ శరంబులన్
జొత్తిలు వేగముల్ గలుగు సుందరిచూపులకోఁపుతైక్ష్ణ్యముల్
హొత్తు శతావధానముల యందుఁ గవిత్వము లల్లువారి స్వా
యత్త మలౌమనంబు లఘురా యుపించును వేరెకేనియున్.

స్త్రీముఖమును పద్మమనుట. ౩౮

కవి. రజనికరానన ! నీదగుమోమున రాజిలుతుమ్మెద లోయన న
క్కజమగునక్కనుబొమ్మలయందము గ్రాలుటనెంతయుఁ దావులుది
గ్వజమున వాంతర దిగ్వజమందునఁ బర్వమనుండఁగఁ జేయుటచేఁ
బ్రజలనుకొందురు నీదగుమోమును బద్మమటంచును సద్మతులై.

సంజకెంజాయ. ౩౯

క. సంజలఁ గెంజాయలు దివి
రెం జీవర మార్గనైచు రీతిగను రజః
పుంజంబు పర్వ రీతిగ
నుం జిక్కని నక్క నెత్రునుం బోలుచునున్.

నీచస్త్రీ. ౪౦

ఉ. ప్రాచితనంబు నెంతయును భావమునం దలపోయుచుండు సం
కోచము లేక పున్నెములఁ గోఁచపడం బొనరించు దారులం
దోఁచు జనుం గటాక్షములతోఁ బ్రహరింపకమానఁబోవదా
నీచపుటాఁడు దానినిట నీవడుగన్ గతమేమి పృచ్ఛకా !

ఒకకల్పన. 'సాలగ్రామ' అనుపాదమును జేర్పవలయును. ౪౧

శా. మేలౌ రాతిరి యప్పకన్య విధుని ప్రేమించి తానయ్య మా
మూలం బౌచు ద్వితీయపట్టునెపుకౌ మూర్తిన్ వచ్చినేఁ బోయె నా
లీలంగాంచుచుఁ గాఁటుచీఁకటినుచల్ దీపింప నిట్లాడె నా
‘‘సాలగ్రామ ఖనిన్ జనించునెకదా జాత్యల్పపాషాణముల్.

సమస్య ౪౨

కం. గిరివరుఁడగు హిమవంతు కొ
మరె యీశ్వరు సామిమేని సేకొను శక్తి
స్ఫురణం జెలువారెను నా
సరసీరుహనేత్రి కొక్క స్తనమే కనుమా!

అవధానాంత పద్యములు.

మ. ఒకపాదంబని కందుకూరుఁ గను దానొప్పారె నెవ్వారి యి
చ్చకు నచ్చంగఁ బ్రవాదవైభూతియొదవెం జాత్రోయిచో నేఁటిమే
రకు సంపూర్ణసుఖాతిరేకము పౌనర్పంగాఁ జతుష్పాదవైభూ
తికిఁ దావైతి శతావధానమ! కళాదివ్యానుసంధానమా!

బహూకరించినపుడు చెప్పినవి.

సీ. చైత్రుఁడియ్యెడలేఁడు సహకారమంజరీ
పుంజరీతి సుగంధములు జనించె
చంద్రుఁ డియ్యెడలేఁడు చంద్రకాంతోపలో
త్పద్యమానోపద్రవమ్ము లెసఁగె
పికములియ్యెడలేవు ప్రీతనానాలోక
సంచారి పంచమస్వరములలరె

అతులితపాండితీయుతులలో నొకనిఁ గాఁ
దలఁచి మన్ననఁ జేయుఁ దలఁపుమయ్య
అసమానవితరణాభ్యసనంబుచేఁ గర్ణు
మించినాఁడని యనిపించుమయ్య
బలితంపుదారిద్ర్యముల ద్రుంచుబిరుదుఁ
గాంచుచు మాటదక్కించుమయ్య
గీ. శ్రీలవెంకటరామ లక్ష్మీనృసింహ
రాయ! సీతాంబతోడఁ జిరాయువెసఁగ
నవ్యయ సుఖాంబునిధి నోలలాడుమయ్య
పేరుఁగొనుమయ్య యాచంద్రతారకముగ.
సీ. దారిద్ర్యఘర్మ సంతప్తార్థిచాతక
ములకు నూత్నోదయజలదుఁ డితఁడు
సతతదుర్నయసక్త శాత్రవనీహార
పటలంబునకుఁ జండభానుఁడితఁడు
రామామణీచిత్త రాగసంవర్ధన
కరణదక్షత నూత్న కాముఁడితఁడు
రసభావసద్వృత్తరత కృతికన్యల
కోర్కెఁదీర్చెడి పెండ్లికొమరుఁడితఁడు
గీ. తమ్మిగద్దియకొమపట్టుఁ గొమ్మయితఁడు
దీనజనములపాలిఁటి దిక్కుతండ
టంచు కవికోటిసత్కీర్తి యభినుతించు
మాదిరిగఁ జేయుమీ వేయుమాటలేల.

మేడవరపు రామబ్రహ్మశాస్త్రి

ఉ. శ్రీనిధి సంపదల్ శివుఁడు శ్రేయములన్ విధి యాయురున్నతుల్
గానుకలిచ్చుచున్ సకలకాలములన్ గనుసన్నలందు నెం
తేనిమెలంగుఁ గావుతను ధీమత వెంకటరామ పూర్వ ల
క్ష్మీ నరసింహరాయనికి సీతమతల్లికి నాదరమ్మునన్

సీ. దానధర్మజ్ఞాన ధౌరేయ మూర్తినై
పెద్దలౌ వారి సేవింపుమయ్య
ప్రథిత సత్కీర్తి ప్రభాసుధా కలన ది
గ్భిత్తి పంక్తుల వెల్ల వేయుమయ్య
ముఖచంద్రమః కళాభూత కటాక్షముల్
విబుధ కైరవములఁ బెంపుమయ్య
శాంతి తేజంబుల సరఘాసమాశ్రిత
మధుకోశమట్టుల మలయుమయ్య

గీ. సీతయమ్మతోఁ పాటు లక్ష్మీనృసింహ
రాయమాకవితాకన్య చేయిపట్టి
సవతిపోరును రానీక సవదరించి
యందఱకు సంతసంబుచే యంగదయ్య.

శా. వాచామాధురిఁ గార్యభారవహనప్రౌఢత్వమందున్ స్వవం
శాచారంబున సత్ప్రవర్తనమునన్ న్యాయ్యైక వాచార్భటిన్
ధీచాతుర్యము నందు నీకుసములౌ ధీరాగ్రగణ్యుల్ దరి
త్రీచక్రంబున లేరులేగనెపు కీర్తింజెంద యత్నింపుమా.

శా. సీతాదేవివి నీవు రాముఁడు యశస్స్థేమాభిరాముండు ని
య్యాతండే మరికందుకూర్మిథిలయోధ్యాభూత చాత్రాయి స
ద్ర్వాంతంబుల్ రసికుల్ వశిష్టముఖులీ భాగ్యంబుమైనొప్పనౌ
సీతయ్యమ్మ! యయోధ్యకున్ మిథిలకున్ శ్రీకీర్తులందింపుమా.

ఉ. వెలమలటన్నచోఁ బరుల బిట్టువడంకఁగఁ జేయఁజాలున
వ్వలిమలలో! యకించనులపాలిటి దైవము జూపినట్టి య
వ్వెలమలలో! యశోధవళవీచి పరంపరలందనర్చు న
వ్వెలిమలలో! సురాద్రి జళిపించుమహాబలులో! తలంపఁగన్

సన్నిధానం సూర్యనారాయణశాస్త్రి.

మంజువాణీ ముద్రాక్షరశాల, ఏలూరు.